## అందరికీ సులభంగా అర్థమయ్యే



# వాస్తు విజ్ఞానము




నిత్ర పబ్లికేషన్స్


అందరికీ సులభంగా అర్థమయ్యే

# వాస్తువిజ్ఞానము



## నిత్ర పబ్లికేషన్స్






# మా మాట

నూతనంగా గృహాన్ని నిర్మించుకొంటున్నా లేదా సిద్ధంగా ఉన్న ఇంటికి కొంటున్నా కనీసం స్థలాన్నైనా కొంటున్నా మనకు ముందుగా వినిపించేది ఆ స్థలం లేదా గృహం వాస్తు ప్రకారం ఉందా లేదా అని. ఈ వాస్తు గురించి అనేక సందేహాలు, అభిప్రాయాలు, చర్చలు, సిద్ధాంతాలు... వీటి జోలికి పోకుండా వివిధ సందర్భాలలో వాస్తు నిపుణులు వెలిబుచ్చిన అభిప్రాయాలు, సూచనలను సేకరించి, వివిధ పత్రికలలో వాస్తు విశేషాలపై వచ్చిన వ్యాసాలు, సిద్ధాంతాలను క్రోడీకరించి ఈ పుస్తకాన్ని రూపకల్పన చేయటం జరిగింది. ఇంకా ఈ పుస్తక రచనలో అనేక దిన, వార, మాస పత్రికలు, అంతర్జాలము (ఇంటర్నెట్) వివిధ వాస్తు గ్రంథాలు ఉపకరించాయి. వాటిలోని విషయాలను గ్రహించి ఒక పద్ధతిలో ఈ పుస్తకాన్ని ఏర్చికూర్చాము.

వాస్తు గురించి ఒక ప్రాథమిక అవగాహన కొరకు మాత్రమే ఈ పుస్తకం రూపొందించబడింది. మీరు గృహ నిర్మాణం చేయించుకోవాలనుకున్నా లేదా ప్రస్తుతం ఉన్న గృహాన్ని వాస్తు ప్రకారం మార్పులు చేర్పులు చేయించుకోవాలనుకొన్నా ఆయా రంగాలలో నిపుణులైన వారిని సంప్రదించి మాత్రమే నడచుకోవాలి అని మీకు విన్నవించుకొంటున్నాము.

ఈ పుస్తకం వాస్తుపై ఎటువంటి సూచనలు సలహాలు ఇచ్చుట లేదు.

ఈ పుస్తక రచనలో మాకు అనేక వాస్తు పుస్తకాలు, వ్యాసాలు, వీడియోలు, అంతర్జాలములోని సమాచారం ఎంతగానో ఉపయోగ పడ్డాయి. ఆయా రచనలు చేసిన వాస్తు నిపుణులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

సందర్భానుసారంగా కొన్ని చిత్రపటాలను ఈ పుస్తకంలో పొందు పర్చటం జరిగింది. వాటిని అంతర్జాలము నుండి గ్రహించాము. ఆయా చిత్ర పటాలు ఉంచిన వెబ్‌సైట్‌ల వారికి కృతజ్ఞతలు తెలుపుకొం టున్నాము.

వాస్తుపై ఒక ప్రాథమిక అవగాహన కొరకు రూపొందించిన ఈ పుస్తకం ఆ దిశగా వాస్తుపై మీకు ఒక ప్రాథమిక అవగాహన కల్పించుటలో తోడ్పడగలదని భావిస్తూ...

– నిత్య పబ్లికేషన్స్




We have made many efforts to present this bok without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition.



# విషయసూచిక




వాస్తు ప్రాథమిక విషయాలు ........ 1
వాస్తు అంటే ఏమిటి? ........ 1
వాస్తు లక్ష్యం ఏమిటి? ........ 1
వాస్తు ఎప్పుడు పుట్టింది? ........ 2
వేదంకాలం నాడు కూడా వాస్తుశాస్త్రం ఉన్నదా? ........ 2
వాస్తు ఎందుకు ముఖ్యమైనది? ........ 3
వాస్తు పురుషుని సృష్టి ........ 3
వాస్తు పురాణం ........ 6
మంచి జీవనం కోసం వాస్తు ........ 8
వాస్తుకు అనుకూలంగా గృహ నిర్మాణం తప్పనిసరా? ........ 9
పంచభూతాలకు ప్రాముఖ్యతనిచ్చే వాస్తు ........ 9
వాస్తు ప్రకారం ఏ మాసంలో గృహ నిర్మాణము చేపట్టాలి? . 12
వాస్తు - స్థలములు ........ 15
వాస్తు ప్రకారం స్థలాన్ని కొనాలా? ........ 15
గృహ నిర్మాణంలో 42 సౌకర్యాలు ........ 15
మధ్యతరగతి గృహము నందు ఉండవలసిన సౌకర్యాలు ....... 16
కొనకూడని స్థలాలు ........ 17
గృహ నిర్మాణానికి పనికిరాని స్థలాలు ........ 18
భూమి యొక్క ఆకారములు ........ 19
మరికొన్ని స్థలముల ఆకారములు ........ 24
స్థలముల ఆకారములు మరికొన్ని ఫలితాలు ........ 26

ఖాళీ స్థలం - నియమాలు .......................................... 27
స్థలంలో ఎత్తు, పల్లాలు - నియమాలు .......................... 30
తూర్పు పల్లంగా ఉంటే ఐశ్వర్యాభివృద్ధి : .......................... 30
పడమర పల్లంగా ఉంటే ధనం వృథా.................................31
ఉత్తరం పల్లంగా ఉంటే కోరిన కోర్కెలు తీరతాయి .............. 21
ఉత్తరం కంటే తూర్పు ఎత్తుగా ఉంటే మంచిది .....................31
దక్షిణ స్థలం పల్లమైతే మతాంతర వివాహం జరుగుతుందా? 32
దక్షిణం, పడమరలు రెండూ సమానంగా ఉండవచ్చు ........... 32
ఈశాన్యం పల్లంగా ఉంటే పేరు ప్రతిష్టలు ......................... 32
ఆగ్నేయం పల్లంగా ఉంటే అగ్ని భయం ............................ 32
వాయువ్యం పల్లంగా ఉంటే ప్రేమ వివాహాలు ..................... 33
ఈశాన్యం, తూర్పు, ఉత్తరాలలో పర్వతాలు మొ॥ ఉండకూడదు ..34
స్థలానికి నైఋతి దిశలో ఎత్తైన కట్టడాలు ఉంటే చాలా మంచిది ...... 34
ఇంటి నిర్మాణానికి భూపరీక్ష........................................... 35
ఇంటి నిర్మాణ ప్రాంతంలో మట్టి పరీక్ష .............................. 35
ఇంటి నిర్మాణ ప్రాంతంలో దీపం పరీక్ష ............................. 35
ఇంటి నిర్మాణ ప్రాంతంలో ఎన్ని రోజులలో మొక్కలు మొలకెత్తాలి? . 36
ఇంటి నిర్మాణ ప్రాంతంలో ఏ వృక్షాలు ఉంటే మంచిది ? .... 36
ఇంటి నిర్మాణ ప్రాంతంలో ఏ జంతువులు తిరిగితే మంచిది ? 37
పాడుబావులు, మొండి గోడలు ఉంటే...? ......................... 37
గృహ ఆవరణలో మట్టి ఎలా నింపాలి?............................. 38
స్థలంలో దిక్కులు ఎలా నిర్ణయిస్తారు? ............................. 39
4 రకాల నిర్మాణాలు ....................................................... 40
అనుకూలమైన దిశలు ...................................................... 41
దిక్కుల ప్రాధాన్యత - దోషాలు ......................................... 42

వాస్తు ప్రకారం ఎలాంటి స్థలాల్నికొనాలి .............................. 45
గృహాన్ని ఎక్కడ ఎలా నిర్మించుకోవాలి..? ......................... 48
గృహాన్ని ఎక్కడ ఎలా నిర్మించుకోవాలి..? ......................... 49
గృహనిర్మాణం - శాస్త్ర పరంగా 3 భాగాలు ........................51
కొనగూడని స్థలాలు .......................................................... 52
బావులు త్రవ్వించే స్థలాలు ................................................ 52
నూతులు - గోతులు - సంపులు - నియమాలు ................. 56
స్థల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ............................ 57
ఇలా తినండి.. సిరి సంపదలు అలా పొందండి .................... 59
పెరిగిన మూలాలు సరిచేసుకునే పద్ధతి ............................... 60
ఇంటి చుట్టూ ఖాళీ వదలాలా? ........................................... 63
భూమి పూజ / శంకుస్థాపన ............................................... 65
శంకుస్థాపనకు శుభగ్రహాల బలం ఏ విధంగా ఉండాలి?...... 68
శంకుస్థాపనకు ఏ సమయం మంచిది? ................................ 69
ఇళ్లు కట్టుకునే స్థలానికి ఏ దిశలో నివాసం ఉండాలి ............ 69
అష్టదిక్కులు ..................................................................... 70
దిక్కులు - అధిదేవతలు ...................................................... 71
మీ వృత్తి, మీకు కలసి వచ్చే దిక్కులు ................................74
దక్షిణ దిశ అన్నిటికన్నా ఉత్తమం ......................................... 75
ఎటువైపు స్థలం కల్పుకోవచ్చు? ......................................... 76
ఇంటి స్థలం కోసం వెళ్లే సమయంలో శకునాల జాగ్రత్తలు .... 77
భవనాల వయసు తెలిపే వాస్తు ........................................... 78
చిన్న స్థలాల్లో ఇళ్లు - పాటించవలసిన జాగ్రత్తలు .................. 80
దక్షిణ, పశ్చిమాలలో వీధి గల స్థలము ................................81
ఇంటిపైన చెత్త.................................................................... 86

ఆగ్నేయ బ్లాకుతో కలిగే ఫలితాలు ....................................... 87
ఇంట్లో పిచ్చుక గూళ్ళు పెడితే మంచిదేనా? ............................ 89
భూమి - రంగులు ............................................................ 91
పడమర దిక్కు.... అనుకూల ప్రతికూలతలు ......................... 95
వాస్తు దోషాలు ఏ కారణాలవల్ల ఏర్పడతాయి? ..................... 96
వాస్తు శాస్త్రంలో నవగ్రహాల ప్రాధాన్యం.. ................................ 97
ఉపదిక్కులలో నవగ్రహాల ఫలితాలు ..................................... 99
నిర్మాణ స్థలంలో జంతువుల ఎముకలు కనిపిస్తే ? ............. 101
ధాతుశల్యము, కాష్ట శల్య దోషాలు ..................................... 102
పాముల పుట్ట ఉంటే ఆ ప్రదేశంలో గృహనిర్మాణం ............ 103
ఇంటి ఎత్తు ఎంత ఉండాలి ................................................ 104
తాపీ మేస్త్రీలకూ వాస్తు... !................................................ 106
ఇంటి పునాదికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ........................ 108
గృహ నిర్మాణం మధ్యలో ఆగిపోతే ఏం చేయాలి?............... 109
గృహ నిర్మాణము - వాస్తు.................................................. 112
పూజమందిరం వాస్తు......................................................... 112
సింహద్వారం - వాస్తు ........................................................ 131
సింహద్వారం ఏ దిశలో ఉండాలి? ...................................... 131
సింహద్వార ప్రాముఖ్యత .................................................... 131
16 విధాలుగా సింహద్వారాలు ........................................... 140
సింహద్వారం ఎటువైపు ? .................................................. 143
మీ పేరును బట్టి ఇంటి సింహ ద్వారము ............................ 146
“దిశావర్గ ఫలితములు” ...................................................... 152
మనుష్య ద్వారము ............................................................. 154
ప్రధాన ద్వారముల ఏర్పాటు ............................................... 156

ప్రహరీ గోడ - గేట్లు - వాస్తు ........................................ 158
ప్రహారిగోడ .............................................................. 158
బెడ్‌రూమ్ / పడక గది - వాస్తు ................................... 169
పడక గది ఎటువైపు ఉంటే మంచిది? ............................ 170
బెడ్‌రూమ్ చతురస్రంగా ఉండాలా? ................................ 171
పడకగదిలో తల ఎటువైపు పెట్టాలి ................................ 174
బెడ్‌రూమ్స్‌లో అద్దాలు ఉండకూడదా? ............................ 175
మాస్టర్ బెడ్‌రూమ్‌ను ఇంటి యజమానే వాడుకోవాలా? ...... 176
ఈశాన్య బెడ్‌రూమ్‌లో గర్భవతులు ఉండకూడదా? .......... 178
తలను దక్షిణ దిశగానే ఉంచాలా? ................................... 180
ఏ వస్తువులు పడకగదిలో ఉండకూడదు? ......................... 182
ఆగ్నేయభాగంలో బెడ్‌రూమ్ కలహాలకు కారణమా? .......... 184
వాస్తు ప్రకారం బెడ్‌రూమ్‌కు ఏ రంగులు వాడాలి? ............ 185
బెడ్‌రూమ్‌లో భార్యాభర్తల పెండ్లినాటి ఫోటో ...................... 187
పై అంతస్తులలో ఇంటి పెద్ద బెడ్‌రూమ్ ఉండవచ్చా? ....... 188
బెడ్‌రూమ్‌లో దేవుని పటాలు ........................................ 189
నూతన దంపతుల బెడ్‌రూమ్‌లో తెల్లని దుప్పటి............... 190
నిద్రించవలసిన దిశలు - వాస్తు........................................ 191
కుటుంబ సభ్యులు నిద్రించే అనువైన దిశలు ..................... 193
నిద్రలేవగానే ఏ దిక్కును చూడాలి?.................................. 199
పిల్లల బెడ్‌రూం - వాస్తు .................................................. 195
అతిథి గది - వాస్తు.......................................................... 201
లాకర్ గది - వాస్తు ........................................................ 203
సేవకులు, పనివారి ప్రత్యేక గది - వాస్తు ........................... 205
వంటగది/కిచెన్ - వాస్తు.................................................. 206

వంట ఆగ్నేయంలోనే లేదా వాయువ్యం ............................ 207
కిచెన్‌లో పూజగది శాస్త్రసమ్మతం కాదు ............................ 209
వంట సమయంలో తూర్పు దిశవైపే ఉండాలా? ................ 212
ఈశాన్యంలో వంటచేస్తే ఖర్చుల మోతేనట ........................ 214
వాయువ్య దిశ వంటగది శాస్త్రసమ్మతమే .......................... 215
ఓపెన్ కిచెన్ సమ్మతమేనా? ................................................ 217
డైనింగ్ హాల్ - వాస్తు ............................................................ 219
లివింగ్ రూమ్ - వాస్తు ........................................................ 227
స్టడీ రూమ్ - వాస్తు ............................................................ 233
స్టడీ రూమ్ - వాస్తు ............................................................ 236
జంక్ స్టోర్ రూమ్ ................................................................ 238
దిష్టిబొమ్మ... గణపతి... హనుమంతుడు... ........................ 239
స్నానాల గది / బాత్ రూమ్ - వాస్తు .................................. 240
మెట్ల అమరిక - వాస్తు ........................................................ 244
మెట్లలోని రకాలు .................................................................. 245
మెట్ల నిర్మాణం ఏ విధంగా జరగాలి? ................................ 247
ద్వారాలకు ఎదురుగా మెట్లు ఉండకూడదా? ...................... 248
మెట్ల క్రింద నిర్మాణాలు .................................................... 249
తూర్పు ఆగ్నేయంలో మెట్ల నిర్మాణం ................................ 251
మెట్ల నిర్మానానికి పిల్లర్ అవసరమా? .................................. 252
పడమరదిశ మధ్య భాగాన మెట్ల నిర్మాణం ........................ 254
'ఎల్' ఆకారంలో మెట్ల నిర్మాణం ........................................ 255
సెల్లార్‌కు వేరే స్టెయిర్‌కేస్ ఉపయోగించాలా? .......................... 257
అభివృద్ధిని ఆటంకపరచే మెట్ల నిర్మాణం .......................... 258
ఈశాన్యంలో మెట్ల నిర్మాణం చేయవచ్చా? .......................... 260

పెద్ద నిర్మాణాల విషయంలో మెట్ల నిర్మాణం ..................... 262
గోడల నిర్మాణం - వాస్తు ..................... 263
ద్వారముల నిర్మాణం - వాస్తు ..................... 264
శుభాన్ని కలిగించే ద్వారాల సంఖ్య..................... 266
కీడును కలిగించే సంఖ్య గల ద్వారములు ..................... 267
ద్వారాలు లేదా గేట్ల సంఖ్య ..................... 269
కిటికీల అమరిక - వాస్తు ..................... 272
నైఋతిలో కిటికీలు ఉండకూడదా? ..................... 273
ఈశాన్యంలోని కిటికీలకు అద్దాలు ఉండకూడదా? ..................... 274
పశ్చిమ వాయువ్యాన కిటికీ ..................... 276
కిటికీలు - ఆరోగ్యం ..................... 277
వెంటిలేటర్లు ..................... 279
బాల్కని - వాస్తు ..................... 280
ఇంటికప్పు - వాస్తు ..................... 284
పార్కింగ్ - వాసు ..................... 287
గ్యారేజ్ - వాస్తు ..................... 289
డ్రైనేజి - వాస్తు ..................... 291
క్రీడాస్థలాల పక్కన ఇల్లు నిర్మించుకోవచ్చా? ..................... 293
పెంపుడు జంతువులు - వాస్తు..................... 294
ఇంటి ఆవరణలో చెట్ల పెంపకం - వాస్తు ..................... 295
గృహ నిర్మాణానికి పనికిరాని చెట్లు - వాస్తు..................... 305
నక్షత్ర జాతకులు ఉపయోగించరాని వృక్షముల కలప ..................... 306
వీధిపోటు / వీధి శూల - వాస్తు ..................... 307
శుభకరమైన వీధి పోటు గురించి ..................... 318
వాస్తు శాస్త్ర రీత్యా గృహము నిర్మాణం కానప్పుడు..................... 318


గృహము వాస్తు శాస్త్ర రీత్యా నిర్మితమై చెడు వీధి పోటు తగిలినచో .. 319
వాస్తు పాటించని గృహము చెడు వీధి పోటు తగిలినచో...... 319
రోలు రోకలి ఎక్కడ ఉండాలి? ........................................ 323
ఈశాన్య వీధిపోటు ........................................................ 327
వీధి శూల/వీధి పోటుల వల్ల కలిగే శుభ - అశుభములు .... 330
బహుమతులు - వాస్తు ...................................................... 332
బహుమతిగా ఇవ్వకూడని వస్తువులు ................................ 333
అదృష్టాన్ని పెంచే బహుమతులు ...................................... 335
అద్దె ఇల్లు - వాస్తు .......................................................... 338
ఇంటి రంగులు - వాస్తు .................................................. 344
వాస్తు ప్రకారం ఏ రూమ్‌కి ఏ రంగు ? .............................. 347
లైటింగ్ - వాస్తు ............................................................ 349
సంపద - వాస్తు.............................................................. 350
తాళం కప్ప - వాస్తు ........................................................ 353
విండ్ చైమ్స్ .................................................................. 357
గృహాలంకరణ - వాస్తు .................................................. 356
దిక్కులు - రంగులు ........................................................ 356
పెయింటింగ్స్, శిల్పాలు .................................................. 356
విద్యుత్ ఉపకరణాలు...................................................... 357
కర్టెన్లు .......................................................................... 358
అద్దం ............................................................................ 358
ఇన్‌డోర్ ప్లాంట్స్ ............................................................ 359
ఫ్లోరింగ్ .......................................................................... 360
సీలింగ్............................................................................ 360
లైటింగ్ .......................................................................... 360

భారమయ్యే భవంతులు ........................................ 361
గృహ ప్రవేశం - వాస్తు ........................................ 362
గృహప్రవేశమునకు శుభాశుభములు ........................................ 366
గృహప్రవేశములకు వృషభ చక్రశుద్ధి ........................................ 368
గృహప్రవేశమునకు కలశ చక్రశుద్ధి ........................................ 371
నూతన గృహ ప్రవేశమునకు కావలసిన వస్తువులు ............ 373
బీరువాపై దేవుని ఫొటోలు ........................................ 374
సెప్టిక్ ట్యాంక్ - వాస్తు ........................................ 375
ఓవర్‌హెడ్ ట్యాంక్ - వాస్తు ........................................ 376
వరండా - వాస్తు ........................................ 377
వెచ్చని కౌగిలికి ఆహ్వానం టెడ్డీబీర్ ........................................ 378
చెప్పుల స్టాండు - వాస్తు ........................................ 379
సెల్లార్/నేలమాళిగ/బేస్‌మెంట్ - వాస్తు ........................................ 384
చిరిగిన దుస్తులు - వాస్తు ........................................ 388
దుకాణాలకు వాస్తు విజ్ఞానం ........................................ 389
యంత్రములు అంటే ఏమిటి ........................................ 390
మత్స్య యంత్రము ........................................ 391
శ్రీ వాస్తు పురుష మహా యంత్రము !! ........................................ 394
వివాహబంధానికి తగిన వాస్తుసూత్రాలు ........................................ 396
కళ్యాణ మండపాల నిర్మాణంలో వాస్తు ........................................ 397
వధూవరుల గదులు ఏఏ దిక్కులలో ఉండాలి? ................ 399
వాస్తు ప్రకారం దాయాదులు ఇండ్లు ఎలా పంచుకోవాలి? 400
గృహంలో మంచం వేసుకోవలసిన పద్దతి ........................ 401
ఇంట్లో పిల్లుల్ని పెంచవచ్చా? ........................................ 403
సుఖశాంతులను ఇచ్చే 42 × 42 ........................................ 404

అన్న ఇంటిని తమ్ముడు కొనకూడదా? .............................. 405
వాస్తు ప్రకారం స్నానం ఇలా చేయాలట ........................... 406
వాస్తుప్రకారం స్నానం విధులు .................................... 406
పక్షుల జంటలు - భార్యా భర్తలు .................................... 408
భార్య గర్భవతిగా ఉంటే నూతన గృహ నిర్మాణం చేయకూడదా? 409
వీరికి పనెక్కువ కోరికలు తక్కువట! ................................ 410
నుదుట విభూది చేతిలో డబ్బు ..................................... 411
ఒకే ఆవరణలో రెండు ఇళ్లు నిర్మించవచ్చా? ...................... 411
జిల్లేడుమొక్కను ఇంట్లో పెంచుకోవచ్చా? ......................... 412
గృహ నిర్మాణంలో కొత్త కలపనే వాడాలా?........................ 414
తులసి కోటకు చుట్టూ ప్రదక్షిణకు ఖాళీ వదలాలా? .......... 415
ఆ గది ఆకారం గుండ్రంగా ఉంటే ఏమవుతుంతో తెలుసా?416
కిచెన్‌లో చీపుర్లు, నిచ్చెనలను ఉంచకూడదట!.................... 417
ఉచ్చస్థానాలు - నీచస్థానాలను ఏ విధంగా గుర్తించాలి?...... 418
గృహ నిర్మాణంలో ఆపకూడనివి... ................................... 419
వాస్తు శాస్త్రం మరియు ఫెంగ్ షుయ్ మధ్య వ్యత్యాసం ఏమిటి?420
ఆరోగ్యానికి, ఆనందానికి ఫెంగ్‌షుయ్ సూత్రాలు ............. 420
తాబేలు బొమ్మను ఇంట్లో ఉంటే ఏం జరుగుతుంది? ........ 422
సంపదలిచ్చే లాఫింగ్ బుద్ధా ............................................ 424
ఉద్యోగ అవకాశం కోసం.................................................. 427

# వాస్తు ప్రాథమిక విషయాలు

## వాస్తు అంటే ఏమిటి?



వాస్తు అనేది నిర్మాణాల శాస్త్రం లేదా నిర్మాణంలో సమతులిత శక్తి క్షేత్రాన్ని సృష్టించడం వాస్తు అంటారు. ఇది నిర్మాణంలో ప్రతికూల మరియు సానుకూల శక్తుల మధ్య సమతుల్యతను కొనసాగించే ఒక కళ. లేదా వాస్తు అంటే మన అభివృద్ధికి లేదా మనశ్శాంతికి అనువైన నిర్మాణము అని చెప్పవచ్చును. అంటే వాస్తురీత్యా నిర్మించబడిన గృహములో నివసించువారికి మానసిక ప్రశాంతత కలుగుతుంది అని ఒక నమ్మకము. వాస్తు రీత్యా నిర్మించబడిన ఇంటిలోని వ్యక్తులు వారు కోరుకున్న విధంగా వారికి కావలసినవి దక్కుతు ఆనందంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో కలసి జీవిస్తారు.

## వాస్తు లక్ష్యం ఏమిటి?

ఇంటి నిర్మాణాన్ని ప్రకృతితో అనుసంధానించడం వాస్తు లక్ష్యం. ఇది డిజైన్, లేఅవుట్, కొలతలు, భూమి తయారీ, అంతరిక్ష అమరిక మరియు ప్రాదేశిక జ్యామితి సూత్రాలను వివరిస్తుంది.


# వాస్తు ఎప్పుడు పుట్టింది?

వాస్తు శాస్త్రం యొక్క మూలాన్ని అనేక వేల సంవత్సరాల నుండి గుర్తించవచ్చు. అధర్వ వేదంలో భాగమైన స్థాపత్య వేదం నుండి వాస్తు ఉద్భవించిందని నమ్ముతారు. ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే, ఈ కళకు సంబంధించిన సూచనలు రామాయణం మరియు మహాభారతం యొక్క గొప్ప భారతీయ ఇతిహాసాలలో కనుగొనబడ్డాయి.

ఈ విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రారంభ సూత్రాలు సూర్యుని స్థానం ఆధారంగా రూపొందించబడ్డాయి. సూత్రాలు ఎక్కువగా వాస్తుశిల్పం, నిర్మాణం మరియు శిల్పాల చుట్టూ తిరుగుతాయి. ఇవి ఒక తరం నుండి మరొక తరానికి మాటలతో లేదా చేతితో వ్రాసిన మోనోగ్రాఫ్‌ల ద్వారా పంపించబడ్డాయి అని భావించబడుతుంది.

# వేదంకాలం నాడు కూడా వాస్తుశాస్త్రం ఉన్నదా?

వాస్తు ఈనాటిదికాదు.. రాజుల కాలం నుంచే ఉంది. ప్రతి రోజు కొలువులో ఒక జ్యోతిషునితో పాటు ఒక వాస్తు పండితుడు కూడా ఉండేవాడు. మహారాజు ఏ నిర్మాణం చేయాలన్నా వాస్తు పండుతుల సూచనలు పాటించినట్లు చారిత్రక ఆధారాలు లభిస్తున్నాయి. అంతే కాదు.... వాస్తు వేదకాలం నాటిది అని చెప్పేందుకు ఆధారంగా పలు



తాళపత్ర గ్రంథాలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.


క్రైస్తవ, ముస్లిం మత గ్రంథాలలో కూడా ఇల్లు, దాని నిర్మాణ బాగోగులు గురించిన సమాచారం ఉండడం గమనించదగిన విషయం.


## వాస్తు ఎందుకు ముఖ్యమైనది?

వాస్తు శాస్త్ర నియమాల ప్రకారం నిర్మించిన భవనం అందులోని నివాసితులకు ఆరోగ్యం, ఆనందం, సంపద మరియు శ్రేయస్సును ఇస్తుంది. సరైన జ్ఞానంతో వాస్తుశాస్త్ర ప్రకారం నిర్మించిన గృహంలోని నివాసులు వారిలో దాగి ఉన్న నిజమైన సామర్థ్యాన్ని గ్రహించగలుగుతారు అని ఒక నమ్మకము.

## వాస్తు పురుషుని సృష్టి

పూర్వకాలంలో అంధకాసురడనే రాక్షసుడు ముల్లోకాల వాసులను ముప్పతిప్పలు పెట్టుచుండెను. అప్పుడు లోక సంరక్షణార్థం పరమేశ్వరుడు





ఆ రాక్షసునితో యుద్ధం చేశాడు. ఆ సమయంలో శివుని లలాటం నుండి రాలిన ఒక చెమట బిందువు భూమిపై పడి దాని నుండి భయంకరమైన కరాళ వదనంతో ఒక గొప్ప భూతం ఉద్భవించి క్రమక్రమంగా భూమి, ఆకాశాలను ఆవరించ సాగింది. ఆ మహాభూతాన్ని చూసిన ఇంద్రాది దేవతలు భయ భ్రాంతులయ్యారు. బ్రహ్మదేవుని శరణువేడారు. సమస్త భూతములను సంభవించువాడు, సర్వలోక పితామహుడు అయిన బ్రహ్మ దేవతలను ఊరడించి ఆ భూతమును అధోముఖంగా భూమి యందు పడవేసే విధానం చెప్పాడు. బ్రహ్మదేవుని ఆనతి ప్రకారం దేవతలందరూ ఏకమై ఆ భూతమును పట్టి అధోముఖంగా క్రిందకు పడవేశారు.

ఆ భూతం భూమిపై ఈశాన్య కోణమున శిరస్సు, నైరుతి కోణమున పాదములు, వాయువ్య, ఆగ్నేయ కోణాలందు బాహువులు వుండునట్లు అధోముఖంగా భూమిపై పడింది. అది తిరిగి లేవకుండా దేవతలు దానిపై ఈ విధంగా కూర్చున్నారు.

| | | |
|---|---|---|
| శిరస్సున | – | శిఖి (ఈశ) |
| దక్షిణ నేత్రమున | – | సర్జన్య |
| వామనేత్రమున | – | దితి |

| | | |
|---|---|---|
| దక్షిణ శ్రోత్రమున | – | జయంత |
| వామ శ్రోత్రమున | – | జయంత |
| ఉరస్సున (వక్షమున) | – | ఇంద్ర, అపవత్స, అప, సర్ప |
| దక్షిణ స్తనమున | – | ఆర్యమా |
| వామ స్తనమున | – | పృధ్వీధర |
| దక్షిణ భుజమున | – | ఆదిత్య |
| వామ భుజమున | – | సోమ |
| దక్షిణ బాహువున | – | సత్య, భృశ, ఆకాశ, అగ్ని, పూషా |
| వామ బాహువున | – | పాప యక్ష, రోగ, నాగ, ముఖ్య, భల్లాట |
| దక్షిణ పార్శ్వకామున | – | వితధి, గృహక్షత |
| వామ పార్శ్వకామున | – | అసుర, శేష |
| ఉదరమున | – | వినస్వాన్, మిత్ర |
| దక్షిణ ఊరువున | – | యమ |
| వామ ఊరువున | – | వరుణ |
| గుహ్యమున | – | ఇంద్ర జయ |
| దక్షిణ జంఘమున | – | గంధర్వ |
| వామ జంఘమున | – | పుష్పదంత |
| దక్షిణ జానువున | – | భృంగరాజ |
| వామ జానువువున | – | సుగ్రీవ |
| దక్షిణ స్ఫిచి | – | మృగబు |
| వామ స్ఫిచి | – | దౌవారిక |
| పాదముల యందు | – | పితృగణము |

ఇంత మంది దేవతల తేజస్సముదాయంతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న ఆ భూతాకార అద్భుతాన్ని తిలకించిన బ్రహ్మ దేవుడు దాన్నే 'వాస్తు పురుషుడు'గా సృష్టిగావించాడు.

## వాస్తు పురాణం

భాద్రపద బహుళ తదియ, మందవారం, కృత్తికా నక్షత్రము, వ్యతీపాత యోగము, భద్రనా కరణము గుళికతో కూడిన కాలంలో ఆ వాస్తు పురుషుడు జన్మించాడు. ఏ అపకారం చేయని నాపై అధిష్ఠించి ఈ దేవతలు పీడించుచున్నారు. వీరినుండి నన్ను కాపాడమని వాస్తు పురుషుడు బ్రహ్మ దేవున్ని వేడుకున్నాడు.

అప్పుడు బ్రహ్మదేవుడు సంతోషించి 'వాస్తు పురుషా! గృహములు నిర్మించునప్పుడు, త్రివిధమయిన గృహ ప్రవేశ సమయములందు, గ్రామ, నగర, పట్టణ, దుర్గ దేవాలయ, జలాశయ, ఉద్యానవన నిర్మాణ సమయ ములందు ముందుగా నిన్నే పూజిస్తారు. అలా పూజించని వారికి దరిద్రముతో పాటు అడుగడుగునా విఘ్నములు చివరకు మృత్యువు కూడా సంభవించు'నని వాస్తు పురుషునికి వరమిచ్చాడు.

అంతేగాక వాస్తు పురుషుని పై అష్టదిక్కులలో వున్న దేవతలు తృప్తి పొందు విధంగా ఆయా స్థలాలలో నివసించే దేవతలు వారివారి విధులు నిర్వహించుట వలన గృహస్థులకు సర్వ సుఖములు, సత్ఫలితులు కలుగునట్లు ఆశీర్వదించాడు.

బ్రహ్మదేవుని ఆశీస్సుల ప్రకారము : ఈశాన్యమున – ఈశ్వరుడు (ఈశ), ఆగ్నేయమున – అగ్ని, నైరుతిన – నిర్రృతి, వాయువ్యమున –

వాయువు, తూర్పున – ఆదిత్యుడు, దక్షిణమున – యముడు, పశ్చిమమున – వరుణుడు, ఉత్తరమున – కుబేరుడు (సోమ). అష్ట దిక్కులలో అధిష్టించిన ఈ దేవతలు తృప్తి చెందే విధంగా నిర్మాణ క్రమం వుంటే ఆ గృహంలో నివసించే వాళ్లు సర్వసుఖ సంపదలను పొందుతారు. ఇదీ వాస్తు పురాణం.



ఈశాన్యములో పూజలు, పవిత్రకార్యములు ఆగ్నేయమున అగ్నిదేవునికి సంబంధించిన వంటావార్పు నైరుతిన ఆయుధ సామాగ్రి, వాయు వ్యమున స్వతంత్రాభిలాష చిహ్నములు, తూర్పున ఆదిత్యునికి ప్రీతికరమైన పనులు, యమస్థానమైన దక్షిణము శిరస్సు ఉంచి నిద్రించుట, కుబేర స్థానమైన ఉత్తరాన్ని దర్శిస్తూ మేలుకొనుట, వరుణ స్థానమైన పశ్చిమాన పాడి పశువులను పెంచుట మొదలైన విధులు ఆయా దిక్కుల్లో ఉన్న దేవతలకు తృప్తిని కల్గిస్తాయి. ఈ సారాంశాన్ని 'వాస్తు శాస్త్రం' నియమాలు మనకు వెళ్ళడిస్తున్నాయి.

గృహ నిర్మాణాలు చాలా రకాలు. వీటిలో మనుష్యోప యుక్తములు. పశువులకు సంబంధించిన నిర్మాణాలు. పక్షులకు సంబంధించిన నిర్మాణాలు దేవతలకు సంబంధించిన నిర్మా ణాలు ఇలాగ అనేక విధాలుగా వున్నాయి. వాస్తు శాస్త్రకర్తలు నిర్మాణాలను ముఖ్యంగా 4 భాగాలుగా విభజించారు. (1) సాధారణ మనుష్య నివాసములు (2) ప్రభు నిర్మాణములు (3)


దేవతా నిర్మాణములు (4) సర్వసాధారణ ప్రజోపయోగ నిర్మాణాలు. సామాన్యంగా ప్రతి గృహస్థులకు అవసరమైన సదుపాయములను గురించి మార్పులతో నిర్మాణాలు చెప్పబడియున్నవి.

## మంచి జీవనం కోసం వాస్తు

వాస్తు వేలాది సంవత్సరాలుగా చాలా భారతీయ గృహాలలో అంతర్భాగంగా ఉంది. సంవత్సరాలుగా, ఈ నిర్మాణ శాస్త్రం ఇళ్ళు మరియు కార్యాలయాల యొక్క ప్రతి అంశాన్ని కవర్ చేయడానికి అభివృద్ధి చెందింది. కన్సల్టెంట్స్ ఈ రోజు కిచెన్ కోసం వాస్తు, బెడ్ రూమ్ కోసం వాస్తు, పూజా రూమ్ కోసం వాస్తు, మరియు మెట్ల కోసం కూడా అందిస్తున్నారు.

ప్రకృతి యొక్క ఐదు అంశాలను ఉంచడం ద్వారా ఉత్తమమైన ఉపయోగం మరియు భరోసా ఇవ్వడం ద్వారా వాస్తు జీవితాలను మెరుగు పర్చడానికి సహాయపడుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ అంశాలలో సమతుల్యత లేకపోతే, ఇది సాధారణంగా ప్రతికూలత మరియు ఇంటి సభ్యుల జీవన పరిస్థితులలో అస్తవ్యస్థాన్ని చూపుతుంది.

కాబట్టి, మీ స్థలం ఎంత పెద్దది లేదా చిన్నది అయినా, ప్రకృతి శక్తుల ప్రయోజనాలను ఉపయోగించుకోవటానికి వాస్తు నిజంగా మీకు సహాయపడుతుంది.




## వాస్తుకు అనుకూలంగా గృహ నిర్మాణం తప్పనిసరా?

ప్రతి ఇంటిని వాస్తు సూత్రంపై నిర్మించాలన్న ఖచ్చితమైన నియమం లేదు. వాస్తు ప్రకృతితో ఇంటి సంబంధాన్ని పెంచుతుంది. అంతేకాక, వాస్తును అనుసరించిన వ్యక్తులు సానుకూల ఫలితాలను పొందుతారు.

## పంచభూతాలకు ప్రాముఖ్యతనిచ్చే వాస్తు

మానవుని జీవనాన్ని శాసించేవి, సృష్టికి మూలమైనవి పంచ భూతాలు. భూమి, నీరు, ఆకాశము, అగ్ని, గాలి.. వీటిని సక్రమంగా



ఉపయోగించటం ద్వారానే మానవుడు తన ఆరోగ్యకరమైన జీవితానికి బంగారు బాటలు వేసుకుంటాడు. అలానే మనం ఒక స్థలం కొన్నా, ఒక ఇల్లు కొన్నా సుఖమైన జీవితాన్ని ఆ ఇంట్లో సాగించాలంటే అవే పంచభూతాలు కొన్న ఆ ప్రదేశాలలో వాస్తు పరంగా ఉండి తీరాలి. అలా ఉంటేనే ఆ ప్రదేశాన్ని కచ్చితమైన వాస్తుతో ఉన్న స్థలం లేదా ఇల్లు అంటాం. అలాంటి చోట శుభకరమైన ఫలితాలు ఉంటాయి.

వాస్తు ప్రకారం గృహ నిర్మాణాన్ని చేపట్టేవారు ప్రకృతికి సంబంధించిన పంచభూతాలకు సైతం తప్పక ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే వాస్తుశాస్త్రం పంచభూతాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. అదేసమయంలో పంచ భూతాలకు హిందూ శాస్త్రంలో మంచి ప్రాధాన్యత ఉన్నది.

పంచ భూతాలుగా మనం పేర్కొనే ఆకాశం, భూమి, గాలి, నీరు, నిప్పులకు తగిన ప్రాధాన్యం ఇస్తూ గృహాన్ని నిర్మించడం వల్ల ఆ గృహస్థులు ఎప్పుడూ సఖల బోగాలతో వర్ధిల్లుతారని వాస్తుశాస్త్రం పేర్కొంటోంది. పంచ భూతాలకు అధిదేవతలైనవారి ప్రాముఖ్యాన్నిబట్టి గృహనిర్మాణం జరగడం ముఖ్యమని వాస్తుశాస్త్రం చెబుతోంది. ఇందులో భాగంగా పంచభూతాల అధిపతులకు అనుగుణంగా ఇంటిని నిర్మించుకున్నట్లైతే గ్రహాల అనుగ్రహంతో యజమానులకు శుభ ఫలితాలు లభిస్తాయని కూడా వాస్తు శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు.

ఉదాహరణకు నిప్పుకు అధిపతి అగ్నిదేవుడు కాబట్టి వంటింటిని నిర్మించేటప్పుడు అగ్నిదేవునికి ఇష్టమైన దిక్కును అనుసరించి వంటగదిని అమర్చటం చేస్తే మంచి ఫలితాలను సంభవిస్తాయని వాస్తు శాస్త్రం

చెబుతోంది. వాస్తు శాస్త్రం రీతిగా పరిశీలిస్తే పంచభూతాల ఆధారంగా ప్లేస్‌మెంట్‌ను నిర్మించుకోవాలి. దీనిప్రకారం వంటగది సూర్యుడు ఉదయించే దిక్కు తూర్పు వైపు ఉండటం మంచిది.

సూర్యరశ్మి వంటగదిపై నుంచి గృహంలోని అన్నీ ప్రాంతాలకు వ్యాపించటం వల్ల సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయి. మొక్కలు పెంచటంలో కూడా సూర్యరశ్మికి అనుగుణమైనటువంటి ప్రాంతాలలో కలప మొక్కలను పెంచితే దుష్టశక్తులు ఇంటి దరిచేరవు. అంతేగాక అభివృద్ధి సూచనలు కూడా అధికంగా కానవస్తాయి.

ఒక్కో ప్రదేశాన్ని బట్టి ఈ పంచభూతాలు అన్నీ సరిగా అమరక పోవచ్చు. ఆ ప్రభావం కారణంగా వాటిలో నివసించే వారికి రకరకాలైన అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. అలాంటపుడు వాస్తు నిపుణులని కలిసి ఆయా ప్రదేశాలనిగాని, ఇళ్లనుగాని పరిశీలింప చేసుకొని ఏవైతే సరిగాలేవో వాటిని శాస్త్ర ప్రకారం సమతుల్యంగా చేయంచుకొని సుఖమైన జీవితాన్ని గడపవచ్చు. ఉదాహరణకి కొన్న స్థలంలోగాని, ఇంటిలోగాని



ఏదైనా భాగం కోత ఏర్పడితే ఒక విధంగా, నీటి సమస్య అయితే మరో విధంగా, ఇంటి కప్పు దోషం అయితే ఇంకో విధంగా, వంటగదుల్లో ఫ్లాట్‌ఫాంల అమరికలో దోషాలుంటే వేరే విధంగా, స్థలంలో గాలి, వెలుతురు సరిగా లేకుంటే ప్రమాద ఘంటికలు మోగుతుంటాయి. ఏవైనా దోషాలుంటే వాటిని చక్కగా వాస్తు ప్రకారం సరిచేయవచ్చు.

భారతీయ వాస్తు శాస్త్రం ప్రకారం పంచ భూతాలకు తగిన దిక్కులకు ప్రాముఖ్యత ఇవ్వడం పరిపాటిగా వస్తోంది. దీనిప్రకారం ఏయే దిక్కులు మంచి ఫలితాలను అందిస్తాయంటే..

తూర్పు- గృహంలో శాంతి, ఆరోగ్యం, సంపద చేకూరటం.

పడమర- సంతానాభివృద్ధి, స్వచ్ఛత, అభివృద్ధి.

ఉత్తరం- వ్యాపార అభివృద్ధి, మంచి భవిష్యత్తు.

దక్షిణం- అదృష్టం, వినోదం, కీర్తి.

వాయువ్యం- తండ్రికి మంచి అభివృద్ధి సూచకాలు, అధిక ప్రయాణాలు.

నైఋతి- తల్లికి సౌఖ్యం, వివాహ సఫలం.

ఈశాన్యం- వృత్తి పరమైన అభివృద్ధి.

ఆగ్నేయం-అదృష్టం.

## వాస్తు ప్రకారం ఏ మాసంలో గృహ నిర్మాణము చేపట్టాలి?

వాస్తు పురుషుడు భాద్రపద బహుళ తదియ శనివారం కృత్తికా నక్షత్రం నందు వ్యతీపాత యోగం నడుచుచుండగా భద్ర కరణముల యొక్క మధ్యభాగమున వాస్తు పురుషుని ఉద్భవం జరిగింది.

**స్థిర వాస్తు పురుషుడు:-** వాస్తు పురుషుడు అధోముఖంగా శయనిస్తూ

ఈశాన్యంలో తల ఉంచి (వాస్తు పురుషుని శిరస్సు) పాదాలు నైరుతి భాగంలో ఉంటాయి. వాయువ్య, ఆగ్నేయ దిక్కులలో భుజాలు, మధ్య భాగంలో వక్ష స్థలం, హస్తాలు ఉంటాయి. ఈ వాస్తు పురుషున్ని స్థిర వాస్తు పురుషుడు అంటారు.


**చర వాస్తు పురుషుడు:–** స్థిర వాస్తు పురుషుడే సూర్య సంచారాన్ని బట్టి చరవాస్తు పురుషునిగా సంచరిస్తాడు. ఈశాన్య దిక్కు నుండి తూర్పుకి సంచరిస్తాడు. వాస్తుపురుషుని ఎడమ భాగం అంటే ఎడమవైపుగా తిరిగి శయనించి సూర్యుడున్న రాశిలో పాదాలు ఉంచి దానికి సప్తమరాశిలో తల ఉంచి నాలుగు దిక్కులకు పరిభ్రమిస్తాడు. కన్య,తుల, వృశ్చిక రాశులలో సంచరించేటప్పుడు తూర్పు శిరస్కుడుగాను, భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక మాసాలలో సంచరిస్తాడు.

**తూర్పు శిరస్కుడు:–** భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక మాసాలలో వాస్తు పురుషుడు తూర్పున శిరస్సు, పడమర పాదాలు ఉంచి ఎడమప్రక్కగా శయనిస్తాడు. కాబట్టి వాస్తుపురుషుని పూర్ణదృష్టి దక్షిణ దిశ యందు, పాదదృష్టి పడమర దిక్కున పడును. అందుచే భాద్రపద, ఆశ్వయుజ, కార్తీకమాసాలలో దక్షిణ, పడమర సింహద్వారం కల ఇండ్లు నిర్మించు కోవచ్చును.

**దక్షిణ శిరస్కుడు:–** మార్గశిర, పుష్య, మాఘ మాసాలలో వాస్తుపురుషుడు దక్షిణ దిశలో శిరస్సును, ఉత్తరాన పాదాలు ఉంచి ఎడమప్రక్కగా శయనిస్తాడు. అతని పూర్ణదృష్టి పడమర దిశలోను, పాదదృష్టి ఉత్తర దిశగాను ప్రసరిస్తుంది. కాబట్టి మార్గశిర, పుష్య, మాఘమాసాలలో పడమర, ఉత్తర సింహద్వారం కల ఇల్లు కట్టటం మంచిది.

**పశ్చిమ శిరస్కుడు :-** ఫాల్గుణ, చైత్ర, వైశాఖ మాసాలలో వాస్తు పురుషుడు పడమర దిశలో శిరస్సును, తూర్పు దిశలో పాదాలు ఉంచి ఎడమపక్కగా శయనిస్తాడు. అతని పూర్ణదృష్టి ఉత్తర దిక్కునందు, పాదదృష్టి తూర్పుదిక్కునందు ప్రసరిస్తుంది. కాబట్టి ఫాల్గుణ, చైత్ర, వైశాఖ మాసాలలో ఉత్తర, తూర్పు సింహద్వారం కల ఇండ్లు నిర్మించుకోవచ్చును.

**ఉత్తర శిరస్కుడు :-** జ్యేష్ఠ, ఆషాడ, శ్రావణ మాసాలలో వాస్తు పురుషుడు ఉత్తర దిశయందు శిరస్సును, దక్షిణ దిశయందు పాదాలను ఉంచి ఎడమప్రక్కగా శయనిస్తాడు. అతని పూర్ణ దృష్టి తూర్పుదిశలోను, పాదదృష్టి దక్షిణ దిశలోను ప్రసరిస్తుంది. కాబట్టి జ్యేష్ఠ, ఆషాడ, శ్రావణ మాసాలలో తూర్పు, దక్షిణ సింహద్వారంకల ఇండ్లు నిర్మించుకోవచ్చును.





ఇంటి ముందు దేవాలయం ఉండకూడదు. అలాగే దేవాలయపు నీడ ఇంటిపై పడకూడదు. ఇది గమనించి ఇల్లు కొనేందుకు ప్రయత్నించండి.

# వాస్తు - స్థలములు

## వాస్తు ప్రకారం స్థలాన్ని కొనాలా?



ఇంటి నిర్మాణంలో స్థల ఎంపిక చాలా ముఖ్యమని వాస్తు శాస్త్రాలు పేర్కొంటు న్నాయి. ఇంటి స్థలాన్ని వాస్తురీత్యా ఎంపిక చేసుకోవడం ద్వారా శుభ ఫలితాలు దరిచేరుతాయని వాస్తు నిపుణులు అంటున్నారు. స్థల ఎంపిక లో ఏదేని లోపముండినట్లైతే అశుభ ఫలితాలు, ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన యజమానులకు అశాంతి కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయని వారు చెబుతున్నారు.

## గృహ నిర్మాణంలో 42 సౌకర్యాలు

1. వాస గృహము, 2. వంటిల్లు, 3. కూపము, 4. భోజన గృహము, 5. దేవతాగృహము, 6. గృహిణీ గృహము, 7. ఆయుధగృహము, 8. శయన గృహము, 9. వాసనాలయము, 10. హేమరత్నాలయము (విలువైన ఆభరణములను పెట్టుటకు గది) 11. హోమ కర్మ గృహము, 12. స్నానగృహము, 13. చరణాలయము, 14. నూతకాలయము, 15. దాసాలయము, 16. అనుచరాలయము, 17. గోశాల, 18. వాహనశాల, 19. బాలాలోకన మండపము (బాలురు ఆడుకొనుటకు కట్టెడు మండపము), 20. వివాహమండపము, 21. వస్త్రాచ్ఛాదన గృహము, 22.



కన్యకాలయము, 23. బాల గృహము, 24. విద్యాభ్యాస గృహము, 25. తైలాభ్యంగాది మండపము (తలంటు కొనుటకు కూర్చొనుదిమ్మ), 26. ఆస్థాన మండపము (ప్రభు నివాసమందలి నిర్మాణ విశేషము) 27. విలాస మండపము (వినోద కాలక్షేపమునకు తగిన నిర్మాణము), 28. విలాసిని మండపము (స్త్రీలతో కాలక్షేపముచేయుటకు తగిన మండపము) 29. అతిధి గృహము, 30. రక్షకాలయము (ఇంటి కాపలాదారుని గది), 31. పరివార గృహము (తనతో కూడి యుండు జనము), 32. యోహాగృహము, 35. ధాన్యకర్షన గృహము (దంపుడు శాల), 36. ధాన్యాగారము, 37. పుష్పమండపము, 38. సోపానములు, 39. నాట్య మండపము, 40. కుక్కుటావాసము, 41. మేషావాసము, 42. నిత్యార్చన మండపము అను 42 సౌకర్యములకు స్థానములు కల్పించి గృహ నిర్మాణం చేపట్టవలెనని చెప్పబడినది.

## మధ్యతరగతి గృహము నందు ఉండవలసిన సౌకర్యాలు

1. వాస గృహము, 2. వంటిల్లు, 3. కూపము (నుయ్యి), 4.

భోజన గృహము, 5. దేవతా గృహము, 6.శయన గృహము, 7. వాసనాలయము, 8. స్నానగృహము, 9. సూతకాలయము, 10. గోశాల, 11. వాహన గృహము, 12.వస్త్రాచ్ఛాదన గృహము, 13.విద్యాభ్యాస గృహము, 14. అతిథి గృహము, 15. ధాన్య కర్షనగృహము, 16. ధాన్యాగారము, 17. సోపానములు, 18. దధిమంథనము (పెరుగు చిలుకు ప్రదేశము) 19.జల క్షీర పాన ప్రదేశములు, 20. మూత్ర పురీషోత్సర్జన ప్రదేశము (మరుగుదొడ్డి) ఇవి విశాలములైన శాస్త్ర యుక్త గృహ నిర్మాణములు.

## కొనకూడని స్థలాలు

ఈశాన్యము తగ్గిన స్థలములను కొనకూడదు. ఇటువంటి స్థలాల్లో నివసించేవారికి ఎన్నో కష్టాలు ఎదురవుతాయి. వంశావృద్ధి క్షీణిస్తుంది. సమాజ గౌరవాన్ని కోల్పోవటం జరుగుతుంది.

స్థలానికి తూర్పు, ఉత్తర దిక్కులలో వేరే వారి స్థలాలు ఉంటే వారి స్థలాల నుండి మన స్థలంలోకి పారకుండా విధంగా చూసుకోవాలి. ఇలా ఇతరుల స్థలం మన స్థలంలోకి పారే విధంగా ఉంటే ఇటువంటి స్థలం నివసించటానికి మంచిది కాదు.



రెండు విశాలమైన స్థలముల మధ్య నున్న ఇరుకైన స్థలాన్ని కొన కూడదు. దీనివలన మనశ్శాంతి ఉండదు. ఎన్నో ఒత్తిడిలకు లోనవుతారు.

## గృహ నిర్మాణానికి పనికిరాని స్థలాలు

భారతీయ వాస్తు శాస్త్రాల ప్రకారం నాలుగు భుజముల్లో హెచ్చు తగ్గులు ఉన్న స్థలాలను ఇంటి నిర్మాణానికి ఎంచుకోకూడదు. నాలుగు భుజాల కంటే ఎక్కువ భుజాలు కలిగివున్న స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టడం వలన అశుభాలు కలుగుతాయని వాస్తు శాస్త్రాలు చెబుతు న్నాయి. చేట ఆకారంలో ఉన్న స్థలాలు కూడా ఇళ్ల నిర్మాణానికి మంచివి కాదు. ఇటువంటి స్థలాల్లో ఇంటి నిర్మాణం వలన ఆర్జించిన సంపద చేతిలో నిలవదు. ఈ పరిస్థితి క్రమంగా దారిద్ర్యానికి దారితీస్తుంది. నిరంతరం మానసిక అశాంతికి గురవుతారు.

స్థలం పొడవు ఎక్కువగా ఉండి, భుజములు హెచ్చుతగ్గులుగా ఉండే స్థలం కూడా గృహ నిర్మాణానికి అననుకూలం. ఇటువంటి స్థలంలో ఇంటి నిర్మాణం జరిగితే పశుహాని జరగడంతోపాటు, అనారోగ్యం బారిన పడుతుంటారు.

విసన కర్ర ఆకారం, లాగుడు బండి ఆకారం, డమరుకం, కుంభా కార, మద్దెలు, అర్ధ చంద్రాకారంలో ఉండే స్థలాలు కూడా ఇళ్లు నిర్మాణా నికి పనికిరావని వాస్తు శాస్త్రాలు చెబుతున్నాయి. ఇటువంటి స్థలాల్లో ఇళ్ల నిర్మాణం వలన ఆర్థిక పతనం, సుఖశాంతులు లోపించడం, భాగస్వాముల మధ్య వివాదాలు, దోపిడీలు వంటి దుష్పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.


స్థలములోని నాలుగు భుజములు హెచ్చుతగ్గులుగా ఉన్నా, నాలుగు భుజాల కంటే ఎక్కవ భుజాలు కలిగి ఉన్న స్థలం అశుభాలను కలిగిస్తుంది.

స్థలములో పొడవు ఎక్కువగా ఉండి, భుజములు హెచ్చు తగ్గులుగా ఉండే స్థలం మంచిది కాదు. ఈ స్థలంలో ఇంటి నిర్మాణం జరిగితే పశుహాని, అనారోగ్యం కలిగిస్తుంది.

## భూమి యొక్క ఆకారములు

భూమి యొక్క ఆకారములు 16 భేదములతో నుండునని మహర్షులు మన పురాణాలలో నిర్ణయించిరి.

అవి 1. ఆయాతము, 2. చతురస్రము, 3. వృత్తము, 4. భద్రాసనము, 5. చక్రము, 6. విషమబాహు, 7. త్రికోణము, 8. శకటాకృతి, 9. దండాకారము, 10. పణవాకారము, 11. మురజాకారము, 12. బృహన్ముఖము, 13. వ్యజనాకారము, 14. కూర్మ పృష్టాకారము, 15. ధనురాకారము, 16. శూర్పా కారములు.




**1.ఆయాతాకార స్థలము :** తూర్పు పడమరలుగాని, ఉత్తర దక్షిణములు గాని సమముగా నుండి అభిముఖ దిశ రెండింతలు పెరిగియున్న అట్టి స్థలమును ఆయాతము లేక దీర్ఘచతురస్రాకార స్థలమందురు. ఈ స్థలము, సకల కార్యములు సఫలమగునట్లును, సకల కోరికలు సిద్ధించునట్లును, అష్ట ఐశ్వర్యాలు పొందునట్లును చేయును.




**2. చతురస్రాకార స్థలము :** తూర్పు పడమరలు, ఉత్తర దక్షిణములు హెచ్చు తగ్గులు లేకుండ సమాన కొలతలు కలిగి యున్న స్థలమును, చతుర స్రాకార స్థలము అందురు. ఈ స్థలము దిన దినాభివృద్ధి నొంది ధన ధాన్యములు పొందునట్లు చేసి సకల ఐశ్వర్యాలు సమకూర్చును.



**3. వృత్తాకార స్థలము :** చంద్ర బింబము వలె గుండ్రముగా నున్న స్థలము వృత్తాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించువారికి ధన ధాన్యములు, జ్ఞానమును, ఆయురారోగ్య అష్టైశ్వర్యములు చేకూరును.



**4. భద్రాసనాకార స్థలము :** తూర్పు పడమరలు లేదా ఉత్తర దక్షిణములు సమాన కొలతలుండి మిగిలిన రెండు అభిముఖ దిశలు విల్లువలె వంగియుండి మూలలు కలిసిన స్థలమును భద్రాసనాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించు వారికి అన్ని కష్టనష్టాలే, సుఖ శాంతులుండవు.



**5. చక్రాకార స్థలము :** తూర్పు–పడమరలు లేదా ఉత్తర దక్షిణములు సమాన కొలతలు ఉండి విదిక్కులైన ఆగ్నేయం, నైఋతి,


వాయువ్య, ఈశాన్య మూలలు కలిగియున్న యెడల చక్రాకార స్థలమందురు. ఇట్టి స్థలములో నివసించు వారికి ధన నష్టము, పుత్ర నష్టము కలుగును. అన్ని నష్టాలే సుఖశాంతులుండవు.



**6. విషమాకార స్థలము :** నాలుగు దిక్కులలో ఏ ఒక్క దిక్కు కూడ మిగిలిన దిక్కులలో గల కొల తలకు సమానము కాని స్థలమును విషమాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించు వారికి దుఃఖ శోకములు, పరితాపములు నష్టాలు చాలా కలుగును.



**7. త్రికోణాకార స్థలము :** మూడు దిక్కుల కొలతలు కలిగి యుండి నాల్గవ దిక్కు కొలత లేనిచో అది ముక్కోణాకారము కలిగి యున్న స్థలము, ఇదియే త్రికోణా కార స్థలమన బడును. ఈ స్థలములందు నివసించువారు అధిక బాధలు, అరిష్టములు, నష్టములు పొందుదురు.




**8. శకటాకార స్థలము** : శకటమనగా బండి. మూడు విధములుగా అభిముఖములై యున్న రెండు దిక్కులు కలిగి యున్న స్థల ము శకటాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించు వారు ధననాశనము, ధాన్య నాశ నము, అనారోగ్యము, అసౌఖ్యము సర్వ నాశనమగుదురు.



**9. దండాకార స్థలము :** రెండు అభిముఖ దిశలు సమాన కొలతలు లేకుండ మిగతా రెండు దిశలు వాటి మూలలు కలిసిన దానిని దండాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించు వారికి ప్రతి కార్యము నందును తరుగుదలతో నష్టము జరుగుచుండును. అశుభములు ఎక్కువ కల్గుచుండును.

**10. పణవాకార స్థలము :** నాలుగు మూలలు అనగా ఆగ్నేయము, నైఋతి, వాయువ్యము, ఈశాన్యములు తరిగి, తూర్పు దక్షిణము పడమర ఉత్తర దిక్కులు పెరిగియున్న స్థలము పణవాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించు వారు అంధత్వము, అనారోగ్యము, దారిద్ర్యముతో ఎల్లప్పుడు బాధలు పడుచుందురు.





**11. మురజాకార స్థలము :** మురజ మనగా మృదంగము. రెండు దిక్కులు సమాన కొలతలు కలిగి యుండి అభిముఖ దిక్కులు మూలలతో కలిసి ఏటవాలుగా మొదటి రెండు దిక్కులు కలిసిన స్థలము మురజాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించు వారికి సంతాన నష్టము, సతినష్టము సంభవించును.



**12. బృహన్ముఖార స్థలము :** బృహన్ముఖము అనగా అనేక ముఖములు గలది అని అర్థం. మూడు దిక్కుల యందు స్థలము సమముగా నుండి నాల్గవ దిక్కు బాణమువలె వంపు దిరిగి వెలుపలకు చొచ్చుకు వెళ్ళి మూలలు కలిసిన స్థలము బృహన్ముఖాకార స్థలమనబడును. ఈ స్థలములో నివసించువారికి ధననష్టము, అభివృద్ధి నిరోధకములు ఎక్కువగా కలుగును.



**13. వ్యజనాకార స్థలము :** నియమాను సారము కొలతలు లేక విసన కర్ర, గొడ్డలి, జెండా వున్న స్థంబము, రైలు సిగ్నలు మొదలగు ఆకారములు గల స్థలము వ్యజనాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించు వారికి వృథా ఖర్చులు, వృథా ప్రయాస, ఫలితములేని పనులు ఎక్కువ.



**14. కూర్మపృష్ఠాకార స్థలము :** కూర్మ పృష్ఠమనగా తాబేలు వీపు అని అర్థము. ఒక దిక్కునందు స్థలము దీర్ఘముగా నుండి, మిగిలిన దిక్కులు విదిక్కులు కోణములుగా ఉండి కూర్మాకారమువలె వంగి యుండిన కూర్మ పృష్ఠాకార స్థలము అందురు. ఈ స్థలమున నివసించువారు దుఃఖ సాగరములో ఈదుచుందురు. అసౌఖ్యములు పొందుదురు.



**15. ధనురాకార స్థలము :** ధనువు అనగా విల్లు. ఒక దిక్కు పొడవుగా నుండి మిగిలిన దిక్కులు, విదిక్కులు విల్లువలె నుండి పొడ వుగా నున్న దిక్కును కలిసిన స్థలమును ధనురాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించు వారికి అపకీర్తి అన్యుల నుండి భయము కలుగును. ఆస్తులు, సంపదలు కరిగి అన్యాక్రాంతమగుదురు.



**16. శూర్పాకార స్థలము** : శూర్పాకార మన గా చేట వంటి ఆకారము. చేట వంటి ఆకా రము కలిగి యున్న స్థలమును శూర్పాకార స్థలమందురు. ఈ స్థలములో నివసించు వారికి ధననాశనము, వస్తునాశనము కలుగును. ఎంత సంపాదించినా నిలువ ఉండటం అసాధ్యం. క్రమంగా దారిద్ర్యానికి దారితీస్తోంది. నిరంతరం మానసిక అశాంతికి గురికావటం జరుగుతుంది.

## మరికొన్ని స్థలముల ఆకారములు



**మద్దెల ఆకార స్థలము :** మద్దెల ఆకారంగల స్థలంలో నివసించువారికి కళత్రవియోగం, బంధుమిత్ర నాశనం కలుగుతుంది. మద్దెల ఆకారంలో గల స్థలాలు భాగస్వాముల మధ్య వివాదాలను విడిపోయే ఆస్కారాలను అధి కంగా కలిగిస్తాయి.




**భద్రాసనాకార స్థలము :** దీర్ఘచతురస్రాకార ముగా యుండి, నాలుగు దిక్కులను 90°లతో ముందుకు పెంచిన స్థలము, నాలుగు మూల లను 90° కంటే హెచ్చు తగ్గులు లేకుండా అదిమి పట్టిన స్థలమును భద్రాసనా కార స్థలం అం టారు. ఇది శ్రేష్టమయిందే కాని, నివాస గృహములకు మంచిదికాదు.



**విసనకర్ర ఆకార స్థలము :** ఈ ఆకారములో నివసించు వ్యక్తులు సంపదలను కోల్పోతారు. ఎటువంటి ఆస్తిమంతుల్పైనా ఆర్థికంగా అణగారి పోయేలా చేస్తుంది.



**డమరుకం ఆకార స్థలము :** ఈ ఆకారంలో ఉన్న స్థలంలో నివసించు వారికి నేత్ర సంబంధమయిన జబ్బులు కలిగి, క్రమంగా గ్రుడ్డి వారవటం కూడా జరుగుతూ వుంటుంది. సంతానం కలగటంలో సమస్యలు కలుగుతాయి.




**అండాకార స్థలము :** కోడిగ్రుడ్డు ఆకారంలో గాని, తాబేటి చిప్ప ఆకారంలో ఉండే స్థలాన్ని అండాకార స్థలం అంటారు. ఇటువంటి స్థలాన్ని కొనగూడదు. ఒకవేళ కొంటే వదిలించుకోవటం చాలా కష్టము. స్థలం కొన్న యజమాని ప్రతిరోజు ఎంతో టెన్షన్ భరించ వలసి ఉంటుంది. ఎంత త్వరగా వదిలించుకుంటే అంత మంచిది.



**కుంభాకార స్థలము :** ఇటువంటి స్థలములో నివాసమున్న వారికి చర్మ రోగములు, అనారోగ్యంతో ఎల్లకాలం బాధపడుదురు.

**రోకలి ఆకార స్థలము :** ఒకవైపు అర్థ వృత్తాకారపు స్వరూపం కలిగి పొడవుగా సాగిన స్థలం రోకలి ఆకారంలో మనకు కన బడుతుంది. ఇటువంటి స్థలంలో వుండేవారు బంధుమిత్రులను కోల్పోవటం, సంపదను నాశనం చేసుకోవటం జరుగుతుంది.



## స్థలముల ఆకారములు మరికొన్ని ఫలితాలు

అర్థ చంద్రాకార స్థలాల వలన మానసిక భ్రాంతి కలుగుతుంది. తరచుగా దోపిడీలు జరుగుతుంటాయని వాస్తు శాస్త్రం చెబుతోంది.

'L ఆకారంలో ఉండే స్థలంలో ఇంటి నిర్మాణం అశుభం.




చతురస్ర, దీర్ఘ చతురస్రాకారంలో ఇంటిని, అపార్ట్‌మెంట్‌లను నిర్మించాలని వాస్తుశాస్త్రాలు చెబుతున్నాయి. అలా నిర్మించని గృహాలపై విష వాయువుల ప్రభావం ఉంటుందని పలువురు శాస్త్రజ్ఞుల విశ్వాసం కూడా.


ఇల్లు, ఆపార్ట్‌మెంట్, ఆఫీస్ ఇలా ఏదైనా ఒకవిధమైన షేప్‌పై ఆధారపడి నిర్మించటం జరుగుతుంది. అలాకాకుండా నిర్మాణానికి పరిమితం

లేని పక్షంలో సీత గీత దాటినట్టు, హద్దుదాటి ప్రత్యేకంగా ఏ గదైనా దాటి నిర్మించటం మంచిది కాదు. అందు చేత గృహాలు నిర్మించేటపుడు జాగ్రత్తతో, వాస్తు ప్రకారం షేప్‌ను పాటించి నిర్మించాలి.

## ఖాళీ స్థలం - నియమాలు

**తూర్పు-పడమర ఖాళీ స్థలం :**

తూర్పులోకంటే పడమరలో తక్కువ ఖాళీ స్థలం వదలాలి. అనగా పడమరలో తక్కువ స్థలం, తూర్పులో ఎక్కువ ఖాళీ స్థలం వదలాలి, అలా కాక తూర్పులో కంటే పడమరలో ఎక్కువ ఖాళీ స్థలం ఉంటే ఇంటి యజమానికి ప్రాణ నష్టం, పరువు నష్టం, సంతాన నష్టం, అనారోగ్యాలు ఉంటాయి.



**ఉత్తర - దక్షిణం ఖాళీ స్థలం :**

ఉత్తరంలో కంటే దక్షిణంలో తక్కువ ఖాళీ స్థలం ఉండాలి. అనగా దక్షిణంలో తక్కువ ఖాళీ స్థలం ఉండాలి. ఉత్తరంలో కంటే దక్షిణంలో ఎక్కువ ఖాళీ స్థలం ఉంటే దారిద్ర్యం, ఆస్తులకు నష్టం, స్త్రీలకు అనారోగ్యాలు, కోర్టు కేసులు, అబార్షన్లు, పిల్లలకు అనారోగ్యాలు ఉంటాయి.

**తూర్పు, ఉత్తరం ఖాళీ స్థలం :**

తూర్పు మరియు ఉత్తర దిక్కులలో ఎటువైపు ఎక్కువ ఉండాలనే ప్రశ్న వస్తే ఉత్తరంలో ఎక్కువ ఖాళీ స్థలం ఉండాలని చెప్పాల్సి ఉంటుంది. ఐతే ఉత్తరంలో కంటే తూర్పులో ఎక్కువ ఖాళీ స్థలం ఉంటే నష్టాలు ఏమీ ఉండవు.

**తూర్పు - దక్షిణం :**

ఒక గృహానికి దక్షిణంలో కంటే తూర్పులో ఎక్కువ ఖాళీ ఉండాలి. అలాకాక తూర్పు కంటే దక్షిణంలో ఎక్కువ ఖాళీ స్థలం ఉంటే వాస్తు ప్రకారం మంచిది కాదు. తూర్పు కంటే దక్షిణం ఎక్కువగా ఉంటే స్త్రీలకు అనారోగ్యాలు, అప్పులు, గౌరవ భంగం, భార్యాభర్తల మధ్య తగాదాలు ఉంటాయి.

**ఉత్తరం -పడమర :**

పడమర దిక్కులో ఉన్న ఖాళీ స్థలం కంటే ఉత్తర దిక్కులో ఉన్న ఖాళీ స్థలం ఎక్కువగా ఉండాలి. కానీ ఉత్తరంలో కంటే పడమరలో ఎక్కువ ఖాళీ స్థలం ఉంటే ఫలితం లేని శ్రమ, అనారోగ్యాలు, ఆపరేషన్లు, దురలవాట్లు, దారిద్ర్యం మొదలైన కష్టాలు ఉంటాయి.

**దక్షిణం - పడమర :**

దక్షిణంలో, పడమరలో సమానమైన ఖాళీ స్థలం ఉండటం మంచిది. మరీ సమానం కాకపోయినా కాస్త అటూ ఇటూగా ఒకదాని కంటే మరొకటి కొద్దిగా ఎక్కువగా ఉండవచ్చును. మరీ ఎక్కువ తేడా ఉండటం మంచిది కాదు.

విదిక్కుల స్థలంలో ఇంటికి ఆగ్నేయ వాయవ్యాలలో సమాన ఖాళీ వుండటం వలన ప్రతిష్ఠ పెరుగుతుంది.

విదిక్కుల స్థలంలో ఇంటికి అన్నింటికన్నా ఈశాన్యంలో ఖాళీ ఎక్కువ ఉంటే ధన, కనక వస్తు వాహనాలు పుష్కలంగా కలుగుతాయి.

తూర్పు స్థలాన్ని కలుపుకొంటే కీర్తి సంపదలు పెరుగుతాయి.

ఆగ్నేయ స్థలాన్ని కలపుకోంటే ఆపదలను ఆహ్వానించినట్లే.

దక్షిణ స్థలాన్ని కలుపుకొంటే రక్షణ కవచాన్ని కోల్పోయినట్లే.

నైరృతి స్థలం వూరకవచ్చినా కలుపుకోకూడదు. దానివలన కష్టాలను కొని తెచ్చుకొన్నట్లే.

పశ్చిమ స్థలాన్ని కలుపుకోవడం అంటే పచ్చని ఆరోగ్యానికి చిచ్చు పెట్టుకోవడం అన్నమాటే.

వాయవ్య స్థలాన్ని కలుపుకున్నవారు మనశ్శాంతిని కోల్పోతారు.

ఉత్తర స్థలాన్ని కలుపుకొంటే ఉత్తమ ఫలాన్ని అందుకొన్నట్లే.

ఈశాన్యంలోని స్థలాన్ని కొనడం అంటే విశేష ఐశ్వర్యాలతో వృద్ధిచెందడం అన్నమాటే.

ఈశాన్యంలో స్థలంపోతే అన్నీ కష్టాలే.

# స్థలంలో ఎత్తు, పల్లాలు - నియమాలు




నిర్మాణానికి స్థలం ముఖ్యం. సేకరించిన స్థలం నిర్మాణానికి అనువుగా ఉండాలి. స్థలం వాస్తు ప్రకారం ఉంటే నిర్మాణం కూడా దాదాపుగా వాస్తుకు అనుగుణంగానే ఉంటుంది. కనుక స్థలం తప్పని సరిగా వాస్తుకు ఉండాలి. స్థలం తీసుకొనేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అన్ని స్థలాలు నిర్మాణానికి పనికిరావు. నిర్మాణానికి పనికివచ్చే స్థలం లోనే మనం గృహాన్ని నిర్మించాలి. స్థల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వాస్తు చెపుతుంది. చాలా నియమాలను వాస్తు నిర్దేశించింది. మనిషికి మెరుగైన, ఆరోగ్య ప్రదమైన జీవితం ఇవ్వడమే ఈ వాస్తు నియమాల వెనుకగల ఆంతర్యం. అన్నింటిని పాటించడం నేటి కాలంలో కష్టం. కనుక కొన్ని ముఖ్యమైన, ప్రాధమికమైన నియమాలను తప్పనిసరిగా పాటించాలి.

గృహ నిర్మాణం చేయడానికి స్థలం ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందులో అతి ముఖ్యమైంది స్థలం ఎత్తు–పల్లాలు.

### తూర్పు పల్లంగా ఉంటే ఐశ్వర్యాభివృద్ధి :

తూర్పు పల్లం గాను, పడమర ఎత్తుగాను ఉండాలి. అలా ఉంటే ఐశ్వర్యాభివృద్ధి, పుత్ర సంతానం, ఆరోగ్యాలు, ఆయుష్షు ఉంటాయి. పడమర పల్లం గాను, తూర్పు ఎత్తుగాను ఉంటే అనారోగ్యాలు, సంతానం

వలన కష్టాలు, దరిద్రం ఉంటాయి. తూర్పు భాగము ఎత్తుగా ఉంటే అక్కడ నిర్మాణం చేయడానికి ఆటంకాలు ఏర్పడి ఆర్థిక పురోగతి లోపిస్తుంది. యజమాని మార్పు సంభవించే అవకాశాలు ఎక్కువ.

## పడమర పల్లంగా ఉంటే ధనం వృథా

నిర్మాణం చేసే స్థలం పడమర పల్లంగా ఉంటే ధనం వృథా అవుతుంది. నిర్మాణం చేసే మేస్త్రీలు మారే అవకాశాలుంటాయి. పెంపుడు జంతువులకు మరణం సంభవించే అవకాశం ఉంది. విలువైన ఆభరణాలు తస్కరణకు గురి కావచ్చు. నడుము కింది భాగం అనారోగ్యం బారిన పడవచ్చు.

## ఉత్తరం పల్లంగా ఉంటే కోరిన కోర్కెలు తీరతాయి

ఉత్తరం పల్లం గాను, దక్షిణం ఎత్తుగాను ఉండాలి. ఉత్తరం పల్లంగా ఉంటే మంచి ఆదాయం, స్త్రీలకు సంతోషాలు, కోరిన కోరికలు తీరడం, కీర్తి ప్రతిష్టలు ఉంటాయి. పుత్రసంతానం కలిగే అవకాశం ఉంది. శీఘ్ర వివాహం ఏర్పడవచ్చు. విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి అవకాశాలు ఏర్పడి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. ఉత్తరం ఎత్తుగా ఉంటే దరిద్రం, ఆడపెత్తనం, వికలాంగులైన పిల్లలు, మొదలైన నష్టాలు ఉంటాయి. గృహప్రవేశం జరగక ముందే ఆత్మీయుల మరణం ఏర్పడే ప్రమాదం ఉంది. వాహన తస్కరణ లేదా ప్రమాదం జరగవచ్చు.

## ఉత్తరం కంటే తూర్పు ఎత్తుగా ఉంటే మంచిది

తూర్పు, ఉత్తరాలలో రెండూ సమానంగా ఉండి ఈశాన్యం మూల ప్రాంతం పల్లంగా ఉండాలి. ఐతే కొన్ని స్థలాలలో తూర్పు కంటే ఉత్తరం ఎత్తుగా ఉంటుంది. కొన్ని స్థలాలలో ఉత్తరం కంటే తూర్పు ఎత్తుగా

ఉంటుంది. ఈ రెండు కూడా మంచివే. ఐతే ఈ ఉత్తర, తూర్పు ఖాళీ స్థలాలు పడమర, దక్షిణ ఖాళీ స్థలాలకంటే పల్లంగా ఉండాలి.

## దక్షిణ స్థలం పల్లమైతే మతాంతర వివాహం జరుగుతుందా?

దక్షిణ స్థలం పల్లంగా ఉంటే మతాంతర వివాహాలు జరిగే అవకాశం ఉంది. దైవ భక్తి లోపించి, నియమ నిష్ఠలు పాటించక అనారోగ్యం పాలు కావచ్చు. పెద్ద కుమారుడు లేకపోతే ఏకైక మగ సంతానానికి అపమృత్యుదోషం ఏర్పడే ప్రమాదం ఉంది.

## దక్షిణం, పడమరలు రెండూ సమానంగా ఉండవచ్చు

దక్షిణ పడరమరలలో ఏది ఎక్కువ ఎత్తుగా ఉండాలని మీమాంస వచ్చినప్పుడు ఏదైననూ ఉండవచ్చునని సమాధానం చెప్పవలసి ఉంటుంది. దక్షిణం దిక్కు, పడమర దిక్కు రెండూ కూడా సమానంగా ఉండవచ్చు. పడమరకంటే దక్షిణం ఎత్తుగా ఉండవచ్చు. దక్షిణం కంటే పడమర ఎత్తుగా ఉండవచ్చు.

## ఈశాన్యం పల్లంగా ఉంటే పేరు ప్రతిష్టలు

ఈశాన్యం పల్లంగా ఉంటే ధార్మికంగా మంచి అలవాట్లు ఏర్పడి సంఘంలో పేరు ప్రతిష్టలు లభిస్తాయి. వయసుకు తగ్గ అభివృద్ధి, శుభకార్యాలు జరుగుతాయి. ఈశాన్యం ఎత్తుగా ఉంటే వ్యాపార నష్టం, గృహంలో శుభకార్యాలు జరగకపోవడంతోపాటు.. సంతానం చెడు అలవాట్లకు లోనయ్యే అవకాశం ఉంది.

## ఆగ్నేయం పల్లంగా ఉంటే అగ్ని భయం

ఆగ్నేయం పల్లంగా ఉంటే శత్రువులు పెరుగుతారు. జైలు జీవితాన్ని అనుభవించాల్సి రావచ్చు. అగ్ని భయం కలుగుతుంది. నైరుతి పల్లంగా

ఉంటే సంతానం మధ్య వైషమ్యాలు తలెత్తే ప్రమాదం ఉంది. పర స్థలంలో మరణం సంభవించొచ్చు. వ్యాపారంలో నష్టాలొచ్చి ఆస్తులు అమ్మేసుకునే పరిస్థితి తలెత్తొచ్చు.

## వాయువ్యం పల్లంగా ఉంటే ప్రేమ వివాహాలు

వాయువ్యం పల్లంగా ఉంటే స్త్రీ సంతాన నష్టం కలుగుతుంది. ప్రేమ వివాహాలు, విరక్తి, వంశక్షయం, ఉదర సంబంధ వ్యాధులు లాంటివి ఇబ్బంది కలిగిస్తాయి.

స్థలానికి దక్షిణం,పశ్చిమం మరియు నైరుతి పల్లంగా ఉన్న స్థలాలను కొనరాదు. ఈ పల్లాన్ని సవరించుకొనే వీలు ఉంటే స్థలాన్ని తీసుకొని వెంటనే మెరక చేయాలి. గృహ నిర్మాణానికి పూర్వమే సవరించాల్సి ఉంటుంది.

స్థలంలో లోపాలు ఉన్నప్పటికి వాటిని వాస్తు ప్రకారం సవరించడా నికి వీలుంటే వాటిని తీసుకోవచ్చు. సవరించడానికి వీలులేని వాస్తు దోషం ఉన్న స్థలం నిర్మాణానికి పనికిరాదు.

దక్షిణం, పడమర, మరియు నైరుతి ప్రాంతంలందు సవరించుటకు వీలు లేనంతగా పల్లం ఉంటే అటువంటి స్థలాన్ని తీసుకోకూడదు. ఈ దిక్కులందు నదులు, నీటి ప్రవాహం, లేదా బావులు ఇంకా పూడ్చలేనంత గోతులు ఉంటే ఇటువంటి స్థలం నిర్మాణానికి పనికి రాదు. ఇటువంటి స్థలాలలో గృహాలను నిర్మిస్తే అనేక ఉపద్రవాలు ఏర్పడతాయి. తీవ్ర నష్టాలు వస్తాయి. ఈ దిక్కులందు గుంటలు లేదా బావులు ఉంటే సమస్యల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ దిక్కులు పల్లం అయితే మానవ మనుగడ కష్టతరం అవుతుంది. చెడును కలిగించే దిశల బలం

పెరుగుతుంది. దీనివల్ల మనిషి జీవితం ప్రశాంతంగా ఉండదు.

## ఈశాన్యం, తూర్పు, ఉత్తరాలలో పర్వతాలు మొ॥ ఉండకూడదు

ఈశాన్య, తూర్పు మరియు ఉత్తర దిశలందు సవరించడానికి వీలు లేనంత ఎత్తైన కట్టడాలు గాని, పర్వతాలు గాని లేదా రాళ్ళు గాని ఉంటే ఈ స్థలం అంతగా కలసిరాదు. ఈ స్థలం ధననష్టాన్ని కలిగిస్తుంది. మగవారికి కలసిరాదు. ఈ వాస్తు అమరిక వలన శుభాలను ప్రసాదించే దిక్కులైన తూర్పు, ఉత్తరం, మరియు ఈశాన్యాలు తమ బలాన్ని కోల్పోతాయి. దీని వలన సుఖప్రదమైన జీవితం లోపిస్తుంది. అందుకొనే ఇటువంటి స్థలాలను కొనేటప్పుడు అధిక జాగ్రత్తను పాటించాలి.

ఆలయ శిఖరం మరియు ధ్వజ స్తంభం నీడ పడే స్థలాలు మంచివి కావు. వీటి నీడ వలన జీవితాలు అభివృద్ధికి నోచుకోవు. కనుక ఇటువంటి స్థలాలను తీసుకో రాదు. తప్పనిసరి పరిస్థితులలో తీసుకోవలసి వచ్చి నప్పుడు వీటి నీడ పడే మేరకు స్థలం వదలి గృహాన్ని నిర్మించాలి.

తీసుకునే స్థలం బల్లపరుపుగా చదునుగా ఉండాలి. స్థలానికి పడమర దిశలో కానీ, దక్షిణ దిశలో కానీ తటాకాలు, కాలువలు, జలాశయాలు, పెద్ద పెద్ద గోతులు ఏ మాత్రం ఉండకూడదు.

## స్థలానికి నైఋతి దిశలో ఎత్తైన కట్టడాలు ఉంటే చాలా మంచిది

స్థలానికి తూర్పున తటాకం, జలాశయం, బావి, గొయ్యి, కాలువ ఇలాంటివి ఏవి ఉన్నా దాన్ని శుభప్రదమైన స్థలంగా పరిగణించాలి. నిర్ణయించుకున్న స్థలానికి నైఋతి దిశలో ఎంత ఎత్తయిన కట్టడాలువ ఉంటే మీకు అంత శుభప్రదం.

నైఋతిలో మెరక, కొండలు, గుట్టలు ఉన్నా అది శుభాదయకమే.

నైఋతి, ఆగ్నేయం, వాయువ్య దిక్కులతో పోల్చినపుడు... ఈశాన్య దిక్కు పల్లంగా ఉంటే అది ఎంతో మంచిది. ఒకవేళ ఇలా లేకున్నా.... ఈశాన్యాన్ని పల్లంగా చేసుకుంటే ఉత్తమం.

స్థలాలు పల్లం, ఎత్తుల ప్రభావాన్ని బట్టి పైన పేర్కొన్న ఫలితాలు సంభవించగలవని కొందరు వాస్తు విజ్ఞానుల అభిప్రాయము.

## ఇంటి నిర్మాణానికి భూపరీక్ష

ఒక ఇల్లు నిర్మించుకొనుటకు ముందే స్థలం కొనుటకు మనం ప్రయత్నిస్తాం. అసలు ఆ స్థలం గృహ నిర్మాణానికి అనువైనాదా కాదా అన్న విషయం భూపరీక్ష ద్వారా తెలుసుకొనవచ్చునని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు. భూపరీక్ష విధానం ఈ విధంగా ఉంటుంది.

### ఇంటి నిర్మాణ ప్రాంతంలో మట్టి పరీక్ష

గృహ నిర్మాణం చేయాలని భావించే భూమిలో ఒక హస్తము పొడవు, అంతే వెడల్పు, అంతే లోతు గల ఒక గోతిని తవ్వి, ఆ మన్నుతోనే తిరిగి ఆ గోతిని నింపితే.. మట్టి మిగిలితే అది శ్రేష్టమైంది. సరిగ్గా సరి పోతే మధ్యమం, తక్కువ అయితే అధమ ఫలం కలుగుతుంది. అదే గోతిలో జలం పోసి నింపి, నూరడుగులు వేగంగా నడిచి వెళ్లి.. వెనక్కు వచ్చి గొతిని పరీక్షించాలి. నీటిమట్టం తగ్గకపోతే శుభప్రదమని భావించాలి.

### ఇంటి నిర్మాణ ప్రాంతంలో దీపం పరీక్ష

గృహం కట్టబోయే స్థలంలో దీపం ఉంచి కూడా పరీక్షించవచ్చు. ప్రమిదలో నేతిని పోయి.. నాలుగు దిక్కులకు నాలుగు ఒత్తులు వేసి వాటిని వెలిగించాలి. అన్ని దిక్కుల్లోని ఒత్తులు సమంగా వెలిగితే సంపూర్ణ



ఫలం కలుగుతుంది. తూర్పు ముఖంగా ఉన్న భూమి వైపు అధికంగా వెలిగితే బ్రాహ్మణులకు అనుకూలం. దక్షిణ ముఖం కలిగిన ఒత్తి అధికంగా వెలిగితే అది క్షత్రీయులకు నివాసయోగ్యమైన భూమి. పశ్చిమాభిముఖం కలిగిన ఒత్తి అధికంగా వెలిగితే వైశ్యులకు అనుకులమైన భూమి, ఉత్తరాభి ముఖం కలిగిన వత్తి అధికంగా వెలిగితే శూద్రులకు శ్రేయస్కరం.

## ఇంటి నిర్మాణ ప్రాంతంలో ఎన్ని రోజులలో మొక్కలు మొలకెత్తాలి?

గృహనిర్మాణం చేయదలచిన వారు భూమిని నాగలితో సమానంగా దున్నాలి. తర్వాత సర్వ బీజములు (విత్తనాలు) నాటాలి. ఆ బీజములు మూడు రాత్రుల్లో మొలకెత్తితే ఉత్తమ భూమి అనొచ్చు. ఐదు రాత్రుల్లో మొలకెత్తితే అధమ ఫలప్రధం అయిన భూమి అని నిర్ధారించాలి. భూపరీక్ష కోసం తిలలు (నువ్వులు), యావలు (కొర్రలు, రాగులు, సజ్జలు, బార్లీ) వాడాలి. సర్వ ధాన్యాలు కూడా చల్లవచ్చు. ఎక్కడ బీజములు మొలకెత్తవో ఆ భూమి వాసయోగ్యం కానిదని భావించాలి. (వడ్లు, శాలి, పెసలు, తిల, యవలు, గోధుమ మొదలైన ధాన్యాలను సర్వ ధాన్యాలు అంటారు.)

## ఇంటి నిర్మాణ ప్రాంతంలో ఏ వృక్షాలు ఉంటే మంచిది ?

ప్రాణి సంచారం, వృక్షాలను బట్టి కూడా గృహనిర్మాణం చేయవచ్చు. నందివర్ధనం, గరుడవర్ధనం, పారిజాతం, జాజి, కనకాంబరం, గురువింద, మల్లె, మోదుగ, తెల్లగన్నేరు, అరటి, పనస వంటి చెట్లు విరివిగా ఉంటే.. ఆ భూముల్లో ఇంటి నిర్మాణం సంతోషంగా చేపట్టవచ్చు.

## ఇంటి నిర్మాణ ప్రాంతంలో ఏ జంతువులు తిరిగితే మంచిది ?

ముంగీసలు, కుందేళ్లు, చక్రవాకాలు, తోడేళ్లు, పిల్లులు, గోవులు, ఉడుతలు వంటి జంతువులు తిరగాడే భూములు కూడా గృహనిర్మాణానికి శ్రేష్టమైనవి. ఇలాంటి ప్రాంతాల్లో ఇంటినిర్మాణం చేపడితే సర్వశుభాలు చేకూరతాయి.

చీమల, పాముల పుట్టలు, కప్పలు, ఎముకలు, బూడిద, కాలిపోయిన వస్తువులు గల భూముల్లో గృహనిర్మాణం చేపట్టరాదు. అదే విధంగా సమాధులు, ముళ్ల చెట్లు, బీటలు వారి ఉండే భూములు గృహనిర్మాణానికి యోగ్యమైనవి కావు.

## పాడుబావులు, మొండి గోడలు ఉంటే...?

ఉత్తర ఈశాన్య సింహాద్వారం కలిగినప్పుడు ఎదురుగా దక్షిణ ఆగ్నేయమున కిటికి గాని ద్వారం ఏర్పాటు చేసుకోవాలని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు. అలాగే పాడుబడిన బావులు గాని, మొండి, గోడలు గాని, ఎండిన చెట్లుగాని ఇంటి ఆవరణలో ఉండుట మంచిది కాదని వారంటున్నారు.

తాత్కాలిక ఇళ్ళు తూర్పు దిక్కునగాని ఉత్తర దిక్కునగాని నిర్మించరాదు. ప్రహారి గోడలకు మూడు గేట్లు ఉండరాదు. సరిసంఖ్యలో ఉండుట మంచిది. మండువా ఇళ్ళకి, డాబాకి మరియు వాలు వసారాలకు వెన్నుపోటు దోషం ఉండదు. గృహములకు, ఉపగృహములకు మధ్యలో బావి ఉండుట మంచిదు కాదని వాస్తు నిపుణులు సలహా ఇస్తున్నారు.

# గృహ ఆవరణలో మట్టి ఎలా నింపాలి?

గృహం బయట, కాంపౌండు లోపల గల భాగాన్ని గృహావరణం అంటాం. గృహ ఆవరణలో మట్టి నింపేటప్పుడు కూడా జాగ్రత్తలు పాటించాలి. నింపే మట్టి లేదా కంకరు శ్రేష్ఠమైనదై ఉండాలి. పాడుమట్టి, పాత ఇళ్ళ మట్టి, డెబ్రినిస్ వేయకూడదు.

గృహ ఆవరణలో మట్టి నైరుతి నుంచి ఆగ్నేయం వరకు మరియు నైరుతి నుంచి వాయువ్యం వరకు నింపి ఆ తర్వాత ఆగ్నేయం నుంచి ఈశాన్యం వరకు, వాయువ్యం నుంచి ఈశాన్యం వరకు నింపి, ఆ తర్వాత బాగా నీరు పెట్టి నైరుతిలో మొదలుపెట్టి ఇదే క్రమంలో గలాయింపు చేయవలెను. మట్టి లూజు లేకుండా బాగా దిగటం, గట్టి పడటం వాస్తురీత్యా చాలా మంచిది.




# స్థలంలో దిక్కులు ఎలా నిర్ణయిస్తారు?

స్థలంలో దిక్సూచినుపయోగించి ఉత్తర దక్షిణాలకు నిర్ధారించాకే తూర్పు, పడమరలను తదనుగుణంగా నిర్ణయించడం సులవవుతుంది. స్థలానికి నాలుగు దిక్కులే కాదు. నాలుగు మూలలు కూడా ఉంటాయి. వాటిని నిర్ణయించడంపై భిన్నాభిప్రాయాలు ఉన్నా, గ్రంథస్తంగా అందు తున్న పరిజ్ఞానాను సారంగా అయితే.... ఒక దిక్కును తొమ్మిది భాగాలుగా విభజించి, అటుపై మూలల నిర్ణయం చేయాలి. ఆ వివరాలు ఈ విధంగా ఉంటాయి.

తూర్పు దిక్కును '9' భాగాలు చేయండి. మీరు తూర్పుకు తిరిగి నిలబడినపుడు తూర్పు దిక్కులో మీ కుడిచేతి వైపు ఉన్న రెండు భాగాలు తూర్పు ఆగ్నేయంగా భావించాలి. అలాగే మీ ఎడమ చేతివైపు ఉన్న చివరి రెండు భాగాలు తూర్పు ఈశాన్యంగా.. ఈ రెంటి నడుమ ఉన్న అయిదు భాగాలను తూర్పు దిక్కుగా భావించాలి.

ఒక ఉత్తరం విషయానికొస్తే... మీరు ఉత్తరదిశగా తిరిగితే... మీ



కుడిచేతి వైపున ఉండే చివరి రెండు భాగాలు ఉత్తర ఈశాన్యం, ఎడమచేతి చివరగా ఉండే రెండు భాగాలు ఉత్తర వాయువ్యం, వీటి నడుమ ఉన్న అయిదు భాగాలు ఉత్తర దిక్కుగా భావించాలి.

ఇక పడమర విషయానికొస్తే... మీరు పడమర దిక్కుగా నిలబడినపుడు పడమర దిక్కులోని 9 భాగాలలో మీ కుడిచేతివైపు చివరగా ఉండే రెండు భాగాలు పశ్చిమ వాయువ్యంగాను, మీ ఎడమ చేతివైపు చివరగా ఉండే రెండు భాగాలు పశ్చిమ నైఋతిగాను వీటి నడుమ ఉండే అయిదు భాగాలు పశ్చిమ దిశగా గ్రహించాలి.

దక్షిణాన్ని కూడా ఇలానే గమనిస్తే.. మీరు దక్షిణ దిశగా తిరిగి నిలబడినపుడు.. మీకుడి చేతి చివరన ఉన్న రెండు భాగాలు... దక్షిణ నైఋతి. అలానే ఎడమచేతి వైపు చివరగా ఉండే రెండు భాగాలు దక్షిణ ఆగ్నేయం అని గ్రహించాలి.

స్థలం ఏదయినా సరే దిక్కులు, మూలల్ని ఇలా నిర్ణయించుకోవాలి.

## 4 రకాల నిర్మాణాలు

(1) సాధారణ మనుష్య నివాసములు

(2) ప్రభు నిర్మాణములు

(3) దేవతా నిర్మాణములు

(4) సర్వసాధారణ ప్రజోపయోగ నిర్మాణాలు.

అబ్బాయి అయితే అతడు ఇంటికి వాయువ్యంలో పడుకోవడం కానీ గదిలో వాయువ్య దిక్కున పడుకోవడం కాని మానివేయాలి. అలాగే అమ్మాయి అయితే ఇంటి ఆగ్నేయంలో లేదా గదిలో ఆగ్నేయదిక్కున పడుకోవడం మంచిది కాదు.

# అనుకూలమైన దిశలు

ఒక వ్యక్తి పుట్టిన రోజు ఆధారంగా 'అనుకూలమైన' లేదా 'అననుకూల' దిశలు నిర్ణయించబడతాయి. ప్రతి వ్యక్తికి నాలుగు అనుకూల దిశలు మరియు నాలుగు అననుకూల దిశలుంటాయి. ఒక వ్యక్తికి ఉత్తరం లేదా తూర్పు దిశలు అనుకూలంగా ఉన్నట్లయితే, ఈ దిశల్లో ఉండే ఇళ్లు లేదా కార్యాలయాల ద్వారా సంపదను పొందే అవకాశం ఉంది.

సరళ వాస్తు ప్రకారం పుట్టిన రోజు ఆధారంగా అనుకూలమైన దిశల్ని అందిస్తుంది. ఇల్లు లేదా పనిప్రాంతపు ప్రధాన ద్వారం అనుకూల దిశలో లేనట్లయితే, ఆరోగ్యం, సంపద, సంవృద్ధి, సంబంధాలు మరియు పేరుప్రఖ్యాతులు ఇలా అన్నింటిని కోల్పోతారు. ప్రధాన ద్వారం రెండు, మూడు మరియు నాలుగో అననుకూల దిశలో ఉన్నా కూడా, అది చెడ్డ ఫలితాలను ఇస్తుంది. వ్యాపారంలో నష్టం రావడం, కుటుంబ సమస్యలు, కోర్టు వ్యవహారాలు, ఆరోగ్య సమస్యలు వంటి అనేక వ్యతిరేక ప్రభావాలకు దారితీస్తుంది.

సరళవాస్తులో ప్రతి సమస్యకు కూడా పరిష్కారం ఉంది. ఇది అన్ని రకాల సమస్యలకు వాస్తవిక, సార్వత్రిక పరిష్కారం. ప్రధాన ద్వారం తిరిగి నిర్మించడం వంటి నిర్మాణపరమైన మార్పులు అవసరం లేదు. కొన్ని చిన్న చిన్న మార్పుల ద్వారానే సరళవాస్తు పరిష్కారాలను సాధించవచ్చు. సరళవాస్తును సరిగ్గా అమలు చేయడం ద్వారా, ఇంటిలోను మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో వ్యతిరేక శక్తిని తగ్గించబడుతుంది. సానుకూల శక్తి పెంపొందించబడుతుంది, ఫలితంగా వాస్తు దోషాల వ్యతిరేక ప్రభావాలు అధిగమించబడతాయి.

# దిక్కుల ప్రాదాన్యత - దోషాలు



మనకు ఎనిమిది దిక్కులు ఉన్నాయి. వాటిని 'అష్ట దిక్కులు' అంటాము. వాటిని పాలించే వారిని 'దిక్పాలకులు' అంటారు. దిక్కులు: తూర్పు, పడమర, ఉత్తరము, దక్షిణములను 'దిక్కులు' అంటారు.

**విదిక్కులు:** ఈ నాలుగింటితో పాటు ఈశాన్యము, ఆగ్నేయము, నైరుతి, వాయువ్యము అను నాలుగు విదిక్కులు కూడా కలవు. అన్నింటిని కలిపి అష్టదిక్కులు అంటాము.

**1) తూర్పు:** తూర్పు దిక్కును పాలించువాడు, అధిష్ఠాన దేవత ఇంద్రుడు. ఇంద్రుని భార్య శచీదేవి. ఆయన వాహనము ఏనుగు. నివసించే పట్టణము 'అమరావతి.' ఇంద్రుడు ధరించే ఆయుధము వజ్రాయుధము. ఈయన పురుష సంతాన కారకుడు. అధికారం కలుగజేయువాడు. సూర్య గ్రహం ప్రాదాన్యత వహించే ఈ దిక్కు దోషం వలన అనారోగ్య సమస్యలు, అదికారుల బాధలు ఉంటాయి.

**2) ఆగ్నేయ మూల:**ఆగ్నేయ దిక్కును పాలించువాడు, అధిష్ఠాన దేవత అగ్నిహోత్రుడు. అగ్ని భార్య స్వాహాదేవి. వాహనము పొట్టేలు. అగ్ని హోత్రుడు నివసించే పట్టణము తేజోవతి. ధరించే ఆయుధము శక్తి.

ఈయన కోపం, అహంకారం ప్రసాదించేవాడు. ఆగ్నేయం శుక్రుడు ప్రాధాన్యత వహిస్తాడు. ఆగ్నేయం వంటకు సంబందించిన దిక్కు. వంట స్త్రీలకు సంభందించినది కాబట్టి ఈ దిక్కు దోషం వలన స్త్రీలకు అనారోగ్యాలు కలుగుతాయి.

**3) దక్షిణము:** దక్షిణ దిక్కును పాలించువాడు, అధిష్ఠాన దేవత యమ ధర్మరాజు. ఈయనకు దండపాణి అని మరో నామధేయమున్నది. యముని భార్య శ్యామలాదేవి. యముని యొక్క వాహనము మహిషము (దున్నపోతు). నివసించే పట్టణము సంయమని. యముడు ధరించే ఆయుధము దండము. దండమును ఆయుధముగా కలవాడు కాబట్టి ఈయనను 'దండపాణి' అని కూడా అంటారు. యముడు వినాశనం, రోగం ప్రసాదించేవాడు. కుజుడు ఆదిపత్యం వహించే దక్షిణ దిక్కు లోపం వలన తరచు వాహన ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు జరుగుతాయి.

**4) నైరుతి మూల:** నైరుతి దిక్కును పాలించువాడు, అధిష్ఠాన దేవత నివృత్తి అనే రాక్షసుడు. ఇతని భార్య దీర్ఘాదేవి. వాహనము నరుడు. ఇతడు నివసించే పట్టణము కృష్ణాంగన. నైరుతి ధరించే ఆయుధము కుంతము. వంశ నాశకుడు నైరుతి. నైరుతి దిక్కు రాహుగ్రహ ప్రాదాన్యత ఉంటుంది కాబట్టి ఈ దిక్కుదోషం వలన కుటుంబంలో ఎప్పుడు మానసికమైన చికాకులు అధికం

**5) పడమర:** పడమర దిక్కును పాలించువాడు, అధిష్ఠాన దేవత వరుణుడు. వరుణుని భార్య కాళికాదేవి. వాహనము మకరము (మొసలి). ఇతడు నివసించే పట్టణము శ్రద్ధావతి. ధరించే ఆయుధము పాశము.

సర్వ శుభములను ప్రసాదించేవాడు. పడమర దిక్కు శనిగ్రహ ప్రాదాన్యత వలన ఈ దిక్కు దోషం వలన పనులు జాప్యం కలుగుతాయి.

**6) వాయువ్య మూల:** వాయువ్య దిక్కును పాలించువాడు, అధిష్ఠాన దేవత వాయువు. అనగా వాయుదేవుడు. ఈయన భార్య అంజనాదేవి. వాహనము లేడి. నివసించే పట్టణము గంధవతి. ధరించే ఆయుధము ధ్వజము. పుత్ర సంతానమును ప్రసాదించువాడు. వాయువ్య దిక్కు చంద్రుడు ఆదిపత్యం ఉండటం వలన ఈ దిక్కు దోషం వలన ఒడిదుడు కులు ఉంటాయి.

**7)ఉత్తరము:** ఉత్తర దిక్కును పాలించువాడు, అధిష్ఠాన దేవత కుబేరుడు. ఇతని భార్య చిత్రలేఖ. వాహనము గుర్రము. కుబేరుడు నివసించే పట్టణము అలకాపురి. కుబేరుడు ధరించు ఆయుధము ఖడ్గము. విద్య, ఆదాయము, సంతానము, పలుకుబడి ప్రసాదించువాడు. బుధుడు ఉత్తరదిక్కు ఆదిపత్యం ఉండటం వలన ఈ దిక్కు దోషం వలన వ్యాపారం, విద్యా సంబంద విషయాలలో ఇబ్బందులు వస్తాయి.

**8) ఈశాన్య మూల :** ఈశాన్య దిక్కును పాలించువాడు, అధిష్ఠాన దేవత శివుడు. శివుని భార్య పార్వతీదేవి. శివుని వాహనము వృషభము (ఎద్దు). నివసించు ప్రదేశం కైలాసం. శివుడు ధరించు ఆయుధం త్రిశూలం. గంగాధరుడు శివుడు అష్టైశ్వర్యాలు, భక్తి జ్ఞానములు, ఉన్నత ఉద్యోగ ములను ప్రసాదించేవాడు. ఈశాన్య దిక్కు గురుగ్రహ ఆదిపత్యం ఉంటుంది. ఈశాన్య దిక్కు లోపం ఉంటే సంతాన విషయంలో ఇబ్బందులు ఎర్పడతాయి.

ఈ విధంగా ఎనిమిది దిక్కులలో ఎనిమిది మంది దిక్పాలురు ఉండి మానవులను ఎల్లవేళలా రక్షిస్తూ ఉంటారు.

దిక్పాలకులకు కూడా సర్వాధికారి శ్రీ మహా విష్ణువు. అష్ట దిక్కులకు వారిని నియమించి, విధి విధానాలను, నియమాలను, ధర్మాలను ఆజ్ఞాపించు వాడు, నడిపించువాడు, అధి(పతి)కారి శ్రీ మహావిష్ణువే సకల దేవతల చక్రవర్తి శ్రీ మహావిష్ణువు.

## వాస్తు ప్రకారం ఎలాంటి స్థలాల్నికొనాలి



ఇంటి నిర్మాణంలో స్థలాలు ఎంపిక చాలా ముఖ్యమని వాస్తు శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఇంటి స్థలాన్ని వాస్తురీత్యా ఎంపిక చేసు కోవడం ద్వారా శుభ ఫలితాలు దరి చేరుతాయని వాస్తు నిపుణులు చెప్తున్నారు. స్థల ఎంపికలో ఏదేని లోపమున్నట్లైతే అశుభ ఫలితాలు, ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన యజమానులకు అశాంతి కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయని వారు చెబుతున్నారు.

ఆగ్నేయంగా ఉండి తూర్పు, ఈశాన్యం పెరిగి ఉంటే ఆ స్థలాన్ని కొనటం శుభఫలాన్నిస్తుంది. యజమానికి పేరు ప్రతిష్టలు, సంతానం, మంచి అభివృద్ధిలోకి వస్తారు.

ఉత్తర–ఈశాన్యం పెరిగిన స్థలాన్ని కొంటే అన్నీ విధాల మంచి ఫలితాలనిస్తుంది. ముఖ్యంగా ఐశ్వర్యాభివృద్ధిని కలుగ జేస్తుంది. ఆ ఇంట స్త్రీలకు సుఖ సంతోషాలకు లోటుండదు.

తూర్పు- ఈశాన్యం, ఉత్తరం-ఈశాన్యం పెరిగిన స్థలాలను కొనటం ద్వారా మంచి సంపదలతో పాటు కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి. కుటుంబం సుఖ సంతోషాలతో సాగుతుందని వాస్తు చెబుతోంది.

ఈశాన్యం పెరిగిన స్థలమును వెంటనే కొనండి.

ఆగ్నేయం పెరిగిన స్థలమును ఎటువంటి పరిస్థితులలోను కొనరాదు. దక్షిణ ఆగ్నేయం పెరిగిన స్థలమును కొనవచ్చు. అయితే ఈశాన్యంలో గుంత వుండటం చాల మంచిది. ఉత్తర ఈశాన్య నడక రావడం మరీ మంచిది.

దక్షిణ భాగము పెరిగిన స్థలమును కొనరాదు.

దక్షిణ నైరుతి పెరిగిన స్థలమును కొనరాదు.

నైరుతి పెరిగిన స్థలమును ఎటువంటి పరిస్థితులలోను కొనరాదు.

పశ్చిమ నైరుతి పెరిగిన స్థలమును కొనరాదు. పశ్చిమము పెరిగిన స్థలమును కొనరాదు.

పశ్చిమ వాయువ్యం పెరిగిన స్థలమును కొనవచ్చు. వాయువ్యం పెరిగిన స్థలమును కొనరాదు.

దక్షిణ భాగము పెరిగిన స్థలమును కొనరాదు.

దక్షిణ నైరుతి పెరిగిన స్థలమును కొనరాదు.

నైరుతి పెరిగిన స్థలమును ఎటువంటి పరిస్థితులలోను కొనరాదు.

పశ్చిమ నైరుతి పెరిగిన స్థలమును కొనరాదు. పశ్చిమము పెరిగిన స్థలమును కొనరాదు.

పశ్చిమ వాయువ్యం పెరిగిన స్థలమును కొనవచ్చు. వాయువ్యం పెరిగిన స్థలమును కొనరాదు.

ఈశాన్య వీధిపోటు గల స్థలమును ఎటువంటి పరిస్థితులలోను వదులుకోవద్దు.

దక్షిణ నైరుతి, పశ్చిమ భాగము లో బావులు, గుంతలు, పల్లములు లేకుండా చూసుకోవాలి.

ఉత్తర, ఈశాన్య, తూర్పు భాగమున బావులు, గుంతలు, పెద్ద కాలువలు, పల్లమున్న స్థలములను వదులుకోవద్దు.

ఇప్పటికే ఒక స్థలం వుంటే దానికి తూర్పున గాని, ఉత్తరాన గాని ఉన్న స్థలాన్ని కొనవచ్చు. దక్షిణ, పడమర వైపుల్లో వున్న స్థలాన్ని కొనకూడదు. ఈశాన్యంలో వున్న స్థలం అమ్మకానికి వస్తే ఎక్కువ రేటు చెల్లించి అయినా దాన్ని మన సొంతం చేసుకోవాలి.

కొనబోయే గృహమునకు ఉత్తర భాగంలో బావులు, గుంతలు, పెద్ద కాలువలు ఇతరత్రా ఉన్నచో గృహమును కొనవచ్చు.

పశ్చిమ భాగం మిర్రు కలిగి వున్న గృహములను కొనవచ్చు. ఆరోగ్యము, ఐశ్వర్యం, పెద్దరికము లభించును.



కొనబోయే గృహమునకు పశ్చిమ భాగం పల్లంగా వుంటే ఆ గృహమును కొనరాదు. కిరాయికి ఉండటము మంచిది కాదు.

నైరుతి భాగంలో కొండలు, గుట్టలు, భారి భవంతులు, అపార్టు మెంట్లు, సెల్ ఫోను టవర్లు ఇతరత్రా ఉన్నచో అటువంటి గృహములను నిరభ్యంతరంగా కొనుగోలు చేయవచ్చు. చాలా మంచిది. ఈ అవకాసం వదులుకోవద్దు.

కొనబోయే గృహమునకు తూర్పు భాగం త్రెంపు కలిగి ఉండరాదు. అలాగే తూర్పు భాగం లో ఎత్తులు గాని, భారి భవంతులు గాని ఇతరత్రా ఇబ్బందులు కలిగించే అవాస్తు నిర్మాణాలు ఉన్నచో ఆ గృహమును కొనవద్దు.

## గృహాన్ని ఎక్కడ ఎలా నిర్మించుకోవాలి..?

గ్రామంలోగానీ, పట్టణాల్లోగానీ నైరుతి మూల ధనవంతులు, అధికారవంతులు నివసించడం, ఆగ్నేయ మూలలో చిన్న జీవితాలను గడిపే వారు వుండటం అనేక ప్రాంతాల్లో మీరు గమనించవచ్చు. ఊరికి ఆగ్నేయంలో శాస్త్రసమ్మతంగా గృహము నిర్మించిన ఐశ్వర్యవంతులుగా వుందురేగాని.. నైరుతి మూల గలవారిపై పెత్తనం చేయుట కష్టతరము.

ఇటీవల పట్టణాల వైశాల్యం పెరిగిపోవటం వలన, పట్టణానికి ఎక్కడ, ఏ మూలో గమనించి చెప్పడం కష్టతరమే. అందుకని పట్టణ వాసులు వారు గృహము నిర్మించు ప్రాంతాన్ని మాత్రం పరిగణనలోకి తీసుకోవాలి.

మరో ముఖ్యవిషయం.. ఊరికి ఈశాన్యం ఎత్తైన కొండలుండిగాని, ఊరికి ఈశాన్యం తెగిపోవటం వలనగాని, ఈశాన్యం భ్రష్టు పట్టిన యెడల



ఆ ఊరికి నైరుతి ఉచ్ఛము అవుతుంది. ఇటువంటి ఊళ్లలో కొత్తగా గృహము నిర్మించదలుచుకొన్నచో మొత్తం ఊరికి దక్షిణ, పశ్చిమ భాగాల వైపు ఏదైతే ప్రధాన వీధిచే గాని కాలువచేగాని వేరు చేయబడి వుంటుందో ఆ భాగం ఊరికి ఉచ్ఛం అని గ్రహించండి. అంటే మొత్తం ఊరిని వదిలి, పూరిని వేరు చేసిన కాలువకు, ప్రధాన వీధికి రెండవ వైపు (ఊరి వైపు కాకుండా) గృహాన్ని నిర్మించుకోవాలి. అయితే ఈ ప్రాంతం కూడా దక్షిణ, పశ్చిమాలు వాలుగా పల్లంగా వుండకూడదు. ఆ విధంగా వున్న వాయవ్య ఈశాన్యాలలో తూర్పు, ఉత్తరాలు పల్లంగా వున్న స్థలాలు రాణిస్తాయి.

## గృహ నిర్మాణానికి స్థల దిశల కోణాల పరిశీలన

గృహ నిర్మాణానికి స్థలం ఎంపికే ఆయువు పట్టు. ఇంటి నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేసుకునే ముందు కొనుగోలు చేయబోయే స్థలం గురించి జాగ్రత్తగా పరిశీలించాలి. ముఖ్యంగా.. స్థలం దిశల కోణాలను నిశితంగా

పరిశీలించాలి. ఎంపిక చేసుకునే స్థలం చతుర్రసాకారంలో ఉండేలా చూసుకోవాలి. లేని పక్షంలో.. మూలలకు సంబంధించిన దోషాలు కలిగే అవకాశాలు మెండుగా ఉంటాయి. వాస్తు శాస్త్రం ప్రకారం కొన్ని దిశల స్థలాలను పరిశీలించినట్టియితే.. వాటివల్ల కలిగే లాభ నష్టాలు ఈ విధంగా ఉండవచ్చు.

దక్షిణ ఆగ్నేయం పెరిగిన స్థలం మంచిది కాదు. అయితే.. ఇలాంటి స్థలాలను సరిచేసుకోవచ్చు.


నైరుతి మూలను.. మూలమట్టాల నుంచి 90 డిగ్రీలు చేసి తూర్పు భాగానికి తాడును లాగి హద్దు చేసుకుని మిగిలిన స్థలాన్ని వదిలివేయడం మంచిది.

దక్షిణ నైరుతి పెరిగిన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టకుండా ఉంటే మంచిది. గత్యంతరం లేని పక్షంలో ఈ స్థలంలోనే ఇంటి నిర్మాణం చేపట్టదలిస్తే.. మూలలను సరిచేసుకోవడం మంచిది. దక్షిణ నైరుతి పెరిగిన స్థలాన్ని సరి చేసుకునేందుకు ఆగ్నేయ మూలను మూలమట్టాన్ని వుంచి 90 డిగ్రీలుగా పడమరకు తాడును లాగి, హద్దు చేసుకుని మిగిలిన స్థలాన్ని వదిలివేయాలి.

తూర్పు ఆగ్నేయం, దక్షిణ ఆగ్నేయం పెరిగిన స్థలం ఇంటి నిర్మాణా నికి పనికిరాదు. దీన్ని నివారించాలంటే.. ఈశాన్యం మూలన మూల మట్టాన్ని ఉంచి 90 డిగ్రీలు చూసి, దక్షిణ భాగానికి తాడులాగి హద్దు చేసి, అలాగే.. నైరుతిమూలన మూల మట్టం నుంచి 90 డిగ్రీలు చూపి తూర్పు భాగా నికి తాడులాగి హద్దు చేసుకుని, మిగిలిన స్థలాన్ని వదిలివే యాలి.

# గృహనిర్మాణం - శాస్త్ర పరంగా 3 భాగాలు

గృహనిర్మాణాన్ని శాస్త్ర పరంగా 3 భాగాలుగా విభజిస్తాం. నిర్మాణ స్థల మొదటి భాగం దేవతా భాగం, రెండవ భాగం యక్ష భాగం, మూడో భాగం మనుష్య భాగం. రోడ్డు నుంచి మొదటి భాగంలో హాల్, సిటౌట్ నిర్మాణం చేపట్టాలి. మన ఇంటికి వచ్చిన అతిథులు కూర్చోవ డానికి, మాట్లాడటానికి వీలుగా ఇది ఉండాలి. అలాగే మన గృహంలో జరిగే కార్యక్రమాలన్నీ ఈ దేవతా భాగంలోనే జరగాలి. ఇది శుభ దాయకం.




ఇక రెండవ భాగంలో మధ్య భాగాన్ని వదిలి ఇరు వైపులా బెడ్రూం లను నిర్మించుకోవాలి. ఇది యజమానికి సుఖ దాయకం.

ఇక మూడో భాగంలో దేవతా మందిరం, వంట గది, బాత్రూమ్ నిర్మాణం చేపట్టడం శాస్త్రబద్ధం. ఇలా చేయడం యజమానికి, కుటుం బీకులకు ఆరోగ్యదాయకం.

## కొనగూడని స్థలాలు

ఈశాన్యం తగ్గి ఉన్న స్థలాలను కొనగూడదు. ఇటు వంటి స్థలాలను స్వంతం చేసుకున్నా ఇల్లు కట్టుకున్నా ఆ యజమానికి అభివృద్ధి కుంటుపడుతుంది. వంశాభి వృద్ధి క్షీణిస్తుంది, సమాజ గౌరవాన్ని కోల్పోవటం జరుగుతుంది.

స్థలానికి తూర్పు, ఉత్తర దిక్కులలో వేరే వారి స్థలాలు ఉంటే వారి స్థలాల నుండి మన స్థలంలోకి పారకుండా విధంగా చూసుకోవాలి. ఇలా ఇతరుల స్థలం మన స్థలంలోకి పారే విధంగా ఉంటే ఇటువంటి స్థలం నివసించటానికి మంచిది కాదు.

## బావులు త్రవ్వించే స్థలాలు

స్థలములో గృహనిర్మాణానికి ముందు బావిని త్రవ్వటం మంచిది. ఇలా చేస్తే... గృహనిర్మాణానికి కావలసిన నీటిని ఆ బావి నుంచే వాడుకునేందుకు చాలా సులభంగా ఉంటుంది. బావి తవ్వకం సరైన దిశలో చేపడితే ఆ ఇంటిలో నివాసముండే వారికి సకల సంపదలు చేరువవుతాయని వాస్తు శాస్త్రం పేర్కొంటుంది. ఈశాన్యంలోనే బావి ఉండాలనటం వాస్తు నియమం.

బావి, బోర్ ఏర్పరచుకునే సమయంలో వాస్తు నిబంధనలు విధిగా పాటించాలి. స్థలానికి ఉత్తర ఈశాన్యం, తూర్పు ఈశాన్యంలోనే బావి కానీ బోర్కానీ ఉండాలన్నది వాస్తు నియమం, నీరు పడలేదు కదాని స్థలంలో వేరే చోట్ల బావి గాని, బోర్ కానీ త్రవ్వేయటం వాస్తు నియమం విరుద్ధంగానే భావించ బడుతుంది.



ఉత్తర ఈశాన్యంలో బోర్ పడకపోతే ఉత్తర సరి హద్దును రెండు బాగా లుగా చేసి, బావి కానీ బోర్ కానీ తూర్పు దిక్కుకు ఆనుకుని ఉన్న సగంలో ఏర్పాటు చేసుకోవచ్చు. ఉత్తర సరిహద్దుకు పడమర దిక్కువైపున ఉన్న అర్ధబాగంలో బావి, బోర్ నిర్మాణం జరగకూడదు.

అలానే తూర్పు ఈశాన్యంలో నీరు పడని పక్షంలో తూర్పు సరి హద్దులు రెండుగా విభజించి, ఈశాన్య దిక్కును ఆనుకుని ఉన్న భాగంలో ఎక్కడైన బావి, బోర్‌లు త్రవ్వకోవచ్చు.

ఎట్టి పరిస్థితిలో తూర్పు ఆగ్నేయాన్ని ఆనుకుని ఉన్న అర్ధబాగంలో బావి, బోర్‌లు ఉండకుండా పూర్తి జాగ్రత్తపడాలి.

తూర్పు ఆగ్నేయం, ఉత్తర వాయువ్యం పడమర వాయువ్యం, పడమర నైఋతి, దక్షిణ నైఋతి, దక్షిణ ఆగ్నేయం, ఈ ప్రదేశాలలో బోర్ కానీ బావి కాని ఉండనే ఉండకూడదు. నీరు పడ్డాయి కదా అని సౌకర్యం కోసం స్థలంలోని ఈ ప్రదేశాలలో బావి త్రవ్వడం బోర్ వేయ్యడం చేశారంటే...ఆ ఇంట సుఖ శాంతులు ఉండవు. దరిద్రం ఆ ఇంటి తిష్ట వేసుకుంటుంది. కుటంబ సభ్యుల మద్య అనురాగ మమకారాలు కరువై గొడవలు, చికాకులు పెరిగిపోతాయి. తీవ్ర అనారోగ్యాలు ఆ ఇంట నివశించే వారిని వేధించి తీరుతాయి.

తూర్పు ఈశాన్య స్థలంలో బావి త్రవ్వించు కుంటే యజమానికి



పేరు ప్రతిష్ఠలతో పాటు వంశాభివృద్ధి సకల సంపదలతో తులతూగుతారు.

ఉత్తర ఈశాన్యంలో బావి త్రవ్వించుకుంటే అది యజమాని పేరు ప్రతిష్ఠలకు ఇబ్బంది. కాని, ఐశ్వర్య వృద్ధిని, సంతాన వృద్ధిని, కుటుంబంలో సౌఖ్యాన్ని కలుగజేస్తుంది. తూర్పు-ఈశాన్య, ఉత్తర-ఈశాన్య గోడలకు ఆనించి బావిని త్రవ్వకూడదు.

తూర్పు ఈశాన్యంలో కాక తూర్పున మధ్యనుండి ఈశాన్యం వైపు స్థలంలో బావి త్రవ్వించుకుంటే కుటుంబ సభ్యులకు ఎన్నో శుభాలను చేకూరుస్తుంది.

ఉత్తర ఈశాన్యంలో కాక మధ్య ఉత్తరం నుండి ఈశాన్యపు మూలకు, లేక దగ్గర స్థలంలో బావి త్రవ్వించుకుంటే యజమానికి, కుటుంబానికి కూడా మంగళ ప్రదము, శుభప్రదం.

ఉత్తర- ఈశాన్యంలో కాకుండా ఉత్తర భాగంలో ఈశాన్యం వైపుకు బావి త్రవ్వటం శుభఫలితాలను కలుగజేస్తుంది. అయితే గృహ సింహద్వారానికి, కిటికీలకు ఎదురుగా బావి ఉండకూడదని వాస్తు శాస్త్రం చెబుతోంది.

తూర్పు-ఈశాన్యంలో కాకుండా తూర్పు భాగంలో ఈశాన్యం వైపుకు బావి త్రవ్వటం ద్వారా కుటుంబ సౌఖ్యాలకు లోటుండదు. తూర్పు-ఆగ్నేయ భాగంలో బావిని త్రవ్వకూడదు. దీని వలన అనారోగ్యం, అగ్ని ప్రమాదాలు, ఆర్థిక సమస్యలకు లోనవుతారు. ముఖ్యంగా ఇంటి యజమానికి తీవ్ర అనారోగ్యం కలుగుతుంది.



అదేవిధంగా... ఉత్తర వాయువ్యంలో బావిని త్రవ్వకూడదు. దీని వలన శత్రుహాని, అనారోగ్యం వంటివి కలుగుతాయి. ముఖ్యంగా స్త్రీలకు మన శ్శాంతి లేకపోవడం లేకపోవటం వంటి చెడు ఫలితాలు కలుగుతాయి.

పడమరలో గానీ, పడమర–వాయవ్యంలో గానీ, పడమర–నైఋతిలో గానీ బావిని త్రవ్వకూడదు. పురుషులకు అనారోగ్యాలు, చెడు స్నేహాలు, గౌరవభంగం కలగటం వంటివి కలుగుతాయని వాస్తు నిపుణులు పేర్కొంటున్నారు.

దక్షిణ భాగంలో గానీ, దక్షిణ–నైఋతిలో గానీ, దక్షిణ–వాయవ్యంలో కూడా బావిని త్రవ్వకూడదు. దీనివలన ఆకస్మిక ప్రమాదాలు, మరణ భయం, స్త్రీలకు అనారోగ్యం వంటివి తటస్థిస్తాయని వాస్తు శాస్త్రం చెబుతోంది. పశ్చిమ వాయువ్యములో నుయ్యిగాని, బావిగాని ఉన్నచో అది నివ సించు పురుషులపై చెడు ప్రభావమును కలుగజేయును. ఉత్తర వాయు వ్యములో బావియున్న అందు నివసించు గృహసులకు శత్రువుల బాధ అధికముగానుండును.

ఇంట్లో బోరింగ్/బావి తప్పుడు దిశలో ఉంటే.. బోరింగ్‌కు నైరుతి దిశలో పంచముఖి హనుమాన్ చిత్రపటాన్ని ఉంచినచో దోషములు పరిహరింపబడునని వాస్తునిపుణుల భావన.

# నూతులు - గోతులు - సంపులు - నియమాలు



పిల్లర్ లేదా స్తంభం ఎదురుగా నూతులు, గోతులు మొదలైనవి ఉండ కూడదు.

ప్రహరీ గేటు ఎదురుగా ఇవి ఉండకూడదు.

ఇంటి తలుపులకు ఎదురుగా కూడా ఇవి ఉండకూడదు.

రెండు లేదా అంతకంటే ఎక్కువ సంపులు లేదా నీళ్ళు పట్టుకోవడం కోసం ఏర్పాటు చేసే పల్లపు ప్రదేశాలు ఉన్నప్పుడు వాటిల్లో తక్కిన వాటికంటే ఈశాన్యంలోని సంపు లేదా గొయ్యి ఎక్కువ లోతుగా ఉండాలి.

వీటిని స్థలంలో తూర్పు మధ్య నుండి తూర్పు ఈశాన్యం వరకు వేయడం మంచిది.

అలాగే వీటిని ఉత్తరం మధ్య నుండి ఉత్తర ఈశాన్యం వరకు వేయడం మంచిది.

పాయకానా గొయ్యిని (సెప్టిక్ పిట్) తూర్పు మధ్య గానీ, ఉత్తరం మధ్యగానీ వేయడం మంచిది.

నైరుతిలో గొయ్యి ప్రాణాంతకం అని అంటారు.

ఆగ్నేయంలో గొయ్యివలన దొంగతనాలు, స్త్రీలకు అనారోగ్యాలు, అగ్ని ప్రమాధాలు జరుగుతాయి అని భావన.

దక్షిణంలో మరియు పడమరలో గొయ్యి సర్వనాశనాన్ని చేస్తాయి.

అల్లుళ్ళు, కోడళ్ళు, యజమాని, యజమానురాలు మరణానికి కారణమవుతాయి.

ద్వారం ఎదురుగా గోతులు ఉండరాదు.

గేటు ఎదురుగా గోతులు ఉండరాదు.

ఇంటి పిల్లర్ ఎదురుగా గొయ్యి ఉండరాదు.

ఎక్కువ గోతులు ఉన్నప్పుడు ఈశాన్యంలో గొయ్యి అన్నింటికన్నా లోతుగా ఉండాలి.

చతురస్రాకారంలో, దీర్ఘచతురస్రాకారంలో గొయ్యిని వెయ్యవచ్చును. కానీ గుండ్రంగా వేసే గొయ్యి అన్నింటికన్నా శ్రేష్ఠం.

ఇంటి యందు నైరుతి దిక్కులో బావులు, గుంటలు వుంటే ఎన్నో ఇబ్బందులు కలుగుతాయి.

దక్షిణ నైరుతి పెరుగుట వలన నైరుతి వీధిపోట్ల వలన, అందు బావులు, నూతులు వుండి పల్లంగా వుండిన అందుగల స్త్రీలు దీర్ఘ వ్యాధిగ్రస్తులై యుండుట, అకాలమరణము, యాక్సిడెంట్లు, దుర్మరణము, ఆత్మహత్యలకు పాల్పడుటయో కాకుండా ఒక్కొక్కచోట హత్యచేయడటం, హత్యకు గురియగుట జరుగును. ఇందు స్త్రీలు అగౌరవమైన పనులకు పాల్పడుదురు. జైలుశిక్షలుకూడా అనుభవించుదురు.

## స్థల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

మీ స్థలానికి పడమర దిశలో కానీ, దక్షిణ దిశలో కానీ తటాకాలు, కాలువలు, జలాశయాలు, పెద్ద పెద్ద గోతులు ఏ మాత్రం ఉండకూడదు. పడమర, దక్షిణ దిశలలో స్థలం ఎత్తుగా ఉండవచ్చు. అనుకుని ఉన్నస్థలం

మెరకగా ఉండవచ్చు. ఎత్తయిన కొండలు, గుట్టలు ఏవయినా ఉండవచ్చు. ఇది గృహ నిర్మాణానికి అనువైన స్థలంగా వాస్తు చెబుతుంది.

మీరు సెలక్టు చేసుకున్న స్థలం... ఉత్తరం పల్లంగా ఉండవచ్చు... ఉత్తర భాగాన జలాశయాలు, కాలువలు ఉండవచ్చు.

అలాగే తూర్పు దిశలో కూడా ఎలాంటి మెరలు, గుట్టలు లేకుండా మీ తూర్పుదిక్కున స్థలం పల్లంగా ఉండాలి. స్థలానికి తూర్పున తటాకం, జలాశయం, బావి, గొయ్యి, కాలువ ఇలాంటివి ఏవి ఉన్నా దాన్ని శుభ ప్రదమైన స్థలంగా పరిగణించాలి.

నిర్ణయించుకున్న స్థలానికి నైఋతి దిశలో ఎంత ఎత్తయిన కట్టడాలువ ఉంటే అంత శుభప్రదం, నైఋతిలో మెరక, కొండలు, గుట్టలు ఉన్నా అది శుభాదయకమే.

నైఋతి, ఆగ్నేయం, వాయువ్య దిక్కులతో పోల్చినపుడు... ఈశాన్య దిక్కు పల్లంగా ఉంటే అది ఎంతో మంచిది.

ఒకవేళ ఇలా లేకున్నా.... ఈశాన్యాన్ని పల్లంగా చేసుకుంటే ఉత్తమం. పొరపాటున కూడా ఈశాన్యం కన్నా ఇతర మూడు మూలలు పల్లంగా ఉండరాదు.

స్థలాన్ని ఎంపిక చేసుకునే సమయంలో... మీ స్థలానికి అతి చేరువలో స్మశానం, కర్మాగారాలు, అధిక ధ్వనిని కల్గించే రైల్వే మార్గాలు, స్టేషన్‌లు, విమానాశ్రయాలు లేకుండా తగు జాగ్రత్త పాటించాలి. ధ్వని కాలుష్యం మీరు నివశించే చోటుకు అతి చేరువగా ఉంటే... మీ ఆరోగ్యం పై ఈ ధ్వని కాలుష్యం ప్రభావం చూపుతుంది.

స్థలానికి అతి చేరువలో మురుగు ప్రవహించే కాలువలు లేకుండా

చూసుకోవాలి. అలానే నీరు నిలిచిపోయే గోతులు లేకుండా జాగ్రత్త వహించాలి.

స్థలాన్ని త్రవ్వినపుడు ఎముకలు, దంతాలు బయటపడినా, పాము పుట్టలు, దిబ్బలు బయటపడినా అది నివాసయోగ్యం కాని స్థలంగా భావించి దాన్ని వదిలివేయాలి.

ఉత్తరం కన్నా దక్షిణం మెరకగా అంటే ఎత్తుగా ఉన్న స్థలంలో గృహ నిర్మాణం చేసినట్లయితే... ఆ గృహంలో నివశించే వారి ఆర్ధిక పరిస్థితి ఉన్నతంగా ఉంటుంది.

ఇలా కాకుండా దక్షిణం పల్లం ఉత్తరం మెరకగా ఉన్న స్థలంలో గృహ నిర్మాణం చేసినట్లయితే ఆర్ధికంగా, ఆరోగ్య పరంగా పలురకాల సమస్యలు ఈ గృహంలో నివశించే వార్ని వేధిస్తాయి.

తూర్పు కన్నా, పడమర ఎత్తుగా ఉన్న స్థలంలో గృహ నిర్మాణం చేశారంటే... ఈ గృహంలో నివసించే వారికి చక్కని మనశ్శాంతి,

## ఇలా తినండి.. సిరి సంపదలు అలా పొందండి

సిరి సంపదలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని కోరుకుంటున్నారా.. అయితే పడమటి ముఖంగా కూర్చుని భుజించాలని పండితులు అంటున్నారు. ఆయువును కోరేవారు తూర్పు ముఖంగాను, కీర్తిని కోరే వారు దక్షిణ ముఖంగాను కూర్చోవాలని జ్యోతిష్య శాస్త్రం చెబుతోంది. అయితే తల్లిదండ్రులున్న వారు దక్షిణముఖంగా కూర్చోరాదు. అలాగే ఉత్తరముఖంగా ఎవ్వరూ కూర్చుని భుజించ కూడదు అని అంటారు.

సమాజంలో గౌరవ ప్రతిష్టలు లభిస్తాయి. ప్రశాంతంగా జీవించగల్గుతారు.

తూర్పు ఎత్తుగాను, పడమర పల్లంగాను ఉన్న స్థలంలో గృహ నిర్మాణం చేసినట్లయితే.. మానసిక ప్రశాంతత ఉండదు. ఆరోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, పలురకాల ఇబ్బందులు వీరిని వెన్నాడుతూనే ఉంటాయి.

నైఋతి దిక్కుకన్నా ఈశాన్య దిక్కులో స్థలం పల్లంగా ఉన్నట్లయితే.. ఈ స్థలం గృహ నిర్మాణానికి ఎంతో శుభప్రదమైనదిగా వాస్తుశాస్త్రం చెబుతుంది. మంచి ఆరోగ్యం, మంచి గౌరవ ప్రతిష్ఠలు, పదుగురు అభినందించే సంతతి ఇలాంటి గృహంలో నివశించే వారికి లభ్యమవుతాయి.

ఆగ్నేయం కన్నా వాయువ్యం పల్లంగా ఉండాలి. ఇలాంటి స్థలంలో గృహనిర్మాణం వాస్తు నియమానుసారం చేస్తే అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి. సమాజంలో మాంచి గౌరవ ప్రతిష్ఠలు పొందగల్గుతారు.

వాయువ్యం ఎత్తుగా ఉండి... వాయువ్య కన్నా ఆగ్నేయం తక్కువ ఎత్తులో ఉండే స్థలంలో గృహ నిర్మాణం చేయరాదు.

నైఋతి మూలకన్నా ఈశాన్యం మూల ఎత్తుగా ఉన్న స్థలంలో కూడా గృహనిర్మాణం చేయరాదు.

## పెరిగిన మూలాలు సరిచేసుకునే పద్ధతి

వాస్తుశాస్త్ర విరుద్ధంగా మూలలు పెరిగిన స్థలాలను వాస్తు నియమాల రీత్యా సరిచేసుకుని అప్పుడు గృహనిర్మాణం చేసుకుంటే.. ఆ ఇల్లు సుఖశాంతుల నిలయం అవుతుంది. పెరిగిన మూలలు వాటిని సరిచేసుకునే విధానం ఈ విధంగా చెబుతారు.

## తూర్పు ఆగ్నేయం :

ఈ మూల పెరగడం ఏ మాత్రం క్షేమదాయకం కాదు. ఆ మూలను సరిచేసుకున్నాకనే గృహ నిర్మాణం చేపట్టాలి. పెరిగిన మూలలో వున్న స్థలాన్ని కట్‌చేసి... గృహ నిర్మాణ స్థలంలో కలపకుండా వేరుగా ఉంచాలి. ఈ స్థలాన్ని మొక్కలు పెంచుకునేందుకు ఉపయోగించండే తప్ప... నిత్యం వాడుకునే విధంగా మాత్రం మలచుకోవద్దు. ఇక్కడి చిత్రంలో ఉన్న భాగాన్ని కట్‌చేసి వదిలివేయాలి.

## తూర్పు ఈశాన్యం :

తూర్పు ఈశాన్యం స్థలం పెరిగితే... తొలగించాల్సిన అవసరం లేదు. ఇలాంటి స్థలం అదృష్టదాయకం. ఆయురారోగ్య ధనధాన్యాభివృద్ధికి నిలయం అవుతుందీ స్థలం. ఎంత అదనపు సొమ్ము చెల్లించి అయినా ఇలాంటి స్థలాన్ని నిశ్చింతగా కొనండి.

## ఉత్తర ఈశాన్యం :

ఇలా ఉత్తర ఈశాన్యం పెరిగి వున్న స్థలాన్ని కూడా మరో ఆలోచన చేయకుండా కొనుక్కోవచ్చు. ఇలా ఉత్తర ఈశాన్యం పెరిగిన స్థలాన్ని కట్‌చేసి తొలగించాల్సిన అవసరం లేదు. నిశ్చింతగా ఉంచుకోవచ్చు. ఈ ప్రదేశంలో బరువైన నిర్మాణాలు చేయకూడదు. ఈ స్థలాన్ని వదిలేస్తేనే వాస్తురీత్యా శుభప్రదం.

## ఉత్తర వాయువ్యం :

మీరు కొనే స్థలం ఉత్తర వాయువ్యం పెరిగి ఉంటే... పెరిగిన మేర కట్‌చేసి దానిని నిర్మాణాలకు ఏమాత్రం వినియోగించకుండా... మిగిలిన స్థలంలో గృహ నిర్మాణం చేసుకోవాలి.

## పశ్చిమ వాయువ్యం:

పశ్చిమ వాయువ్యం పెరిగి ఉండడం కూడా వాస్తు శాస్త్ర రీత్యా శుభ సూచకంకాదు. కనుక పశ్చిమ వాయువ్యంలో పెరిగి వున్న స్థలాన్ని కట్ చేసి తొలగించి... మిగిలిన స్థలంలో గృహ నిర్మాణం చేయాలి.

## పశ్చిమ నైఋతి :

పశ్చిమ నైఋతి పెరిగి ఉండటం కూడా వాస్తురీత్యా ఆమోదనీయం కాదు. జాగ్రత్తగా పెరిగిన పశ్చిమ నైఋతీ భాగాన్ని కట్‌చేసి, స్థలాన్ని చతురస్ర లేదా దీర్ఘ చతురస్రాకారంగా తయారు చేసుకుని ఆ స్థలంలో గృహ నిర్మాణం చేయాలి.

## దక్షిణ నైఋతి :

దక్షిణ నైఋతి పెరిగి ఉండకూడదు. పెరిగిన మేర కట్ చేయాల్సిందే. తూర్పు, పడమర భుజాలు సమంగా ఉండేలా చూసుకుని దక్షిణ నైఋతిని కట్ చేయాలి.

## దక్షిణ ఆగ్నేయం :

దక్షిణ ఆగ్నేయం పెరగడం కూడా వాస్తు శాస్త్ర రీత్యా సమ్మతమైన



విషయం కాదు. పెరిగిన దక్షిణ ఆగ్నేయాన్ని తప్పకుండా కట్‌చేసి తొలగించాల్సిందే. దక్షిణ ఆగ్నేయం పెరగటం అంటే.. నైఋతి తగ్గటం అన్నమాట. నైఋతి పెరిగినా, తగ్గినా అది శుభప్రదం కాదు.

కొన్ని స్థలాలు.. ఒకమూలే కాకుండా... రెండు మూలలు కూడా పెరిగి ఉంటాయి. వాటిని సరిచేసుకున్నాకనే గృహ నిర్మాణం కావించాలి. ముఖ్యంగా ఇలా మూలలు పెరిగిన వాటిని కరెక్టు చేయకుండా నిర్మాణాలు చేపట్టి ఉంటే.. ఒకవేళ అలాంటి నిర్మాణాలు మీరు కొనుగోలు చేయవలసి వస్తే... ఆ నిర్మాణం గావించబడిన స్థలం.. ఏ మూల పెరిగిందో తెల్సుకోండి. ఒకవేళ ఆ పెరుగుదల అశుభ సూచకం అయినట్లయితే.. ఏ మాత్రం అవకాశం ఉన్నా ఆ మూలలలో అదనంగా ఉన్న స్థలాన్ని కట్ చేయడానికి అనువుగా గృహ నిర్మాణం జరిగి ఉంటే... మీరా ఇంటిని కొన్నాక అయినా.. ఇంటి స్థలంలో పెరిగిన భాగాన్ని కట్ చేయండి. దాన్ని ఏ మాత్రం వాడుకలో ఉండకుండా పూర్తి జాగ్రత్తలు వహించండి. ఒకవేళ పెరిగిన మూలలు సరిచేసేందుకు వీలుగా గృహ నిర్మాణం లేకపోయినట్లయితే ఆ గృహాన్ని కొనకుండా వదిలేయండి. ఉత్తర ఈశాన్యం, తూర్పు ఈశాన్యం పెరిగి వున్న స్థలాన్ని అలాంటి స్థలంలో నిర్మించబడిన గృహాలను నిశ్చింతగా కొనేయండి.

## ఇంటి చుట్టూ ఖాళీ వదలాలా?

స్థలంలో వీలయినంత ఎక్కువగా గృహ నిర్మాణం కావించి, ఇంటిలోని అన్ని గదులూ పెద్దవిగా ఉండేలా ఆలోచిస్తారే తప్ప, ఇంటి చుట్టూ ఖాళీ స్థలం వదలకపోతే గాలీ వెలుతురు కరువుతాయిని, ఆ



కారణంగా ఆ ఇంట్లో నివశించే వారికి అరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్న దిశలో ఎవరూ అలోచించట్లేదు. అపార్టుమెంటు అయినా, గృహం అయినా నాలుగు దిక్కులా ఖాళీ అన్నది ఉత్తమం. అయితే అపార్టుమెంట్స్ ఇలా నిర్మించడం చాలా కష్టం. కనీసం వీలయినంత మేరకు అపార్టుమెంటులోకి గాలి, వెలుతురు వచ్చేలా నిర్మాణం చేయడం వాస్తు రీత్యా ఉత్తమం.

దక్షిణం కన్నా ఉత్తరం కాస్త ఎక్కువ ఉంటే చాలు. పడమర కన్నా తూర్పు కాస్త అధికం ఉంటేచాలు... శాస్త్రానికేగా... అనవసరంగా స్థలం వేస్టు చేయకండి అనే ఆలోచనగల గృహ యజమనులకు ఉంటుంది. ఇంటి చుట్టూ ఖాళీ వదిలే సమయంలో వాస్తుశాస్త్ర నియమాలను విధిగా పాటించాలి.

ఆవరణంలో పడమర కన్నా కనీసం మూడురెట్లు ఆపైన అధికంగా తూర్పు దిశన ఖాళీ వదలి తీరాలి. ఇలా ఖాళీ వదిలి నిర్మితయమైన గృహం... సుఖశాంతుల నిలయం అవుతుంది. అలానే దక్షిణం వైపు

కన్నా మూడు రెట్లు అంత కన్నా ఎక్కువ ఖాళీని ఉత్తర దిక్కులో వదలడం వలన ఆ ఇంట లక్ష్మీదేవి స్థిరనివాసం ఏర్పరచుకుటుంది. స్థిరాస్తుల రూపంలోనో, చరాస్తుల రూపంలోనో డబ్బుకు కొదవ లేకుండా ఉంటుంది. భవిష్యత్ విషయంలో దిగులు ఉండని అర్థిక పరిస్థితిలో ఆ కుటుంబం అలరారుతుంది.

## భూమి పూజ / శంకుస్థాపన

భూమికి మూడు రకముల దోషములు ఉంటాయి. స్పర్శాదోష, దృష్టి దోషం, శాల్యా దోషం స్పర్శాదోషం అనగా ముట్టుకుంటే వచ్చే కొన్ని రకముల క్రిమి కీటకముల వల్ల వచ్చే దోషము. దృష్టి దోషం అనగా పరుల నరదృష్టి వల్ల వచ్చే దోషము. మృత్యు దోషము లేదా శాల్యా దోషము అనగా మరణించిన శరీరము యొక్క అవశేషాలు ఉన్నా, చనిపోయిన చోటుగా ఉన్న ఆ చోట దేవతావాహనం జరగదు. కాబట్టి అటువంటి చోట పవిత్రతను పెంచడానికి శంకువును స్థాపిస్తారు దానిని





భూమి పూజ లేదా వాస్తు పూజ అంటారు. కాబట్టి ఆ చోట పవిత్రతను పెంచడం మళ్లీ పంచభూతాలతో నిర్మితమైనా శరీరం లాంటి ఒక నిర్మాణాన్ని నిర్మిస్తున్నాను కాబట్టి దానిలో ప్రాథమికమైన ప్రాణాన్ని నిలిపే ప్రక్రియను భూమి పూజ లేదా శంకుస్థాపన లేదా వాస్తు పూజ అని అంటారు.

గృహ నిర్మాణం సమయంలో ముఖ్యమైన ఘట్టాల్లో ఒకటి భూమి పూజ. మన పంచభూతాల సమన్వయంతో నిర్మించ తలపెట్టిన గృహ నిర్మాణానికి ఎటువంటి ఆటంకం కలగకుండా చిరకాలం ఈ భూమిపై నిలవాలనే ఆకాంక్షతో భూదేవిని ప్రార్థిస్తూ చేసే పూజే భూమి పూజ.



## ఏ భాగంలో శంకుస్థాపన చేయాలి?



ఇంటి పొడవును తొమ్మిది భాగాలుగా చేయాలి. ఇందులో పాదాల నుంచి మూడు భాగాలు విడిచిపెట్టాలి. మిగిలిన మూడు భాగాలలో వాస్తు పురుషుడి పాదాలున్న దిశ రెండు భాగాలు వదలాలి. మిగిలిన భాగమే వాస్తు పురుషుడి నాభి స్థానం.

ఈ నాభి స్థానంలో తవ్వి నవధాన్యాలతో శంకువును స్థాపించాలి. ముందు శంకువును ధాన్యరాశిపై వుంచి వాస్తుపూజ చేశాక శంకుస్థాపన చేయాలి. గంధపు చెక్కతో కానీ, మారేడు, అత్తి, మద్ది, వేప, చంద్ర కొయ్యతో గానీ శంకువును తయారుచేస్తారు.

## పూజ చేసే విధానము

ముందుగా యజమాని లేదా భూమి ఉన్న వ్యక్తి వారి పేరున యోగ్యమైనది మంచి ముహూర్తముని చూసుకోవాలి. తరువాత పురోహితుడు సహాయంతో పూజ ఏర్పాట్లు చేసుకోవాలి. మొదటి పూజ గణపతి పూజ ఆటంకములు విఘ్నములు తొలిగి ఇల్లు సుభిక్షంగా ఉండాలని చేసే పూజ. రెండవది పుణ్యాహవాచనము అన్ని రకముల మాలిన్యములు తొలగించి పవిత్రతను కలిగించే పూజగా పుణ్యాహవచనం ని చేస్తారు. మూడవది సూర్యుడు మొదలైన తొమ్మిది మంది గ్రహములను పూజిస్తారు. దీనివల్ల గ్రహదోషములు పోతాయి. నాలుగవది వాస్తుపూజ శంకు పూజ చెక్కతో చేయబడినటువంటి శంఖానికి జనపనార చుట్టి రత్నముల చేత పొదిగి షోడశోపచారములు చేత పూజిస్తారు. ఈ శంఖాన్ని తీసుకొని

కట్టడానికి ఈశాన్య భాగంలో భూమిలోపల స్థాపన చేసి పూజించి పూడ్చి వేస్తారు. దీనినే వాస్తు పూజ, భూమి పూజ అనే పేర్లతో పిలుస్తారు.

శంఖుస్థాపన సమయంలో మనం ఉపయోగించే పూజా ద్రవ్యాలు, నవధాన్యాలు వగైరా గృహం లోపలకు వచ్చే విధంగా చూడాలి.

అంటే ఆ తీసిన గుంత మధ్యలో లేదా ఇంకొంచెం లోపలకు ఉండే విధంగా పాతి పెట్టాలి. గృహారంభం ఈశాన్యంలోనే చెయ్యాలని, వేరే చోట్ల చెయ్యకూడం మంచిది కాదని వాస్తు శాస్త్రం చెబుతోంది.

## శంకుస్థాపనకు శుభగ్రహాల బలం ఏ విధంగా ఉండాలి?



శంకుస్థాపన లగ్నానికి శుభగ్రహాల బలం ఎంతగా కలిగినప్పటికీ సూర్యుడు– అంగారకుడు, శని తృతీయ– షష్టమ– ఏకాదశ స్థానాలలోగానీ, ఉచ్ఛ–మూల త్రికోణ–స్వక్షేత్రాలలో గాని ఉండాలి. లగ్నానికి 4–8 స్థానాలలో ఏ గ్రహాలు ఉండరాదు.

గురుబలం ఉన్న ముహూర్తాల్లో గృహప్రవేశం, శంకుస్థాపన చేసిన సర్వదా పురోభివృద్ధి కానవస్తుంది. వైశాఖమాసంలో శుభదాయకమని, జ్యేష్టమాసంలో సామాన్యంగా ఉంటుంది. ఆషాఢమాసంలో హానికరమనీ, శ్రావణ మాసంలో ధనాభివృద్ధి చేకూరుతుందని, భాద్రపదమాసంలో దరిద్రమనీ, ఆశ్వీయుజంలో గౌరవం చేకూరుతుందనీ, కార్తీకంలో అర్థికాభివృద్ధి, ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందనీ, మార్గశిరంలో ధనప్రాప్తి

కలుగుతుందనీ, పుష్యమాసంలో అశాంతి అని, మాఘ, ఫల్గుణ మాసాల్లో సంకల్పసిద్ధి చేకూరుతుందని ముహూర్త శాస్త్రం చెపుతుంది.

## శంకుస్థాపనకు ఏ సమయం మంచిది?



శంకుస్థాపనకు మొదటి ఝాము ప్రశస్తం. రెండు ఝాము– మూడో ఝామున కూడా శంకు స్థాపనం చేయవచ్చు. కానీ, నాల్గవ ఝామున మాత్రం చేయరాదు. ఇల్లు కట్టుకునే ముందుగా శంకుస్థాపన చేయడం వలన దోషాలు చాలావరకు తొలగి శుభ పరిణామాలు జరుగుతాయి.

శుక్రమౌఢ్యమి, గురుమౌఢ్యమిలో శంకుస్థాపన, గృహప్రవేశాలు చేయరాదు. పుష్య, ఆషాఢ, భాద్రపద మాసాలలో శంకుస్థాపన గాని, గృహప్రవేశం కాని చేసిన హానికరం. చైత్ర,జ్యేష్ట మాసాల్లో సామాన్యంగా ఉండగలదు.

## ఇల్లు కట్టుకునే స్థలానికి ఏ దిశలో నివాసం ఉండాలి

చాలా మంది ఇంటి స్థలం కొన్న తర్వాత ఎప్పటికైనా ఇల్లు కట్టిస్తాం కదా అని స్థలం దగ్గరలో అద్దె ఇల్లు తీసుకొంటారు. కొంత మంది గృహ నిర్మాణానికి ముందుగా ఆ స్థలం దగ్గరలో అద్దె ఇల్లు తీసుకొని అక్కడికి నివాసం మార్చడం చేస్తుంటారు. అటువంటివారు వాస్తురీత్యా కొన్ని సూచనలు పాటించవలసిన అవసరం ఉంది.

అద్దెకు తీసుకొన్న ఇల్లు మన స్థలానికి నైరుతి, పశ్చిమం, దక్షిణాల్లో



ఏదో ఒక దిక్కున ఉండాలి. ఇక్కడ నైరుతి అంటే స్థలం పక్కనే నైరుతిలోనే గృహం ఉండాలని కాదు, కొంచెం దూరం అయినా పర్వాలేదు.

అద్దెకు ఉన్న ఇంట్లో నుంచి కట్టబోయే ఇల్లు ఈశాన్యం, తూర్పు, ఉత్తర దిశలలో ఏదో ఒక దిశకు ఉండాలి. దానివల్ల గృహ నిర్మాణం సకాలంలో పూర్తి కాగలదు. వాస్తులో ఇది సామాన్య విషయం. గృహం రిపేర్లు చేయించేవారు, మార్పులు చేయించేవారు ఇల్లు మారదలచినవారు కూడా ఈ విధంగా జాగ్రత్త పడడం మంచిది.

## అష్టదిక్కులు



సాధారణంగా అందరికి తెలిసిన దిక్కులు నాలుగు మాత్రమే. అవి తూర్పు, పడమర, ఉత్తరం మరియు దక్షిణం. కాని వాస్తు శాస్త్రము ప్రకారం మరో నాలుగు దిక్కులు కలిపి మొత్తం ఎనిమిది దిక్కులు ఉన్నాయి. అవే అష్టదిక్కులు అని పిలవబడుచున్నవి. తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం దిక్కులతో పాటుగా ఉన్నటువంటి నాలుగు దిక్కులు ఏవంటే ఈశాన్యం, ఆగ్నేయం, నైరుతి మరియు వాయువ్యం. ఇవి చాలా

ప్రత్యేకమైనటువంటి దిక్కులు. నిజానికి వీటిని మూలలు లేదా విదిక్కులు అంటారు. అయితే నిజజీవితంలో దిక్కులని పిలుస్తారు. దిక్కులు అని పిలిచినా దోషము లేదు. ఈ మూలలు రెండు దిక్కుల యొక్క కలయిక వలన ఏర్పడుతాయి. కాబట్టి ఆ రెండు దిక్కుల యొక్క లక్షణాలను మూల కలిగి ఉంటుంది.

ఉదాహరణకు తూర్పు మరియు ఉత్తరం దిక్కులు కలిసే మూలను ఈశాన్య మూల అంటారు. కాబట్టి ఈశాన్యం మూల తూర్పు మరియు ఉత్తరం దిక్కుల యొక్క లక్షణాలను కలిగి ఉంటుంది.

చదరంగా ఉండే ఏదైనా నిర్మాణానికి నాలుగు వైపులా గోడలు ఉంటే తూర్పు గోడ మరియు ఉత్తరం గోడ కలిసే మూలని ఈశాన్య మూల అంటారు. తూర్పు గోడ మరియు దక్షిణం గోడ కలిసే మూలని ఆగ్నేయ మూల అంటారు. దక్షిణం గోడ మరియు పశ్చిమం గోడ కలిసే మూలను నైరుతి మూల అంటారు. పశ్చిమం గోడ మరియు ఉత్తరం గోడ కలిసే మూలను వాయువ్య మూల అంటారు. ఈ విధముగా తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం, ఈశాన్యం, ఆగ్నేయం, నైరుతి మరియు వాయువ్యంలను కలిపి అష్టదిక్కులుగా చెప్పబడినవి.

ఒక స్థలంలో గాని, నిర్మాణంలో గాని ఈ అష్టదిక్కులు ఎంత వరకు వ్యాపించి ఉన్నాయి అనేది స్థలం లేదా నిర్మాణం యొక్క కొలతల మీద ఆధారపడి ఉంటుంది.

## దిక్కులు - అధిదేవతలు

ఇంటి నిర్మాణంలో దిక్కులకు చాలా ప్రాధాన్యం ఉంది. వాస్తును

పాటించేవారు దిక్కులను అనుసరించే ఇంటి నిర్మాణాన్ని చేపడతారు. ఎనిమిది దిక్కుల్లో ఒక్కో దిక్కుకు ఒక్కో అధిదేవత ఉంటారని నమ్మకం. దీన్ని అనుసరించి ఎనిమిది దిక్కుల్లో ఒక్కోదాని ప్రభావం గురించి ఈ విధంగా చెప్పవచ్చు.

**తూర్పు:** తూర్పు దిక్కును ఇంద్రుడు పాలిస్తుంటాడు. ఇంద్రుడు సంతానం, ఐశ్వర్యాలను కలిగిస్తాడని ప్రతీతి. అందుకే తూర్పు భాగంలో ఎక్కువ బరువు పెట్టడం మంచిది కాదు. అందుకే ఈ దిక్కులోని ఖాళీ స్థలంలో బావులు, బోర్లు నిర్మించటం వల్ల శుభం చేకూరుతుంది.

**పడమర:** పడమర దిక్కుకు అధిష్టాన దేవత వరుణుడు. గృహ నిర్మాణ సమయంలో తూర్పు దిక్కు కంటే తక్కువ ఖాళీ స్థలం విడిచిపెట్టి ఈ దిశలో ఎత్తు ఉండేలా చేస్తే సర్వ శుభములు కలుగుతాయి. పడమర భాగంలో కూడా మంచి నీటి బావులు, బోరులు ఏర్పరచవచ్చు. అయితే ఇవి విదిశలకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం.




**ఉత్తరం:** ఈ దిక్కుకు అధిష్టాన దేవత కుబేరుడు. దక్షిణ దిక్కు కంటే పల్లంగానూ విశాలం గానూ ఉత్తరం ఉండేలా చూసుకోవాలి. ఈ దిక్కులో బోరులు, బావులు ఏర్పాటు చేసుకోవటం మంచిదే. దీనివల్ల విద్య, ఆదాయం, సంతానం, పలుకుబడి పెరుగే అవకాశం ఉంది.

**దక్షిణం:** దక్షిణం దిశకు అధిష్టాన దేవత యముడు. ఉత్తర దిశతో పోల్చినపుడు ఈ దిక్కులో తక్కువ ఖాళీ స్థలం ఉండేటట్లు చూసుకోవడం ఉత్తమం. దీనివల్ల సంతానం, ఆదాయం అభివృద్ధి చెందుతుంది. దీనికి వ్యతిరేకంగా ఉన్నట్లయితే స్థిరాస్తుల అమ్మకం, అనారోగ్యాలు బారిన పడక తప్పదు.

**ఈశాన్యం:** ఈ దిక్కుకు అధిదేవత ఈశ్వరుడు. అన్ని దిక్కుల కన్నా ఈ దిశ విశాలంగాను, పల్లంగానూ ఉండాలి. ఈశ్వరుడు గంగాధరుడు కాబట్టి ఈ దిశలో నీరు లేదా బావి ఉండటం వల్ల అష్టైశ్వర్యములు కలుగుతాయి. అంతేగాక భక్తి, జ్ఞానములు ఉన్నత ఉద్యోగాలు సమకూరతాయని వాస్తు శాస్త్రం తెలియజేస్తోంది.

**ఆగ్నేయం:** ఈ దిక్కుకు అధిదేవత అగ్నిదేవుడు. అందువల్ల ఈ దిక్కున వంట ఏర్పాటు చేసుకోవటం శుభం. బావులు, గోతులు ఉండడం, ఇతర దిక్కులకంటే ఎక్కువ పల్లంగా ఉండడం ఎంత మాత్రం మంచిది కాదు. దీనివల్ల వ్యసనాలు, ప్రమాదాలు, అనారోగ్యాల బారిన పడటం, స్థిరాస్తులు కోల్పోవటంలాంటి అపశకునాలు కలుగుతాయి.

**వాయువ్యం:** వాయువ్యానికి అధిదేవత వాయువు. ఈ దిక్కు నైరుతి, ఆగ్నేయ దిశలకంటే పల్లంగానూ, ఈశాన్యం కంటే ఎత్తుగానూ ఉండాలి. అలాగే ఈ దిశలో నూతులు, గోతులు ఉండకూడదు. ఈ దిశ ఈశాన్యం కంటే ఎక్కువగా పెరిగి ఉండరాదు. ఇలా ఉంటే పుత్ర సంతానానికి హాని, అభివృద్ధికి అవరోధం కలిగే అవకాశం ఉంది.

**నైరుతి:** ఈ దిక్కుకు అధిదేవత నివృత్తి అనే రాక్షసుడు. అన్ని దిక్కులకన్నా ఈ దిక్కు తక్కువ ఖాళీగా ఉండి ఎక్కువ ఎత్తు కలిగి ఉండాలి. అలాగే

ఈ దిక్కులో ఎక్కువగా బరువు ఉండటం శుభం. ఈ దిక్కులో గోతులు, నూతులు ఉంటే ప్రమాదాలు, దీర్ఘ వ్యాధులు, స్థిరాస్తులు కోల్పోవటం జరుగుతుంది.

పైన చెప్పిన విధంగా ఉన్న ఎనిమిది దిక్కుల అధిదేవతలను బట్టి, అందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపడితే ఆ గృహం సకల ఆనందా లకు నెలవవుతుందని వాస్తుశాస్త్రం పేర్కొంటోంది.

## మీ వృత్తి, మీకు కలసి వచ్చే దిక్కులు



గృహ స్థలాలు, అది అమరిన దిశలకు చాలా దగ్గరి సంబం ధాలు ఉన్నాయని వాస్తు శాస్త్రం చెబుతోంది. ఇళ్లు కడుతున్న వారు ఏ వృత్తిలోనో లేక వ్యాపా రంలో ఉంటారో దానికి తగ్గట్టు దిక్కులలో అమరిన ఇంటి స్థలా లను ఎంచుకోవడం గమనార్హం.

కొత్తగా మనం ఇళ్లు కట్టాలనుకుంటే అది అమరిన దిశనే పరిగణ లోకి తొలుత తీసుకోవాలి. ఊరిలో ఆ స్థలం ఏ దిశగా ఉంటుందో దానినే ఆ సంథలం దిశగా పరిగణించాల్సి ఉంటుంది.

ఊరి దక్షిణ దిశ నుంచి ఉత్తర ముఖం చూసేలా ఉండే ఇంటి స్థలాన్ని విద్య, కళా రంగానికి చెందిన వారు కొంటే చాలా చక్కగా కలసి వస్తుంది. అలాగే తూర్పు వైపు పొడవుగా, పడమటి దిశ కొంత

తగ్గినట్టు ఉన్న స్థలాల్లో ప్రభుత్వ శాఖల్లో ఉన్నత పదవుల్లో ఉన్న వారు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు ఇళ్లు నిర్మించవచ్చు.

అలాగే ఊరికి ఉత్తర దిశలో ఉన్న ఇంటి స్థలాన్ని వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు కొనవచ్చు. ఆ స్థలం దక్షిణ దిశలో కొంత పొడవుగా ఉండే పక్షంలో మరింత మంచిది.

## దక్షిణ దిశ అన్నిటికన్నా ఉత్తమం

ఇంటి వాస్తు ఎలా ఉండాలనే అంశంపై మన పూర్వీకులు ఎన్నో సూచనలు అందించినప్పటికీ, వాటన్నిటినీ మనం వెంటనే అమలు చేయడం సాధ్యం కాకపోవచ్చు. అయితే అందువల్ల వెంటనే మనకు ఎటువంటి ప్రమాదం ఏర్పడకపోయినప్పటికీ, దీర్ఘకాల ప్రయోజనాల దృష్ట్యా కొన్ని మార్పులు చేసుకోవడం తప్పనిసరి. ప్రధానంగా దక్షిణ దిశకున్న ప్రాముఖ్యతను తప్పనిసరిగా గుర్తించాలి.



వందలాది సంవత్సరాలకు మునుపే దక్షిణ దిశ ప్రాశస్త్యం గురించి తాళ పత్ర గ్రంథాల ద్వారా మన పూర్వీకులు తెలిపి ఉన్నారు. ఇల్లు, భవనం, భవంతి, అంతఃపురంలలో దక్షిణ దిక్కును కొంత ఎత్తు చేసి, పెట్టుకోవాలి. దక్షిణ ముఖంగా ఇంటిలోకి వెళ్లే ప్రవేశ ద్వారం ఉంటే మరింత అదృష్టం అందుకోవచ్చు.

ఇంటిలో దక్షిణం వైపున బావి తవ్వడం అంత మంచిది కాదు. దక్షిణం వైపు లోతుగా ఉండే పక్షంలో ఓ అడుగు మేర దాని ఎత్తు పెంచుకుంటే సరిపోతుంది. దక్షిణ భాగంలో బావి ఉంటే దానిని

మూసివేసి, ఉత్తరం వైపుగా బోర్ వెల్ ఏర్పాటు చేసుకోవచ్చు.

అలా చేయలేని పక్షంలో దక్షిణం వైపు ఉన్న బావిలో నీటిని నేరుగా వాడుకోక దానిని ఈశాన్యం లేక తూర్పు వైపుగా మోటార్ ద్వారా తీసుకువచ్చి ఉపయోగించవచ్చు.

## ఎటువైపు స్థలం కల్పుకోవచ్చు?

ఆస్తులు కొనుక్కోవాలనుకున్నప్పుడు... ఉంటున్న చోటుకు దూరంగా పోయి కొనుక్కునే కన్నా.. ఆనుకుని ఉన్న ఇళ్ళు. స్థలాలు అమ్మకానికి వస్తే కొనేసుకుని తమ ఆస్తిలో కల్పుకుందా అనుకుంటారు. అలా కల్పు కునే సమయంలో ప్రధానంగా లే అవుట్లలో ప్లాట్లు కొన్నవారు ఎక్కువగా ఈ సమస్యలకు లోనవుతుంటారు. ఇలాంటివారు వాస్తు నియమ విరుద్ధంగా స్థలాలను కొని తమ స్థలంలో కల్పుకోకూడదు. ఆ నియమాలు ఏమిటో తెల్సుకుందాం. మీ స్థలానికి... మీ ఇంటికి తూర్పున, ఉత్తరాన ఉన్న స్థలాన్ని ఇంటిని ఆలోచించకుండా కొని మీ స్థలంతో, లేదా మీ



ఇంటితో నిశ్చింతంగా కలుపుకోమంటుంది వాస్తు. ఇలా మీ ఆస్తిని ఉత్తరం వైపుకు తూర్పు వైపుకు పెంచుకోవడం వాస్తురీత్యా ఎంతో శుభకరం. ఆరోగ్యం, ఆయుష్షు, ధనం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి నట్టింట 'సిరి' నాట్యం చేస్తుంది. జీవితం మూడు పిందెలు... మూడొందల కాయలు అన్నట్లు ఉంటుంది.

ఇక దక్షిణక, పడమర దిశలో ఉన్న స్థలాలను కల్పుకోవడం లేదా ఇండ్లను కొనడం కానీ ఎట్టి పరిస్థితుల్లో చేయకండి. దక్షిణ దిశలో స్థలం అయితే ఉచితంగా వచ్చినా కల్పుకోరాదన్నది వాస్తు పండితులు చేస్తున్న హెచ్చరిక.

అలానే ఆగ్నేయం మూలనున్న స్థలం, నైఋతి మూలనున్న స్థలం, వాయువ్యమూలనున్న స్థలం ఊడా ఆనుకుని ఉన్నాయి కదాని ఎట్టి పరిస్థితుల్లో కాని కల్పుకోకుడదు. కల్పుకున్నారంటే జీవితంలో అన్నీ అవాంతరాలే. ఎన్నో ఎదురు దెబ్బలు.. ప్రధానంగా నైఋతీ మూలనున్న స్థలం ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరకే వచ్చినా అంగుళం కూడా కల్పుకోకుడదు.

## ఇంటి స్థలం కోసం వెళ్లే సమయంలో శకునాల జాగ్రత్తలు

ఇంటిలో గది నిర్మాణాల విషయంలోనే కాక నిర్మాణ పనులు ప్రారంభించే ముందు కూడా వాస్తు శాస్త్ర ప్రకారం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇంటి స్థలం చూసేందుకు వెళ్లే సమయంలో ఎదురుగా వచ్చే శకునం కుడా ఆ ఇంటిలో మనకు ఎదురయ్యే అనుభవాలకు కారణంగా నిలుస్తుంది.

తాపీ మేస్త్రీని ఇంటి నిర్మాణ స్థలానికి తీసుకుని వెళ్లే సమయంలో నుదుట కుంకుమ తిలకం, జడ నిండా పువ్వులు, మెడలో మాంగల్య సూత్రం కలిగిన ఓ నిండు సుమంగళి ఎదురుగా వస్తే మంచిదని వాస్తు శాస్త్రం చెబుతోంది.




ఈ రకమైన శకునంతో పనులు ప్రారంభిస్తే ఆ ఇంటిలో నివసించే వారు సకల సౌభా గ్యాలతో కలకాలం విలసిల్లతారని శాస్త్రంలో చెబుతున్నారు. అలాగే కొత్త ఇంటికి శంకు స్థాపన చేసే సమయంలో నీళ్లు లేక పాలతో నిండిన కుండ, అలాగే పెరుగు కుండను మోసుకొచ్చే మహిళలు (వాటిని తీసుకొచ్చే వాహనాలైనా సరే) కూడా మంచి శకునాలు కావచ్చు.

## భవనాల వయసు తెలిపే వాస్తు

భవన నిర్మాణ శాస్త్రం ప్రకారం మనం నిర్మించుకునే మన ఇల్లు ఎంత కాలం వరకు ఉంటుందో ముందుగానే తెలుసుకోవచ్చు. ఆ శాస్త్రంలో దీనికి సంబంధించి పూర్తి వివరాలు స్పష్టమైన రీతిలో అందుబాటులో ఉన్నాయి. జ్యోతిష్య శాస్త్రం ప్రాతిపదికన ఈ వివరాలను నిర్ణయించడంతో అవి చాలామందికి నమ్మకంగా ఉంటోంది.

ఇంటి యజమాని జన్మ లగ్నానికి నాలుగో పాదంలో చంద్రుడు, పదకొండో పాదంలో గురు, అంగారకుడు, శని ఉన్న సమయంలో గృహ నిర్మాణం ప్రారంభిస్తే ఆ భవనం వందేళ్ల పాటు స్థిరంగా ఉంటుంది.



అలాగే గురు ఏడో స్థానంలో ఉంటూ, పదిలో చంద్రుడు ఉన్న సమయంలో నిర్మాణం ప్రారంభించే భవనం వెయ్యేళ్లు కూడా అలాగే చెక్కు చెదరకుండా ఉండగలదు.

లగ్నంలో లేక పదో పాదంలో శుక్రుడు, మూడో పాదంలో బుధుడు ఉన్న సమయంలో గృహనిర్మాణం చేపడితే ఆ ఇళ్లు రెండు వందల ఏళ్ల పాటు నిలకడగా ఉంటుంది. జన్మ లగ్నంలో చంద్రుడు, నాలుగో స్థానంలో బుధుడు ఉండే సమయంలో ముహూర్తం నిర్ణయిస్తే ఆ ఇళ్లు వందేళ్లకు పైగా స్థిరంగా ఉంటుంది.

శుక్రుడు 4, 7 పాదాలలో, సూర్యుడు ఆరో పాదంలో, గురువు మూడో పాదంలో ఉన్న సమయంలో పెద్ద పెద్ద మంటపాలు, భవంతులు, గోపురాలు వంటి వాటిని నిర్మిస్తే అవి వెయ్యేళ్ల వరకు వాటి స్థిరత్వాన్ని కోల్పోకుండా ఉంటాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

భోజనం చేయడానికి కూర్చొనేటప్పుడు పళ్లెం ఆగ్నేయ (తూర్పు-దక్షిణ దిక్కుల మధ్య కోణం) దిశకు ఎదురుగా ఉంచాలి. తూర్పుకు అభిముఖంగా కూర్చొని భోజనం చేయాలి.

# చిన్న స్థలాల్లో ఇళ్లు - పాటించవలసిన జాగ్రత్తలు

చిన్న స్థలాల్లో ఇళ్లు కట్టేవారికి, ఇరుకైన చిన్న స్థలాల్లో ఇల్లు కట్టే వారు పాటించవలిసిన జాగ్రత్తలను భారతీయ వాస్తు శాస్త్రాలు సూచిస్తున్నాయి. విదిక్కులు తిరిగిన స్థలాలో ముఖ్యంగా తూర్పు ఆగ్నేయం, ఉత్తర వాయవ్యాలలో మెట్లు పెట్టాలనుకునే వాస్తు ప్రకారం జాగ్రత్తలు పాటించాలి. పునాదులు మొదలుపెట్టి గోడలు నిర్మించేటప్పుడు ఎన్ని కిటికీలు పెట్టాలి అన్న విషయం దగ్గర్నుంచి కిటికీలు ద్వారాలకు సరిపోయే విధంగా మార్కు చేశారా, అలమరాలు ఎలా అమరుస్తున్నా రన్నదాన్ని తప్పకుండా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి.

మెట్లు మార్కింగ్ చేసేటప్పుడు ఈ విషయాలపై దృష్టి కేంద్రీక రించటం ఎంతైనా అవసరం. అలాగే శ్లాబు వేసే ముందు దాని వాటం



ఎలా ఉంది, బాల్కనీలో అది ఎలా ఉందీ అన్న అంశాలను ముందుగా ప్లాన్‌లో వేసుకున్న విధంగా సరిగా ఉన్నాయో లేదో చూసుకోవటం మంచిది. గోడలు నిర్మించి అటకలు కట్టేటప్పుడు, ప్లాస్టరింగ్ చేసేటప్పుడు ప్లాను ప్రకారం జరుగుతుందా లేదా ఒకసారి చెక్ చేసుకోవాలి. అదే విధంగా ఫ్లోరింగ్ మొదలైనప్పుడు వాటం సరిగా ఉందా లేదా అనేది చూసుకోవాలి.

ఇంట్లో నిర్మించే సెప్టిక్ ట్యాంకులు, నీళ్ల సంపుల మార్కులు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఆ తర్వాత బయట అరుగులు కట్టే వారైతే వాటి మార్కింగ్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఇల్లు పూర్తవుతున్న సమయంలో ప్లాను ప్రకారం అన్ని సరిపోయాయా లేదా అన్నది ఒకసారి చెక్ చేసుకోవాలి.

## దక్షిణ, పశ్చిమాలలో వీధి గల స్థలము

దక్షిణ, పశ్చిమాలలో వీధులు కలిగి ఉంటే ఆ స్థలాన్ని నైరుతి బ్లాకు అంటారు. వాస్తు ప్రకారం వుంటే ఈ నైరుతి బ్లాకు బాగా రాణిస్తుంది. నైరుతి బ్లాకులో పెద్దకట్టడాలు వుండి వ్యాపార రంగంలో స్థిరమైనస్థాయిని పొందిన భవనాలను మనం ఏన్నో గమనింపవచ్చు.

నైరుతిమూల మొత్తం స్థలానికంటే ఎత్తుగా వుండావలెను. నైరుతి ఎత్తువలన ఆదాయము పెంపే కాకుండా కార్యసిద్ధి కలుగును.

నైరుతిమూల దక్షిణ ఆగ్నేయంగా గాని, పశ్చిమవాయవ్యంగా గాని కొంచెంకాకుండా పెంపులేకుండా, ఖచ్చితంగా మూలమట్టానికి (90 డిగ్రీలు) వుండవలెను.

దక్షిణ నైరుతి పెరుగుట వలన నైరుతి వీధిపోట్లవలన, అందు బావులు, నూతులు వుండి పల్లంగా వుండిన అందుగల స్త్రీలు దీర్ఘవ్యాధిగ్రస్తులై యుండుట, అకాలమరణము, యాక్సిడెంట్లు, దుర్మరణము, ఆత్మహత్యలకు పాల్పడుటయో కాకుండా ఒక్కొక్కచోట హత్యచేయడటం, హత్యకు గురియగుట జరుగును. ఇందు స్త్రీలు అగౌరవ మైన పనులకు పాల్పడుదురు. జైలుశిక్షలుకూడా అనుభవించుదురు.

పశ్చిమనైరుతిలో పై దోషాలు వుండిన పురుషులు దాని దుష్ఫలితా లను అనుభవించాల్సి వుండును.

నైరుతి బ్లాకు స్థలానికి సింహద్వారాము ఏదో ఒకవైపు రోడ్డుకు మాత్రమే వుంచుకొనవలెను.

ఈ బ్లాకు స్థలానికి, ఎటువైపు రోడ్డు అయితే ఎక్కువ రద్దీగా వుంటుందో అటువైపు సింహద్వారాము ఉంచుకొనవలెను.

గృహమునకు, గృహవరణకు పశ్చిమవాయవ్యంలో గాని, దక్షిణ ఆగ్నేయంలో గాని ద్వారాలు వుండవలెను.

గృహమునకు, గృహవరణకు దక్షిణ, పశ్చిమ నైరుతిలలో ద్వారాలున్న అష్టకష్టాలతో, ప్రాణనష్టాలను సంభవిస్తూ అనారోగ్యంతో నికృష్టజీవితాన్ని అనుభవిస్తూ వుంటారు.

దక్షిణ, పశ్చిమాలలో గృహము ఫ్లోరింగ్ లెవెల్ కన్నా అరుగులు ఎత్తుగా వుండాలే కాని పల్లంగా వుండకూడదు.

దక్షిణం వాలువసారవలన స్త్రీలు, పశ్చిమ వాలువసార వలన పురుషులు పక్షవాతం, బొల్లి, కుష్ఠు, కేన్సర్ వంటి భయంకరమైన జబ్బులకు గురై ఆర్థికనష్టాలతో అవమానం పొందుతున్నారు.

తూర్పు ఈశాన్యం తగ్గి, పశ్చిమనైరుతిలో ద్వారాలు వున్న అందు పుత్రసంతతికి ప్రాణనష్టము వాటిల్లను.

గృహము ఉత్తరం హద్దుచేసి దక్షిణనైరుతిలో ద్వారమున్న అందుగల స్త్రీలు సుఖము లేనివారై ఆత్మహత్యలు చేసుకొందురు.

గృహమునకు ఉత్తర ఈశాన్యం తగ్గిపోయి, తూర్పు హద్దుపై నిర్మించి, నైరుతిదోషాలున్న అందు పురుషసంతతి ఉండక దత్తు రావటమో ఇల్లరికపు అళ్ళుళ్ళకు ఆస్తి సంక్రమించడమో జరుగును. ఈ ఆస్తి స్త్రీ ధనంగా మారును.

స్థలానికిగాని, ఇంటికిగాని నైరుతి స్థలం తెగిపోయిన యెడల బాగుండునని కొందరు శాస్త్రవేత్తల అభిప్రాయము. కాని నైరుతి తెగి పోవటంగాని, లోపించుటగాని జరుగకూడదని మరికొందిరి అభిప్రాయము.

## స్విమ్మింగ్ పూల్‌కు ఈశాన్యమే బెస్ట్



ఈశాన్య మూల ఈత కొలనుకు ఉత్తమమైన ప్రదేశం. ఈ దిక్కులో వీలు లేనప్పుడు తూర్పు వైపు లేదా ఉత్తరం వైపు కూడా ఈత కొలను నిర్మించు కొనవచ్చును. ఈత కొలను, భూగర్భ జల నిల్వ ట్యాంక్, బావులు, బోర్-బావులు, వాటర్ సంప్ మొదలైనవి ఈశాన్య దిశలో నిర్మించినప్పుడు ఉత్తమంగా సరిపోతాయి. కానీ ఈశాన్య మూలలో దుస్తుల మార్పు గదిని మాత్రం నిర్మించ కూడదు.

ఈశాన్యంలో పొయ్యి వుండి నైరుతి ద్వారాలు వుండి ఇతర ఏ విధంగానైనా నైరుతి భ్రష్టుపట్టినయెడల అందున్న భార్యాభర్తలు అన్యోన్నత లేనివారై ఆత్మహత్యలు చేసికోవటం, భార్య – భర్తనుగాని, భర్త – భార్యనుగాని హత్య చేయటం జరుగును.

నైరుతిలో పల్లంగా గాని, బావిగాని వుండి ఆ స్థలంలో గృహము నిర్మింప తలపెట్టిన గృహయజమాని గృహము పూర్తికాక ముందుగాని గృహప్రవేశము జరిగిన కొన్నాళ్ళలోగాని మరణించును అని కొందరి నమ్మకము.

ఉత్తరం హద్దుచేసి, దక్షిణం ఖాళీ స్థలం వదలి నిర్మించ తలపెట్టిన గృహము పూర్తికాక పోవటమో, పూర్తి అయిన తరువాత యజమాని కాని యజమానురాలు గాని మరణించడం–ఆర్థకనష్టాలు కలుగుటయో కాకుండా గృహము అమ్ముకొనుటకూడా జరుగును.

నైరుతిభాగంలో ఎత్తైన అరుగులు, చావుడిలు నిర్మించడం, బరువులు వేయటం వలన ఆర్థికాదాయం కలుగును.

వంటగదిని ఆగ్నేయ, వాయవ్య గదులలో ఏర్పాటు చేసికొనవచ్చును. గృహములోని వాడుకనీరు, వర్షపునీరు దక్షిణాగ్నేయం గుండా గాని, పశ్చిమవాయవ్యం గుండా గాని పోవలెను.

దక్షిణ, పశ్చిమం రోడ్లు కలియు నైరుతిమూలను గుండ్రంగా చేయుట, క్రాస్‌గా కట్ చేయుటకు చాలా వరకు అలవాటుపడ్డారు. అటువంటివి ఏమీ చేయక నైరుతిని కోణంగా వుంచండి. తప్పనిసరి పరిస్థితులలో ఆ విధంగా చేయాల్సివస్తే క్రాస్‌గా కాకుండా గుండ్రంగా చేయాలి.

నైరుతిగది వైశాల్యము, ఈశాన్యంగది వైశాల్యం కన్నా ఎక్కువగా వుండాలి.

దక్షిణ, పశ్చిమ, నైరుతి స్థలాలను ఇంటికి ఆనుకొని వున్నవి గాని, దూరంగా వున్నవిగాని ఎట్టి పరిస్థితులోను కొనగూడదు.

గృహానికి నైరుతిమూల ఎదేని నిర్మాణము చేయతలపెట్టినచో నిర్మాణము ఆగకుండా పని జరగాలి. ఒకవేళ నిర్మాణము ఆగిన యెడల కట్టుట కష్టమే కాకుండా ఆర్థిక, ప్రాణనష్టాలు సంభవించును. కావున గృహనిర్మాణానికి సంబంధించిన అన్ని వస్తువులను సమాకూర్చుకొని నిర్మాణము మొదలుపెట్టాలి.

గృహమునకు దక్షిణ, పశ్చిమ, నైరుతులలో ఏవేని నిర్మాణాలు చేయతలపెట్టిన ఆ నిర్మాణాల ఫ్లోరింగ్ లెవెల్ లోనూ, పైకప్పు లెవెల్ లోనూ పల్లంగా ఉండకూడదు. ఇది ముఖ్య నియమం.

పశ్చిమంలో ఉండు వీధి దక్షిణం నుండి ఉత్తరానికి పల్లంగానూ, దక్షిణం వీధి– పశ్చిమం నుండి తూర్పునకు పల్లంగానూ ఉంటే మంచిది. నైరుతి బ్లాక్‌లో నైరుతి పల్లమైతే.. మతిభ్రమణము, ఆత్మహత్యలు సంభవిచడం వంటి అరిష్టాలు సంభవించడం జరుగుతాయి. నైరుతి బ్లాక్‌కు నైరుతి భాగంలో ఏ వైపు నుండి గానీ వీధిపోటు ఉండకూడదని వాస్తు శాస్త్రం చెబుతోంది.

నైరుతిదిశలో వర్షపు నీరు నిలిచిన అశుభములు కలుగుతాయి. నైరుతి గది ద్వారము పడమర దిశగా చూస్తే శుభప్రదమని వాస్తు శాస్త్రజ్ఞులు అంటున్నారు.

నైరుతి భాగములో ఆఫీసు గది నిర్మించకూడదు. కరెంట్ మీటర్లు

నైరుతిలో ఉండకూడదు. గ్యారేజ్‌లు, పార్కింగ్ నైరుతిలో నుండినట్లైతే శుభఫలితాలు కలుగును.

ఇంటి స్లాబ్ నైరుతిలో అన్నిటికన్నా ఎత్తుగా ఉంటే శుభఫలితాల నిస్తుంది. ఈ నైరుతి దిశలో మేడమెట్లు శుభములను కలిగిస్తాయి. నైరుతి దిశయందు సరిహద్దు నిర్మాణం చేసిన శుభములు కలుగుతాయి. నైరుతి దిశ యందు వరండాలు ఉండకూడదు.

నైరుతి గదిని పడక గదిగా గాని, బరువులు వేయుటకు గాని ఉపయోగించాలి. నైరుతి గదిలో, నైరుతి మూల డబ్బు ఉంచుకోను బీరువాను ఉత్తర, తూర్పులకు ఏదో ఒక వైపునకు అభిముఖంగా ఉంచవలెను.

దక్షిణ, పశ్చిమాలయందు తక్కువ ఖాళీ స్థలం ఉంచి ఉత్తర, తూర్పు వైపు ఎక్కువ స్థలం ఉంచి ఈశాన్యాలను పెంచి, ఈశాన్యంలో నుయ్యి తవ్వించి అందు శాస్త్ర బద్ధంగా గృహము నిర్మించిన, అందుగలవారు స్థిర, చరాస్థులు కలిగి, పేరు ప్రతిష్టలు గలవారై ఉంటారు.

## ఇంటిపైన చెత్త

వాస్తుశాస్త్రం ప్రకారం.. ఇంటి పైకప్పు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి. సాధారణంగా ప్రజలు అనవసరమైన వస్తువులను పైకప్పుపై ఉంచడం జరుగుతుంటుంది. ఫలితంగా ఇంటి యజమాని ఒత్తిడిని ఎదుర్కోవడమే కాకుండా ఆర్థిక ఇబ్బందుల్లోనూ చిక్కుకుంటాడు. అందువల్ల ఇంట్లో మిగిలిన వ్యర్థాలను లేదా చెత్తను ఇంటి పైకప్పుపై వేయకూడదు. ఇక్కడ చెత్త ఎక్కువ పేర్కొనిపోయి నష్టాలకు దారితీస్తుంది. కాబట్టి ఇక్కడ చెత్త వేయకుండా అరికట్టాలి.

వాస్తుదోషాలన్న నైరుతి బ్లాకు కొన్ని చోట్ల గొప్పగా రాణిస్తుంది. నైరుతి బ్లాకు పక్కన గల స్థలాలకు తూర్పు, ఉత్తర వీధులు ఈశాన్యం తెంపుతూ నడకసాగినప్పుడుగాని, ఈశాన్యం, ఆగ్నేయం, వాయవ్యం బ్లాకులకు ఈశాన్యం భ్రష్టుపట్టడం వల్లగాని, నైరుతి బ్లాకుకు దోషాలున్నా రాణిస్తుంది. అయితే ఈ విధమైన స్థలంలో నివసించువారు ఆర్థికంగా పేరు ప్రతిష్టలతో బాగుందురేగాని, ఆ స్థలంలోగల ఇతర దోషాలు అనుభవించక తప్పదు.

నైరుతి బ్లాక్-నైరుతి మూలకన్నా ఆగ్నేయం మూల పల్లంగానూ, ఆగ్నేయం మూల కన్నా వాయవ్య మూల పల్లంగా ఉండేటట్లు చూసుకోవాలి. అప్పుడు ఈశాన్యమూల అన్నిటికన్నా పల్లంగా ఉండటం మంచిది.

భారీ పరిశ్రమలలలో భారీయంత్రములను నైరుతి భాగములో ఏర్పాటు చేయుట శుభదాయకమగును.

నైరుతి దిశలో రాళ్లగుట్టలు, ఉంటే శుభములు కలుగుతాయి. నైరుతి దిశలో వరండాలు ఉండకూడదు. కరెంట్ మీటర్లు నైరుతిలో ఉండ కూడదు. ఇంటి స్లాబ్ నైరుతిలో అన్నిటికన్నా ఎత్తుగా ఉండుట శుభం.

## ఆగ్నేయ బ్లాకుతో కలిగే ఫలితాలు

స్థలానికి తూర్పు-దక్షిణ వీధులుంటే అది ఆగ్నేయపు బ్లాక్ అవు తుందని వాస్తుశాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు.

ఈ బ్లాకుకు వాస్తు బలము లేదని అంటారు. ఆగ్నేయ బ్లాకు ఇతర బ్లాకుల వలె అభివృద్ధి చెందటం ఎక్కువగా ఉండదు. అయితే ఈ బ్లాకులో




కూడా శాస్త్ర ప్రకారం గృహం కడితే బాగా రాణిస్తుంది.

స్థలములోని ఉత్తర, ఈశాన్యముల కంటే ఆగ్నేయము ఎత్తుగా ఉండాలి. ఇటువంటి స్థలంలో– ఆగ్నేయ భాగంలో నూతులు, గోతులు ఉండకూడదు.

ఆగ్నేయ స్థలానికి ఉన్న ప్రత్యేకత ఏంటంటే.. ఇటువంటి స్థలానికి తూర్పులో రోడ్డు రూపంలో ఖాళీ ఉండటంతో సహజసిద్ధమైన వాస్తు ఈ స్థలానికి ఏర్పడుతుంది. మామూలుగా తూర్పు వైపున కాంపౌండ్ వాల్ మినహా వాస్తు కోసం చాలా మంది ఏమీ కట్టరు. కనుక ఆ ప్రదేశం ఎప్పటికీ ఖాళీగా వుండిపోతుంది. ఇలా వుండటం చాలా మంచిది.

ఇక మైనస్ ఏంటంటే దక్షిణంలో రోడ్డు మూలంగా ఖాళీ స్థలం వుండటం వాస్తు ప్రకారం మంచిది కాదు. తూర్పులో రోడ్డు రావటం వలన ఖాళీ ప్రదేశం, పడమర దిశగా ఇళ్లు రావటం వలన ఆ ప్రాంతంలో బరువు ఏర్పడటం మంచిదే. కానీ.. దక్షిణాన రోడ్డు రూపంగా ఖాళీ రావటం, ఉత్తర దిశగా ఇళ్లు వుండటం, వాటి వలన దిశా బరువు పెరగటం శుభ శూచకం కానే కాదు. దీని వల్ల కేవలం కీర్తిప్రతిష్టలు మాత్రమే వుంటుంటాయి. ఆర్థిక ఇబ్బందులు తప్పవు. డబ్బు విపరీతంగా ఖర్చయిపోతుంటుంది. రూపాయి కూడా సంపాదించేందుకు ఆదాయ వనరులు దొరకవు. స్నేహితులను నమ్మి ఇచ్చిన హామీల వల్ల, స్యూరిటీల వల్ల జీవితం చాలా చికాకులమయంగా మారిపోతుంది. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బు నిల్వలు తగ్గిపోతాయి. ఇంట్లో ఇల్లాలికి, యజమానికి

రోజూ గొడవలు జరుగుతుంటాయి. ఇంట్లో ఆడపిల్లలు ఇంటాబయట ఆందోళనలకు గురవుతుంటారు. ప్రేమవ్యవహారాలతో పాటు గర్భవతులుగా మారే ప్రమాదం వుంది. చిన్న చిన్నగొడవలు కోర్టు మెట్లు ఎక్కేలా చేస్తాయి. ఇంటి బాధలు తట్టుకోలేక ఇంటి యజమాని, మగ సంతానం తాగుడు, క్లబ్‌లకు అలవాటు పడతారు. దుబారా ఖర్చులు ఎక్కువై పోతాయ. పిల్లల మీద కంట్రోల్ పోతుంది. ఇలా రకరకాలైన వాస్తు సమస్యలను అనుభవించాల్సి వుంటుంది.

ఆగ్నేయ భాగంలో మరుగుదొడ్లు నిర్మించుకోవచ్చును. వీటిని ఆగ్నేయ భాగములో రెండు సమభాగాలు వదిలేసి– దక్షిణగోడను ఆనుకుని మరుగుదొడ్డిని నిర్మించటం శ్రేయస్కరమని వాస్తు చెబుతోంది.

ఆగ్నేయ భాగంలో దక్షిణ గోడకు ఆనుకునిగానీ, ఆనుకోకుండాగానీ నిర్మించిన మరుగుదొడ్డి ఎట్టి పరిస్థితుల్లోను గృహాన్ని తాకకూడదు. మరుగుదొడ్డికి, గృహానికి మధ్యన కనీసం మూడడుగుల ఖాళీ స్థలం ఉండి తీరాలని వాస్తు శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

## ఇంట్లో పిచ్చుక గూళ్ళు పెడితే మంచిదేనా?



ఐదు యజ్ఞాలలో భూత యజ్ఞం కూడా ఒకటి. అంటే పశుపక్షదులకు ఆహారాన్ని వేయటం. యజ్ఞం చేసినంత ఫలం. వాటికి నివాసం కల్పించటము పుణ్యమే. వాటిని కదల్చరాదు. ఏమాత్రం భంగపరిచరాదు. అంటే ఇంట్లో పిచ్చుక గూడు మంచిదే.

ఆగ్నేయ దిశలో అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్, సెప్టిక్ ట్యాంక్ వంటివి ఉండకూడదు. గృహం నిర్మించేటపుడు ఆగ్నేయమూలను కలపకుండా కొంచెం ఖాళీ వదలాలి.

గృహము నందు ఆగ్నేయంలో కరెంట్ మీటర్లు గానీ, జనరేటర్లుగానీ ఆగ్నేయ భాగములో ఉంటే శుభఫలితములు కలుగుతాయి. అయితే ఈ దిశలో ఆఫీస్ రూంలను నిర్మించటం శ్రేయస్కరం కాదు.

ఇల్లు కట్టేటప్పుడే దక్షిణంవైపు కనీసం రెండడుగుల వెడల్పుతో బరువైన కాంపౌండ్‌వాల్‌ను, స్ట్రాంగ్ బేస్‌మెంట్‌తో దిట్టంగా వుండే అరుగులను కట్టుకోవాలి. దక్షిణంవైపున బాగా ఎత్తుగా పెరిగే కొబ్బరిచెట్లు, రావి, వేప చెట్లను వాస్తుకోసం పెంచుకోవాలి. దక్షిణ భాగాన్ని లేదా ఆ దిశగా కట్టుకున్న ఇంటి పోర్షన్‌ను బాగా ఎత్తుగా మట్టితో కాకుండా, బలమైన గ్రైనేట్ రాళ్లతో మెరక చేసినచో ఫలితం బాగుంటుంది.

ఇంటి పోర్టికో దక్షిణానికి డౌన్ చేయకుండా వుంటే మంచిది. ఆ ప్రాంతంలో వరండా లాంటిది ప్లాన్ చేసుకోండి మంచి జరుగుతుంది. మీకు ఉత్తర దిశగా కనుక రోడ్డు లాంటిది వుంటే, అది మీ ఇంటికి దక్షిణాన వున్న రోడ్డుకంటే కనీసం ఐదారు అడుగుల ఎక్కువ ఖాళీ వుండేలా జాగ్రత్త పడాలి.

ఉత్తర ఈశాన్యంలో బావికాని, బోర్‌వెల్ కాని వుండేలా వాస్తు జాగ్రత్త తీసుకోవాలి. ఇంటికి సంబంధించిన డ్రైనేజ్ గోతులను దక్షిణంలోకి అస్సలు రానీయకూడదు.

దక్షిణం రోడ్డు ఏ మూలను పెంచకుండా తూర్పు రోడ్డు ఏ మూలను పెంచకుండా, తూర్పు రోడ్డు ఈశాన్యం పెంపుతో నడక సాగిన స్థలంలో

ఎటువంటి ఆగ్నేయ దోషాలు లేకుండా, ఉత్తర ఈశాన్యం నడక వచ్చునట్లు ద్వారాలు ఏర్పాటు చేసుకొని, ఈశాన్యంలో నుయ్యి తవ్వి, స్థలానికి దక్షిణ పశ్చిమాలు మిట్రుగాను, తూర్పు ఉత్తరాలు పల్లంగాను వుండునట్టు ఏర్పాటు చేసుకొని నిర్మించు గృహము తూర్పు వీధి గల గృహముకు తీసిపోకుండా ఫలితాన్ని ఇచ్చును.

ఆగ్నేయ స్థలంలో గృహమునకు, దక్షిణం వైపు ద్వారాలు వుంచకూడదు. దక్షణం వైపు రోడ్డుకు గేటును వుంచకూడదు.

ఈ స్థలానికి తూర్పు రోడ్డుకు ప్రధాన ద్వారమును ఏర్పాటు చేయాలి.

తూర్పు ఆగ్నేయము పెరుగుట వలన మగ సంతతి లేకపోవటమో, అసలు సంతతే లేకపోవటమో జరుగును.

దక్షిణ ఆగ్నేయం పెంపువలన స్త్రీలు అనారోగ్యవంతులగుట, అల్లుళ్ళతో తగాదాలు రావటం జరుగును.

దక్షిణ ఆగ్నేయం తగ్గుట వల్ల, ఆ ఇంట సంతతి దురలవాట్లకు లోనై, దుర్మరణము, హఠాన్మరణము, హత్య, ఆత్మహత్యలకు పాల్పడుదురు. ఆగ్నేయం తూర్పుగా గాని, దక్షిణంగా గాని పెరగకూడదు.

ఆగ్నేయం, వాయవ్య ఈశాన్యాల కన్నా మిట్రుగా వుండి నైరుతి కన్నా పల్లంగా వున్న మంచి ఫలితాలను ఇచ్చును.

## భూమి - రంగులు

గృహనిర్మాణం చేయు భూమి తెల్లని రంగు కలిగి ఉన్నచో శ్రేష్టము. ఎఱ్ఱని రంగు గల భూమి మధ్యమము, పచ్చని రంగు కలిగిన భూమి అధమము, నల్లనిరంగు కలిగిన భూమి విడువవలెను.

తూర్పు ఆగ్నేయపు వీధిపోటు కలిగి, దక్షణ నైరుతి పెరిగిన, అందు గల సంతతి పుట్టి మరణించడం లేదా దురలవాట్లు కలిగియుండుట జరుగును.

తూర్పు ఆగ్నేయపు వీధిపోటు, మగ సంతతిపైన, ఇంటి యజమాను రాలిపైన దుష్ప్రభావము చూపును.

ఆగ్నేయం పల్లంగా వున్నా, అందు బావి వున్నా ఇద్దరు భార్యలుం డుట, భార్యావియోగం వలనగాని, సంతానం లేదని గాని రెండో వివాహం చేసుకోనుట జరుగును.

ఆగ్నేయపు నడక గాని, ఇతర ఆగ్నేయదోషాలున్న ఆ ఇంట రెండవ కుమారుడి గురించి వివరించాల్సి వుండును. యజయానురాలిపై కూడా పై దోషాలు పనిచేస్తాయి.

ఆగ్నేయపు మూతపడి దక్షిణ ఆగ్నేయం పెరిగిన, పెళ్ళిళ్ళ అనంతరం ఆ ఇంటి కూతుళ్ళు ఏదో ఒక కారణంతో పుట్టింటికి చేరుకొందురు.

తూర్పు ఆగ్నేయం పెరిగి ఆగ్నేయ దోషాలున్న పెళ్ళి అనంతరం కూడా ఉదో ఒక కూతురి పోషణభారం వహించాల్సి వుండును.

ఆగ్నేయము పల్లంగా గాని, నూతులుండటం గాని ఇతర ఆగ్నేయ దోషాలున్న ఆ ఇంట చోర, అగ్ని భయలుండి, కోర్టు తగాదాలు, జైలుశిక్షలు అనుభవించుట, పోలీసు స్టేషన్ల చుట్టూ తిరుగుట జరుగును. తూర్పు ఆగ్నేయము పెరిగి, దానికి తోడు తూర్పు ఎత్తుగా నుండుటమో, మేడ వుండుటమో లేదా ఇతర తూర్పు భాగ దోషాలుండిన ఆ ఇల్లు స్త్రీ ధనంగా గాని, విధవరాలి ఆస్తిగా గాని మారును.

దక్షిణ ఆగ్నేయ వీధిపోటు వున్నచో ఆర్థికపుష్టి కలిగి యుందురు.

ఇందుకు తోడుగా గృహముకూడా వాస్తు సమ్మతంగా వుండిన మరింత యోగించును.

ఆగ్నేయ భాగం నుంచి వాడకం నీరు బయటకు పోకుండా తూర్పు ఈశాన్యం గుండా పంపాలి.

ఆగ్నేయ బ్లాకు స్థలానికి మరుగుదొడ్లు, మరుగుదొడ్డి గుంటలు వాయవ్య భాగంలో శాస్త్రబద్ధంగా ఏర్పాటు చేసుకోవాలి. నుయ్యిని ఉత్తర ఈశాన్యం గుండా పంపాలి.

ఆగ్నేయ భాగం మిఱుగా వుండి మిగిలిన భాగాలు పల్లంగా వుండిన వంశక్షయము కలుగుట, పిచ్చివారు వుండుట జరుగును.

ఆగ్నేయంలో వంట గది పూర్తిగా శాస్త్ర సమ్మతం.

ఆగ్నేయ స్థలం తూర్పు వీధి కన్నా పల్లంగా వుండకూడదు.

ఆగ్నేయ దోషాలున్న ఇంటి యజమానికి అన్య స్త్రీ సంబంధాలు ఉండవచ్చునని వాస్తు నిపుణుల భావన.



సాధారణంగా నటరాజ పెయింటింగ్ ప్రతి క్లాసికల్ డ్యాన్సర్ ఇళ్ళలో ఉంటుంది. ఇది మంచి కళాత్మకంగా ఉన్నప్పటికీ వినాశనాన్ని సూచిస్తుంది. తాండవ నృత్యం అంటే వినాశనానికి నృత్యం అనే అంశాన్ని సూచిస్తుంది. అందుకే నటరాజ విగ్రహం కానీ పెయింటింగ్ కాని ఇంట్లో పెట్టుకోవడం మంచిది కాదు అని వాస్తు నిపుణులు అంటారు.

అరుగులు తూర్పువైపున గృహము ఫ్లోరింగ్ లెవెల్ కన్నా తగ్గులోను, దక్షిణం వైపు గృహము ఫ్లోరింగ్ లెవెల్ కన్నా ఎత్తుగాను వుండాలి.

గృహన్ని ఈశాన్యం హద్దు చేసి నిర్మించిన, అందు సంతతి లేకుండుట, వున్నా నిష్ప్రయోజకులై ఆ గృహము స్త్రీ ధనంగా మారిపోవును.

తూర్పువీధిలో ఈశాన్యం బ్లాకు ఈశాన్యం తగ్గటం వల్ల కొన్ని చోట్ల వాస్తు దోషాలున్నా ఆగ్నేయం బ్లాకు ఆర్థికంగా బాగుండునే గాని ఇతర దోషాలు అనుభంవించక తప్పదు.

ఆగ్నేయపు బ్లాకుకు ఉత్తర ఈశాన్యం వీధిపోటు వుంటే తరగని సిరులు గలవారై యుండి, ధనమును ఖర్చు పెట్టక లోభులై యుందురు. తూర్పునకు వాలు వసారా (వరండా) వుండాలే గాని దక్షిణంవైపు వరండా వుండకూడదు.

ఆగ్నేయ దిశలో స్థలం తగ్గి ఉంటే సమస్త సంపదలు చేకూరుతాయని వాస్తు నిపుణులు అంటున్నారు. కానీ మీ గృహంలో ఆగ్నేయ దిశ స్థలం ఎక్కువ ఖాళీగా ఉంటే మాత్రం సమస్త సంపదలు హరింపబడు తాయి. ఇంకా అప్పుల బాధ, ఈతిబాధలు, నమ్మినవారి చేతిలో మోస పోవడం వంటి అశుభ ఫలితాలు కలుగుతాయి. తూర్పుతో కలిసి పెరిగిన ఆగ్నేయ స్థలంలో నివసించే వారికి సంతాన ప్రాప్తి ఉండదని వాస్తు నిపుణులు అంటున్నారు. అలాగే దక్షిణంతో కలిసి పెరిగిన ఆగ్నేయ స్థలంలో నివసించేవారికి భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తుతాయి. కోర్టు సమస్యలు, అనేక వ్యాధులు, ఆపదలు సంభవించే అ వకాశాలు ఎక్కువగా ఉంటాయి. అంతేకాకుండా పడకగదిలో ఆగ్నేయం వైపు బెడ్ ఉంటే కుటుంబ సభ్యులు మానసిక ఆందోళనకుగురవుతారు. ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి.

# పడమర దిక్కు... అనుకూల ప్రతికూలతలు

పడమర భాగము మెరకగానున్న కీర్తిప్రతిష్టలు, ధనధాన్యాభివృద్ధి, సంతాన సౌఖ్యం, ఆరోగ్యపుష్టి, సత్ప్రవర్తన, మానసిక ప్రశాంతత దాంపత్య సౌఖ్యము వ్యవహార విజయము మొదలగు శుభములు కలుగును.

పడమర పల్లముగా నున్నయెడల ధననష్టము, అనారోగ్యం, అపకీర్తి, కుటుంబమునకు సంతానమునకు అరిష్టములు ప్రతిబంధకములు వ్యవహార అపజయములు, ఆడసంతానము ఎక్కువగా ఉండుట ఒక్కొప్పుడు మగసంతానం లేకుండుట మొదలగునవి కలుగును.

ఇంటికి పడమర యందు ఎక్కువ ఖాళీ స్థలముండి తూర్పున తక్కువ ఖాళీ స్థలమున్న ఎడల ఆ ఇంట మగసంతతి లేకుండుట లేక తక్కువగా యుండుట, ఆడసంతానమెక్కువగా ఉండుట, ఆర్థిక దుస్థితి అనారోగ్యం, సంతానమున కరిష్టములు ఆడపెత్తనము మొదలగునవి సంభవించును.



ఇంటికిగాని, ఖాళీస్థలమునకు గాని, దక్షిణ పడమర దిశలయందున్న స్థలములుగాని, గృహములుగాని, కొని కలుపుకొనుట అశుభప్రదము దానివలన ఆర్థిక స్థితి క్రమముగా క్షీణించును. ధననష్టము మితముగా వుండును. ఒక్కొక్కప్పుడు ప్రాణనష్టము కూడా సంభవించును. ముఖ్యముగా దక్షిణమువైపు స్థలము కొని కలుపుకొనుట మహా దోషము.

పడమర భాగము యొక్క ప్రభావం ముఖ్యముగా ఆ ఇంటి పురుషుల పైన మగ సంతతిపైన ముఖ్యముగా ప్రధమ సంతతిపై కీర్తి ప్రతిష్టలపై ఆర్థిక పరిస్థితిమీద చూపును.

ఇంటికి పడమర వైపు తక్కువఖాళీ స్థలముండిన శుభం. ఆర్థికపుష్టి, ఆరోగ్యపుష్టి, సంతానమునకు, కుటుంబమునకు సౌఖ్యము. వ్యవహార విజయము, కీర్తిప్రతిష్ఠలు మొదలగు శుభములు కలుగును.

ఇంటికి తూర్పువైపున కంటె పడమర మెరకగానున్న శుభప్రదము. పైన చెప్పిన శుభఫలితములు కూడా కలుగును.

పడమర భాగమందు బావియుండుట దోష ప్రదము.

ఇంటి పడమటి సగభాగములో పై అంతస్తు వేసిన ఇంటికి వాస్తు బలము కలిగి ఆ ఇంటియందుండువారికి శుభము కలుగును. ఇంటి యజమాని చేయు పనిలో త్వరత్వరగా అభివృద్ధి కలుగును. సుఖ సంతోషములు కీర్తి ప్రతిష్టలు ఆర్ధికపుష్టి కలుగును.

## వాస్తు దోషాలు ఏ కారణాలవల్ల ఏర్పడతాయి?

మనలో చాలామంది ఇల్లు కట్టుకున్న తర్వాతో, ఫ్లాట్ కొనుక్కున్న తర్వాతో వాస్తు దోషాలున్నాయేమోనని వాస్తు శాస్త్రజ్ఞుల్ని సంప్రదిస్తాము.

అది సరికాదు. అసలు వాస్తు దోషాలు ఏర్పడటానికి ముఖ్యంగా ఈ క్రింది కారణాలు చెప్తారు.

మొదటిది భూమి కొనే ముందే అన్ని కోణాలలో భూమి పరీక్ష చేయించాలి. ఎందుకంటే లూజ్ సాయిల్ అయితే ఇల్లు కట్టుకోవటానికి అనువైందికాదు. కట్టడం బలంగా వుండదు. అలాగే నేల అడుగున దేవాలయాలు, జల నాడులు, శల్యాలు, దుష్ట శక్తుల ఆవాహన వున్న ప్రదేశాలలో కూడ ఇల్లు కడితే సుఖంగా వుండలేరు. అలాగే చుట్టుపక్కల ఎలా వుంది, ఇరుగూ, పొరుగూ కూడా చూసుకోవాలి.

రెండవది యజమాని నామ నక్షత్రాన్ని బట్టి ఇంటికి సింహ ద్వారాలు ఎక్కడ వుండాలి, ఎన్ని గుమ్మాలు వుండాలి, ఎక్కడెక్కడ వుండాలి, కిటికీలు ఎక్కడ వుండాలి వగైరాలన్నీ ముందే వాస్తు శాస్త్రజ్ఞులను సంప్రదించి నిర్ణయించుకోవాలి. ఆ నమ్మకం లేనివారు శాస్త్రజ్ఞులను సంప్రదించాలి.

## వాస్తు శాస్త్రంలో నవగ్రహాల ప్రాధాన్యం..

పంచభూతాలు, అష్ట దిక్కుల తర్వాత నవగ్రహాలకు వాస్తు శాస్త్రం ప్రాధాన్యం ఇస్తోంది. మన గృహంలో నవ గ్రహాలు వాటి ప్రభావాన్ని చూపుతాయి. మనిషి జన్మకుండలిలో నవగ్రహాలు ఏవిధంగా వాటి ప్రభావం చూపుతాయో.. అదే విధంగా మనం నిర్మిస్తున్న గృహంలో కూడా నవగ్రహాలు వాటి ప్రభావాన్ని చూపుతాయి. జన్మకుండలిలో లగ్నానికి ప్రాధాన్యం ఉన్నట్టే.. గృహానిర్మాణంలో స్థల నాభి ముఖ్యపాత్ర పోషిస్తుంది. స్థల నాభికి పూర్వం వైపు అంటే తూర్పు వైపు సూర్యుడు, పడమర వైపు శని, ఉత్తరం వైపు బుధుడు, దక్షిణం వైపు కుజుడు ఉంటారు.




అలాగే ఈశాన్యం (నార్త్ ఈస్ట్)లో కేతు, గురువు ఉంటే.. ఆగ్నేయం (సౌత్ ఈస్ట్)లో శుక్రుడు, నైరుతి(సౌత్ వెస్ట్)లో రాహువు, నార్త్ వెస్ట్ (వాయువ్యం)లో చంద్రుడు ఉంటారు. ఎప్పుడు గృహ నిర్మాణం జరుగు తుందో.. ఆ గృహంలో నవగ్రహాల సంచారం ఏర్పడుతుంది. వాటికి అనుకూలమైన స్థలంలో దోషం ఏర్పడితే అవి కచ్చితంగా దుష్టఫలితాలను ఇస్తాయి.

తూర్పు దిక్కును తీసుకొని ఫలితాలను చూసినచో.. తూర్పు దిశకు అధిపతి ఇంద్రుడు. ఇక్కడ ఇంద్ర స్థానం, సూర్యస్థానాలను గణన చేయాలి. ఈ స్థానంలో ఏర్పడే దోషాల వల్ల ఆరోగ్య సమస్యలు, రాజకీయ సమస్యలు, నరాల సమస్యలు మొదలైనవి తలెత్తుతాయి. ఇవి కాకుండా ఈ స్థానంలో ఏర్పడే దోషం వల్ల పిత్రార్జిత ఆస్తులను పొందడంలో ఆటంకాలు తలెత్తుతాయి.

పడమర దిక్కు విషయానికి వస్తే.. ఈ భాగంలో వరుణుడిని, గ్రహాలలో శనిని గణన చేయాలి. శని లోహానికి సంబంధించినవాడు. ఈ ప్రదేశంలో ఏర్పడే దోషాల వల్ల వాహన ప్రమాదాలు, ఎముకలకు సంబంధించిన రోగాలు, డబ్బు బాగా ఉన్నప్పటికీ సొంత వాహనం లేకపోవటం లాంటి సమస్యలు తలెత్తుతాయి. తీవ్ర దోషాల వల్ల బోన్ కేన్సర్ రావడం,

ఆయుధాల వల్ల చనిపోవడం జరుగుతుంది.

ఇక దక్షిణం వైపు ఉండే దిక్పతి యముడు, గ్రహాధిపతి కుజుడు. ఈ ప్రదేశంలో ఏర్పడే దోషం వల్ల రక్తానికి సంబంధించిన జబ్బులొస్తాయి. పోలీస్ స్టేషన్‌లలో కేసులు, సోదర వైరం, హత్యకు గురి కావడం లాంటి తీవ్ర ప్రభావాలను కుజుడు చూపుతాడు.

ఇక అత్యంత ప్రాధాన్యం ఉన్న ప్రదేశం ఉత్తరం. ఈ ప్రదేశంలో ఉండే గ్రహం బుధుడు, దిక్పతి కుబేరుడు. ఈ స్థానంలో ఏర్పడే దోషాల వల్ల వ్యాపార నష్టం, తరచుగా దొంగతనం జరగడం, మెదడుకు సంబంధించిన సమస్యలు, సంతాన లేమి, సంతానం అంగవైకల్యంతో జన్మించడం తదితర సమస్యలను చవిచూడాల్సి వస్తుంది.

## ఉపదిక్కులలో నవగ్రహాల ఫలితాలు

ఆగ్నేయానికి దిక్పతి అగ్ని, నవగ్రహాలలో శుక్రుడు అధిపతి. శుక్ర గ్రహానికి సంబంధించిన ఆగ్నేయ దోషాలు ఏర్పడితే.. గృహంలో యజమానురాలికి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. బ్రెస్ట్ కాన్సర్, గర్భ సంచి దోషాలు ఏర్పడే అవకాశం ఉంది. ఇంకా చెప్పాలి అంటే కోడలు ఈ గృహంలో వంటావార్పు చేయదు. వివాహ విచ్ఛేదనకు కూడా ఆగ్నేయ దోష శుక్రుడు కారకుడుగా మారతాడు.



తాజ్ మహల్ ప్రేమకు చిహ్నమైనప్పటికీ షాజహాన్ భార్య ముంతాజ్ సమాధిగా నిర్మించబడింది. అది ఒక సమాధి కావడం వల్ల చెడు ఫలితాలు ఉంటాయని అందుకే ఇంట్లో పెట్టుకోకూడదని అంటారు.

నైరుతిలో దిక్పతి నిరుతి. అందరూ రాక్షస స్థానంగా మాత్రమే దీన్ని వర్ణిస్తారు. కానీ ఇది పితృ (వంశ) స్థానంగా చూడాలి. ఈ ప్రదేశం లోని గ్రహం రాహువు. నైరుతిలో దోషం ఏర్పడితే యజమాని చెడు వ్యసనాలకు బానిస అవుతాడు. ఆస్తులు కర్పూరంలా కరిగి పోతాయి. కిడ్నీ సమస్యలు తలెత్తుతాయి. పగటి కలలు కంటూ జీవితాన్ని నాశనం చేసుకుంటారు. ఈ స్థాన దోషం వల్ల రాజకీయ నాయకులు అపమృత్యు పాలవుతారు. వ్యాపారస్తులు అప్పుల పాలవుతారు.

ఇక మూడోది వాయువ్యం. దిక్పతి వాయువు కాగా. గ్రహం చంద్రుడు. ఈ స్థలంలోని చంద్ర దోషం వల్ల ప్రేమ వివాహాలు, అక్రమ సంబంధాలు జరిగే అవకాశం ఎక్కువ. నైరుతి లాగే రాజకీయ నాయకులకు వాయువ్య చంద్రుడు అత్యంత ప్రాధాన్యతాంశం. రీ కౌంటింగ్‌లో ఓడిపోవడం, కోర్టులు గెలుపును అంగీకరించకపోవడం, హృదయ సంబంధ రోగాలు వాయువ్య చంద్ర దోషం కారణంగా ఏర్పడతాయి.

నాలుగోది ఈశాన్యం. దీనికి దిక్పతి ఈశ్వరుడు, గ్రహాలు గురువు, కేతువు. ఈ ప్రదేశంలోని దోషాల వల్ల చదువుకొనే పిల్లలపై ఎక్కువగా ప్రభావం పడుతుంది. విద్యార్థులు పరీక్షలు తప్పడం, చెడు అలవాట్లు నేర్చుకోవడం, వాహన ప్రమాదాల బారిన పడటం, నాస్తికులుగా మారడం లాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వెన్నెముకకు సంబంధించిన సమస్యలు తలెత్తుతాయి.

ఈ ఎనిమిది దిక్కులతోపాటు రెండు ప్రతి దిక్కులు కూడా ఉన్నాయి. అవి 1. ఊర్ధ్వతము, 2.అధోతము. ఒకటి పై భాగం కాగా రెండోది కింది భాగం. వీటిని కూడా కలిపి దశ దిక్కులు అంటారు. పై భాగానికి

అధిపతులు సూర్య, చంద్రులు కాగా.. కింది భాగానికి అధిపతి కుజుడు మరియు వృక్ష, పశు పక్ష్యాదులు.

## నిర్మాణ స్థలంలో జంతువుల ఎముకలు కనిపిస్తే ?



జీవితం శల్యం కాకూడదు అనుకుంటే.. మనము నిర్మించే గృహానికి శల్య దోషం లేకుండా నిర్మించుకోవాలి. శల్యం అంటే ఎముక, అస్థి, బొమిక, ముక్క. ఇలా చాలా రకాలుగా పిలుస్తుంటారు. మన వాడుక భాషలో చెప్పాలి అంటే ఎముకలు పెరగకుండా ఉంటే శరీరము కుంచించుకుపోతుంది. అలాగే గృహనిర్మాణ స్థల భాగములో ఎముకలు ఉన్న ఆ గృహము కళ కళ లాడకుండా నకనక (కళా విహీనం) లాడుతోంది. ఇల్లు నిర్మించే స్థలంలో పశువులు, పక్షులు, ప్రాణుల ఎముకల వలన ఏర్పడు దోషముల గురించి వివరణలు.

నివాస గృహములో ఏనుగు ఎముకలు ఉన్న నిత్యం రోగములతో బాధపడే అవకాశము ఎక్కువ. ముఖ్యంగా నడకకు సంభంధించిన రోగం ఏర్పడును.

నిర్మాణ స్థలంలో ఆవు, ఎద్దు ఎముకలు ఉన్న ఆకాల మృత్యువు సంభవించును.

స్థలములో మేకకు సంబంధించిన ఎముకలు ఉన్న ధన నాశనము జూదరిగా మారతారు.

నిర్మాణ స్థలములో గుర్రపు ఎముకలు ఉన్న కుటుంబ సభ్యుల

మధ్య అన్యోన్యత లోపించును. ముఖ్యంగా వ్యాపార సంస్థలు మూత పడును.

స్థలములో కుక్క ఎముకలు ఉన్న ఇరుగు పొరుగు వారితో కలహాలు ఏర్పడును.

పిల్లి ఎముకలు లభించిన పెంపుడు జంతువుల మరణం సంభవించును.

కోడి ఎముకలు లభించిన మోకాలు నొప్పులు వచ్చును.

మనిషి పుర్రె ఎముకలు లభించిన అంతర్గత కలహాలు ఎక్కువ. భాగస్వామ్య వ్యాపార నష్టం.

శిరోజాలు లభించిన చర్మపు వ్యాధులు ఏర్పడును. అత్తా, కోడలు మధ్య వ్యశమ్యము ఏర్పడును. భార్యాభర్తల మధ్య సఖ్యత లోపించును.

ఇంటి నిర్మాణ స్థలంలో పాము కుసుము కూడా దోషం.. దీనివలన వాహనాలు పోతాయి.

## ధాతుశల్యము, కాష్ట శల్య దోషాలు

ధాతు శల్యము అనగా నిర్మాణ స్థలంలో లోహం ఉండుట. ఉదాహరణకు ఇనుము, రాగి, ఇత్తడి, బంగారు, వెండి లాంటివి. కాష్ట శల్యము అంటే కాలిన వాస్తవులు.. ఉదాహరణకు కట్టెలు, బొగ్గులు, ఇటుక, కాలిన ఎముకలు బూడిద, బోకు పెంకులు.

కొన్ని సందర్భాలలో పామును చంపి గృహ ఆవరణలో కాలుస్తారు.. ఇది కూడా శల్యదోషము.. ఇలా చేయరాదు. అలాగే పెంపుడు జంతువులు మరణిస్తే గృహ ఆవరణలో పాతి పెట్టుట వలన కూడా శల్య దోషం ఏర్పడును. కాకి, పక్షులు పిల్లులు, కుక్కలు గృహ ఆవరణలోకి మాంసపు

ఎముకలు తెచ్చివేసిన బంధువులుకు ముప్పు ఏర్పడును. నూతన గృహము నిర్మించు సమయములో ఈ శల్య విధిని తప్పక పాటించాలి.

ఇల్లు కట్టే సమయంలో 100 అంగుళాలు లోతుగా మట్టిని తీసి కొత్తగా మట్టిని నింపి నిర్మాణం చేయవలెను. నూరు అంగుళముల లోతుపైన శల్య దోషము ఉన్న పని చేయదు. వైద్యశాస్త్రం అభ్యసించు వారు. అస్థి పంజరం, కొన్ని శరీరపు ఎముకలు ఇంట్లో ఉంచుకోవడం జరుగుతుంది. ఇది కూడా శల్యదోషం. మరణించిన వారి అస్థికలు పవిత్ర నది జలంలో కలపడం మన హిందూ ఆచారం.

ఈ అస్థికలు కలపడానికి కొన్ని ప్రత్యేక రోజుల కొరకు వేచి ఇంట్లో ఉంచుకోవడం జరుగుతుంది. ఇది కూడా అనగా ఆ అస్థికలు ఇంట్లో ఉన్నన్ని రోజులు శల్యదోషము ఉంటుంది.

## పాముల పుట్ట ఉంటే ఆ ప్రదేశంలో గృహనిర్మాణం



ఎక్కడో, ఎప్పుడో ఓ స్థలం కొని కొంతకాలం అలాగే వదిలేసి వుంటారు. ఇప్పుడు ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవాలని చూస్తే అక్కడ పాముల పుట్టలు. ఇప్పుడక్కడ ఆ పుట్టలు తొలగించి ఇల్లు కట్టుకోవచ్చా? అలా కట్టుకుంటే ఆ పాములు పగబడతాయనీ, సుఖంగా వుండలేరనీ నమ్మకం.

అన్ని పుట్టల్లోనూ నాగు పాములుండవు. కొన్ని పుట్టల్లో అసలు

పాములే వుండవు. కొన్నింటిలో వేరే జాతి పాములుండవచ్చు. ఏవైనా వాటిని చెదరగొట్టటంవలన అవి చనిపోవచ్చు, లేకపోతే జనావాసాల మధ్యకి వెళ్ళి వాళ్ళని కాటెయ్యవచ్చు. అప్పుడేం చెయ్యాలి. ఈ విషయంలో శాస్త్రం ఏం చెబుతోంది?

వాస్తు శాస్త్రం, జలార్కళ శాస్త్రం ప్రకారం ఎక్కడైతే నీరు ఎక్కువగా వుంటుందో, ఆ చల్లదనానికి అక్కడ చీమలు చేరి పుట్టలు పెడతాయి, ఆ పుట్టల్లోకి పాములుకూడా వస్తాయి. అంటే పాములున్నచోట జల వనరులు అధికంగా వున్నాయన్నమాట. తడి ఎక్కువగా వున్నచోట నేల గట్టిగా వుండదు. ఆలాంటి నేలలో ఇల్లు కడితే బలంగా వుండదు.. భూమిలో జలనాడులు 8 రకాలుంటాయి. వాటిలో కొన్ని పెద్ద ప్రవాహాలుంటాయి. కొన్ని చోట్ల 300 మీటర్లు అలా భూమి లోపల పెద్ద జల వనరులుంటాయి. అలాంటివాటిమీద ఇల్లు కడితే ఏ చిన్న భూకంపం వచ్చినా ఆ ఇల్లు కూలిపోయే ప్రమాదముంది. అందుకే అలాంటి ప్రదేశాలని ముందే శాస్త్రజ్ఞులకు చూపించి నేల గట్టితనాన్ని పరీక్షించి, నేల ఇల్లు కట్టటానికి అనువుగా లేకపోతే కారణాలు తెలుసుకుని, స్థలాన్ని ఇంటి నిర్మాణానికి అనువుగా మలచుకుని తర్వాత ఇల్లు కట్టుకుంటే కలకాలం ఆ ఇంట్లో సుఖంగా వుండచ్చు.

## ఇంటి ఎత్తు ఎంత ఉండాలి

ఇంటి నిర్మాణం చేసేవారిలో చాలామందికి తమ ఇల్లును ఎంత ఎత్తులో నిర్మించాలన్న సందేహాలు కలుగుతుంటాయి. ఇంటి ఎత్తు దాని వెడల్పులో పదహారో భాగానికి నాలుగు హస్తాలు కలిపితే ఎంత



ఉంటుందో అంత ఉండాలని వాస్తు శాస్త్రం చెపుతోంది.

అంటే పైఅంతస్థులకు కింది అంతస్థు ఎత్తులో పన్నెండో వంతు తగ్గుతూ వస్తుంది. ఈ కొలత ప్రస్తుత కొలతలతో పోల్చి చూస్తే సుమారు 12 నుంచి 14 అడుగుల వరకూ వెడల్పును బట్టి ఉంటుంది. ఇక ఇంటి ఎత్తును బట్టి ఇంటిలోపల ఉష్ణోగ్రత ఆధారపడి ఉంటుంది. భవనానికి సంబంధించిన సీలింగ్ ఎత్తు 8 నుంచి 11 అడుగుల మధ్య ఎంత ఉన్నప్పటికీ గది ఉష్ణోగ్రతలో ఎటువంటి మార్పు ఉండదు.

ఆ తరువాత ప్రతి ఒక అడుగు ఎత్తుకీ దాదాపు 0.3 డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గుతూ ఉంటుంది. ప్రస్తుతం భవన నిర్మాలు చేసే వారు ఇంటి ఎత్తును 10 అడుగులు ఉండే విధంగా చేయటం వల్ల అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది.

ఇక బహుళ అంతస్థుల భవనాల విషయానికి వస్తే ప్రతి ఒక్క అంతస్థు ఎత్తుల్లో కొందరు తేడాలు కల్పించటం వల్ల అనవసర ఖర్చు పెరుగుతుంటుంది.

సహజంగా నివాసానికి ఉపయోగించే గృహాల ఎత్తు పది అడుగులు ఉండేవిధంగానూ, ఆఫీసులకు వినియోగించే భవనాల ఎత్తును పన్నెండు అడుగులు ఉండేటట్లు చూసుకోవాలి. దీనివల్ల అన్నివిధాలా సౌకర్యంగా ఉంటాయి.

# తాపీ మేస్త్రీలకూ వాస్తు... !



ఏ నిర్మాణం చేపట్టినా.. భారతీయ సాంప్రదాయంలో వాస్తుకు అత్యంత ప్రాధాన్యత నిస్తారు. ఏ మూలలో ఏది ఉండాలనేది ముందుగానే నిర్ణయించి.. తదనగుణంగా నిర్మాణాన్ని పూర్తిచేయడం ఆనవా యితీ. అయితే.. వాస్తు అనేది గృహస్తులకు, నిర్మాణాలకేనా? ఆ నిర్మా ణాల్లో పాలుపంచుకునే తాపీ మేస్త్రీలకు వర్తించదా? అంటే.. కచ్చితంగా వర్తిస్తుంది అంటున్నాయి వాస్తు శాస్త్రాలు. మరి నిర్మాణాల్లో కీలకపాత్ర పోషించే తాపీ మేస్త్రీలు ఎలాంటి వాస్తు సూచనలు పాటించాలో తెలుసుకుందాం..

గృహ నిర్మాణాల్లో పాలుపంచుకునే తాపీ మేస్త్రీలు మొదలుకొని.. ఇటుకలు, ఇసుక, కాంక్రీటు ఇలా ప్రతి పనిలో భాగస్వామ్యం పంచుకునే కూలీలకు సైతం వాస్తు సూచనలు తప్పనిసరి. అయితే.. కూలీలకంటే గృహనిర్మాణంలో కీలకపాత్ర పోషించే.. తాపీ మేస్త్రీలే ఎక్కువ నియమాలు పాటించాల్సివుంటుంది. వీరు గృహ నిర్మాణ సమయంలో జాగ్రత్తగా వ్యహరిస్తేనే నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తవడమే కాకుండా.. బిల్డర్ లేదా యజమాని ఆశించిన రీతిలో నిర్మాణం పూర్తవుతుంది.

ఇంత ప్రాధాన్యత ఉన్న తాపీ మేస్త్రీలకు వాస్తు శాస్త్రంలో కొన్ని సలహాలు పేర్కొనడం జరిగింది. వీరు గృహ నిర్మాణం చేపట్టే సమయంలో

కొన్ని కీలక గుర్తులతో పాటు.. దిశలను ఏర్పాటు చేసుకోవాలి. ముందుగా ప్లాన్ ప్రకారం గుర్తులు వేసుకోవాలి. అప్పుడు నైరుతి దిశ 90 డిగ్రీలు ఉండేలా చూసుకోవాలి.తాపీ మేస్త్రీ నిర్మాణానికి దిగేముందు మూల మట్టాన్ని ముందుగా నైరుతి దిశలో ఉంచాలి. ఆ తరువాతే ఇతర దిక్కుల్లో దిశలను మార్క్ చేసుకోవాలి. ఈ మార్కులు చేసుకునేటప్పుడు ఇతర మూలల కంటే.. ఈశాన్యం కొద్దిగా ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇంటి పునాదులు తీసేటప్పుడు ముందుగా ఈశాన్యం మూల నుంచి ప్రారంభించాలి. అయితే.. కట్టడం మాత్ర నైరుతి దిశ నుంచి ప్రారంభించాలి.

హద్దులను బట్టి ముందుగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలి. పశ్చిమ–నైరుతి దిశలో కొంత ఎత్తైన గోడను నిర్మించి, ఆ తరువాత ఇంటి నిర్మాణం చేపట్టాలి. అలాగే. ఇంటి నిర్మాణానికి అవసరమైన వస్తు సామాగ్రిని నైరుతి, పశ్చిమ, దక్షిణ భాగాల్లో మాత్రమే జాగ్రత్త చేసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈశాన్య భాగంలో మాత్రం ఉంచకూడదు. గోడల నిర్మాణంలో ఏ రోజుకారోజు.. దక్షిణ–పశ్చిమ గోడలు.. తూర్పు, ఉత్తర గోడల కంటే కొంచెం ఎత్తుగా ఉండేటట్లు చూసుకోవాలి. అలాగే.. ఫ్లోరింగ్ వేసే సమయంలోను జాగ్రత్తగా చూసుకోవాలి. వీటితో పాటు మరికొన్ని జాగ్రత్తలను మేస్త్రీ పాటించాలి.

దక్షిణపు గదిలో ఆఫీస్ వుండకూడదని వాస్తు నిపుణులు అంటున్నారు. అలాగే దక్షిణమున కరెంట్ మీటర్లు గానీ, జనరేటర్లు గానీ వుండ కూడదు. దక్షిణ ఆగ్నేయములో వుండవచ్చును. దక్షిణభాగములో భూగృహములు నిర్మించుటవలన ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడును.

# ఇంటి పునాదికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు



ఇంటి పునాది వేసే సమయంలో వాస్తు ప్రకారం కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఇంటిలో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇల్లు నిర్మించబోయే ముందు స్థలానికి ఈశాన్య భాగంలో పునాదిని త్రవ్వడం మొదలు పెట్టాలి. ఇంటికి పునాదితోనే నిర్మాణం ప్రారంభమవుతుంది కాబట్టి వాస్తు ప్రకారం పునాది వేయటం మంచిది.

ఈశాన్య భాగంలో పునాది తవ్వకం ప్రారంభిస్తే ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తవతాయి. అనంతరం నైరుతీ దిక్కును చదును చేసి పనులు ప్రారంభించుకోవాలి. వాస్తు ప్రకారం ప్రహరి గోడకు చాలా ప్రాధాన్యం ఉంది. శాస్త్రప్రకారం నిర్మించిన ప్రహరీ గోడ అనేక దోషాలను తొలగిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి కానిదే పూర్తిస్థాయిలో ఫలితాలు అందవు. ఇళ్లు ఎక్కువ కాలం ఉండాలంటే ప్రహరీ గోడలు తప్పనిసరిగా నిర్మించాలని సూచిస్తున్నారు. మనం నిర్మించుకున్న ఇంటి కంటే ఎత్తుగా తూర్పుదిశలో వేరొకరు ఇంటినిర్మాణం చేపడితే ఆ ఇంటికి సంబంధించిన దోషాలు మనం నిర్మించిన ఇంటిపై ప్రభావం చూపుతాయి.

# గృహ నిర్మాణం మధ్యలో ఆగిపోతే ఏం చేయాలి?



ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని సార్లు గృహ నిర్మాణాన్ని మధ్యలోనే ఆపేయాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు వాస్తు రీత్యా ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది? ఇలాంటి సమయంలో తప్పకుండా పూర్తి చేయాల్సిన పనులేమిటి? పూర్తి చేయాల్సివస్తే.. ఏఏ నిర్మాణాలను పూర్తి చేయాలి మొదలైన విషయాలపై కొన్ని వివరణలు.

కొత్త ఇంటి నిర్మాణం మధ్యలో ఆగిపోతే చాలామంది.. నిర్మాణాన్నంతటినీ ఆపివేస్తారు. కొంతమందికి కొన్నింటిని పూర్తి చేయాలని తెలిసినా.. వేటిని పూర్తిచేయాలో, వేటిని వదిలేయాలో తెలియక ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇంటి నిర్మాణాన్ని మధ్యలో ఆపివేయడం వాస్తూ రీత్యా అనేక దోషాలకు కారణమవుతుంది. అందువల్ల ఇల్లు నిర్మించేటప్పుడు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంటి పనులను ఆపవలసి వస్తే ప్రత్యేకించి కొన్నింటిని మాత్రమే వాయిదావేయాలి. మిగిలినవి తప్పకుండా పూర్తి చేయవలసి ఉంటుంది. అవేమిటో ఓసారి పరిశీలిస్తే...

ఇల్లు కట్టేటప్పుడు ఇంటిలోపల ఫ్లోరింగ్ ఆపవచ్చు. కానీ వాస్తు రీత్యా ఆర్డినరీ గచ్చు వాటాన్ని వేయాలి. అంతేకాదు ఇంటి లోపలలో లెవల్ పెట్టకూడదు.

లోపల గదులకు ద్వారాలు, కిటికీలు, కప్ బోర్డులు, షో కేసులు తదితర వాటికి సంబంధించిన చెక్కపని ఆపవచ్చు.

ఇంటిలోపల టాయ్‌లెట్ కోసం గది నిర్మించినప్పటికీ లోపల పనిముట్లు పెట్టకుండా వాయిదా వేయవచ్చు.

ఇంటి ఫ్లోరింగ్‌కు సంబంధించి అన్ని గదుల్లోనూ టైల్స్ పని ఆపవచ్చు.

ఇంటి ఆవరణలో సిమెంట్ చేయించటం ఆపవచ్చు. కానీ వాస్తురీత్యా మట్టి వాటం వచ్చేటట్లు వేయించాలి.

అలాగే ఇంటికి గచ్చు వేయించేదాకా మట్టి కొట్టుకుపోకుండా జాగ్రత్తపడాలి. పూజగది కట్టిన తర్వాత దానిలోని అలంకరణకు సంబంధించిన పని.. అనగా టైల్సు వేయటం వంటి మొదలైన పనులను వాయిదా వేసుకోవచ్చు.

గ్రిల్‌కు సంబంధించిన ద్వారాలు, కాంపౌండ్ గేట్లు ఆపుచేసుకోవచ్చు. అదేవిధంగా మెట్లు కట్టకుండా వాయిదా వేసుకోవచ్చు.

కిటకీలకు గుమ్మాలకు రంగులు వేయటం ఆపేయవచ్చు.

ఇంటికి సంబంధించిన కాంపౌండ్ వాల్‌ను ఆపవచ్చు కానీ, గోడ కట్టు మాత్రం సరిగ్గా ఉండేటట్లు చూసుకోవాలి.

పెద్ద ఇంటికి ప్లాను వేయించి అందులో కొంత ఇప్పుడు కట్టి భవిష్యత్తులో మిగిలిన దానిని కట్టుకోవచ్చు.

శ్లాబు వాస్తురీత్యా వాటం సరిగా లేనప్పుడు శ్లాబుపై ప్లాస్టరింగ్‌లు, ఫినిషింగ్‌లు తప్పనిసరిగా చేయించాలి.

ఇంటిలోపల ఉన్న టాయిలెట్లు వాడకంలో ఉన్నప్పుడు తప్పనిసరిగా

తలుపులు ఉండాలి.


అదేవిధంగా గృహ ఆవరణలో మట్టి నింపే పని ఉన్నపుడు దానిని అసంపూర్ణంగా వదిపెట్టకూడదు.

మేడ మీద, మెట్ల మీద పిట్ట గోడలు కట్టకుండా ఆపకూడదు. బయట ద్వారాలకు తలుపులు పెట్టకుండా ఆపనే కూడదు.

గృహ నిర్మాణం పూర్తయిన తర్వాత గృహప్రవేశం చేయకుండా ఉండకూడదు.

గృహనిర్మాణం పూర్తయిన తరువాత గృహ ఆవరణలో ఆగ్నేయ, నైరుతి, పశ్చిమ, వాయవ్య దిశలలో పెద్ద వృక్షాలను పూర్తిగా తొలగించ కూడదు.

స్లీపింగ్ బుద్ధ బొమ్మను ఉపయోగించడం ద్వారా ఆర్థిక, మానసిక ఇబ్బందులను దూరమవుతాయట. ఈ స్లీపింగ్ బొమ్మను ఎప్పుడూ పశ్చిమ ముఖమున తల వుంచేలా ఉండాలి. ఇంకా కుడిచేయి తలకింద పెట్టుకుని నిద్రించేలా ఉండే స్లీపింగ్ బుద్ధలను ఎంచు కోవడం ద్వారా శుభ ఫలితాలు చేకూరుతాయి అని అంటారు.



# గృహ నిర్మాణము - వాస్తు

## పూజమందిరం వాస్తు




పూజగది అనేది ఇల్లు లేదా ఆఫీసులో అత్యంత ముఖ్యమైన ప్రదేశం. ధ్యానం మరియు ప్రశాంతతకు పూజగది కేంద్రం. ఇంట్లో పూజ గది ఏ ప్రాంతంలో ఉన్న మంచిదే అని భావిస్తుంటారు. అయితే దీనిని వాస్తుశాస్త్రం ప్రకారం ఉంచినట్లయితే, దీని నుండి భక్తులు స్వీకరించే ఆధ్యాత్మిక శక్తి రెట్టింపవుతుంది. పూజగది కొరకు వాస్తు చిట్కాలు పాటించడం వలన గృహం మొత్తంలో ఉండే సానుకూల శక్తిని ద్విగిణీకృతం చేయవచ్చును.


ఇంటిలో పూజ గది ఎక్కడ ఉండాలనే విషయాన్ని కూడా భారతీయ వాస్తు శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. భగవంతుడిని పూజించేందుకు గది ప్రత్యేకంగా ఉండాలా లేదా ఒక అలమరాలో పెట్టుకుంటే సరిపోతుందా అనే విషయాన్ని వారివారి అభిప్రాయాలను బట్టి మారుతుంటుంది. గృహ వైశాల్యం మీద కూడా పూజ గది నిర్మాణం ఆధారపడి ఉంటుంది.

గృహానికి ఈశాన్య స్థానం పూజగది నిర్మించడానికి అత్యుత్తమైనది. వాస్తు పురుషుడు తన తల ఈశాన్య దిక్కులో పెట్టి ఈ భూమి మీదకు వచ్చినట్లుగా పేర్కొంటారు. ఈ ప్రాంతంలోనే ప్రతిరోజూ ఉదయం సూర్య

కిరణాలను పొందుతుంది. ఇది వాతావరణాన్ని పరిశుద్ధం చేసి రోజం తటికి అవసరమైన ప్రేరణను అందిస్తుంది. ఈశాన్యంలో కుదరని పక్షంలో ఉత్తరం, తూర్పు దిశలలో మాత్రమే పూజా మందిరాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఎట్టి పరిస్థితిలో పూజా మందిరం దక్షిణం వైపు ఉండరాదు.




పూజా మందిరంలోని దేవతా విగ్రహాలు దేవతా చిత్రపటాలు తూర్పు దిక్కును లేదా పడమర దిక్కును చూసేలా ఉండాలి తప్ప ఉత్తర దక్షిణాల వైపు చూససే విధంగా అమర్చుకోరాదు.




పూజా గదిలో తూర్పు గోడకు ఆనించి దేవతా మూర్తుల్ని అమర్చు కోరాదు. తూర్పు గోడకు, దేవాతా మూర్తికి మినిమంగా అంగుళం గ్యాప్



అయినా ఉండాలి.

పూజామందిరానికి పై భాగంలో లేదా దిగువ భాగంలో టాయిలెట్స్ నిర్మాణం జరగకూడదు. పూజ గదిని దైవ సంబంధిత కార్యక్రమాలకు మినహా మరే ఇతర అవసరాలకు వినియోగించరాదు. మరణించిన ఆత్మీయుల ఫోటోగ్రాఫ్స్ కూడా పూజ మందిరంలో ఉంచరాదు.

ఇంటి పూజ మందిరంలో బాగా వెయిట్ ఉన్న దేవతా మూర్తుల్ని ఉంచకండి. ఎంత లైట్‌వెయిట్ అయితే అంత మంచిది. దేవాలయాల నుంచి, ప్రాచీన మందిరాల నుంచి తెచ్చుకున్న విగ్రహాలను పూజ మందిరంలో ఉంచకూడదు.

పూజగది ప్రధాన ద్వారానికి ఎదురుగా ఉండవచ్చా.. అంటే వాస్తు ప్రకారం, ప్రధాన ద్వారానికి ఎదురుగా పూజగది ఉండరాదు. ఎందుకంటే ఇది పూజగదిలో సృష్టించబడ్డ సానుకూల శక్తిని తగ్గిస్తుంది.

పూజగది అనేది మీ ఇంట్లో దేవుని గది.. అందువలన గదిని చీకటిగా ఉంచరాదు. పూజగదిలో చీకటిగా ఉండడం వలన మొత్తం



ఇంటి యొక్క స్వస్థత దెబ్బతింటుంది. అందువలన ఈ గదిలో కనీసం ఒక దీపం వెలిగించడం మంగళకరం.

పూజ గదిని ఏర్పాటు చేసుకోవడం కుదరని కొందరు... తూర్పున లేదా ఈశాన్యంలో ఓ అరుగు నిర్మించి దానిపై దేవతా మూర్తుల్ని ఉంచి పూజలు చేస్తుంటారు. అరుగు రూపంలో తూర్పుమీద బరువు పడుతుంది కనుక ఇదీ శాస్త్ర సమ్మతం కాదు.

ఈశాన్యంలో, తూర్పున పూజామందిరం ఏర్పాటు చేయడానికి సౌలభ్యం లేనప్పుడు ఒక మాస్టర్ బెడ్‌రూమ్‌ను మినహాయించి వేరు గదుల్లో ఈశాన్యం మూలన దేవతా విగ్రహాలనుంచి పూజ చేసుకోవచ్చు.

ప్రతి కుటుంబానికీ మూల దైవం ఒకరు ఉంటారు. వారికి సంబంధించిన విగ్రహాలను, ఫోటోలను పెట్టి ప్రార్థన చేసుకునేందుకు ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేసుకునే వారు గతంలో. ప్రస్తుతం నగరాలలో ఉండటానికే చోటు కరువైన స్థితిలో దేవుడికి ప్రత్యేకంగా



ఒక గదినే కేటాయించడం అన్నది సమస్యగా మారుతున్నది. అయినా దైవభక్తి అధికంగా ఉన్నవారు దేవుడికి ఒక గదిని ప్రత్యేకంగా కేటాయించాలనే అనుకుంటారు. అటువంటి వారు.. వాస్తు ప్రకారం పూజ గదిని ఎక్కడ ఏర్పాటు చేయాలి? ఎలా చేయాలి? ఎందుకు అన్నది చూద్దాం

పూజ గదిని సాధ్యమైనంత వరకూ ఈశాన్య లేదా తూర్పు లేదా ఉత్తర దిక్కున ఏర్పా టు చేయాలి. దీనికి కారణం తెల్లవారు జామునే సూర్యుడు ఇంటికి ఈశాన్య దిక్కున ఉంటాడు. ఈ సమయంలో యోగ, ధ్యానం, పూజ ఎంతో ప్రశాంతంగా సాగిపోతాయి. అంతేకాదు, సూర్యుడి లేత కిరణాలు ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తాయి. కనుక పూజ గదిని ఏర్పాటు చేసుకోవాలంటే ఈశాన్య దిక్కును ఎంచుకోవడం మంచిది. పెద్ద స్థలం ఉన్నవారైతే ఇంటి మధ్యలో పూజ గదిని ఏర్పాటు చేసుకోవచ్చు. ఎందుకంటే పెద్ద ఇల్లు ఉన్నప్పుడు ఆ ఇంటి మధ్య భాగాన్ని గాలి, వెలుతురు సవ్యంగా పారేందుకు ఖాళీగా ఉంచాలి. ఆ మధ్య



ప్రదేశంలో పూజ గది ఏర్పాటు చేసుకోవచ్చు.

పూజగదిని ఎప్పుడూ గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేయాలి తప్ప బేస్‌మెంట్‌లో చేయకూడదు. దీనికి కారణం బేస్‌మెంట్‌లోకి వెలుతురు ప్రసరించదు. సూర్యుడి తొలి కిరణాల వల్ల లబ్ధి పొందలేరు.

పూజగదిని పై అంతస్థులలో కూడా ఏర్పాటు చేసుకోకూడదు. ఎందుకంటే ఇది అందరికీ అందుబాటులో ఉండాలి. ఇంట్లో పెద్ద వారు, కదలలేని వారు ఉంటే ఇది సమస్య అవుతుంది.

ఒకవేళ పూజగది ఏర్పాటు చేసుకోవడానికి స్థలం లేకపోతే వంటింట్లోనే ఈశాన్య దిక్కున పూజా మందిరాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు.


పూజా మందిరాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో పడకగదులలో ఏర్పాటు చేసుకోకూడదు. దీనికి కారణం దేవు డివైపు కాళ్ళు పెట్టి పడుకోవడానికో లేక దేవుడు ఉన్నాడనే భావనతోనో నిద్రించలేరు.



పూజగది బాత్‌రూంకు సమీపంలో లేకుండా చూసుకోవాలి. అక్కడి నుంచి వచ్చే శబ్దాలు, వాసనలు వ్యక్తులను డిస్టర్బ్ చేస్తాయి.

బాల్కనీలో పూజగదిని ఏర్పాటు చేయడం వల్ల చెడు ఫలితాలు ఉంటాయని కూడా వాస్తుశాస్త్రం చెబుతోంది కాబట్టి, అలా చేయక పోవడం మంచిది. లివింగ్ రూమ్‌లో లేదా ప్రత్యేకంగా ఓ గదిలో పూజ మందిరాన్ని ఏర్పాటు చేసున్నట్లయితే.. ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది.

ఒకవేళ ప్రత్యేకంగా పూజగదినే ఏర్పాటు చేసుకుంటే విగ్రహాలను ఎటు పెట్టుకోవాలన్నది చాలా మంది సందేహం. ఈ విగ్రహాలను ఈశాన్యం, తూర్పు లేదా పడమర దిక్కున పెట్టుకోవచ్చు. దీనికి కారణం ఉదయం సూర్య కిరణాలు ఈశాన్య, తూర్పు దిక్కు నుంచి ప్రసరిస్తాయి, సాయం వేళల్లో పడమర నుంచి ప్రసరిస్తాయి. కనుక ఇవి విగ్రహాల




మీద పడి మరింత భక్తి భావనను కలిగిస్తాయి. విగ్రహాలను ఉత్తర దిక్కు పెట్టకూడదు. ఆ దిక్కున పెడితే ప్రార్థించే వారు దక్షిణ ముఖంగా కూర్చోవలసి వస్తుంది. అలా కూచున్నప్పుడు వారి పాదాలు దక్షిణ దిక్కున, తల ఉత్తరం దిక్కున ఉంటాయి. దీని వల్ల శరీరంలోని ఉత్తర మూలమైన తల భూమి నుంచి వచ్చే ఐస్కాంత ఉత్తర ధృవాన్ని వికర్షిస్తాయి.

దేవుడి గదిలో విరిగిన విగ్రహాలు లేదా చిరిగిపోయిన బొమ్మలను పెట్టుకోకూడదు. ఇందుకు కారణం దానిని చూస్తూ దేవుడి మీద మనసును లగ్నం చేయలేం.

విగ్రహాలు ఒకదానికి ఎదురుగా ఒకటి పెట్టకూడదు. ఎందుకంటే మనం విగ్రహాలను చూసి పూజించాలి తప్ప అవి ఒకదానిని ఒకటి చూసుకోరాదు.

గోడకు ఒక అంగుళం దూరంలో విగ్రహాలు పెట్టాలి. దీని వెనుక ఉన్న కారణం గాలి, అగరొత్తుల పొగ వంటివన్నీ చుట్టుకోకుండా సులభంగా పారడానికే.

దేవుడికి ప్రత్యేకించి ఒక గదిని ఏర్పాటు చేయలనుకుంటే, ఈశాన్యం గదిని అందుకు వాడుకోవటం మంచిది. అయితే ఈశాన్యం గదిలో ఎత్తుగా అరుగుగాని మందిరం మాదిరి కట్టడంగాని నిర్మించకూడదు.



దేవుడి పటాలను ఈశాన్యం గదిలో దక్షిణ, పశ్చిమ నైరుతిలలో పీట వేసిగాని, ఏదైనా మంచి వస్త్రము వేసి దానిపై పటాలు, ప్రతిమలు వుంచి పూజించాలి.

దేవుడి ముందు దీపాలు వెలిగించేటప్పుడు దానిని విగ్రహం ముం దే పెట్టాలి. అసలు దీపం పెట్టడమే వెలుగు కోసం కనుక విగ్రహం ముందు పెడితే అవి మరింత మెరుగ్గా కనుపిస్తాయి.

పూజ సామాన్లను గదిలో ఆగ్నేయ దిక్కున భద్రపరచాలి. దీని వెనుక ఉన్న శాస్త్రీయ కారణం అవి విగ్రహాలకు, మనం కూచోవడానికి అడ్డం లేకుండా ఉంటాయి. అంతే కాదు, సూర్య కిరణాలు సవ్యంగా ప్రసరించ కుండా అడ్డం ఉండవు.

పూజ గదిలో గంటను ఏర్పాటు చేయడం సరికాదు. పూజ గది ఆలయం కాదు. అది మన వ్యక్తిగత ధ్యానానికి, పూజకు ఉద్దేశించింది కనుక పెద్ద శబ్దాలు లేకుండా ఉంటుంది.

పూజ గదిలో మరణించిన తాత ముత్తాతల ఫోటోలు పెట్టడం సరికాదు. చాలా మంది పెద్దలకు గౌరవం చూపిస్తున్నామనే భావనతో పెడుతున్నామనుకుంటారు కానీ అవి మన దృష్టిని, ఆలోచనలను మరల్చ డమే కాదు బాధాకరమైన జ్ఞాపకాలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది.



నైవేద్యం పెట్టేటప్పుడు దానిని విగ్రహం ఎదురుగా పెట్టాలి తప్ప మన ఎదురుగా ఉంచుకోకూడదు.

పూజ గదిలో డబ్బు, ఇతర విలువైన వస్తువులను అక్కడ దాచడం సరికాదు. పూజ గది కప్పు కొద్దిగా కిందకి ఉండేలా చూసుకోవాలి. కారణం దాని వల్ల గది మరింత కుదురుగా కనుపిస్తుంది.

పూజ గదిని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే ఆ గదికి ఎప్పుడూ రెండు తలుపులు ఉన్న ద్వారాన్నే ఎంచుకోవాలి.

పూజ గదికి తప్పనిసరిగా గడప ఉండాలి.

పూజ గదికి లేత రంగులే వేయాలి. తెలుపు, లేత పసుపు లేదా లేత నీలాన్ని ఎంచుకోవచ్చు. దీనివల్ల మనస్సు ప్రశాంతంగా ఉండి దేవుడిపై దృష్టి పెట్టడం సులవవుతుంది.

ఇల్లు పెద్దదిగా ఉన్నప్పుడు పూజగది ఈశాన్యంలో పెట్టుకోవచ్చు. చిన్నదిగా ఉండి పూజగది నిర్మించటానకి వీలులేనప్పుడు గోడలో అలమరా చేయించి పెట్టుకునే వీలుంది.

పూజ చేసే గదిలో పెద్దసైజు రాతి విగ్రహాలు, లోహ విగ్రహాలు పెట్టుకోకూడదు. ఒకవేళ ఇటువంటి విగ్రహాలను పూజలో పెట్టినట్లయితే నిష్టగా పూజ చేయాల్సి ఉంటుంది. అలా చేయలేని వారు ఆ విగ్రహాలను పూజ గదిలో ఉంచుకోకపోవడం మంచిది. పూజలు జరగని విగ్రహాలు



కొంతకాలానికి రుణధృవ శక్తి నిలయాలుగా మారి గృహస్తులకు హాని కలుగజేస్తాయి.

ఇక పూజ గదిలో దేవుని పటాలు ఇలా ఉంచుకోవాలి గణపతి దేవుని విగ్రహము లేదా చిత్రము మధ్యలో అమర్చుకోవాలి. పురుష దేవతలు గణపతికి విగ్రహానికి కానీ ఫోటోకి కాని కుడి వైపున (ఉదా: హనుమంతుడు, శ్రీ కృష్ణుడు). స్త్రీ దేవతలు(ఉదా : అన్నపూర్ణ దేవి) గణపతికి ఎడమ వైపున వచ్చే విధంగా అమర్చుకోవాలి. కొన్ని ఫోటోలలో దేవీదేవతల కలిసిన ఫోటోలు (ఉదా : సీతారాముడు, లక్ష్మి నారాయణుడు)వుంటాయి. అలాంటి ఫోటోలను గణపతి దేవునికి కుడి వైపు వచ్చే విధంగా అమర్చుకోవాలి. ఎవ్వరికైనా ఆధ్యాత్మిక గురువు ఉండి, కేవలము ఒక్కరే నివశిస్తుంటే అతను కేవలం గురువుల ఫోటోను మాత్రమే అమర్చుకోవాలి. ఒక్కవేళ కుటుంబ సభ్యులు వుంటే గురువుల ఫోటోను గణపతి దేవునికి కుడి వైపున వచ్చే విధంగా అమర్చుకోవాలి.

పూజ గది వల్ల ఈశాన్యం మూతపడకూడదు.

పూజ గదిలో సిమెంటు మెట్లు పెట్టకూడదు. సిమెంటు పలకలు లేదంటే చెక్కతో చేయించిన పలకలమీద తమ ఇష్టదైవం పటాలను పెట్టుకోవాలి. ఒకే ఒక్క గదిలో నివాసం ఉన్నవారైతే గదికి ఈశాన్యంలో దేవుని పటం పెట్టుకుని కర్టెన్ ఏర్పాటు చేయాలి.




ప్రార్థన చేసే విషయానికి వస్తే, తూర్పు దిశకు తిరిగి ప్రార్థన చేయటం అనాదిగా వస్తున్న సంప్రదాయం.


భువికి రవియే ఆధారం అందుకే తూర్పు పడమర ముఖంగా పూజలకు అంత ప్రాచుర్యం.

పూజ గదిని తూర్పు మధ్యగానీ, పడమర మధ్య గానీ ఏర్పాటు చేయవచ్చును. పూజ తూర్పు తిరిగి గానీ, పడమర తిరిగి గానీ మాత్రమే చేయాలి.

పడమర తూర్పు ముఖంగా దేవుని పటాలు, విగ్రహాలు, యంత్రాలు ఉంచి కూడా పూజ చేసుకోవచ్చు.

సెలవులకు ఊరెళుతున్నాం కదా అని దేవుని రూంకు తాళం వేస్తారు. అలా చేయడం వల్ల దేవుడిని మనం ఇంట్లోకి రాకుండా ఆపినట్లు అవుతుందని పురాణాలు చెబుతున్నాయి.

దేవతలకు అధిపతులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడి ఫోటోలు తప్పని సరిగ్గా ప్రతిష్టించాలని సహస్త్రపురాణం చెబుతోంది. దేవుడి గదిలో ఎన్నివిగ్రహాలైన పెట్టుకోవచ్చు.



ఆగ్నేయంలో వంటగది పోగా తూర్పు భాగమందు దేవుని గదిని ఏర్పాటు చేసుకోవడం మంచిది.

దేవుడికి ప్రత్యేకించి ఒక గదిని ఏర్పాటు చేయలనుకుంటే, ఈశాన్యం గదిని అందుకు వాడుకోవటం మంచిది. అయితే ఈశాన్యం గదిలో ఎత్తుగా అరుగుగాని మందిరం మాదిరి కట్టడం గాని నిర్మించకూడదు. దేవుడి పటాలను ఈశాన్యం గదిలో దక్షణ, పశ్చిమ నైరుతిలలో పీట వేసిగాని, ఏదైనా మంచి వస్త్రము వేసి దానిపై పటాలు, ప్రతిమలు వుంచి పూజించాలి.

నైరుతి ఆగ్నేయ గదులు మాత్రం దేవుడి గదులుగా చేయకండి. ప్రత్యేకించి దేవుడిగదిని ఏర్పాటు చేయటం అనుకూలం కాని పక్షంలో గృహములో ఏ గదిలోనైనా సరే (నైరుతి, ఆగ్నేయ, గదులలో అయిన సరే) అలమారలలోగాని, పీటమీదగాని దేవుడి పటాలు, ప్రతిమలు వుంచుకొని పూజించవచ్చు.

ధ్యానం చేసే అలవాటు వుంటే తూర్పుకు అభిముఖంగా వుండి ధ్యానం చేయటం ఉత్తమం.

పూజ గదికి ఎటువైపు కూడా అనుకుని బాత్ రూమ్ లేదా టాయిలెట్సు ఉండకూడదు. ఇదే విధంగా పూజ గది పైనగాని, కింద గాని టాయిలెట్సు, వుండకూడదు. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండి పొరపాటు చేయకూడదు.



అలాగే పూజ గది మీద 'లో-రూఫ్' వేసి అనవసరమైన సామాను వేయడం చాలా మంది చేస్తుంటారు. ఇలా చేయ కూడదు.

పూజ గదిలో బొద్దింక దూరింది అంటే మనం శుభ్రంగా ఉంచలేదని అర్థం. బొద్దింక దరిద్ర దేవత వాహనం అని పెద్దలు చెబుతూ ఉంటారు.

ఒక దేవతకు సంబంధించిన ఫోటో పూజ గదిలో ఒకటే ఉండాలి కాని, రెండు మూడు పెట్టకూడదు. మీ కులదేవత యంత్రం గాని, ఫోటోగాని ఉండాలి. మీ ఇలవేల్పు ఫోటోతో పాటు ఇష్ట దేవతల ఫోటోలు రెండో మూడో ఉండచ్చుగాని, ఎక్కువ ఫోటోలు పెట్టకూడదు. పూజ గదిలో ఉండే వత్తులు, నూనె డబ్బా అన్ని కూడా చాలా శుబ్రంగా ఉండాలి.

దీపారదన కుందులకు మసి ఉండకూడదు, శుభ్రంగా ఉండాలి. దీపం కుందుల నుంచి నూనె కారకుండా చూసుకోవాలి. దేవుడి ఫోటోలు దగ్గర ఎండిపోయిన పువ్వులు ఉంచకూడదు. పూజ గది ఎప్పుడూ శుభ్రంగా శాంబ్రాని వాసన రావాలి. అగరబత్తి గుచ్చిన అరటిపండుని నైవేద్యం పెట్టకూడదు.

పెట్టిన ప్రసాదాన్ని నిర్లక్ష్యంగా వదిలేయకూడదు. మనం కూర్చొని పూజ చేసిన పీట గాని, చాప గాని పూజ అయ్యి లేవగానే అవి కూడా తీసేయ్యాలి. లేకపోతే వాటి పై దరిద్ర దేవత కూర్చుంటుంది. వాడిన



దీపం కుందులు కదగకుండా మళ్ళీ అందులో నూనె పోసి వెలిగించవద్దు.

వాస్తు ప్రకారం పూజగదిలో దివంగతుల ఫోటోలను ఉంచకూడదు. వాస్తు ప్రకారం పూజాగదిలో దివంగతుల ఫోటోలను ఉంచితే ఆ ఇంటికి మంచి జరగదట. ఇంట్లో ఈశాన్య దిశగా పూజాగదిని, నైరుతి దిశగా చనిపోయిన వారి ఫోటోలను ఉంచాలి.

సెలవులకు ఊరెళుతున్నాం కదా అని దేవుని రూంకు తాళం వేస్తారు. అలా చేయడం వల్ల దేవుడిని మనం ఇంట్లోకి రాకుండా ఆపినట్లు అవుతుందని పురాణాలు చెబుతున్నాయి.

పూజ గదికి ఎదురుగా వాష్‌రూమ్ లేకుండా చూసుకోవాలి. ఈ రెండు ఎదురెదురుగా ఉంటే.. వాష్‌రూమ్ నుంచి దుర్వాసన వల్ల ఏకాగ్రతతో పూజ చేసుకోవడం కష్టం అవుతుంది.

జనపనారతో చేసిన ఆసనం మీద కూర్చుని పూజ చేయాలని వాస్తు శాస్త్రం చెబుతోంది. నిలబడి హడావుడి చేయడం కంటే ఎప్పుడూ కూర్చొనే పూజ చేయడం మంచిది.

దేవుడికి పూజ చేసిన తర్వాత నైవేద్యం సమర్పించడం ఎంతో ముఖ్యం. పళ్ళు, స్వీట్ లాంటి వాటిని దేవుడికి సమర్పించాలి. ఏవీ లేకపోతే కాస్త పంచదార అయినా దేవుడికి నైవేద్యంగా సమర్పించాలి.

పూజగదిలో దేవుడికి దీపాలు వెలిగించడం, రకరకాల సువాసనలు

వెదజల్లే పరిమళభరితమైన పువ్వులను అర్పించడం, కర్పూరం, అగరవత్తులు వెలిగించి, మంత్రోచ్ఛారణ చేయడం వల్ల పూజ గది నుంచి సానుకూల శక్తి వెలువడుతుంటుంది. దేవతా ప్రతిమలను పూజగదిలో ఉంచి, పువ్వులు, పత్రిని సమర్పించడం.. జలాలు, సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకం చేయడం వలన అక్కడ పాజిటివ్ ఎనర్జీ (సానుకూల శక్తి) పుడుతుంది. ఇది ఇల్లంతటికీ వ్యాపిస్తుంది.

ఇంట్లో వారానికోసారి మాత్రమే పూజ చేస్తుంటారు కొందరు. అప్పుడే దేవుడి గది శుభ్రం చేస్తారు. అలా కాకుండా రోజు వారి దినచర్యలో భాగంగా దేవుడి గదిని శుభ్రం చేసుకోవాలి.

ఇంటి యజమాని ఇంటి నైరుతి మూలన శయనించాలని, ఆ చోటుకు ఎదురుగా ఉండే ఈశాన్యంలో దేవుడి గది ఉండాలని వాస్తు స్పష్టం చేస్తోంది.

దుర్గ, లక్ష్మి, సరస్వతి ముగ్గురు దేవతల విగ్రహాలను ఒకే చోట పెట్టకూడదు.ఒకే చోట ఉంటే ఇంటికి దురదృష్టం తీసుకువస్తాయని, ఆ విగ్రహాలను దూరంగా పెట్టాలి.లేకపోతే మన మీ సంపద మరియు శ్రేయస్సును తగ్గిస్తాయి.

పూజగదిలో మూడు వినాయక విగ్రహాలు లేదా ఫోటోలను పెడితే ఇంటిలో మంచి జరుగుతుందని హిందూ మత గ్రంథములలో పేర్కొన్నారు.

పూజగదిలో ఎప్పుడు రెండు శివలింగాలను పెట్టకూడదు. ఎందుకంటే శివలింగాలు ఉంటే చాలా నియమాలను అనుసరించాలి.ఏదైనా తేడా వస్తే ఇంటిలో అశాంతి కలుగుతుంది.



దేవుని గదిలో శ్రీ కృష్ణుడు రాధ మరియు రుక్మిణితో ఉన్న విగ్రహం లేదా ఫోటో, వినాయకుడు సిద్ధి,రుద్ధితో ఉన్న విగ్రహం లేదా ఫోటో, కుమారస్వామి వల్లి,దేవసేనతో ఉన్న విగ్రహం లేదా ఫోటోలు ఉండేలా చూసుకోవాలి. ఈ విధంగా పెడితే వైవాహిక జీవితంలో అపశ్రుతులు ఉండవని నమ్మకం.

పూజ అయిన తరువాత పూజ గది తలుపులు తెరిచి ఉంచాలా లేక దగ్గరకు వేయాలని కొందరికి అనుమానం ఉంటుంది. పూజ ప్రశాంతంగా చేసుకుని హారతి ఇచ్చిన తరువాత, ఆ హారతి కొండెక్కేవరకు తెరచి ఉంచి, ఆతర్వాత నెమ్మదిగా దగ్గరకు వెయ్యాలి. పూజగదిలో ఉన్నంత సేపు ప్రాసంతమైన మనసుతో దేవుడిని ఆహ్వానిస్తాము. ఆతర్వాత మనం ఇంట్లో, నిత్య జీవతంలో ఎన్నో తప్పులు తెలిసి తెలియకుండా చేస్తూ ఉంటాము. అవన్నీ ఆదేవుడి ద్వారము తెరిచి ఉంచి ఎదురుగా చేయకూడదు కనుక, తలుపులు దగ్గరకు వేయడం మంచిదని పెద్దలు అంటారు.

పూజగది అనేది మన సనాతన సాంప్రదాయాలకు, ధర్మానికి ఆయువుపట్టు వంటిది. పూజగది లేని ఇల్లు స్మశానము తో సమానము. పూజగది ఉంటే, కాసేపు అక్కడ కూర్చొని, ఏ ధ్యానమో, జపమో చేసుకోడానికి వీలుగా ఉంటుంది. లేకపోతే , ధ్యానము, జపము, పూజ వంటివి చేయాలని ఉన్నా, సౌకర్యము కాదు గనక, చెయ్యకుండా వదిలేస్తున్నారు. అది అలాగే అలవాటై, మన ధర్మము ఖిలమై, ఆ యింటికి

ఒకనాటికి చేటు తెస్తుంది.

పూజ గదిలో కనీసము ఇద్దరు పక్కపక్కన కూర్చొనే స్థలము ఉండాలి. సాష్టాంగ నమస్కారము చేసే వీలు ఉండాలి. పూజ గదికి కిటికీలు పెట్టకండి. పొగ పోవడానికి అతి చిన్న గవాక్షము చాలు. జిగిజిగిజిగేలు మనే లైట్లు , కదలే లైట్లు , కళ్ళు మిరుమిట్లు గొలిపే రంగులు వాడకండి. వీలైనంతవరకు పూజగదిలో విద్యుద్దీపాలు ఉన్నా , వాడవద్దు. శుభ్రము చేసే సమయాల్లో మాత్రమే వాడండి. మిగిలిన సమయాల్లో ఏ ఆముదమో , నువ్వులనూనెనో వేసి దీపాలు వెలిగించి ఉంచండి.

ప్రతిరోజూ పూజగదిని శుభ్రం చేసుకోవాలి. ఈ పనిని కూడా గృహస్థుడు గానీ, గృహిణి గానీ స్వయంగా చేయాలి. పనివారికి అప్పగించకూడదు.

తూర్పు వైపు తిరిగి ధ్యానం చేసుకునేటప్పుడు పూజా మందిరం ఈశాన్యం గోడకు ఆనించి ఉండకూడదు.

ఒకవేళ పూజ గది ఈశాన్యం గోడకు ఆనించి ఉంటే.. పూజ చేయ డానికి మీరు సిద్దపడినా.. మీరు త్రికరణశుద్ధితో చేయలేరు. అంటే మన మనసు మనకు తెలియకుండానే వేరే ఆలోచనలకు వెళ్ళిపోతుంది.

అలా కాకుండా ఇంట్లో పూజ గది ఈశాన్యం గోడకు ఆనించ కుండా.. తూర్పు దిక్కున కొంచెం ముందుకు ఉండి.. ఈశాన్యం వైపు ఖాళీగా ఉండి.. పూజ చేసే వారు తూర్పుకు తిరిగి.. మనసు పరిపక్వత చెందడా నికి కుడిచేతిని హృదయం పైన ఉంచుకుని 'ఓం నమః శివాయ' అను కుంటే చాలు కోరికలు అదుపులో ఉంటాయి. మనసును భగవంతునిపై లగ్నం చేసుకోవడానికి ఇదే సరైన విధానం.



పూజా మందిరంలో ఉండవలసిన అత్యుత్తమ వస్తువు 'దక్షిణావృత శంఖం'. పూజ గదిలో శంఖం కలిగి ఉన్న ఇంట్లో లక్ష్మీ దేవి అనుగ్రహం కలుగుతుంది.

దక్షణావృత శంఖంలో కొంచెం నీళ్లు పోసి పసుపు కుంకుమలతో బొట్టుపెట్టి.. పూలతో అలంకరించి రోజూ నమస్కరిస్తే వారికి సిరిసంపదలు కలుగుతాయి.

పూజా మందిరంలో 'ఏకాక్షి నారికేళం' ఉంటే.. ప్రతి శుక్రవారం పసుపు, కుంకుమలు చల్లండి. ఇలా చేయడం వలన ఋణ బాధలు తొలగిపోతాయి.

'కస్తూరి కాయ'ను బీరువాలో పెట్టుకుంటే తరతరాలుగా ఐశ్వర్య యుక్తమైన జీవితాన్ని గడుపుతారు. ఏకముఖి రుద్రాక్షను పూజా మందిరంలో ఉంచి 'ఓం నమః శివాయ హర హర మహాదేవ' అంటూ నీరు దానిమీద పోస్తే చాలు.. మీ జీవితం కీర్తి ప్రతిష్ఠలతో తులతూగుతుంది.



**ఇంటికి ఇష్ట దైవం పేరు పెట్టుకోవచ్చు. పేరు పక్కనపెట్టే భవనము అంటే బాలురు గలదని, నిలయము అంటే నిధులు కలదని అర్థము.**

# సింహద్వారం - వాస్తు

## సింహద్వారం ఏ దిశలో ఉండాలి?

వాస్తులో నాలుగు ప్రధాన దిశలు మరియు ఉప దిశలు ఉన్నాయి. నాలుగు ప్రధాన దిశలు ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పడమర మరియు ఉప-దిశలు ఈశాన్య, వాయువ్య, ఆగ్నేయ మరియు నైరుతి. ప్రతి దిశకు దాని స్వంత ప్రాముఖ్యత ఉన్నందున సింహద్వారానికి ప్రత్యేక దిశ లేదు.

## సింహద్వార ప్రాముఖ్యత

కాంపౌండ్‌వాల్‌కు నిర్మించుకున్న గేటు తర్వాత ఇంటికి ప్రధానమైన ద్వారమునే సింహద్వారం అంటారు. ఇంట్లోకి ప్రధాన రాకపోకలను ఈ ద్వారం ద్వారానే జరుగుతాయి.

సింహద్వారం నిర్మించుకునే సమయంలో వాస్తు నియమాలు విధిగా పాటించాలి.

సింహద్వారం ఇంట్లోని అన్ని ద్వారాల కన్నా కొలతలలో పెద్దదిగా





ఉండాలి. దీనికి అమర్చే తలుపు కూడా బలిష్ఠంగా, దృఢంగా ఉండాలి. సింహద్వారం ఎట్టి పరిస్థితిల్లో ఇంటికి ఉచ్ఛస్థానంలో ఉండాలి. ఒకవేళ నిర్మాణ రీత్యా వీలుచిక్కక పోతేనే కనీసం మధ్యమ స్థానంలో ఉండేలా జాగ్రత్త పడాలి.

సింహద్వారంలో నచ్చిన ఇష్టదైవ పటాలను చిన్న చిన్న తోరణాలతో అలంకరించుకుంటే ఇంటికి ఆకర్షణనిస్తుంది.

సింహద్వారానికి అందమైన పెయింటింగ్ చేయడం కూడా ఆకర్షణీయంగా ఉంటుంది. తలుపులకు ఇరువైపులా తాళంను బిగించుకోవడం మంచిది. సింహద్వారంపై దుమ్ము దూళి చేరకుండా ఎప్పటికప్పుడు తడి బట్టతో శుభ్రం చేసుకోవాలి. సింహద్వారానికి వేసే పెయింటింగ్ లేత రంగును ఎంపిక చేసుకుంటే చూసేందుకు అందంగా కనిపిస్తుంది



నార్త్‌ఫేసింగ్ హౌస్‌కు సింహద్వారం నార్త్‌ఈస్ట్‌లోనే ఉండాలి. ఎట్టి పరిస్థితిల్లో వాయువ్యంలో ఉండకూడదు.

సింహద్వారం మూలకు అమర్చకూడదు. మూల నుండి అడుగు, అడుగున్నర దూరంలో అమర్చుకోవాలి.

వెస్ట్‌ఫేసింగ్ హౌస్‌కు పశ్చిమ వాయువ్యంలో సింహద్వారం ఏర్పర చుకోవాలి. పశ్చిమ నైఋుతిలో ఎట్టి పరిస్థితిలో సింహద్వారం ఏర్పాటు చేసుకోకూడదు.

సౌత్ ఫేసింగ్ ఇంటికి దక్షిణ ఆగ్నేయంలో సింహద్వారం అమర్చు కోవాలి. దక్షిణ నైయుతిలో ఎట్టి పరిస్థితిలో సింహద్వారం ఏర్పాటు చేసుకోకూడదు.

ఈస్ట్‌ఫేసింగ్ హౌస్‌కు సింహద్వారం తూర్పు ఈశాన్యంలో ఉండాలి. తూర్పు ఆగ్నేయంలో ఉండకూడదు.

సింహద్వారం ముందు ఎలాంటి అడ్డంకులు ఉండరాదు. కనీసం పూలకుండీలు కానీ, క్రీపర్స్ కానీ... సింహద్వారం ఎదురుగా ఉండ కూడదు అలానే చెట్టు నీడలు కూడా సింహద్వారం పై పడకూడదు. సింహద్వారం ఎప్పుడూ రోడ్ లెవల్‌కు ఎత్తులో ఉండి తీరాలి.

మెయిన్‌డోర్ వద్దకు చేరుకునేందుకు మెట్లు ఉన్నట్లయితే ఈ మెట్లు బేసి సంఖ్యలో ఉండాలి.



మెయిన్‌డోర్‌కు ఎదురుగా పాడు బడిన, వాడకుండా వదిలి వేయ బడిన గృహాలు లేకుండా చూసు కోవాలి.

ఇంటి మెయిన్‌డోర్... ఎదుటి ఇంటి మెయిన్‌డోర్‌కు ఖచ్చి తంగా ఆపోజిట్‌గా ఉండరాదు.

సింహద్వారం ... కాంపౌండ్‌వాల్‌కు అమర్చిన గేటు ఒకే దిశలో ఉండడం వాస్తు రీత్యా మంచిది.

సింహద్వారం యొక్క ఎత్తులో సగం వరకు వెడల్పు ఉండేలా సింహ ద్వారాన్ని తయారు చేసుకోవాలి. సింహద్వారం చెక్కతప్ప... ఇనుమువంటి లోహాలు వాడకూడదు.

మెయిన్‌డోర్ పై భాగంలో బాత్రూమ్ లావేటరీ వచ్చేలా పై అంత స్తులో నిర్మాణాలు చేయకూడదు.

సింహద్వారానికి స్లయిడింగ్ డోర్ వాడకూడదు.

సింహద్వారం ఎదురుగా మెట్లు మొదలవ్వడమన్నది మంచిది కాదు.

తలుపులు కుడివైపుకు తెరుచుకోవాలి.

ఒకే సింహద్వారం పెట్టదలచుకుంటే తూర్పు దిశ, రెండు ద్వారాలైతే తూర్పు, పడమర, ఉత్తరం దిశలు అనుకూలం. నాలుగు వైపుల ద్వారాలు ఉండటం శ్రేష్ఠం.

సింహద్వారానికి గడప ఉండి తీరాలి. మిగతా ద్వారాలకు గడపలు లేకపోయినప్పటికీ సింహ ద్వారానికి ఉండి తీరాల్సిందేనని వాస్తు



నిపుణులు అంటున్నారు.

ఇంటికి సింహ ద్వారం కాక ఇంకొక ద్వారం ద్వారా రాకపోక లకు అవకాశం ఉన్నప్ప టికీ, సింహద్వారాన్నే రాక పోకలకు వాడాలి.

ఇల్లంతా ఊడ్చి సింహద్వారం దగ్గర పోగు పెట్టడం... డస్ట్‌బిన్ సింహద్వారం దగ్గరలో ఉంచటం, చీపుర్లు, బూజుకర్రలు సింహద్వారం వెనుక ఉంచడం వాస్తు రీత్యా మంచిదికాదు.

మెయిన్‌డోర్‌కు ఎదురుగా పాదరక్షలు విడువరాదు. సింహద్వారం... పగుళ్ళొచ్చినా... తీసివేసేటపుడు కిర్రు శబ్దాలు చేసినా అది ఆ గృహంలో నివసించే వారికి మంచిది కాదు.

మెయిన్‌డోర్‌కు సెల్ఫ్ క్లోజింగ్ సిస్టమ్ అమర్చకూడదు. మీ సింహ ద్వారం ఎదురుగా దేవాలయం ఉండకూడదు.

ప్రధాన వీధికి అభిముఖంగా ఉన్న ద్వారాన్ని సింహద్వారం అం టారు. అది గృహ యజమాని శారీరక అమరికకు అనుగుణంగా గృహ సభ్యులకు ఉపయోగకరంగా ఉంటుంది.

సింహద్వారానికి నిడివి 84 అంగుళాలు కలిగి, వెడల్పు 36 అంగుళాలు కలిగి ఉండాలని వాస్తు తెలుపుతోంది. కొందరు సింహ ద్వారానికి పొడవు తొమ్మిది వంతులు పెట్టి ద్వారాలు నిర్మించు




కొనుచున్నారు. వాస్తు శాస్త్రం ప్రకారం గృహానికి ద్వారాలు నిర్మించుట ద్వారా ధనప్రదమని, ద్వారానికి తొమ్మిది వంతుల పొడవు, ఐదు వంతుల వెడల్పు కలిగిఉండే విధంగా గృహ ద్వారాన్ని నిర్మించుకున్నట్లైతే శుభదాయకమని వాస్తు శాస్త్రం పేర్కొంటోంది.

ధ్వజాయ గృహానికి ధ్వజాయ ద్వారమును, సింహాయ ద్వారానికి సింహాయ ద్వారమును, వృషభాయ ఇల్లుకి వృషభాయ సింహ ద్వారమును నిర్మించుకున్నట్లైతే మంచిదని వాస్తు శాస్త్రం తెలుపుతోంది. ధూమ, శ్వాస, ఖర కాకాయములు సింహద్వార నిర్మించుకోవడానికి మంచివని వాస్తు శాస్త్రం తెలుపుతోంది. చెడు జాతులకు చెందిన చెట్లదారువులతో ద్వారాలు నిర్మించినా వ్యసనపరులు అవుతారని వాస్తు నిపుణులు చెప్పుతున్నారు.

సింహద్వారంలో ఎంట్రెన్స్‌కు తగ్గట్లు బుద్ధ విగ్రహాలను లేదా పటాలను వాడటం ద్వారా మీ గృహంలోని ప్రతికూల శక్తులు వెలివేయబడుతాయని వాస్తు నిపుణులు అంటున్నారు. సింహద్వారంలో ఉంచే బుద్ధుడి విగ్రహం లేదా బొమ్మ తూర్పు వైపు ఉండేలా చూసుకోవాలి.

సింహద్వారం బిగించేటప్పుడు గోడకు చేర్చి బిగించరాదంటున్నారు. ద్వారం పక్కనే కొద్దిగా గోడ రావాలని, దీన్నే మొత్త అని అంటారని, ఇది 6 అంగుళాలకు తక్కువ కాకుండా ఉండేలా చూసుకోవాలని వాస్తు నిపుణులు సలహా ఇస్తున్నారు.



ఇటికి ప్రధానమైనది ప్రధాన ద్వారం. దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. మనిషి శరీరానికి నోరు ఎంత ప్రాముఖ్యమో ఇదీ అంతే. ప్రధాన ద్వారం పెడుతున్నామంటే దానిని అనుసరిస్తూ ద్వారాల వరుస రావలసిన అవసరం ఉందని, కాబట్టి ఇంటి మొత్తానికి సింహద్వారం బిగించే ముందు మిగతా గదుల విభజన వాటి ద్వారాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

విరిగిపోయిన ఇటుకలను సింహద్వార నిర్మాణానికి వాడొద్దని వాస్తు నిపుణులు సలహా ఇస్తున్నారు. అలాగే నాణ్యమైన పాత ద్వారాల ద్వారా ఏరకమైన అశుభం జరగదు. అయితే పాత ఇంటికి సంబంధించి ఇటుకలు మాత్రం పనికిరావు.

సింహద్వారం పైన మెట్లుగానీ, టాయిలెట్స్‌గానీ స్టోర్ రూమ్ గానీ నిర్మించరాదు.

తూర్పు సింహద్వారము ఉంచిన ఇంటికి తూర్పు గోడను ఎనిమిది సమభాగాలుగా చేసి అందు ఆగ్నేయం నుంచి మూడు, నాలుగు, ఐదు భాగంలలో సింహద్వారాన్ని నిర్మించుకున్నట్లైతే మంచి ఫలితాలు చేకురుతుందని వాస్తు శాస్త్రం తెలుపుతోంది.

తూర్పు సింహద్వారముగా నిర్మించుకున్నట్లైతే నీటివాటం తూర్పు, ఉత్తరములకే ఉంచుకొనుట ఉత్తమమని వాస్తు తెలుపుతోంది.



సింహద్వారానికి ఎడమపక్క వాహనశాల, పశుశాల, ఉత్తర వాయవ్యాలలో పూలతోట, ఆగ్నేయ దక్షిణాలలో సేవకుల గదులు, నైరుతిలో యంత్రాయుధాలను ఉంచే గదులను నిర్మించవచ్చు.

సింహద్వారం ఎదురుగా పిల్లర్లు కానీ, స్తంభాలు కానీ ఉండకూడదు. ద్వారం ఎదురుగా చెట్లు ఉండకూడదు.

సింహద్వారాలపైన బీమ్‌లు ఉండకూడదు.

సింహద్వారం ఎదురుగా గోతులు కానీ, బావి కానీ ఉండకూడదు.

సింహద్వారం ఎదురుగా మెట్లు మొదలవ్వడమన్నది మంచిది కాదు.



ఇంటి సింహద్వారం దగ్గర లోపలివైపు, శ్రీ గణేశుడిని ఉంచండి. ఆయన ముఖం మీ ఇంటిని చూస్తున్నట్టు ఉండాలి.

సింహద్వారంపై లక్ష్మీదేవి పటము చిత్రించకూడదు.

సింహద్వారంపైన పూర్ణకుంభం చిత్రమును ఏనుగు చిత్రములను చిత్రించుట శుభమును కలిగిస్తుంది.

సింహద్వారం వెడల్పు కన్నా ఎత్తు రెండింతలు అధికంగా ఉంటే మంచిది. అనగా 3 అడుగుల ఆరు అంగుళాలు వెడల్పైతే ఏడు అడుగుల ఎత్తు ఖచ్చితంగా ఉండాలి.

ఇంటి సింహద్వారానికి ఎదురుగా వెనకవైపు పెరట్లోకి వెళ్ళే ద్వారం నిర్మించినా మంచిది. రెండు ద్వారాలు ఒకే పారున ఉండాలి.

సింహద్వారం తలుపులపై దేవుళ్ళ రూపాలు చాలామంది కొత్తగా ఇప్పుడు తలపుల పైన దేవుళ్ళ రూపాలను చెక్కిస్తున్నారు. సాధారణంగా లక్ష్మి, వినాయకుని రూపాలను నియమ నిష్ఠలతో పూజించాలి. కానీ వచ్చీ పోయేవారు తలుపు తట్టడంవలన, వారిలోని మంచీ చెడుల వలన ఆ నియమ నిష్ఠలకు విఘాతం కలిగి శుభఫలితాల కంటే విరుద్ధ ఫలితాలే కలిగే అవకాశం అధికం. రెండు రెక్కల తలుపులపై విగ్రహం రెండుగా విడిపోతుంది గాన అసలు పనికిరాడు. ద్వారంపై భాగమున దేవతా విగ్రహాలు ఉండట మంచిది.

# 16 విధాలుగా సింహద్వారాలు



ఇంటి నిర్మాణం కోసం అనేక విధాలుగా పరిశీలించి స్థలాన్ని ఎంపిక చేసుకున్న తర్వాత ద్వారాన్ని ఏ వైపు ఉంచి ఇల్లు కట్టాలనేది నిర్ణయించుకోవాలి. ఎందు కంటే గృహ నిర్మాణంలో ద్వారం ఎటు వైపు ఉంచుతామనేది కూడా ముఖ్యమైన అంశం. ద్వారాన్ని 16 విధాలుగా ఉంచి ఇంటిని నిర్మించొచ్చు. వీటినే షోడశ గృహ నిర్మాణం అంటారు.

**1. ధృవగృహం :** నాలుగు దిక్కులా గోడలు నిర్మించి.. పై వైపు ద్వారం నిర్మాణం చేయడాన్ని ధృవ గృహం అంటారు. ఇలాంటి వాటిని పూర్వకాలంలో నిర్మించేవారు. ఉదాహరణకు నేల మాళిగ.

**2. ధాన్య గృహం:** తూర్పు వైపు మాత్రమే సింహద్వారం కలిగిన గృహాన్ని ధాన్య గృహం అంటారు. ఇలాంటి ఇల్లు శత్రువులను నశింపజేసి విజయాన్ని కలిగిస్తుంది.

**3. జయగృహం:** దక్షిణం వైపు మాత్రమే సింహద్వారం కలిగిన గృహం. శత్రువుల మీద పైచేయి సాధించి విజయం చేకూరుస్తుంది. ఇది వ్యాపారాలకు అనుకూలం.

**4. నంద గృహం:** తూర్పు, దక్షిణ దిశల్లో రెండువైపులా సింహద్వారాలు ఉన్న ఇంటిని నంద గృహం అని పిలుస్తారు. ఇలాంటి ఇంట్లో స్త్రీలు




రోగాల బారిన పడతారు. భోగనాశనం జరుగుతుంది, అంటే శరీర సుఖం ఉండదు.

**5. ఖరగృహం:** పశ్చిమాన మాత్రమే ద్వారం కలిగి ఇంటిని ఖరగృహం అని పిలుస్తారు. ఇలాంటి ఇంట్లో సంపదలు నశించి, దుఃఖం అనుభవిస్తారు.

**6. కాంత గృహం:** తూర్పు, పశ్చిమాన ద్వారాలు ఉన్న ఇంటిని కాంత గృహం అంటారు. ఇలాంటి ఇంట్లో ధనలాభం, వంశాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి, ఆరోగ్యం, సుఖజీవనం లాంటి ఫలితాలు కలుగుతాయి.

**7. మనోరమ గృహం:** దక్షిణం, పడమర దిశల్లో ద్వారాలు కలిగి ఇల్లు. ఇలాంటి గృహంలో మానసిక ఆనందం, సిరి సంపదలు, పౌత్రాబివృద్ధి. కలుగుతాయి.

**8. సుముఖ గృహం:** తూర్పు, పడమర, దక్షిణ దిశల్లో ద్వారాలు ఉండే ఇంటిని సుముఖ గృహం అంటారు. ఇలాంటి ఇంట్లో రాజకీయ నాయకులకు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి, సన్మానాలు అందుకుంటారు. రాజకీయ ఎదుగుదల బాగుంటుంది. సమాజంలో గౌరవ ప్రతిష్టలు పొందు తారు. కానీ 25 ఏళ్ల తర్వాత కొద్దిగా మార్పులు చేయాల్సి ఉంటుంది.

**9. దుర్ముఖ గృహం:** ఉత్తర దిశలో మాత్రమే ద్వారం కలిగిన ఇంటిని దుర్మఖ గృహం అంటారు. దీన్నే కర్ణాటకలో నందిభాగీలు అని పిలుస్తారు. ఈ ద్వారం కొందరికి మాత్రమే కలసి వస్తుంది. ఇది కలహాలకు పుట్టినిల్లు.




సోదరుల మధ్య సంబంధాలు ఉండక విడిపోతారు. సిరిసంపదలు క్రమేపి అభివృద్ధి చెంది, తరుగుదల మొదలవుతుంది.

**10. క్రూర గృహం:** తూర్పు, ఉత్తర దిశల్లో ద్వారం ఉన్న ఇంటిని క్రూర గృహం అంటారు. ఇలాంటి ఇంట్లో అభివృద్ధి చెందుతారు. కానీ కాలం తరంలో దీర్ఘవ్యాధుల భారిన పడే అవకాశం ఉంది. అపమృత్యు దోషం ఉంటుంది.

**11. సూపక్ష శాల :** ఉత్తరం, దక్షిణాల్లో ద్వారాలు ఉన్న ఇంటిని సూపక్ష శాల అని పిలుస్తారు. ఇలాంటి ఇంట్లో వంశాభివృద్ధి జరుగుతుంది. వంద సంవత్సరాల ఆయుష్షు కలిగిన గృహం. కానీ శత్రుభయం ఉంటుంది.

**12. ధన గృహం :** తూర్పు, ఉత్తర, దక్షిణ ద్వారాలు కలిగిన ఇంటిని ధన గృహం అని పిలుస్తారు. ఇలాంటి ఇంట్లో అష్ట ఐశ్వర్యాలు, పశు సంపద, యశోకీర్తి, కుటుంబ వృద్ధి, రాజకీయాల్లో అభివృద్ధి ఉంటుంది.

**13. క్షయ గృహం:** పడమర, ఉత్తర దిశల్లో ద్వారాలు కలిగిన ఇల్లు. ఇలాంటి గృహంలో సిరిసంపదలు హరిస్తాయి. రాజకీయాలు చేసేవారికి అపకీర్తి కలుగుతుంది. వ్యాపారస్థులకు ట్యాక్స్ రైడింగులు జరిగే అవకాశం ఉంటుంది.



**14. అక్రంద గృహం:** తూర్పు, పడమర, ఉత్తర దిక్కుల్లో ద్వారం కలిగిన ఇంటిని అక్రంద గృహం అంటారు. ఇలాంటి ఇంట్లో శోకం, నిత్య రోగాలు, బంధువుల నాశనము, బంధు విరోధము కలుగుతాయి.

**15. విపుల గృహం:** ఉత్తరం, పడమర, దక్షిణ దిశల్లో ద్వారములు కలిగిన ఇంటిని విపుల గృహం అంటారు. ఇలాంటి ఇల్లు సంపద సృష్టించి సంఘంలో గౌరవాన్ని ఇస్తుంది. దీర్ఘకాలిక రోగాలు కలిగిన వారు ఇలాంటి గృహంలో చేరితే ఉపశమనం పొందుతారు.

**16. జయగృహం:** నాలుగు వైపులా ద్వారాలు ఉన్న ఇంటిని జయ గృహం అంటారు. ఇలాంటి ఇంట్లో వ్యవసాయ భూమితో.. ధన ధాన్య, పశు సంవృద్ధి కలుగుతుంది. ఆర్థిక పుష్టి చేకూరుతుంది. రాజకీయ అభివృద్ధి, ప్రజాబలం సొంతం అవుతుంది.

## సింహద్వారం ఎటువైపు ?

ఇంటికి ప్రధాన ద్వారం.. సింహద్వారం. ఇల్లు నిర్మాణం మొదలు పెట్టాలని నిర్ణయించిన తరువాత అన్నింటికంటే.. ముందుగా చర్చించేది సింహద్వారం గురించే. ఎందుకంటే.. వాస్తు ప్రకారం సింహద్వారానీ



ఉన్న ప్రాముఖ్యం అంతా ఇంతా కాదు. సింహద్వారం సరైన దిశలో అమరితే.. సగం వాస్తు కుదిరనట్టే

సింహ ద్వార గృహం ఏదైనప్పటికీ రహదారి ఉన్న వైపునకు ఉన్న దిశలో స్థలానికి ఉచ్ఛ స్థానంలో ప్రహరీ గేటును పెట్టుకోవాలి. తూర్పు స్థలం లో నిర్మించిన గృహంలో తూర్పు ఈశాన్యం లేదా తూర్పు ఉచ్ఛంలో గేటు ఉండేలా చూసుకోవాలి. విశాలమైన స్థలం కలిగి రెండు గేట్లు పెట్టదలచినపుడు తూర్పు ఈశాన్యంలో పెద్దగేటు, తూర్పు ఉచ్ఛంలో సింగద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి.

విశాలమైన స్థలం కలిగి రెండుగేట్లు పెట్టదలచినవారు.. దక్షిణ ఆగ్నేయంలో పెద్ద గేటు, దక్షిణ ఉచ్ఛంలో చిన్న గేటు పెట్టాలి. నైరుతి స్థలంలో గేటు నైరుతిస్థలంలో నిర్మించిన గృహంలో దక్షిణ లేదా పశ్చిమ దిశలలో ఏదో ఒక దిశకు మాత్రమే సింహద్వారం, ఇతర వాస్తు విష యాలు దృష్టిలో పెట్టుకుని గేటు పెట్టాలి. దక్షిణం ఉచ్ఛం నుంచి దక్షిణ ఆగ్నేయం వరకు, పశ్చిమ ఉచ్ఛం నుంచి పశ్చిమ వాయువ్యంలో గేటు పెట్టాలి. దక్షిణంలో అయితే దక్షిణ ఆగ్నేయంలో పెద్ద గేటు, దక్షిణంలో చిన్న గేటు పెట్టాలి.

ఆగ్నేయ స్థలంలో తూర్పు సింహద్వార గృహం కట్టడం శ్రేయస్కరం. కాబట్టి ప్రహరీ గేట్లు కూడా తూర్పు ఈశాన్యం, తూర్పు ఉచ్ఛంలో పెట్టుకోవడం మంచిది. దక్షిణ స్థలంలో గేటు దక్షిణ స్థలంలో నిర్మించిన



గృహంలో దక్షిణం ఉచ్ఛం నుంచి దక్షిణ ఆగ్నేయం వరకు ఉన్న స్థలంలో సింహద్వారం ఎదురుగా గేటు పెట్టాలి.

పశ్చిమంలో అయితే పశ్చిమ వాయువ్యంలో పెద్దగేటు, పశ్చిమ సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి. అలాగే పశ్చిమ స్థలంలో గేటు ఉన్నప్పుడు.. పశ్చిమ స్థలంలో నిర్మించిన గృహంలో పశ్చిమ ఉచ్ఛం నుంచి పశ్చిమ వాయువ్యం వరకు ఉన్న స్థలంలో ఎక్కడైనా సింహ ద్వారం ఎదురుగా గేటు పెట్టాలి. విశాలమైన ఆవరణ కలిగి రెండు గేట్లు పెట్టదలచినపుడు పశ్చిమ వాయువ్యంలో పెద్దగేటు, పశ్చిమ ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి. అలాగే.. వాయువ్య స్థలంలో గేటు వాయువ్య స్థలంలో నిర్మించిన గృహంలో అవసరాన్ని, సింహ ద్వారాన్ని బట్టి రెండు వైపులకు లేదా కేవలం ఒకవైపుకు పెట్టుకోవచ్చు. ఉత్తర దిశను ఉత్తర ఉచ్ఛం ఈశాన్యం వరకు, పశ్చిమ ఉచ్ఛం నుంచి పశ్చిమ వాయువ్యం వరకు ఎక్కడైనా సింహ ద్వారం ఎదురుగా గేటు పెట్టుకోవాలి.



ఒకవేళ రెండేసి గేట్లు పెట్టదలచిన వాళ్లు ఉత్తర ఈశాన్యంలో పెద్దగేటు, ఉత్తర ఉచ్ఛంలో చిన్న గేటు, పశ్చిమ వాయువ్యంలో పెద్దగేటు, పశ్చిమలో చిన్న గేటు పెట్టాలి. ఉత్తర స్థలంలో గేటు పెట్టదలుచుకుంటే.. ఉత్తర స్థలంలో నిర్మించిన గృహంలో ఉత్తర ఉచ్ఛం నుంచి ఉత్తర ఈశాన్యం వరకు ఎక్కడైనా, సింహ ద్వారం ఎదురుగా గేటు పెట్టాలి. విశాలమైన ఆవరణ ఉంటే రెండు గేట్లు పెట్టదలిస్తే ఉత్తర ఈశాన్యంలో పెద్ద గేటు, ఉత్తర ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి. ఇకపోతే ఈశాన్య స్థలంలో గేటు పెట్టాలనుకుంటే.. తూర్పు, ఉత్తరం రహదారి ఉన్న స్థలంలో నిర్మించిన గృహంలో తూర్పు, ఉత్త ర దిశల వైపు పెట్టాలి. తూర్పు దిశన రెండు గేట్లు పెట్టాలనుకుంటే తూర్పు ఈశాన్యంలో పెద్దగేటు, తూర్పు ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు, ఉత్తరం ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి.

## మీ పేరును బట్టి ఇంటి సింహ ద్వారము

"సర్వాంగే నయనం ప్రధానం "అనగా అన్ని దేహ అంగములలో కళ్ళు ప్రధానమైనవి అదే విధంగ "గేహాన్గే సింహ ద్వారం ప్రధానం" అంటే ఇంటికి సింహ ద్వారం చాలా ప్రధానం అని అర్థం.

అతి ప్రాచీనమైన భారత దేశము శిల్ప కళలకు, వాస్తు వైభవం నకు



ప్రఖ్యాతి వహించింది. భారత దేశ నాగరికత అద్భుతమైన వాస్తు వైభవము నకు అద్దం పడుతుంది . భారత దేశం లోని అన్ని గ్రామాలు, పట్టణాలు , మహా నగరాలు మహా సౌధాలు శిల్పకళలతో నిండి వాస్తు శాస్త్ర విజ్ఞానాన్ని, మన పూర్వీకుల శిల్పకళా మరియు నిర్మాణ సామర్ధ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతూ అందరిని అబ్బుర పరుస్తున్నాయి.

ఇలా పురములు, దివ్య సౌదములు మరియు సాధారణ గృహములు ఎన్నో కట్టడాలు వస్తువులుగా తనయందు కలిగి వున్నది కావునే భూమికి దేవనాగరి యందు "వాస్తు" అని కూడా పేరుగలదు. అలాంటి ఎన్నో విషయములను తెలియజేయు విజ్ఞానమే "వాస్తుశాస్త్రము అని పిలవ బడినది.

"దిశ కుదిరి దశ కుదురు" నను సామెత తెలిసిందే ! దిశ అనగా "తాను నివసించు దిక్కు, స్థలము,గృహము" అని అర్ధము! దశ అనగా జాతకరీత్యా ప్రాప్తించు అభివృది, శుభ యోగములు ! కనుక గృహ నిర్మాణము తలపెట్టిన వారు శాస్త్ర సమ్మతముగా గృహం నిర్మించుకోవాలి. నివసించే గ్రహము సొంతమైన కాకపోయిన అందు వసతులు నివసించు వారు అనుభవించునట్లు, అందలి దోషములను కూడా యజమానితో పంచుకోనవలసిందే.

అలాగే మంచిని కూడా నివాసము వుండే వారు యజమాని అనుభ



విస్తారు. ఎవరు జన్మించిన గృహము వారికి అత్యంత శుభము, కాని కొన్ని సందర్భాలలో వేరొక ఇంటిలో నివసించవలసి రావటం లేక నూతన గృహమును నిర్మించటం జరుగుతుంటుంది. అలాంటి సందర్భములలో నిర్మించబోయే లేక నివసించబోయే గృహము మనకు మంచిదా? కాదా? అని తెలుసుకొనటాన్ని "వాస్తుశాస్త్రం" లో అర్వణము అని అంటారు. అర్వణము రెండు రకములుగా లెక్కించవచ్చు

1. జన్మ నక్షత్రము రీత్యా
2. నామ నక్షత్రము రీత్యా

నామ నక్షత్రమును బట్టి గృహము యొక్క సింహద్వారము ఎదిక్కున ఉండాలో నిర్ణయించటం ఎక్కువగా వాడుకలో వున్నా శ్రేష్టమైన విధానంగా చెప్పవచ్చు. తెలుగు తమిళ మలయాళ కన్నడ రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల వారు నక్షత్రాన్ని బట్టి మరియు రాశిని బట్టి కూడా తెలుసుకుంటారు. కానీ ఈవిధానాలు అంత ఎక్కువ వాడుకలో లేకపోవటం గమనించవచ్చు.

ముందుగా పేరునకుగల మొదటి అక్షరం ప్రకారం "దిశావర్గ" నిర్ణయం చేసుకోవాలి. సాధారణంగా దంపతులు అనగా భార్య భర్తలు గృహ నిర్మాణం తలపెడితే సింహద్వార నిర్ణయం ఇంటి యజమాని అనగా భర్త యొక్క పేరును బట్టి మాత్రమే చూడాలి. భార్య భర్తల ఇద్దరి పేరుతో చూడవలసిన అవసరం లేదు అని గమనించవచ్చు.



భూమి భార్య పేరున కొనుగోలు చేసినప్పటికీ భర్త యొక్క పేరును బట్టి మాత్రమే సింహ ద్వారం నిర్ణయించాలి.

## "దిశావర్గ" నిర్ణయం

తెలుగు భాషలో మొత్తం అక్షరాలు 51 వున్నవి. వీటిని 8 భాగాలుగా విభజించినారు. వీటినే "అష్టవర్గులు" అని పిలుస్తారు.

మొదటది "అ" వర్గు అని పేరు! అనగా ఈ వర్గులో "అ,ఆ,ఇ,ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ,ఔ,అం,అః" అనే 16 అక్షరములు ఉన్నవి. వీటిలో ఎ అక్షరము తమ పేరునకు మొదట వున్నా అట్టివారు "అ వర్గు" నకు చెందిన వారుగా పరిగణింపబడతారు. వీరికి "తూర్పు దిక్కు" స్వదిశ అవుతుంది.

రెండవది "క" వర్గు అని పేరు! అనగా ఈ వర్గులో "క, ఖ, గ, ఘ"



అనే 5 అక్షరములు ఉన్నవి. వీటిలో ఏ అక్షరము తమ పేరునకు మొదట వున్నా అట్టి వారు "క వర్గు" నకు చెందిన వారుగా పరిగణింపబడతారు. వీరికి "ఆగ్నేయ దిక్కు" స్వదిశ అవుతుంది.

మూడవది "చ" వర్గు అని పేరు! అనగా ఈ వర్గులో "చ, ఛ, జ, ఝ " అనే 5 అక్షరములు ఉన్నవి. వీటిలో పై అక్షరాలలో ఏ అక్షరము తమ పేరునకు మొదట వున్నా అట్టివారు "చ వర్గు" నకు చెందిన వారుగా పరిగణింపబడతారు. వీరికి "దక్షిణదిక్కు" స్వదిశ అవుతుంది.

నాల్గవది "ట" వర్గు అని పేరు! అనగా ఈ వర్గులో "ట, ఠ, డ, ఢ, ణ" అనే 5 అక్షరములు ఉండగలవు. వీటిలో ఏ అక్షరము తమ పేరునకు మొదట వున్నా అట్టివారు "ట వర్గు" నకు చెందిన వారుగా పరిగణింపబడతారు. వీరికి " నైరుతి దిక్కు" స్వదిశ అవుతుంది.

ఐదవది "త" వర్గు అని పేరు! అనగా ఈ వర్గులో "త, థ, ద, ధ, న" అనే 5 అక్షరములు ఉన్నవి. వీటిలో ఏ అక్షరము తమ పేరునకు మొదట వున్నా అట్టివారు "త వర్గు" నకు చెందిన వారుగా పరిగణింపబడతారు. వీరికి " పడమర దిక్కు" స్వదిశ అవుతుంది.

ఆరవది "ప" వర్గు అని పేరు! అనగా ఈ వర్గులో "ప, ఫ, బ, భ, మ" అనే 5 అక్షరములు ఉన్నవి. వీటిలో ఏ అక్షరము తమ పేరునకు



మొదట వున్నా అట్టివారు "ప వర్గు" నకు చెందిన వారుగా పరిగణింప బడతారు. వీరికి " వాయవ్య దిక్కు" స్వదిశ అవుతుంది.

ఏడవది "య" వర్గు అని పేరు! అనగా ఈ వర్గులో "య, ర, ల, వ" అనే 4 అక్షరములు ఉన్నవి. వీటిలో ఏ అక్షరము తమ పేరునకు మొదట వున్నా అట్టివారు "య వర్గు" నకు చెందిన వారుగా పరిగణింప బడతారు. వీరికి "ఉత్తర దిక్కు" స్వదిశ అవుతుంది.

ఎనిమిదవది "శ" వర్గు అని పేరు! అనగా ఈ వర్గులో "శ, ష, స, హ, ళ, క్ష" అనే 6 అక్షరములు ఉన్నవి. వీటిలో ఏ అక్షరము తమ పేరునకు మొదట వున్నా అట్టివారు "శ వర్గు" నకు చెందిన వారుగా పరిగణింపబడతారు. వీరికి "ఈశాన్య దిక్కు" స్వదిశ అవుతుంది.

ఈ ప్రకారముగా వారి వారి పేరును బట్టి వారు ఏ వర్గమునకు చెందిన వారో తెలుసు కోవాలి. తద్వారా సింహద్వారము దిశను నిర్ణయించుకోవాలి.

## "దిశావర్గ ఫలితములు"

ప్రతి వారికి వారి జన్మ గృహము శుభము, తన జన్మ గృహము కాక మరియే ఇతర కారణముల వల్లనైన ఇంకో గృహమున నివసించ వలసివచ్చిన తప్పక "సింహద్వారం దిశను" శాస్త్రరిత్య నిర్ణయించు కొనినివసించుట అత్యంత శుభము!

తన స్వదిశ లో సింహద్వారము ఉండుట అత్యంత శుభము. స్వదిశ మొదలుకొని 1,3,7 దిశలు కూడా అత్యంత శుభములే. 2,4,6 దిశలు మద్యమ లేక మిశ్రమ ఫలితాన్ని ఇస్తాయి. 5,8 దిశలు ఎంచు కొనిన బాధలు, ఇబ్బందులు, చింతలు, ధనవ్యయం,అనారోగ్యం అధికమగును! తద్వారా దరిద్రమును అనుభవించ వలసి వచ్చును. ఫలితములు వరుసగా స్వదిశ అనగా 1) పుష్టి 2) సమం 3) మిత్ర 4) సమం 5) శత్రు 6)



సౌఖ్యం 7) భోగం 8) వ్యయం.

వీలైనంత వరకు విదిక్కులులైన "ఆగ్నేయం, నైరుతి, వాయవ్యం, ఈశాన్యం" లవైపు సింహద్వారము ఉండకుండా చూచుట శుభము. గృహమునకు "గేహము" అని పేరు వున్నది! వాస్తు పురుషుని స్వరూపము మనవ దేహము లాంటిది. అందుకు వాస్తుపురుషుని పూజ అంటే తనచే కట్టబడిన గృహమునకు పూజ అని అర్థము.

గృహమునకు సింహద్వారము ఎంత ప్రధానమో, గృహము శల్య వాస్తు మరియు ఇంటి లోపల వున్న గదుల నిర్మాణము వాటి స్థితి కూడా అంతే ప్రధానము.

| **పేరులోని మొదటి అక్షరం** | **వర్గు** | **సరిపోయే సింహద్వారం** |
|---|---|---|
| అ నుంచి అః వరకు | అ | ఉత్తరం, పడమర, దక్షిణం |
| క, ఖ, గ, | క | దక్షిణం, పడమర |
| చ, ఛ, జ, ఝ, | చ | తూర్పు, పడమర, ఉత్తరం |
| ట, ఠ, డ, ఢ. ణ | ట | తూర్పు, ఉత్తరం, పడమర |
| త,థ,ద, ధ, న | త | తూర్పు, ఉత్తరం |
| ప, ఫ, బ, భ, మ | ప | తూర్పు, ఉత్తరం |
| య, ర, ల, వ | య | తూర్పు, దక్షిణం, పడమర |
| శ, ష, స, హ | శ | దక్షిణం, తూర్పు |




వీధి చివర లేదా రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇల్లు(డెడ్ ఎండ్) అశుభాన్ని కలుగజేస్తుంది. వీధికి ఇరు వైపులా ప్రవేశం ఉండాలి. అలా లేకుండా ఉండే ఇల్లు గృహ యజమానికి నష్టం కలిగిస్తుంది.


# మనుష్య ద్వారము

ఇంట్లో నుండి మనం వీధిలోకి నడిచే నడక మన జీవితాన్నే మారుస్తుంది. ఉచ్ఛస్థానం నుండి మన నడక సాగితే బ్రతుకు ఉన్నతమవుతుంది. నీచస్థానం నుండి నడక సాగితే బ్రతుకూ నీచస్థితికి చేరుతుంది. అందుకని ప్రధాన ద్వారం విషయంలో తగిన జాగ్రత్త తీసుకుంటే దాని మంచి ఫలితాలు జీవితాంతం మనకు కనిపిస్తాయి అని వాస్తు నిపుణులు అంటున్నారు.

ఇంటికి ఉన్న నాలుగు భుజములను ఈశాన్య, నైరుతి, ఆగ్నేయ మూలలు కాక తొమ్మిది సమభాగములుగా విభజింపబడినవి. ఆ తొమ్మిది సమభాగములుగా స్థానాలుగా సూచింపబడ్డవి. ప్రతి దిక్కులోనూ 'మనుష్య ద్వారం' సూచించబడినది. దాని ద్వారానే మనుష్యులు నడక సాగించాలి. దేవతా ద్వారం నుండి కాని, పశుద్వారం నుండి గాని మనుషులు సంచారం చేయకూడదు. 'సింహద్వారం' నిర్మించటం జరిగితే ఆ భుజంలో లేదా ఆ దిక్కులో 'మనుష్యద్వారం' అని సూచించిన దగ్గరే సింహద్వారాన్ని నిర్మించాలి అని వాస్తు నిపుణులు అంటున్నారు.



పంచకాలు అంటే ధనిష్ట, శతభిషం, పూర్వాభాద్రం, ఉత్తరాభాద్రం, రేవతి నక్షత్రాలలో ఇంటికి రంగులు వేయకూడదు. నీటికి సంబంధించిన పనులు చేయకూడదు. ద్వారాలు, తలుపులకు సంబంధించిన పనులు చేయటం అశుభాన్నిస్తాయి.




**'గృహ ముఖ ద్వారములు సూచించు భాగచక్రము'**

పై చక్రాన్ని ప్రామాణికంగా తీసుకుంటే ఉత్తర ముఖ ద్వారాన్ని చక్రంలో సూచించినట్టు కట్టుకుంటే, ఈశాన్యానికి దగ్గరలో వున్న శుక్రస్థానం నుండి మనుషుల నడక మంచిదే. శుభప్రదం. కట్టుకోవచ్చును.

దక్షిణ ముఖద్వారాన్ని ఈ చక్రం ప్రకారం అమర్చ వలసి వస్తే అక్కడున్న శుక్రస్థానంలో అమర్చాలి. అప్పుడు నడక 'దక్షిణనైరుతి' వైపు సాగుతుంది. ఈ నడక మంచిది కాదు.


తూర్పు ముఖ ద్వారాన్ని ఈ చక్రం ప్రకారం అమర్చవలసి వస్తే అక్కడున్న శుక్రస్థానంలో అమర్చాలి. అలా నడక 'తూర్పు ఆగ్నేయం'కి దగ్గరలో సాగుతుంది. ఇది కూడా అంత మంచిది కాదు.

పడమరలో ముఖద్వారాన్ని 'కుజస్థానం'లో అమర్చినప్పుడు నడక 'పడమర నైరుతి' వైపు సాగుతుంది. ఇది కూడా మంచిది కాదు.


పై విధంగా వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రధాన ద్వారముల ఏర్పాటు


**తూర్పు ముఖద్వారము :** క్రింద చూపిన విధంగా గృహానికి తూర్పున ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేస్తే అది 'తూర్పు' ముఖద్వారం అవుతుంది. ఆ గృహానికి తూర్పున ఉన్న గదిలోపలి కొలతను సగం చేసి ఉత్తరము వైపు వచ్చే సగభాగంలో ప్రధాన ద్వారం ఏర్పరచుకుంటే అది ఉచ్ఛ స్థానంలో అమరి శుభ ఫలితాలనిస్తుంది.





**ఉత్తర ముఖద్వారము :** క్రింద చూపిన విధంగా గృహానికి ఉత్తరాన ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేస్తే అది 'ఉత్తర ముఖ ద్వార గృహము' అవుతుంది. ఆ గృహానికి ఉత్తరాన ఉన్న గదిలోపలి కొలతను సగం చేసి తూర్పు వైపు వచ్చే సగభాగంలో ప్రధాన ద్వారాన్ని ఏర్పరచుకోవడం మంచిది.



**పడమర ముఖద్వార గృహం :** గృహానికి పడమర ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేస్తే అది 'పడమర ముఖద్వార గృహము' అవుతుంది. ఆ గృహానికి పడమర ఉన్న గది లోపలి కొలతను సగం చేసి ఉత్తరము వైపు వచ్చే సగభాగంలో ప్రధాన ద్వారం ఏర్పాటు చేసుకోవడం మంచిది.




**దక్షిణ ముఖద్వార గృహం :** గృహానికి దక్షిణమున ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేస్తే అది 'దక్షిణ ముఖ ద్వార గృహము' అవుతుంది. ఆ గృహానికి దక్షిణాన ఉన్న గదిలోపలి కొలతను సగం చేసి తూర్పున వచ్చే సగ భాగంలో ప్రధాన ద్వారం ఏర్పాటు చేసుకోవాలి. పైన చెప్పిన పద్ధతుల్లో ప్రధాన సింహద్వారం 'ఉచ్ఛం'లో సరిపోతుంది. తూర్పున సింహద్వారం 'ఉచ్ఛ' స్థానంలో వుంటే మంచి ఫలితాలు కలుగుతాయి.



# ప్రహరీ గోడ - గేట్లు - వాస్తు

## ప్రహారిగోడ

ఆర్థికంగా ఆటంకాలు లేకుండా ఇంటిని నిర్మించడం కోసం ఇల్లు కట్టే స్థలానికి ప్రహరీ ఉండటం ఎంతో అవసరం. ఇంటిని కాపాడే ప్రహరీ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. గృహనిర్మాణ స్థలంపై ఇరుగు, పొరుగు వారి నేత్ర దృష్టి పడకుండా ఈ ప్రహరీ కాపాడుతుంది.

స్థలం ఆక్రమణకు గురి కాకుండా, దొంగతనం జరగకుండా యజమాని ఆర్థికంగా నష్టపోకుండా ప్రహరీ చూస్తుంది. ఇల్లు యజమానికి రక్షణగా నిలుస్తుంటే.. ప్రహరీ గృహానికి రక్షణగా నిలుస్తుంది. జంతువులు ప్రవేశించకుండా, నిర్మాణ స్థలంలో వస్తువులు తస్కరణకు గురికాకుండా.. ప్రకృతిలో ఏర్పడే వ్యత్యాసాలు చేసే దుష్పరిణామాల నుంచి గృహానికి, స్థలానికి రక్షణగా నిలుస్తుంది.






కాంపౌండ్ వాల్‌కు గేట్లు అమర్చుకునే విషయంలో వాస్తు చక్కని నియమాలను సూచించింది. ఆ నియమాలకు అనుగుణంగా ప్రహారీ గోడకు గేట్లు ఏర్పాటు చేసుకోవాలి.

తూర్పు వైపు కాంపౌండ్ వాల్‌కు ఎక్కడ గేటు అరేంజ్ చేసుకోవాలో ముం దుగా తెల్సుకుందాం. సహజంగా దక్షిణం కన్నా ఉత్తరం వైపు గృహ నిర్మాణ సమయంలో ఎక్కువ జాగా వదులుతాం. ఆ స్థలాన్ని కొలచి.. ఖచ్చితంగా దానికి మధ్యలో ఉంచేలా తూర్పు ఈశాన్యంలో కాంపౌండ్ వాల్ గేటు అమర్చుకోవాలి. ఇది సులవైన విధానం. ఇలానే తూర్పు కాంపౌండ్ వాల్ పొడవు 9 భాగాలుగా విభజించి, ఉత్తరం

నుండి మూడు నాల్గు భాగాలలో కూడా కాంపౌండ్ వాల్ గేటు అమర్చుకోవచ్చు. అలానే స్థలంలో గృహ నిర్మాణం జరిగినపుడు... ఇంటి సింహద్వారం ఎక్కడయితే వస్తుందో... దానికి ఎదురుగా కూడా తూర్పు కాంపౌండ్ వాల్‌కు మరో గేటు... వాహనాల రాకపోకలకు అనువుగా ఏర్పాటు చేసుకోవచ్చు. తూర్పు దిశన రెండు గేట్లు పెట్టాలను కుంటే తూర్పు ఈశాన్యంలో పెద్దగేటు, తూర్పు ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు, ఉత్తరం ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి.





ఉత్తరం కాంపౌండ్ వాల్‌కు గేట్లు విషయంలో కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలి. గృహ నిర్మాణానికి ఉపయోగించే స్థలం పోగా తూర్పున ఎంత స్థలం అయితే వదిలారో... ఆ స్థలానికి మధ్యలో వచ్చేలా ఉత్తర ఈశాన్యంలో గేటు ఏర్పాటు చేసుకోవచ్చు. ఉత్తరం కాంపౌండ్ వాల్‌ను 9 భాగాలు చేసి తూర్పు నుండి 3,4 భాగాలలో కూడా గేట్‌ను అమర్చుకోవచ్చు. ఉత్తర దిశను ఉత్తర ఉచ్ఛం ఈశాన్యం వరకు, పశ్చిమ ఉచ్ఛం నుంచి పశ్చిమ వాయువ్యం వరకు ఎక్కడైనా సింహ ద్వారం ఎదురుగా గేటు పెట్టుకోవాలి. విశాలమైన ఆవరణ కలిగి రెండు గేట్లు పెట్టదలచినపుడు పశ్చిమ వాయువ్యంలో పెద్దగేటు, పశ్చిమ ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి.

పడమర కాంపౌండ్ వాల్‌కు గేటు అమర్చుకోవాలంటే కూడా

ఇలాంటి నిబంధనలనే పాటించండి. సహజంగా దక్షిణం కన్నా ఉత్తర దిశలో ఇంటిని ఎక్కువ స్థలం వదులుతాము కనుక... ఈ ఖాళీ స్థలానికి మధ్యభాగంలో ఉండేలా పడమర కాంపౌండ్ వాల్‌కు పడమర వాయువ్యంలో గేట్ అమర్చుకోవాలి. అలానే పడమర కాంపౌండ్ వాల్‌ను తొమ్మిది భాగాలుగా విభజించి... మూడు, నాల్గవ భాగాలలో వచ్చేలా గేట్‌ను నిర్మించుకోవచ్చు.

ఇక దక్షిణ కాంపౌండ్ వాల్ విషయానికొస్తే... గృహ నిర్మాణానికి వినియోగించే స్థలం పోగా తూర్పున ఎలాగూ ఎక్కువ జాగా వదలడం జరిగి తీరుతుంది కనుక... ఈ తూర్పున ఉన్న ఖాళీ స్థలానికి మధ్యలో వచ్చేల దక్షిణ ఆగ్నేయంలో కాంపౌండ్‌వాల్‌లో గేటు అమర్చుకోవాలి. అలానే దక్షిణ కాంపౌండ్ వాల్‌ను 9 భాగాలుగా విభజించి తూర్పు వైపు నుండి 3,4 భాగాలలో కూడా కాంపౌండ్ వాల్‌గేట్‌ను అమర్చుకోవచ్చు.

ఆగ్నేయ స్థలంలో తూర్పు సింహద్వార గృహం కట్టడం శ్రేయస్కర మని వాస్తు శాస్త్రజ్ఞులు అంటున్నారు. కాబట్టి ప్రహరీ గేట్లు కూడా





తూర్పు ఈశాన్యం, తూర్పు ఉచ్ఛంలో పెట్టుకోవడం మంచిదని వారు పేర్కొంటున్నారు. దక్షిణ స్థలంలో గేటు దక్షిణ స్థలంలో నిర్మించిన గృహంలో దక్షిణం ఉచ్ఛం నుంచి దక్షిణ ఆగ్నేయం వరకు ఉన్న స్థలంలో సింహద్వారం ఎదురుగా గేటు పెట్టాలి.

నైరుతి స్థలంలో గేటు నైరుతిస్థలంలో నిర్మించిన గృహంలో దక్షిణ లేదా పశ్చిమ దిశలలో ఏదో ఒక దిశకు మాత్రమే సింహద్వారం, ఇతర వాస్తు విషయాలు దృష్టిలో పెట్టుకుని గేటు పెట్టాలి. దక్షిణం ఉచ్ఛం నుంచి దక్షిణ ఆగ్నేయం వరకు, పశ్చిమ ఉచ్ఛం నుంచి పశ్చిమ వాయువ్యంలో గేటు పెట్టాలి.

వాయువ్య స్థలంలో గేటు వాయువ్య స్థలంలో నిర్మించిన గృహంలో

అవసరాన్ని, సింహ ద్వారాన్ని బట్టి రెండు వైపులకు లేదా కేవలం ఒకవైపుకు పెట్టుకోవచ్చునని వాస్తు నిపుణులు అంటున్నారు.

ప్రహరీ నిర్మాణం జరిగిన తర్వాత నిర్మాణ స్థలంలో ఎత్తు పల్లల్ని సరిచేసుకొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎత్తు పల్లాల వల్ల కలిగే దోషాలను నివృత్తి చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

గేటు ఎప్పుడూ ఉచ్ఛస్థితిలో ఏర్పాటు చేసుకొంటే యజమాని, కుటుంబ సభ్యులు ఎవరికీ ఆరోగ్య పరంగా, ఆర్థికంగా మానసిక సమస్యలకు గురి కాకుండా రక్షణగా నిలుస్తుంది.

ప్రహారి గోడకు అనుకుని ఇంటి ఏ వైపు గోడ అస్సలు తగలకూడదు. ఒకవేళ ప్రహరి గోడకు ఇంటికి మధ్య ఏదైనా గోడకాని, మెట్లు కాని తగిలితే వాస్తు రిత్య పతకం ( ప్లాన్ ) చెడిపోతుంది.





ఆగ్నేయ స్థలంలో గృహమునకు, దక్షిణం వైపు ద్వారాలు వుంచకూడదు. దక్షిణం వైపు రోడ్డుకు గేటును వుంచకూడదు. ఈ స్థలానికి తూర్పు రోడ్డుకు ప్రధాన ద్వారాము ఏర్పాటు చేయాలి. తూర్పు ఆగ్నేయము పెరుగుట వలన మగ సంతతి లేకపోవటమో, అసలు సంతతే లేకపోవటమో జరుగును.

గృహ నిర్మాణ సమయంలో ప్రహరీ గోడ కేవలం ఒకటిన్నర అడుగుల ఎత్తు మాత్రమే ఉండేలా ఏర్పాటు చేసుకుని, ఇల్లు కట్టడం పూర్తీ అయిన తర్వాత పూర్తిగా నిర్మించుకోవాలి.

ప్రహరి గొడవలన వీధి శూలలు, వీధి పోట్లు తగలకుండా కాపాడుతాయి.

కాంపౌండ్ వాల్‌కు అమర్చిన గేట్ పరికరాలు ఎప్పుడూ కాంతి



వంతంగా ఉండాలి. ఈ గేటు ఉన్న ప్రాంతంలో చీకటిగా ఉండకూడదు.

గేట్‌ను లోపలకు తెరిచే విధంగా అమర్చుకోవాలన్న నిబంధనను తప్పక పాటించండి.

కాంపౌండ్‌వాల్ గేటుకు ఎదురుగా కరెంటు స్తంభాలు, కరెంటు ట్రాన్స్‌ఫార్మర్స్ ఉండకూడదు.

కాంపౌండ్‌వాల్ గేటుకు ఎదురుగా చెట్లు ఉండడం, గోతులు, గుట్టలు ఉండడం, పాడుబడిన ఇళ్ళు ఉండడం కూడా వాస్తుశాస్త్ర విరుద్ధమే.

కాంపౌండ్‌వాల్ గేటు ఇంటి ప్రధాన సింహద్వారం కన్నా తక్కువ ఎత్తులో ఉండి తీరాలి. ఈ నిబంధనను కూడా విధిగా పాటించాలి.

కాంపౌండ్‌వాల్ గేటుకు ఎదురుగా చెత్తాచెదారం కుప్పలు, చెత్త కుండీలు, మురికినీరు నిల్వ ఉండడం వంటివి లేకుండా తప్పక జాగ్రత్తలు తీసుకోవాలి.

కాంపౌండ్‌వాల్‌కు అమర్చే గేటు ఇంట్లోని అన్ని తలుపుల కన్నా స్ట్రాంగ్‌గా, హెవీగా, పెద్దదిగా ఉండాలి.

కాంపౌండ్‌వాల్ గేటు తీసే సమయంలో వేసే సమయంలో శబ్దం చేయకూడదు.

మెయిన్‌గేట్‌కు ఎదురుగా దేవాలయం ఉండకూడదు.

కాంపౌండ్ గోడపై లేదా ఉత్తర మరియు తూర్పు వైపుల భవనాల గోడలపై పూల కుండలు ఉంచకూడదు.

ఈశాన్య దిశతో పోలిస్తే, ఉత్తర లేదా తూర్పు వైపున సరిహద్దు గోడ యొక్క ఎత్తును ఏ కారణంతోనైనా తగ్గించకూడదు.

ఉత్తర మరియు తూర్పు గోడలపై అడ్డంకులు కానీ లేదా గాజు ముక్కలు ఉండకూడదు. దీనివలన శక్తి ప్రవాహం అడ్డుకుంటుంది.

నీటి బావి / బోర్‌వెల్ తవ్విన తరువాత మరియు స్టోర్ షెడ్



నిర్మించిన తర్వాత కాంపౌండ్ గోడను నిర్మించాలి.

కాంపౌండ్ గోడ నిర్మాణం నైరుతి వైపు ప్రారంభం కావాలి.

కాంపౌండ్ గోడ యొక్క ఉత్తర భాగం ఇల్లు పూర్తయిన తర్వాత మాత్రమే నిర్మించాలి.

కాంపౌండ్ గోడపై రెండు గేట్లు ఉంచడం ఎల్లప్పుడూ మంచిది. ఒక గేటు నుండి ఒక దుష్ట శక్తి ప్రవేశిస్తే అది మరొక గేటు నుండి నిష్క్రమించటానికి వాస్తు శాస్త్రం కారణమవుతుంది.

తూర్పు గేటు ఉన్నచో ఇంటిలోనికి యే లోటు రాదు.

తూర్పు ఆగ్నేయం గేటు శుభాలకు అడ్డుకుంటది.

దక్షిణ ఆగ్నేయం గేటు ఉన్నచో శుభాలకు రక్షణ కల్పిస్తుంది.

దక్షిణాన గేటు వుంచడం అంటే శుభాలకు రాచబాట నిర్మించడం.

పశ్చిమ నైర్రుతిలో గేటు వుంచడం అంటే అకాల మరణాన్ని ఆహ్వానించడం అని అంటారు.

పడమర గేటు ఉన్నచో ఆ ఇంట పురుషుల కీర్తికి ఢోకా లేదు.

పశ్చిమ వాయవ్యంలో ఉన్న గేటు పలు శుభాలకు చోటు కల్పిస్తుంది.

ఉత్తరంలో గేటు ఉన్నచో సంతోష ఆ ఇంట తాండవమాడునట.

ఉత్తర ఈశాన్యంలో గేటు ఉన్నచో ఉత్తమ శుభాలకు తోడ్పాటు.

తూర్పు ఈశాన్యంలో గేటు వుంచడం అంటే సుఖశాంతులకు బాటను వేయడం.

ఆగ్నేయం బ్లాకునకు తూర్పుతో పాటు దక్షిణంలో కూడా గేటు తప్పక ఉండాలి అంటారు.

# బెడ్‌రూమ్ / పడక గది - వాస్తు

ఇంటి యజమాని సంతోషాన్ని రెట్టింపు చేసేది పడకగది. అటువంటి పడకగది నిర్మాణంలో నియమాలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంట్లోకి గాలి, వెలుతురు ధారాళంగా రావాలంటే గదులు ఉండాల్సిన దిక్కులు కూడా ముఖ్యమే. ఇంటి ప్రధాన ద్వారం, వంటగది, దేవుడి గదికే కాదు పడక గదికి వాస్తుశాస్త్రంలో కొన్ని నియమాలు ఉన్నాయి. ఇంటి యజమానురాలు, యజమానికి గోప్యతతో పాటూ భద్రతకు అనుకూలంగా ఉండే దిక్కును ఎంచుకోవడం మేలు. వాస్తుపరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఆ ఇంట ఆనందం మరింత రెట్టింపవుతుంది.

బెడ్‌రూమ్ విషయంలో వాస్తు చాలా నియమాలను తెలియచేసింది.






విధిగా ఈ నియమాలను బెడ్‌రూమ్ నిర్మాణ సమాయంలో పాటించా రంటే...కుటుంబ వాతావరణం దంపతుల నడుమ ఆప్యాయ తాను రాగాలు బాగుంటాయి. బెడ్‌రూమ్‌లో నిర్మాణం విషయలలోనే కాకుండా బెడ్‌రూమ్ లోపల అరేంజ్‌మెంట్స్ విషయంలో కూడా ఎన్నో జాగ్రతలు తీసుకోవాలి.

## పడక గది ఎటువైపు ఉంటే మంచిది?

పడక గది సాధారణంగా వాస్తురీత్యా ఇంటికి పడమర, దక్షిణ దిశలలో ఉండేలా కట్టుకోవడం ఉత్తమం. నైరుతి మూల అయితే మరీ మంచిది. ప్రైవసీకి భంగం ఉండదు. భద్రత కూడా. ఇంటిలో ప్రధాన బెడ్‌రూమ్ నైఋతీ మూల ఏర్పాటు చేసుకోవాలి.

నైరుతీ మూలలో పడక గది, దానికి తూర్పువైపున దక్షిణపు గోడకు ఆనుకొని బాత్రూమ్ ఉండేటట్లుగా నిర్మించుకోవాలని వాస్తు శాస్త్రాలు చెబుతున్నాయి.




పిల్లల పడక గది అయితే వాయవ్య, పశ్చిమం, దక్షిణాల్లో ఉండే విధంగా చూసుకోవాలి.

## బెడ్‌రూమ్ చతురస్రంగా ఉండాలా?

బెడ్‌రూమ్‌లో బుక్ షెల్ఫులు, డ్రసింగ్ టేబుల్స్...బెడ్‌రూమ్‌లో పడమర వైపు లేదనైఋతి దిశలో అమర్చుకోవాలి. చతురస్ర, దీర్ఘచతుర స్రాకార ఆకారంలోనే బెడ్‌రూమ్‌ల నిర్మాణం జరగాలి. అంతే తప్ప ఆడ్‌షేప్స్‌లో బెడ్‌రూమ్స్ నిర్మాణం కూడాదు.





ఇల్లు ఏ దిక్కులో ఉన్నా రాకపోకలు తూర్పు, ఉత్తర దిశలలో అనుకూలంగా ఉంటాయి. ఈ దిక్కుల్లో ప్రధాన ద్వారాలతో ఆరోగ్యాన్ని కాపాడే సూర్యకిరణాలు నేరుగా ఇంట్లో పడతాయి. సాయంత్రం పడే పడమర ఎండకు దూరంగా ఉండవచ్చు. ఈ దిక్కుల్లోనే డ్రాయింగ్‌రూమ్, గెస్ట్ రూమ్‌లు, వంటగది ఉండడం శాస్త్రరీత్యా బాగుంటుంది. దీంతో పడమర, దక్షిణ, నైరుతిలో నిర్మించే పడకగదికి తగినంత గోప్యత లభిస్తుంది.

ఇంట్లో పెద్దవారికి నైరుతి దిశలో పడక గది నిర్మిస్తే.. ఇతర కుటుంబ సభ్యులకు, పిల్లలకు దక్షిణ, పడమర దిశలతోపాటూ వాయవ్యం కూడా అనుకూలమే. ఆగ్నేయం లేదా ఈశాన్యం వాస్తుపరంగానే అంత అనుకూలం కాదు.



ఆగ్నేయంలో రెండవ సంతానం నిద్రించడం వలన ఆనందం వెల్లివిరుస్తుందని అంటారు.

వాయువ్యంలో మూడవ సంతానం నిద్రించడం వలన వివాదాలకు తావు లేకుండా జీవించడం కుదురుతుంది.

పడకగది చతురస్ర ఆకారంలో ఉన్నా పర్వాలేదు కానీ.. దీర్ఘచతురస్రంగా ఉంటే మరింత వీలుగా ఉంటుంది. ఇంట్లో స్థలం వృథా కాదు. పడకగది పొడవు, వెడల్పు 10 × 12, 10 × 15, 12 × 15, 15 ×18 అడుగుల్లో ఉంటే అనుకూలంగా ఉంటుంది. అవసరం, అందుబాటులో ఉన్న స్థలాన్ని బట్టి గదులను సౌకర్యంగా నిర్మించుకోవచ్చు.

# పడకగదిలో తల ఎటువైపు పెట్టాలి


పడకగదిలో నిద్రించేటప్పుడు కొన్ని నియమాలు పాటించాలి. చక్కటి నిద్ర సగం రోగాలను నియంత్రిస్తుందని ఆరోగ్యశాస్త్రం చెబుతుంది. అందుకు నిద్రించే విధానం కూడా మేలు చేస్తుందని వాస్తు శాస్త్రం చెబుతుంది.

పడమర దిశ తలపెట్టి పడుకున్నప్పుడు కలత నిద్ర వస్తుంది. సరిగ్గా నిద్రపట్టక పోవడం, మధ్యలో లేవడం ఎక్కువగా జరుగుతుంది. తరచూ నిద్రలేమితో బాధపడడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుంది.

తూర్పువైపు తల పెట్టి పడమరవైపు అభిముఖంగా నిద్రిస్తే సుఖనిద్ర పడుతుంది. శయన మందిరానికి వెళ్లడంతోనే నిద్రలోకి జారుకుంటారు.

దక్షిణం వైపు తలపెట్టి ఉత్తర దిశ అభిముఖంగా పడుకోవడం మేలు చేస్తుంది. గాఢనిద్రకు అనుకూలంగా ఉంటుంది.

ఉత్తరం వైపు తలపెట్టి దక్షిణం అభిముఖంగా పడుకోవడం అంత





అనుకూలం కాదు. శాస్త్రపరంగా దక్షిణ దిశ నుంచి ఉత్తర దిశకు నిరంతరం ప్రవహించే అయస్కాంత తరంగాలు మనలో ఉన్న శక్తిని గ్రహించి మనిషిని నిర్వీర్యం చేస్తాయి అని చెపుతారు.వాస్తు శాస్త్రాన్ని కేవలం ఆధ్యాత్మికంగా పరిగణించడమే కాక శాస్త్రీయపరమైన అంశాలు కూడా మిళితమైన ఉన్నాయని గ్రహించాలి.

బెడ్‌రూమ్ డోర్ మినిమం 90 డిగ్రీలు అయినా తెరచుకునేలా ఏర్పాటు చూసుకోవాలి.

## బెడ్‌రూమ్స్‌లో అద్దాలు ఉండకూడదా?

బెడ్‌రూమ్‌లో మిర్రర్స్ లేకూండా ఉండడమే సముచితం. ఒకవేళ ఉన్నా మీ బెడ్‌కు ఎదురుగా గోడకు అమర్చకూడదు.

బెడ్ క్రింద.. బెడ్‌కు ఉంటున్న పెద్ద షెల్ఫ్‌లో చెత్తా చెదారం, పాత

వస్తువులూ, పనికిరాని వస్తువులు, పనికిరాని దుస్తులను ఉంచకండి. అలానే పాత పనికిరాని సామన్లు అంత బెడ్‌రూమ్‌లో బెడ్ దిగువకు నెట్టడం చేస్తూంటారు. ఇదీ వాస్తూరీత్యా మంచిది కాదు. మీకు సరయిన నిద్ర రాకుండ చేస్తూంది.

బెడ్‌రూమ్‌లో అక్వేరియాంను ఉంచకూడదు.

బెడ్‌రూమ్‌లో నిద్ర లేవగానే చూడాలానో, నమస్కరించుకోవలనే దేవత విగ్రహాలను ఉంచుతుంటారు. ఇది ఏ మాత్రం వాస్తు నమ్మకం కాదు.

## మాస్టర్ బెడ్‌రూమ్‌ను ఇంటి యజమానే వాడుకోవాలా?

ఇంట్లో నైఋతి దిక్కున ఏర్పటు చేసీన మాస్టర్ బెడ్‌రూమ్‌ను ఆ ఇంటి యజమానులే వాడుకోవాలి తప్ప పిల్లలు, గెస్ట్‌లు, ఇతరత్రా మరెవరూ ఉపయోగించరాదు.

మీరు నిద్రించే బెడ్‌పై భాగాన భీమ్‌లు ఉంచకూడదు.





బెడ్‌రూమ్‌లో బెడ్ ఎప్పుడు దక్షణం, పడమర గోడలకు ఆనుకునీ గానీ, లేదా పడమర గోడలకు ఆనుకోని గాని, లేదా వాటికి చేరువగా గాని అమర్చుకోవాలి.

అలాగే అల్మరాలు, ఇనుప బీరువాలు... బెడ్‌రూమ్‌లో దక్షణం లేదా పడమర గోడకు ఆనుకుని ఉండేలా అమర్చుకోవాలి.

బెడ్‌రూమ్‌లో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉంచరాదు. ఫోన్, టీ.వీ లను కూడా బెడ్‌రూమ్‌లో ఉంచకూడదు.

బెడ్‌రూమ్ డోర్‌కు ఎదురుగా బెడ్‌రూమ్‌లో బెడ్‌ను ఉంచరాదు.

డబల్ బెడ్ అయినప్పటికీ.. దానిపై సింగిల్ మేట్రెస్ మాత్రమే ఉండాలి. రెండు పరుపులు పెట్టి ఎట్టి పరిస్థితిలోనూ ఉపయోగించకండి.

పడకగది తలుపుకి ఎదురుగా మంచం ఉండకూడదు. మంచం



తలుపులకి, కిటికీలకు ఎదురుగా ఉండరాదు. అందువల్ల వాటిద్వారా గదిలోకి వచ్చే వెలుతురువల్ల మన నిద్రకు భంగం కలుగుతుంది.

అద్దాన్ని కాని, డ్రెస్సింగ్ టేబుల్‌ని కాని మంచానికి తలవైపు కాని, కాళ్లవైపు కాని ఉంచకూడదు.

బెడ్‌రూమ్‌లో అనవసరమైన చెత్త ఉంచకూడదు. పెట్టెలు, పుస్తకాలు, ఉపయోగపడని గృహోపకరణాలు ఉండకూడదు.

ఎట్టి పరిస్థితులోనూ మంచాన్ని ఏటవాలుగా ఉండే సీలింగ్ కింద కాని, స్థంబాల కిందకాని ఉండకూడదు. ఒకవేళ వీటికింద తప్పనిసరి పరిస్థితుల్లో మంచాన్ని వేసుకోవల్సి వస్తే రెండు వెదురు వేణువులను పైన వేలాడదీయండి.

## ఈశాన్య బెడ్‌రూమ్‌లో గర్భవతులు ఉండకూడదా?

ఈశాన్యంలో పడక గదులుంటే వాటిలో సంసారం చేసే భార్యాభర్తలు

జీవితాంతం అనారోగ్యాల బారిన పడుతుంటారు.

ఇంట్లో వుంటున్న గర్భవతులు పొరపాటున ఓ పదినిముషాలు కూడా ఈశాన్య బెడ్‌రూంలో రెస్ట్ తీసుకోకండి. ఇలా చేసిన రోజే గర్భం పోయే ప్రమాదం వుంది.

ఆగ్నేయంలో బెడ్‌రూం వాడటం వలన చికాకులు ఎక్కువై, ఫిట్స్‌తో మానసిక వ్యాధుల బారిన పడవచ్చు. ఆగ్నేయ బెడ్ రూంలో వేసుకునే మంచం ఆ గదిలోని టాయ్‌లెట్ గోడకి తగిలే విధంగా కాని, లేదా టాయ్‌లెట్ గోడకి సమంగా కాని వేసుకోవద్దు. అలా చేయటం వలన మీ కుటుంబం మీద దుష్ట శక్తుల ప్రభావం ఎక్కువగా పడుతుంది. రాత్రుళ్లు ఉలిక్కి పడటం, నిద్రలో భయాలు, చేతబడి చేశారనే అనుమానాలు మిమ్మల్ని పీక్కుతింటుంటాయి.

ఇంట్లో మీరు వాడే మంచాలు చెక్కతో చేసినవి అయతేనే బెస్ట్. వాటి క్రింద ఎటువంటి సామానులు పెట్టుకునే విధంగా చేయంచకండి.





అలాంటి మంచాలని వాడటం వలన గుండె జబ్బులు, బ్రెయన్ ట్యూమర్, బ్రెయన్ హెమరేజ్ లాంటి అనారోగ్యాల బారిన పడతారు.

పడుకునే మంచాల క్రింద ఇనుప సామాన్లు, ఉప్పు, రోకలి, చీపురు, కిరోసిన్, పెట్రోల్, డీజిల్, ఇనుప డబ్బాలు, ఎటువంటి రసాయనిక పదార్థాలు వుంచకండి.

## తలను దక్షిణ దిశగానే ఉంచాలా?

బెడ్‌మీద పడుకున్నప్పుడు తలని ఎప్పుడూ దక్షిణ దిశగానే వుంచాలి. ఇలా వుంచటం వలన మంచి నిద్రతో ఆరోగ్యం చక్కగా వుంటుంది.

తూర్పు దిశ తల వుంచటం మంచిది, పడమర కాస్త బెటర్.

పడుకున్న గది ద్వారానికి కాని, తలుపులకి కాని కాళ్లు తగిలే విధంగా లేదా వాటికి ఎదురుగా పడుకోవటం చేయకండి. ఇలా చేయటం

వలన పాదాలు, కాళ్లలో నరాల సమస్యలు ఉత్పన్నం కావచ్చు.

బీమ్ క్రింద పడుకోవటం జీవితంలో ఒక్కసారి కూడా చేయకండి. అలా చేయటం వలన శరీరంలో అనారోగ్యానికి బీజం నాటుకున్నట్టే.

మీ పడక గదిలో సానుకూల శక్తి ప్రవహించేలా సర్దుకోవాలి. చక్కగా విశ్రాంతి పొందేందుకు సంసిద్ధంగా ఉండాలి.

ఏ దిక్కు నుంచీ కూడా మీరు పడుకునే మంచం ప్రతిబింబించేలా గదిలో అద్దాన్ని పెట్టుకోరాదు. ఇది ప్రతికూల వైబ్రేషన్లను పెంచి వైవాహిక విచ్ఛిన్నానికి దారి తీసే అవకాశం ఉంటుంది.

మంచాన్ని కిటికీకి కిందా తలుపుకు ఎదురుగా ఉండకుండా చూసుకోవాలి.

మూడు వైపుల నుంచి దిగేందుకు వీలుగా మంచాన్ని వేసుకోవాలి.

పడకగదికి బాత్రూమ్ అటాచ్డ్‌గా ఉంటే ఎప్పుడూ బాత్రూమ్ తలుపు మూసే ఉంచాలి.





పడకగదిలో మొక్కలు, అక్వేరియం పెట్టుకోవడం మంచిది కాదు. ఎదిగే మొక్కలు, చురుకుగా తిరిగే చేపలు బెడ్‌రూంలో విశ్రాంతి వాతావరణంతో విబేధిస్తాయి.

అయితే బెడ్‌రూమ్‌లో నెమలి పింఛాన్ని కన బడేటట్లు పెట్టి తెల్లవారు జామున లేవగానే దానిని చూడడం వల్ల రాహుగ్రహ దోషాల నుంచి నివారణ కలుగుతుందని జ్యోతిష్య నిపుణులు అంటున్నారు. నెమలి పింఛంతో తయారైన చిత్ర పటాలను పడకగదిలో ఉంచడం ద్వారా శుభ ఫలితాలుంటాయని వారు చెబుతున్నారు.

## ఏ వస్తువులు పడకగదిలో ఉండకూడదు?

వ్యాయామం చేసే పరికరాలు, కంప్యూటర్, పనికి సంబంధించిన ఇతర సామాగ్రిని పడక గదిలో నుంచి వేరే గదికి తరలించాలి. వాటిని బెడ్‌రూంలో ఉంచడం వల్ల మీ మధ్య సంబంధాలు కూడా పనికి సంబంధించిన వాటిలానే అనిపిస్తాయి.

అలాగే సూది మొనలు కలిగిన ఫర్నిచర్‌ను బెడ్‌రూంలో ఉంచుకోక పోవడం మంచిది. ఇవి విషపు బాణాలలా పని చేస్తాయి. గుండ్రటి అంచులు కలిగిన ఫర్నిచర్ ఉత్తమం.

వాస్తుని అనుసరించి తమ బెడ్ రూమ్ ని రూపుదిద్దుకున్న మరియు సర్ధుకున్న జంట పది కాలలపాటు సుఖసంతోషాలతో ఉండగలరని వాస్తుశాస్త్రం చెబుతుంది.

వాస్తు నిర్మాణాత్మకంగా కట్టబడిన ఇంటిలో, ఇంటి పెద్దకు సంబందించిన గది ఇంటి యొక్క నైరుతి మూలలో ఉండాలి. ఇంటి మధ్యలో ఉండే మాస్టర్ బెడ్ రూమ్ కోసం ఎట్టి పరిస్థితుల్లో వెళ్లరాదు. వివాహిత జంటలు మాత్రమే మాస్టర్ బెడ్ రూమ్‌లో ఉండటం మంచిది. మాస్టర్ బెడ్రూంకి భారీ కర్టెన్లు ఉంచరాదు.

ఇంటికి సంబంధించిన మహిళ అద్దం ఉండు గదిలో ఉండరాదు, అలంకరణ అక్కడ చేయరాదు. ఒక వేళ బెడ్రూంలో అద్దం ఉంచాల్సిన






పరిస్థితి వస్తే, మీ శరీరంలో ఏ భాగం కూడా అద్దంలో కన పడుటలేదని నిర్ధారించు కోండి. మీరు మంచంపై నిద్రిస్తున్నప్పుడు ముఖ్యంగా మీరు అద్దం లో కనపడకూడదు.

## ఆగ్నేయభాగంలో బెడ్‌రూమ్ కలహాలకు కారణమా?

ఇల్లు యొక్క ఆగ్నేయ విభాగంలో ఒక బెడ్ రూమ్ ఉండటం వలన భర్త మరియు భార్యల మధ్య అనేక కలహాలు వస్తాయి. మరియు వాటి కోసం కష్ట సమయాల్లో ప్రతికూల ప్రభావాలు ఎక్కువకలుగుతాయని కూడా వాస్తు శాస్త్ర సారాంశం. అసమర్థ ఖర్చు కూడా పెరుగుతుంది. అందువలన, ఇటువంటి బెడ్‌రూమ్‌ను సాధ్యమైనంత వరకు నివారించండి. మీ గృహనిర్మాణ ప్రణాళిక అలాంటి గదిని కలిగి ఉన్నట్లయితే, మీరు దానిని ఒక స్టడీ రూమ్ లేదా పెండ్లికాని (ముఖ్యంగా మగ) వారికి బెడ్రూమ్‌గా ఉపయోగించవచ్చు.

# వాస్తు ప్రకారం బెడ్‌రూమ్‌కు ఏ రంగులు వాడాలి?

వాస్తు ప్రకారం పడక గదులకు లేత రంగు మంచిది. గోడలకు లేత గులాబీ, నీలం, ఆకుపచ్చ, బూడిద రంగులు ఉంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది. బుద్ధి వికసిస్తుంది. అలాగే పసుపు, తెలుపు మార్బుల్ స్టోన్స్‌ను ఫ్లోర్‌కి వాడితే వాస్తు కుదురుతుంది. ప్రశాంతంగా, నిశ్శబ్ద వాతావరణం ఉండేలా ఇవి చూస్తాయి. దంపతుల మధ్య ఎటువంటి సమస్యలు రావు. చక్కగా నిద్రపడుతుంది.

ఈశాన్యంలో ఉన్న పడకగదిని భార్యాభర్తలు వాడకూడదు. పిల్లలు మాత్రమే నిద్రించాలి.





పడకగదిలో ఎంతో సరళమైన కాంతిని ఇచ్చే దీపాలను పెట్టండి. చిన్నారులకైతే ఆగ్నేయ దిక్కులో ఉన్న పడక గది మంచి చేకూరుస్తుంది. అంటే సిగ్గు, బిడియం లాంటివి తొలిగి వారి ఆలోచన విధానంలో మార్పు వస్తుంది.

పడకగది తలుపు నుంచి సౌండ్ వస్తుందో లేదో చూడాలి. ఎందు కంటే బెడ్రూం డోర్ తీసేటప్పుడు, మూసేసిటప్పుడు సౌండ్ రాకూడదు. ఒకవేళ ధ్వని వస్తుంటే దాన్ని సరిచేసే ప్రయత్నం చేయాలి. లేకపోతే వైవాహిక జీవితంలో సమస్యలు వచ్చే అవకాశముంది. ఎందుకంటే పడకది తలుపు నుంచి వచ్చే శబ్దం మాదిరే భార్యభర్తలు ఎప్పుడూ కీచులాడుకుంటూ ఉంటారు అనే నమ్మకాన్ని వాస్తు నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

# బెడ్‌రూమ్‌లో భార్యాభర్తల పెండ్లినాటి ఫోటో

వాస్తుశాస్త్రం ప్రకారం భార్యభర్తలు తమ వివాహ ఫోటోలను తమ పడకగదిలో పెట్టుకుంటే మంచిది. ఇలా చేస్తే మీ ఇద్దరి మధ్య ప్రేమ మరింత చిగురిస్తుంది. అయితే విరిగిపోయిన ఫ్రేములను కలిగి ఉన్న ఫోటోలను ఉంచకూడదు. ఇది కాకుండా కలహాలు, కలతలు, కోపతాపాలను ప్రతిబింబించే ఛాయచిత్రాలను ఉంచకూడదు. చాలా మంది తాజ్‌మహల్ లేదా దాని ప్రతిబింబించే చిహ్నాలను పడకగదిలో ఉంచుతుంటారు. వీటిని బెడ్ రూంలో ఉంచకూడదు. ఎందుకంటే ఇద్దరి మధ్య ప్రతికూలతలు పెరుగుతాయి. అంతేకాకుండా ఇద్దరి మధ్య విభేదాలు, వివక్ష పెరుగుతాయి అని వాస్తునిపుణులు హెచ్చరిస్తున్నారు.

పడకగదిలో తలవైపు గోడకు కిటికీ ఉండరాదు. ఇలా ఉంటే ప్రతికూల ప్రభావాలు తప్పవు.

నిద్రించేటప్పుడు దక్షిణం వైపు తలను పెట్టుకోవడం, కాళ్లు ఉత్తరం



వైపు ఉండేలా చూసుకోవాలని వాస్తు శాస్త్రం చెప్తోంది.

పడక గదిలో తెరచిన అలమరలు వుండకూడదు. తేమ ఎక్కువగా వుండకుండా చూసుకోవాలి. పెద్ద శబ్దాలు వినిపించేలా వుండటం మంచిది కాదని వాస్తు శాస్త్రం చెప్తోంది. పడక గది దక్షిణపు గోడవైపు తలపెట్టి పడుకునే వారు ఆ గోడకు పావురాల జంట చిత్రం, హృదయాకారపు చిత్రాలు, నవ్వుతూ ఉన్న దంపతుల చిత్రాలను అమర్చుకోవాలి.

## పై అంతస్తులలో ఇంటి పెద్ద బెడ్‌రూమ్ ఉండవచ్చా?

కుటుంబ పెద్ద పడుకునే గది నైరుతి దిక్కులోనే ఉండాలి. ఒకవేళ ఇల్లు మొదటి, రెండో అంతస్తులో ఉంటే కుటుంబ పెద్దకు పడక గది పైఅంతస్తులో ఉండడం మేలు. అది కూడా నైరుతీ దిశలోనే ఉండాలి. పెళ్లికాని పిల్లలకు మాత్రం పడక గది నైరుతి దిశలో ఉండకపోవడమే మంచిది. ఇది కుటుంబ సభ్యుల మధ్య అనవసర కలహాలకు దారి తీయవచ్చు.

పిల్లలకు పడక గది పశ్చిమ దిశలో ఉంటే మేలు. పెళ్లి కాని పిల్లలకు, ఇంటికి వచ్చే అతిథుల కోసం తూర్పు దిశగా ఉండే పడక గది అనువుగా ఉంటుంది. కొత్తగా పెళ్లయిన జంట మాత్రం ఈ దిశలోని పడక గదిని ఉపయోగించకపోవడం మంచిది.

తూర్పు వైపు కాళ్లు పెట్టుకొని పడుకుంటే పేరు ప్రఖ్యాతలు రావడంతో పాటు ఐశ్వర్య వృద్ధికి అవకాశాలుంటాయి. అదే పశ్చిమం వైపు అయితే ప్రశాంతతో పాటు ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది. ఉత్తర దిశలో అయితే సంపద వృద్ధికి అవకాశాలుంటాయి. ఒకవేళ దక్షిణ

దిశవైపు కాళ్లు పెడితే మాత్రం చక్కటి నిద్రకు దూరమవుతారు.

అలాగే పడకగదిలో డబుల్ కాట్‌లు ఉండకూడదు. ఒకే మంచం ఉండేలా చూసుకోవాలి. డబుల్ కాట్‌ను కలపడం చేయకూడదు. రెండు మంచాలను కలిపి దానిపై పరుపు వేయడం మంచిది కాదని ఫెంగ్ షుయ్ నిపుణులు అంటున్నారు.

## బెడ్‌రూమ్‌లో దేవుని పటాలు

నిద్ర లేచిన వెంటనే చూసుకోవడానికి చిన్న దేవుడి ఫోటో పెట్టుకోవచ్చుగాని, పూజలు చేసే విగ్రహాలను పడక గదిలో పెట్టడం అనేది, శాస్త్రం ప్రకారం పెట్టకూడదు. పడకగదిలో పూజలు నిషిద్ధం అని, లైంగిక కార్యకలపాలు జరిగే గదిలో దేవుని విగ్రహాలు పెట్టి పూజ చెయ్యకూడదు అని హిందూ ధర్మశాస్త్రం చెబుతుంది.

పడకగదిలో మొక్కలు పెట్టుకోవడం మంచిది కాదు. ఎదిగే మొక్కలుబెడ్‌రూంలో విశ్రాంతి వాతావరణంతో విభేధిస్తాయి.



దంపతులు ఒకే డబుల్ కాట్ మంచం మీద రెండు పరుపులు వేసుకుని శయనించడం కూడదని ఫెంగ్‌షుయ్ నిపుణులు అంటున్నారు. ఇలా రెండు పరుపుల మీద

పడుకున్న దంపతులు కాలానుగుణంగా విడిపోతారని వారు చెబుతున్నారు.

భార్యాభర్తలు పడుకునేటప్పుడు ఒక్కటే బెడ్ షీట్ కప్పుకునిపడుకుంటే వారి మధ్య అన్యోన్యత మరింత పెరుగుతుందట.

ఇంకా పిల్లలు లేని దంపతులు బెడ్‌కి సమీపంలో చిన్న పిల్లలున్న బొమ్మలను గాని, పెయింటింగ్‌గాని వేలాడదీయడం మంచిది. అలాగే ప్రకృతి లేదా అందమైన మహిళలల పెయింటింగ్‌లను అంటించడం చేయాలని నిపుణులు చెబుతున్నారు.

## నూతన దంపతుల బెడ్‌రూమ్‌లో తెల్లని దుప్పటి

పెళ్లైన కొత్త దంపతులు వాడే బెడ్‌రూమ్‌లో తెల్లని బెడ్‌షీట్‌లు వాడకూడదట.

పడకగదిలో ఎప్పుడూ నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని సలహా ఇస్తున్నారు. ఉదాహరణకు అక్వేరియం, ఫౌంటెన్‌లాంటివి ఉంచరాదని చెపుతున్నారు. ఎందుకంటే అవి దంపతుల మధ్య తగాదాలకు, నిద్రలేమి రాత్రులకు దారితీస్తాయట.

నిద్రించే సమయంలో మీ తలగడ తూర్పు లేదా ఉత్తరం దిక్కులో ఉంచి నిద్రపోతే సుఖశాంతులు లభించవు. ఇంటి యజమానికి మానసికపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తలనొప్పి, నిద్రలేమి, వివిధ రోగాల బారిన పడే అవకాశాలున్నాయి.

పడకగది డెకొరేషన్‌లో వుడ్ తో తయారు చేసి బెడ్‌ను అమర్చుకొంటే మంచిది.




# నిద్రించవలసిన దిశలు - వాస్తు



ఉత్తర దిశ మినహా మిగిలిన ఏ దిశవైపు అయినా తలపెట్టి నింద్రించ వచ్చని వాస్తు శాస్త్రం చెబుతోంది. అన్నింటికంటే దక్షిణ దిశ నిద్ర పరంగా అనుకూలమైనది. ఆరోగ్యానికి, నిద్ర నాణ్యతకు ఈ దిశ అనుకూలిస్తుంది.

తూర్పు దిశగా తలవుంచి నిద్రించడం శుభదాయకమని వాస్తు శాస్త్రం చెబుతోంది. తూర్పు దిశవైపు తలపెట్టి నింద్రించడం వల్ల జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యం బాగుంటుంది. అందుకే విద్యార్థులకు ఈ దిశ అనుకూలం. పడమర దిశ నిద్రించడం వల్ల మంచి పేరు, ప్రఖ్యాతులు వస్తాయంటోంది వాస్తు శాస్త్రం.

ఈశాన్యం కూడా ఫర్వాలేదు. పడమర ఆమోదనీయం. దక్షిణ దిశగా తలపెట్టడం అన్నింటికంటే ఉత్తమం. మన దేశం ఉత్తరార్ధ గోళంలో ఉన్నందున ఉత్తరదిశగా తలపెట్టకుండా మిగిలిన మూడు దిక్కుల్లో తలపెట్టుకోవాలని చెబుతారు.




దక్షిణ దిశలో నిద్రపోవడం వలన ఆయుర్వృద్ధి, పడమర దిశలో నిద్రిస్తే శారీరక బలం చేకూరుతుంది. ఉత్తర దిశలో నిద్రించడం వలన అనారోగ్య సమస్యలు తలెత్త ఆస్కారం ఉంది.

ఎట్టిపరిస్థితిలో ఉత్తర దిక్కు వైపు

తల పెట్టి నిద్రించడం అంత మంచిది కాదని శాస్త్రం తెలుపుతోంది. ఎందుకంటే ఉత్తర దిక్కు అధిపతి కుబేరుడు కాబట్టి నిద్ర లేవగానే ఉత్తర దిక్కు వైపు చూస్తే అదృష్టకారకమని శాస్త్రం తెలుపుతోంది. అందువలన పడుకోవడమే ఉత్తర దిక్కున తల పెట్టి నిద్రిస్తే కుబేరుడి స్థానాన్ని చూడలేం కనుక తూర్పు,పడమర,దక్షిణ దిక్కులో పడుకుంటేనే ఇది సాధ్యపడుతుంది. దీని వల్ల ఆ కుటుంబానికి లక్ష్మీ కటాక్షంతో పాటు ఆయురారోగ్యాలు కలుగుతాయని తెలుస్తోంది.




**తూర్పు దిక్కు :** ఇంద్ర స్థానం. అందుకనే నిద్రించేటప్పుడు తూర్పుకి తలబెట్టుకోవడం అన్ని విధాలమంచిది. ఇంద్రుడు దేవతల అధిపతి కాబట్టి అది దేవతల దిక్కు. కాబట్టి దేవతలుండేవైపు తలబెట్టి పడుకొంటే వారి అనుగ్రహం కలుగుతుంది. తూర్పువైపు తలబెట్టుకొని నిద్రిస్తే దేవతలను గౌరవించినవారమౌతాము.




**పడమటి దిక్కు :**పడమర దిక్కున తలపెట్టి పడుకొంటే అనవసర ఆందోళనలు, మానసిక వొత్తిడి పెరుగుతుంది. వీటితోపాటు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశాలు ఉన్నాయంట.




**దక్షిణ దిక్కు :** దక్షిణ దిక్కున తలపెట్టి పడుకుంటే చాలా మంచిది. ఇది యమ స్థానం.దక్షిణ దిక్కు యమునికి చెందిన దిక్కు కాబట్టి అటు వైపు కాళ్ళు కాకుండా తలబెట్టుకొని పడుకోవడం ఆరోగ్యానికి, ఆయువుకు చాలా మంచిది. దక్షిణ దిక్కున పడుకోవడం వల్ల ఆయుష్ ప్రమాణం పెరుగుతుంది.




అలాగే పని చేసే శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి.

**ఉత్తర దిక్కు :** అధిపతి కుబేరుడు. కానీ మనుషులు ఆ దిక్కుగా తల పెట్టుకోరాదు. శవము తలను ఉత్తరం వైపుకు పెడతారు. గ్రహనక్షత్రా లన్నీ పడమటినుండి తూర్పుకు పయనిస్తున్నాయి. కావున తూర్పు దక్షిణం శిరస్సుంచి పడుకోవడం మంచిది.

## కుటుంబ సభ్యులు నిద్రించే అనువైన దిశలు

సరైన నిద్రకు అనువైన ప్రదేశం చాలా అవసరం. వాస్తు రీత్యా కుంటుంబ సభ్యులు నిర్ణీత దిశల్లో నిద్రించడం వలన అనేక లాభాలు చేకూరుతాయి.

వాస్తు ప్రకారం కుంటుంబంలోని వయస్సులో పెద్దవారు నైరుతి గదిలో పడుకోవాలి. మిగిలిన వారు వయస్సుల ప్రకారం వరుసగా దక్షిణ, పశ్చిమ, వాయువ్య గదుల్లో అవకాశాన్నిబట్టి నిద్రించడం మంచిది.

అలాగే ఒకే గదిలో కుటుంబ సభ్యులు అందరూ పడుకోవాల్సి వస్తే ఇంటికి పెద్దవారు నైరుతి దిశలోనే పడుకోవాలి. ఒక వేళ ఇంటికి



మెట్ల కింద సామానులు, స్టోర్‌రూమ్‌లు, బాత్ రూమ్‌లు, లెట్రిన్‌లు ఇలాంటివి ఉండ కూడదు. సాధ్యమైనంతవరకు తప్పనిసరిగా మెట్ల పక్కన రెయిలింగ్ లేదా నడిచేందుకు ఆధారంగా ఉండే గోడలాంటిది కట్టాలి. ఇంకా మెట్లకు ఎదురుగా బెడ్‌రూమ్ ఉండ రాదు.

పెద్దవారు క్రియాశీలక పాత్ర పోషించని వారుగా ఉన్నప్పుడు వారు నైరుతి దిశలో పడుకోవాల్సిన అవసరం లేదు. అటువంటి వారి చిన్న పిల్లలతో సమానం కాబట్టి వారు వేరే గదుల్లో పడుకోవచ్చు.

ఉమ్మడి కుటుంబం అయినపుడు పెద్దవారు నైరుతి గదిలోను, ఆ తర్వాత వారు పశ్చిమ, వాయవ్య లేదా దక్షిణ గదుల్లో నిద్రించడం శ్రేయస్కరమని వాస్తు శాస్త్రం చెబుతోంది.

## నిద్రలేవగానే ఏ దిక్కును చూడాలి?



మన హిందూ సంప్రదాయాలు ప్రకారం నిద్ర లేవగానే ఉత్తర దిక్కును చూస్తే శుభమంట. ఎందుకంటే ఉత్తర దిక్కుకు కుబేరుడు అధిపతి. కుబేరుడు అంటే డబ్బు. నిద్రలేవగానే ఉత్తర దిక్కును చూస్తే మంచి ఫలితాలు వుంటాయమట. అందుకోసం మనం దక్షిణ దిక్కున తల పెట్టి పడుకోవాలి.

నిద్రలేవగానే దక్షిణ దిక్కును చూస్తే ఆ రోజన్ని అశుభాలేనట. ఎందుకంటే దక్షిణ దిక్కు అధిపతి యమధర్మ రాజు. అందుకే దక్షిణ దిక్కును నిద్ర లేవగానే అస్సలు చూడకూడదు. అంటే ఉత్తరం వైపు తల పెట్టి అస్సలు పడుకోకూడదన్న మాట. అంతే కాకుండా హిందు పురాణాల ప్రకారం వినాయకుని ఏనుగు తల పెట్టడానికి కూడా కారణం ఆ ఏనుగు ఉత్తరం వైపు తల పెట్టి పడుకోవటమ్మది మనకు తెలిసిందే.

# పిల్లల బెడ్‌రూం - వాస్తు

కొత్తగా నిర్మించిన గృహంలో చిన్న పిల్లలకు పడక గదులు ఏ వైపు ఉండాలన్న అంశంపై అనేక మందికి అనేక రకాల సందేహాలు ఉంటాయి. కొందరు ఈ సందేహాన్ని నివృత్తి చేసుకున్న తర్వాతే పిల్లల పడక గదులను ఏర్పాటు చేస్తారు. పిల్లల పడక గదుల అంశంపై వాస్తు నిపుణులు ఈ విధంగా చెబుతారు.

సాధారణంగా గృహంలో ప్రధానంగా నైరుతిలో, వాయవ్యంలో పడకగదులను నిర్మిస్తారు. పిల్లలకంటూ ప్రత్యేకంగా పడక గది కావాల్సి వస్తే మూడో పడకగది నిర్మించాల్సి ఉంటుంది.

పిల్లలకు పడక గది పశ్చిమ దిశలో ఉంటే ఉత్తమం. ఈశాన్య, వాయువ్య మరియు ఆగ్నేయ దిశలలో కూడా పిల్లల గదిని నిర్మించవచ్చు. పెళ్లి కాని పిల్లలకు, ఇంటికి వచ్చే అతిథుల కోసం తూర్పు దిశగా





ఉండే పడక గది అనువుగా ఉంటుంది అని వాస్తునిపుణులు అంటున్నారు.

పిల్లల గదిలో ఫర్నిచర్ ఉంచడానికి నైరుతి దిశ ఉత్తమమైనది. అయితే గది మధ్యలో ఎలాంటి ఫర్నిషింగ్‌ను ఉంచకూడదు. ఫర్నిషింగ్స్ గోడకు ఆనించకూడదు. గోడ నుండి అన్ని ఫర్నిషింగ్ కనీసం మూడు అంగుళాలు దూరంగా ఉంచాలి.

పిల్లల బెడ్‌రూమ్‌లో క్యాబినెట్స్ మరియు అల్మారాలు దక్షిణ లేదా పడమర దిశలో ఉంచాలి. పిల్లల ఏకాగ్రతను ప్రభావితం చేస్తున్నందున పిల్లల గదిలో టీవీ, కంప్యూటర్ / ల్యాప్‌టాప్‌ను ఉంచకూడదు. కానీ నేటి ప్రస్తుత పరిస్థితులలో కంప్యూటర్లు మొదలైన వాటి వాడకం తప్పని సరి అయినందువలన వాటిని పడమర లేదా ఉత్తర దిశలో, టెలివిజన్‌ను ఆగ్నేయంలో ఉంచాలి.

పిల్లల గదిలో మంచం ముందు ఎలాంటి అద్దం ఉండకూడదు.

స్టడీ టేబుల్ తూర్పు, ఉత్తర లేదా ఈశాన్య దిశగా ఉండాలి. ఈ

విధంగా అమర్చినచో జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రత రెండూ వృద్ధి కాగలవని కొత్త ఆలోచనలకు ఆహ్వానం పలుకుతాయని వాస్తు నిపుణుల భావన.

చదువుకునే పుస్తకాలను ఎల్లప్పుడూ నైరుతి, దక్షిణ లేదా పడమరలో ఉంచాలి.

మంచి కాంతినిచ్చే లైట్లను ఆగ్నేయ దిశలో ఉంచాలి. అయితే స్టడీ టేబుల్‌పై ఎక్కువ కాంతినిచ్చే దీపాలను వాడకూడదు.

పిల్లల గదిలోని తలుపులు తూర్పు లేదా ఉత్తరాన ఉండటం మంచిది.

వాస్తు శాస్త్రం ప్రకారం, మంచానికి సరైన దిశ గది యొక్క నైరుతి భాగం. పిల్లలను తూర్పు లేదా దక్షిణ దిశలో తల ఉంచి నిద్రించాలి. ఈ విధంగా చేయటం వలన పిల్లలు మానసికంగా ప్రశాంతంగా ఉంటారు.






అబ్బాయిలకు నీలం రంగు మరియు అమ్మాయిలకు పింక్ రంగు ఉన్న రోజులు పోయాయి. ఇప్పుడు తల్లిదండ్రులు పిల్లల కోసం గదిని తీర్చి దిద్దటానికి ఆయా రంగాలలో ఉన్న నిష్ణాతుల నుండి సలహాలను పొందుతున్నారు. పిల్లల గదికి సరి అయినరంగులు ఆకుపచ్చ మరియు నీలంగా భావించబడుతుంది. ఈ రంగులు గదికి తాజాదనం మరియు ప్రకాశాన్ని ఇస్తాయి.

పిల్లల గది తలుపులు ఎల్లప్పుడూ తూర్పు లేదా ఉత్తర దిశలో ఉండేలా చూడాలి. ఎందుకంటే ఇవి తలుపులకు ఉత్తమమైన దిశలుగా భావించబడుతుంది. ఈ తలుపుకు ఒక రెక్క మాత్రమే ఉండాలి. గది యొక్క తూర్పు మరియు ఉత్తరాన కిటికీలు ఉండాలని వాస్తు నిపుణులు అంటున్నారు.

గది తలుపు మంచానికి సరిగ్గా ఎదురుగా ఉండకూడదు. ఫర్నిచర్ గది మధ్యలో ఉంచకూడదు.



పిల్లలు చదువుకునేటప్పుడు ఉత్తరం, తూర్పు లేదా ఈశాన్య దిశగా కూర్చొనే విధంగా టేబుల్‌ను అమర్చుకోవాలి. ఏకాగ్రతను పెంచడంలో తూర్పు అత్యంత పవిత్రమైన దిశగా భావించబడుతుంది.

పిల్లల గది మరుగుదొడ్డి క్రింద లేదా బీమ్ కింద ఉండకూడదు.

పిల్లల గది యొక్క ఈశాన్య మూలలో తాజా మరియు ప్రశాంతతకు ప్రవహించే నీటి వనరులు అంటే ఫౌంటెన్ వంటివి ఏర్పాటు చేయవచ్చు.

పిల్లలు చదువుకునేటప్పుడు సూర్యరశ్మి లేదా సహజ కాంతి తప్పని సరి. చదువుకొనేటప్పుడు పిల్లల నీడ పుస్తకాలపై పడకుండా ఉండాలి.

పిల్లలు చదువుకునే టేబుల్ చక్కగా నీట్‌గా ఉండాలి. దానిపై ఎక్కువ పుస్తకాలు ఉండి చిందరవందరగా ఉండకూడదు. స్టడీ టేబుల్ దగ్గర సరస్వతి విగ్రహాన్ని ఉంచవచ్చు. ఇది చదువుకునే ప్రదేశం యొక్క సానుకూల శక్తిని మెరుగుపరుస్తుంది అని అంటారు.

చదువులో పిల్లలకి ప్రేరణకొరకు పరుగెత్తే గుర్రం, ఉదయించే సూర్యుడు లేదా జ్ఞాన దేవత సరస్వతి చిత్రాలు దక్షిణ గోడపై ఉంచవచ్చు.

పిల్లలు గెలుపొందిన సర్టిఫికెట్లు లేదా ట్రోఫీలు కూడా దక్షిణ గోడపై ఉంచవచ్చు. హింసను ప్రేరేపించేవి లేదా దుఃఖాన్ని ప్రతిబింబించే చిత్రాలను పిల్లల రూములో ఉంచకూడదు.

పిల్లల పడకగది చదరము లేదా దీర్ఘచతురస్రాకారంలో ఉండాలి. చదరపు / దీర్ఘచతురస్రం నాలుగు దిశలను సూచిస్తుంది మరియు ఐదు మూలకాలు మరియు మూడు గుణాలు (శక్తి రకాలు) యొక్క సమతుల్యతను అందిస్తుంది అని అంటారు.

పిల్లవాడి గది దుమ్ము ధూళి లేకుండా శుభ్రంగా ఉండాలి. కనీసం నెలకు ఒక్కసరి అయినా పిల్లల గదిని పూర్తిగా శుభ్రపరచాలి.

పిల్లల గదిలో స్వచ్ఛమైన గాలి చాలా ముఖ్యం. కిటికీ తెరిచి స్వచ్ఛమైన గాలిని లోనికి ప్రవేశింపచేయాలి.




# అతిథి గది - వాస్తు

భారతీయ సంస్కృతి ఎల్లప్పుడూ అతిథులను చాలా గౌరవిస్తుంది, వారిని దేవునితో సమానంగా చూస్తుంది. భారతీయులు అతిథులను ఎంతో సహృదయంతో స్వాగతిస్తారు, అంతేకాకుండా వారిని వారి కుటుంబంలో ఒక భాగంగా చూస్తారు. అతిథి గది అంటే అతిథి ఉండే ప్రదేశం. ఈ అతిథి గది కూడా ఇంటిలోని ఇతర గదుల మాదిరిగానే సరైన వాస్తును అనుసరించాలి. అప్పుడే అతిథులు తమ బసను పూర్తిగా ఆనందిస్తారు.

అతిథి గది ఇంటి నైరుతి దిశలో నిర్మించకూడదు ఎందుకంటే ఇది యజమాని (కుటుంబ అధిపతి) కోసం మాత్రమే.

మీరు ఇంటి వాయువ్య దిశలో అతిథి గదిని ప్లాన్ చేయవచ్చు. అతిథులు మీ ఇంట్లో ఉండటానికి ఇది అనువైన ప్రదేశంగా భావించ బడుతుంది.




మీరు అతిథి గదిని  దక్షిణ దిశలో, ఆగ్నేయంలో కూడా నిర్మించ వచ్చును. ఈ ఆగ్నేయ దిశలో అంతగా ఇబ్బంది ఏమీ లేదు.

అతిథి గది తలుపులు కూడా వాస్తు మార్గదర్శకాలకు అనుగుణంగా పెట్టుకోవాలి. ఈశాన్య తలుపు, తూర్పు దిశకు ఎదురుగా లేదా ఉత్తర దిశకు ఎదురుగా; ఆగ్నేయ తలుపు, దక్షిణ దిశకు ఎదురుగా మరియు వాయువ్య తలుపు, పడమటి దిశకు ఎదురుగా ఉండటం మంచిదని వాస్తునిపుణులు సూచిస్తున్నారు.

అతిథి గది వాయువ్యంలో లేదా ఆగ్నేయంలో ఉన్నట్లయితే, మీరు ఈ గదికి బాత్రూమ్‌ను నైరుతి మూలలో నిర్మించవచ్చు.

అతిథి గది వాయువ్యంలో ఉన్నట్లయితే, తప్పనిసరిగా ఈశాన్య మూలలో, ఉత్తర దిశలో లేదా పశ్చిమ దిశలో ఒక విండోను ఏర్పాటు చేయాలి. అతిథి గదిని తెలుపు రంగుతో పెయింట్ చేయటం మంచిది.


అతిథి గదికి ఎటాచ్డ్ బాత్ రూమ్‌ను వీలును బట్టి ఏర్పాటు చేసుకొనవచ్చును. వాస్తు ప్రకారం ఈ ఎటాచ్డ్ బాత్ రూమ్ తప్పనిసరి అని ఏమీ కాదు అని వాస్తు నిపుణుల భావన.



# లాకర్ గది - వాస్తు

లాకర్ గది ఇంట్లో ముఖ్యమైన గదులలో ఒకటి ఈ గది ఇంటి శ్రేయస్సు మరియు సంపదను నిర్ణయిస్తుంది. వాస్తు శాస్త్రం ప్రకారం, లాకర్ గది ఇంటి ఉత్తర దిశలో ఉండాలి. లాకర్ గదిలో వేసే రంగులు, గది పరిమాణం నుండి గది దిశ మరియు స్థానం వరకు ప్రతిదీ సరిగ్గా ఉండాలి. నగదు మరియు ఆభరణాలను ఉంచడానికి గది పూర్తిగా సురక్షితంగా ఉండేలా చూసుకోవాలి. లాకర్ గది కోసం వాస్తు నిపుణులు అనేక విషయాలు చెబుతారు.

లాకర్ గది చదరపు లేదా దీర్ఘచతురస్రాకారంలో ఉండాలి. లాకర్ గది ఏ వైపునైనా విస్తరించకుండా చూసుకోవాలి. అలాగే, లాకర్ గది యొక్క ఎత్తు ఇతర గదుల కంటే తక్కువగా ఉండకూడదు.




లాకర్ లేదా అల్మరా గదికి దక్షిణం వైపున ఉండాలి. గదికి ఆగ్నేయం మరియు నైరుతి వైపు వదిలివేయాలి. లాకర్ దాని వెనుక వైపు దక్షిణ గోడ వైపు ఉండాలి, ముందు వైపు ఉత్తర గోడకు ఎదురుగా ఉండాలి.

లాకర్‌ను ఈశాన్య మూలలో ఉంచకూడదు. ఆగ్నేయ మరియు వాయువ్య మూలలో ఉంచితే అనవసరమైన ఖర్చులకు దారితీయవచ్చు.

లాకర్‌ను సరైన దిశలో ఉంచినపుడు లాకర్‌కు, గోడకు ఒక అంగుళం దూరం ఉండాలి. గోడకు తాకరాదు. లాకర్ వాయువ్య లేదా నైరుతి మూలకు ఒక అడుగు దూరంలో ఉండాలి. గదికి ఎక్కువ స్థలం లేకపోతే, లాకర్ లేదా అల్మారాను కూడా తూర్పు దిశలో ఉంచవచ్చు.

లాకర్ గదికి రెండు రెక్కలతో ఒకే తలుపు ఉండాలి. లాకర్ గది తలుపు ఉత్తర లేదా తూర్పు దిశలో ఉండాలి. గదికి ఆగ్నేయం, నైరుతి, వాయువ్య మరియు దక్షిణ దిశలో తలుపు ఉండకూడదు.

ఈ గదిలో కిటికీలు తూర్పు మరియు ఉత్తర దిశలలో ఉండాలి.

లాకర్ గది కోసం పసుపు రంగు అత్యంత అనుకూలమైనదిగా పరిగణించబడుతుంది. పసుపు సంపదకు చిహ్నంగా భావిస్తారు.

లాకర్ రూమ్‌లో లాకర్ బీమ్‌కు క్రిందుగా ఉండకూడదు.

లాకర్ గదులు శుభ్రంగా, నీట్‌గా ఉండాలి.

బంగారం, వెండి మరియు ఇతర విలువైన వస్తువులను లాకర్ యొక్క పశ్చిమ లేదా దక్షిణ భాగంలో ఉంచాలి.


వాస్తు ప్రకారం మందులను వంట గదిలో ఉంచకూడదు. అంటే వంట గదిలో మందులు కనబడకూడదు. ఒకవేళ వంటగదిలో మందులుంటే..




ఆ ఇంట వున్నవారికి అనారోగ్య సమస్యలు తరచూ వేధిస్తుంటాయి.

# సేవకులు, పనివారి ప్రత్యేక గది - వాస్తు

సాధారణంగా అనేక మంది ధనవంతుల ఇళ్ళలో వంటపని, ఇతరాత్రా పనులు చేసేందుకు పని మనుషులు ఉంటారు. వీరికి తాము ఉండే ప్రధాన భవనంలోనే గదులను ఇంటి యజమానులు కేటాయిస్తూ ఉంటారు. వీరికి ఇంటి లోపల ఒక గదిని కేటాయించడం జరుగుతుంది. ఇలా కేటాయించడం సరికాదంటున్నారు వాస్తు నిపుణులు. నేలమీద నిర్మించే ఇంటికి కాంపౌండ్ వాల్ నిర్మించిన తర్వాత ఆగ్నేయంలో గానీ, వాయవ్యంలోగానీ పనివాళ్లకు గదులు నిర్మించి ఇవ్వాలని సూచిస్తున్నారు.




అలాగే, ఇంట్లో పని చేసే వాళ్లు కదా అనే చులకన భావంతో ఎలా పడితే అలా గది కట్టి ఇవ్వకూడదని వారు హెచ్చరిస్తున్నారు. ఆ గదులు కూడా వాస్తుప్రకారం నిర్మించాలి అని వాస్తు నిపుణుల భావన. పనివాళ్ళు ఆరోగ్య స్థితిగతులను బట్టి వారి గృహ దినచర్య ఆధారపడి ఉంటుంది. అందువల్ల ఇంటి మూలలు లేదా ప్రధాన గృహంలో కాకుండా ఇంటి బయట చిన్న గదినైనా వాస్తుపరంగా కట్టివ్వాలని వాస్తు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వంటగది/కిచెన్ - వాస్తు

నిప్పుకు అధిపతి అగ్నిదేవుడు కాబట్టి వంటింటిని నిర్మించేటప్పుడు అగ్నిదేవునికి ఇష్టమైన దిక్కును అనుసరించి వంట గదిని అమర్చటం చేస్తే మంచి ఫలితాలను లభిస్తాయని వాస్తు శాస్త్రం చెబుతోంది. వాస్తు శాస్త్రం రీతిగా పరిశీలిస్తే పంచభూతాల ఆధారంగా ప్లేస్‌మెంట్‌ను నిర్మించుకోవాలి. దీనిప్రకారం వంటగది సూర్యుడు ఉదయించే దిక్కు తూర్పు వైపు ఉండటం మంచిది.

ఆగ్నేయానికి అధిపతి శుక్రుడు. శుక్రుడు భోజ్యానికి సంకేతం. ఆనందం ఆయన పరమావధి. అందుకే ఆగ్నేయంలో వంట చేసినట్లయితే ఆ వంట మరింత రుచిగా, ఆనందాన్ని కలిగించేదిగా ఉంటుంది. ఆగ్నేయ




దిక్కులో వండిన వంటలు రుచిగా ఉంటాయి. చక్కగా జీర్ణమౌతాయి. ఇతర దిక్కులూ చేసిన వంట రుచిగా ఉండకపోవడం, సరిగా పక్వం కాక పోవడం జరుగుతుంది. ఆ ఆహారం తినాలనిపించదు. లేదా జీర్ణం కాదు. కాదా తినలేని పరిస్థితి వస్తుంది. లేదా తినే సమయంలో ఏవో ఆటంకాలు రావడమో, నేలపాలు కావడమో జరుగుతుంది.

సూర్యరశ్మి వంటగదిపై నుంచి గృహంలోని అన్నీ ప్రాంతాలకు వ్యాపించటం వల్ల సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయి.

కిచెన్ నిర్మాణ విషయంలో విధిగా వాస్త నియమాలను పాటించి తీరాలి అని వాస్తుశాస్త్రం చెబుతోంది.

## వంట ఆగ్నేయంలోనే లేదా వాయువ్యం

విధిగా కిచెన్‌ను అగ్నేయంలోనే ఏర్పాటు చేసుకోవాలి. వీలుకాని పక్షంలో వాయువ్యంలో మాత్రమే కిచెన్‌ను ఏర్పాటు చేసుకోవాలి.




ఈశాన్యం, నార్త్ మధ్యలో, వెస్ట్ మధ్యలో, నైఋతిలో, దక్షిణం మధ్యలో, ఇంటికి నడుమ ఎట్టి పరిస్థితిలోనూ కిచెన్ నిర్మాణానికి




అనువైనవి కావు.

కిచెన్‌లో అమర్చుకునే కుకింగ్ ప్లాట్‌ఫాం ఎట్టి పరిస్థిలో తూర్పు గోడను లేదా ఉత్తరపు గోడను తాకుతూ ఉండరాదు. ఈ నియమం అన్నిచోట్ల ఉల్లంఘన జరుగుతూనే ఉంటుంది.

అగ్నేయంలో వంటగది అంటే... ఖచ్చితంగా కిచెన్ ప్లాట్‌ఫాం... ఇంటి తూర్పు గోడకు తాకుతూ ఉంటుంది. కనీసం అంగుళం అయినా ఈ ప్లాట్‌ఫాంకు ఇంటి తూర్పు గోడకు మధ్య ఖాళీ వుంచండి. ఇదే నియమాన్ని ఉత్తరపు గోడ విషయంలో కూడా వాయువ్యంలో కిచెన్ నిర్మించుకునే సమయంలో విధిగా పాటించాలి.

వంట చేసే సమయంలో తూర్పు దిక్కును చూస్తూ ఉండేలా కిచెన్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేసుకోవాలి.

స్టవ్ అతి చేరువగా సింక్, పంపులు ఉండకూడదు.

కిచెన్‌లో ఈశాన్య మూల సింక్ ఏర్పాటు చేసుకోవాలి.

డిష్ వాషర్ ఉన్నట్లాయితే దీన్ని కిచెన్‌లో నైఋతి మూలన ఉంచాలి. త్రాగునీరు కిచెన్‌లో ఈశన్య దిశలో ఉంచాలి.

మైక్రో ఓవెన్ వంటి అప్లయెన్సెస్ కిచెన్‌లో నైఋతి మూల ఉండడం మంచిది.

కిచెన్‌లో వెంటిలేషన్ విషయంలో వాస్తు నియమాలు పాటించాలి. తూర్పు గోడకు పెద్ద సైజ్ కిటికీలు..దక్షిణ గోడకు చిన్న సైజ్ కిటికీలు అమర్చుకోవాలి.

కిచెన్‌కు అనుకోని, కిచెన్ క్రింద భాగంలో ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణం చేయకూడదు.

కిచెన్‌లో సరుకులు ఉంచుకునేందుకు వినియోగించే షెల్ఫులు అలమరలు...దక్షిణ , పడమర గోడలకు అమర్చుకోవాలి.

## కిచెన్‌లో పూజగది శాస్త్రసమ్మతం కాదు

అపార్టుమెంట్స్‌లో ప్రత్యేక పూజగది నిర్మాణనికి స్థలం చాలక పూజ







గది కిచెన్‌లోనే ఓ మూలన ఏర్పాటు చేయడం ప్రస్తుతం జరుగుతుంది. పలు అపార్టుమెంట్స్‌లో దీన్ని చూస్తూన్నాం. వాస్తుశాస్త్రరీత్య ఇది శాస్త్ర విరుద్ధమైన విషయం.

కిచెన్‌లో డైనింగ్ టేబుల్ అమర్చుకోవడం శాస్త్ర విరుద్ధ విషయమే. కిచెన్ డోర్‌కు ఎదురుగా గ్యాస్‌స్టవ్ ఉంచకూడదు.

ఒక వేళ ఆగ్నేయంలో కాకుండా ఈశాన్యంలో వంటగది కనుక వుంటే అనారోగ్యపు ఆహారాన్ని వండుకుని తిన్నట్టే. ఇలా వంటగది వున్నట్టయతే ఆ ఇంట్లో నివసించే ఆడవారి మీద అనారోగ్యం ఏ క్షణానన్నా దాడి చేయవచ్చు. ప్రమాదాలు మీ ప్రక్కనే పొంచి వుండవచ్చు.

ఆగ్నేయంలో వంటగది వున్నా గ్యాస్ స్టౌ ఉత్తరం వైపుగాని, లేదా



ఈశాన్యం వైపున గాని వున్నట్టయితే అనారోగ్య సమస్యలను కావాలని తెచ్చుకున్నట్టే. నైరుతి దిశచూసే విధంగా కాని, దక్షిణ దిశ చూసే విధంగా కాని నుంచోని వంటచేయటం, భోజనం చేయటం, నీరు త్రాగటం చేయకండి. మీరు వంటగదిలో వంటకు గాని, తినేందుకు కాని చేసే ఏ పని అయనా సరే తూర్పు దిక్కులేదా, ఉత్తర దిక్కు చూసేలా వుండి చేయడం మంచిది. ఇలా చేయటం వలన మీలోని జీర్ణశక్తి పెరుగుతుంది అని చెబుతారు. వండిన పదార్థాలలో రుచి శాతం బావుంటుంది.

వంటగదిలో పొరపాటున కూడా మీ వీపు వెనుక భాగం వంటింటి తలుపు వైపును చూసేలా నుంచోని వంట చేయకండి. ఇలా చేయటం వలన చాలా ప్రమాదకరమైన రోగాల బారిన పడే ప్రమాదం వుంది. కాళ్ల నొప్పులు, మోకాలు చిప్పల దగ్గర చెప్పలేనంత బాధ. వెన్ను నొప్పి,


భుజాల నొప్పి, సర్వైకల్ స్పాండిలైటిస్ మొదలైన రుగ్మతలు మిమ్మల్ని వెన్నాడుతుంటాయట.

## వంట సమయంలో తూర్పు దిశవైపే ఉండాలా?

వంట చేసేటప్పుడు, వంట చేసే వ్యక్తి విధిగా తూర్పు దిశలో ఉండాలి. గ్యాస్ స్టవ్, కట్టెలు లేదా బొగ్గుల పొయ్యి లేదా మాగ్నటిక్ ఇండక్షన్ స్టవ్ ఏదైనా సరే, దానిని ఉంచే దిక్కు ఎంతో ముఖ్యమైనదని భావిస్తారు.

వంటగది ఆగ్నేయంలో లేకపోవడం వల్ల కలిగే ప్రభావాలను తొలగించడం కొరకు సరళవాస్తు సూచనల ప్రకారం చిన్నపాటి మార్పుచేర్పులు చేయవచ్చు.

దక్షిణ ముఖంగా వండు వంట దరిద్రాన్ని కొని తెచ్చుకొనే వ్యవహారంగా పరిగణిస్తారు.





తూర్పు, పశ్చిమ గదుల్లో వంట గది ఉన్నట్లయితే పురుషుల ఆరోగ్య, యశస్సులు దహించే మంటగా భావిస్తారు.

ఆహారాన్ని తయారుచేసే సమయంలో, తయారు చేసే వారు, తూర్పు ముఖంగా ఉంటే, వారి తనుమనస్సులను వంటలో సంపూర్ణంగా నిమగ్నం చేయగలుగుతారు. దీని వల్ల ఆహారంలో రుచి, శుచి మరియు ఆరోగ్యం నిండుతాయని వాస్తు శాస్త్రం పేర్కొంది.

కొన్ని సందర్భాల్లో ఆగ్నేయంలో వంటగదిని నిర్మించటం సాధ్యం కాకపోవచ్చు. అటువంటి సందర్భంలో, వంటగది ఇంటి మధ్యభాగంలో లేదా ఉత్తర దిశ ముఖంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకుండా చూసు కోవాలి. అటువంటి దిశలో కట్టబడిన వంటగది, మీ కుటుంబం యొక్క శ్రేయస్సుకి హానికరంగా పరిణమిస్తుంది.

వాస్తు శాస్త్ర ప్రకారం, రిఫ్రిజిరేటర్ ను వంటగది యొక్క పశ్చిమంలో పెట్టాలి.

వంటగది పూజ గదిపైన ఉండకూడదు.

స్థలాభావం కారణంగా వంటగది, టాయ్‌లెట్లు మాత్రం పక్కపక్కనే నిర్మించాల్సి వస్తే మాత్రం వీలైనంత వరకు ఈ రెండింటి మధ్య దూరాన్ని పాటించడం ఉత్తమం. దానివల్ల ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా ఉంటాయి.



## ఈశాన్యంలో వంటచేస్తే ఖర్చుల మోతేనట

ఈశాన్యంలో వంట చేస్తే ఖర్చులు పెరుగుతాయి. అనారోగ్య సమస్యలు దాపురిస్తాయి. నైరుతిలో వంట చేస్తే మానసిక వత్తిడి పెరుగుతుంది. ఉత్తర ముఖంగా పడుకోకూడదు అని చెప్పినట్లే ఉత్తర ముఖానికి తిరిగి అస్సలు వంట చేయకూడదు. అలా చేస్తే అనర్ధదాయకం.

అటకలు ఎప్పుడూ వంటగట్టుపై ఉండరాదు.

వంటగదికి అనువైన రంగులు ఆకుపచ్చ, లేత గులాబీ, నారింజ.

వంటగదికి రెండు కిటికీలు పెట్టడం వలన మంచి ఫలితాలు చేకూరుతాయి.

వంటగదిలో నిత్యావసర వస్తువులను వంటకి సంబంధించిన ఇతర సామాగ్రిని పడమర వైపు అలమారాల్లో పెట్టుకోవాలి. మిక్సీలు, గ్రైండర్స్, ఓవెన్.. మొదలగు ఎలక్ట్రికల్ వస్తువులను వంటగది దక్షిణం వైపు ఏర్పాటు చేసుకోవాలి. సాధ్యమైనంత వరకు వంటగదిలో రిఫ్రిజిరేటర్ ఏర్పాటు చేయకపోవడం మంచిది.



స్టోర్ రూమ్‌ను కిచెన్‌కు నైరుతి భాగంలో పెట్టడం శ్రేయస్కరమంటున్నారు. లేదా కిచెన్ దక్షిణ భాగం మొత్తం స్టోర్‌ని ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు.

రోలుకు పొయ్యికి మధ్య నడక లేకుండా రోలును ఏర్పాటు చేసుకోవాలి. ఒక వేళ ఇలా ఉంటే ఇంట్లో గొడవలు ఏర్పడతాయి.

ఇంటికి ఆగ్నేయ మూల ఏర్పాటుతో వంట చేసేవారు తూర్పు అభిముఖంగా ఉండి చేయడం వల్ల కిటికీ నుంచి వచ్చే వెలుతురు కిచెన్ ప్లాట్‌ఫామ్ మీద పడుతుంది. పాత్రల్లోని వంటలు వగైరా బాగా కన్పించడమే కాదు... వంట చేసేవారి నీడ ఆటంకంగా ఉండదు.

## వాయువ్య దిశ వంటగది శాస్త్రసమ్మతమే

వంటగది వాయువ్యం దిక్కునా ఉండవచ్చు. ఇదీ శాస్త్ర సమ్మతమే.

వాయువ్యంలో వంటగది ఉంటే తూర్పు అభిముఖంగా వంట చేసే వారి నీడ పొయ్యి మీద పడే అవకాశం ఉంది. తగినంత వెలుతురు వచ్చేలా చూసుకొంటే ఇబ్బంది కలగదు.

ఇల్లు కట్టుకునేటప్పుడు వంటగది ప్రాధాన్యం రీత్యా తగినంత పొడవు, వెడల్పు ఉండేలా చూసుకోవాలి. 8 × 8 అడుగులు, 8×10, 8 × 12, 10 ×12 అడుగులు బాగా కుదురుతుంది. సరకులు భద్రపర్చే గది విడిగా లేకపోతే గది మరింత విశాలంగా ఉండేలా చూసుకోవాలి.

నూటికి 90 వాస్తు సమస్యలు ఈశ్వర స్థానమైన ఈశాన్య మూలను నిర్లక్ష్యం చేయటం వల్లే వస్తాయి. ముఖ్యంగా ఈ మూలన వంట చేయటం వల్ల ఎంత డబ్బు వచ్చినా ఆవిరైపోవటం, విలువైన వస్తువులు తాకట్టు పెట్టాల్సిన దుస్థితి దాపురిస్తుంది. దంపతుల స్పర్థలు, కన్నవారు, తోబుట్టువులు, మిత్రులతో ఊహించని వివాదాలతోబాటు అలాంటి ఇంట్లో ఉండే అత్తాకోడళ్ల మధ్య పోరు ఉంటుంది. కనుక ఇంటి ఈశాన్య భాగంలో వంట చేసేవారు తక్షణం ఆగ్నేయ మూలన చేసుకోండి.

ఒకవేళ ఆగ్నేయంలో వంటగది లేకున్నాలేదా ఆగ్నేయాన వంట చేయటం కుదరకపోతే వాయవ్య గదిలో, తూర్పు దిశగా వంట చేసుకోవచ్చు గానీ దీనివల్ల బంధువుల తాకిడి పెరిగి ఇల్లాలికి క్షణం తీరిక దొరకదు.

వంట గదిలో నీళ్లు సింకు పొయ్యికి వీలైనంత దూరంలో గదికి ఈశాన్యంలో పెట్టాలి.

దక్షిణ రోడ్డు ఉండి దక్షిణ ఆగ్నేయంలో ముఖద్వారం వున్నప్పుడు, వాయువ్య మూలలో మాత్రమే వంటగదిని ఏర్పాటు చేసుకోవాలి. ఈ

దక్షిణ ముఖద్వారం ఇళ్లకు మాత్రమే వాయవ్యంలో వంటగది ఉండాలి. అలా కాకుండా ఇంక ఎక్కడైనా వంటగది ఉన్నట్లయితే దానివల్ల వచ్చే చెడు ఫలితాలను అనుభవించాల్సి ఉంటుంది.

## ఓపెన్ కిచెన్ సమ్మతమేనా?

పాశ్చాత్య ప్రభావం వలన ఇప్పుడు భారతదేశంలో కూడా ఓపెన్ కిచెన్ అనే భావన బలపడుతుంది. గృహంలో తగినంత వైశాల్యం ఉన్నప్పుడు వంటగదికి ప్రత్యేకమైన గది కేటాయించబడుతుంది. అదే గృహంలో తగినంత వైశాల్యం లేనప్పుడు ఓపెన్ కిచెన్ గురించి ఇప్పుడు ఆలోచిస్తున్నారు. ఓపెన్ కిచెన్ అనేదాన్ని సాధ్యమైనంత వరకు ఉపయోగించకుండటమే మంచిది అని వాస్తు నిపుణులు అంటున్నారు. వంట అనేది కేవలం వంటగదికే పరిమితం అవ్వాలని వంట వండే టప్పుడు వచ్చే వాసన మొదలైనవి వంటగదికి కాక ఇంటి గర్భము



వరకు వ్యాపిస్తాయని ఇది అంతగా సమ్మతం కాదు అని వారి భావన.

ఒక వేళ ఓపెన్ కిచెన్ తప్పదు అని భావించినపుడు డైనింగ్ టేబుల్ వద్ద ఒక పార్టేషన్ ఏర్పాటు చేసుకోవాలి. దీనివలన వంటగదికి సంబంధించిన వ్యవహారం అంతవరకు ఆగిపోతుంది.

ఓపెన్ కిచెన్ ఏర్పాటు వల్ల మరో ఇబ్బంది ఏమంటే వంటగదికి ద్వారం లేకుండా అయిపోతుంది. గర్భం నుంచి లోనికి వచ్చిన తరువాత ప్రతి ప్రధాన గదిలోకి వెళ్ళేటప్పుడు ద్వారం తప్పనిసరి కాబట్టి ఈ ఓపెన్ కిచెన్ వల్ల వంటగది ద్వారాన్ని ఓపెన్ కిచెన్ ఉపయోగించేవారు కోల్పోతారు.

ఓపెన్ కిచెన్‌లో డైనింగ్‌కే కిచెన్ కూడి ఉండటం వలన వంటగది అనే భావన కోల్పోతాము. దీనివలన వంటగదివలన మనకు వచ్చే శుభ పరిణామాలు కోల్పోవటం వలన కొంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ వచ్చు.

ఓపెన్ కిచెన్ ఉపయోగించక తప్పదు అన్నప్పుడు డైనింగ్ ఏరియాలో ఒక ద్వారం ఏర్పాటు చేసుకోవటం వలన వంటగదిని కోల్పోయాము అనే భావన నుండి బైటపడగలుగుతాము. అప్పుడు ఓపెన్ కిచెన్‌ను చక్కగా ఆస్వాదించవచ్చని వాస్తునిపుణులు వివరిస్తున్నారు.

సరళ వాస్తు ప్రకారం, వంటగది ఆగ్నేయంలో ఉండాల్సిన అవసరం లేదు. వంటగది ఆశించిన దిక్కులో లేకపోవడం అనేది పెద్ద సమస్య కాదు. ఫ్లాట్‌లు, అపార్ట్‌మెంట్‌ల్లో వాస్తుకు అనుగుణంగా ఉన్న వంటగదిని పొందడం చాలా కష్టం.

# డైనింగ్ హాల్ - వాస్తు



భోజనాల గది అనేది కుటుంబ సభ్యులందరూ ఒకేసారి వచ్చి, ఆహారం తినడం, మాట్లాడు కోవడం మరియు సరదాగా గడిపే గది. ఈ గది ప్రతి ఒక్కరినీ దగ్గర చేయటానికి మరియు ముచ్చట్లు ఆడుకొనుటకు ఉద్దేశించబడింది. ఇది అతిథులను అలరించే గది కూడా.

ఆధునిక ప్రపంచంలో భోజనం చేసే ప్రదేశాల నిర్మాణానికి ఎంతో ఖర్చు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో మనకు అనుకూలంగా అతిథులకు తీపి జ్ఞాపకంగా ఉండేందుకు డైనింగ్‌హాలను ఏవిధంగా రూపొందించు కోవాలో వాస్తు శాస్త్రం స్పష్టంగా పేర్కొంటుంది.

ఎప్పుడైనా డైనింగ్‌హాల్ వంట గదికి సమీపంలో ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా కిచెన్ రూమ్‌కు తూర్పు దిశలో ఉండేలా చూసుకోవాలి.



డైనింగ్‌హాల్ బాత్‌రూమ్ లేదా టాయ్‌లెట్‌కు సమీపంలో ఉండకూడదు. అలాగే మెట్లకింద గానీ, మెట్లకు ఎదురుగా గానీ భోజన గదిని ఏర్పాటు చేసుకోరాదు. ఈ గదిలో



మితిమీరిన ఫర్నీచర్ కూడా ఉంచకూడదు.

గదిలో ఉంచాల్సిన డైనింగ్ టేబుల్ ఆకారం, సైజు, కుర్చీల సంఖ్యను వాస్తు వివరించింది. డైనింగ్ టేబుల్‌కు నాలుగు కోణాలు కన్నా ఎనిమిది కోణాలు ఉండేలా చూసుకోవాలి.

భోజన గదిలో అందమైన, ఆకర్షణీయమైన పెయింట్‌ను వేసుకోవడం మంచిది. ఇలా చేయడం వల్ల అతిథుల కంటికి కూడా మంచి విందును ఇచ్చినట్లువుతుందని వాస్తు శాస్త్ర నిపుణులు చూచిస్తున్నారు.

పడమర దిశలో భోజనాల గదిని నిర్మించుకోవాలి. ఇక్కడ భోజనం చేస్తే ఆయుస్సు వృద్ధి అగుతుంది. తూర్పు దిక్కునకు ఎదురుగా పశ్చిమ దిశలో కూర్చొని భోజనాలు చేయడం మంచిది. పడమటి దిశకు ఎదురుగా కూర్చొని భోజనం చేయరాదు. ఒకవేళ అలా చేస్తే ఎల్లప్పుడూ అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని పండితులు చెప్తున్నారు.



భోజనాల గది ఇంటి ప్రధాన ద్వారం వరకు వ్యాపించి ఉండ కూడదు.

భోజనాల గది తలుపు మరియు ఇంటి ముందు తలుపు ఒకదాని కొకటి ఎదురుగా



ఉండకూడదు.

భోజనాల గది విషయంలో ఏ దిశలో ఉన్నా అది వంటగదికి దగ్గరగా ఉండాలి.

భోజనాల గది కిచెన్ మాదిరిగానే ఉండాలి. కిచెన్, డైనింగ్‌హా హాల్ ఈ రెండు ఒకే అంతస్తులో ఉండాలి. ఈ రెండు వేరు వేరుగా ఉండకూడదు. ఎందుకంటే పాత్రలు మరియు వేడి ఆహారాన్ని ఒక ప్రదేశాన్నుంచి మరో ప్రదేశానికి తీసుకెళ్లడం కష్టమవుతుంది కాబట్టి. అందుకే పని సజావుగా సాగడానికి భోజనాల గదిని, వంటగదిని ఒకే అంతస్తులో ఎప్పుడూ ఉంచాలని వాస్తు నిపుణులు సలహా ఇస్తారు.

వాస్తు శాస్త్రం ప్రకారం డైనింగ్ టేబుల్ యొక్క ఉత్తమ రూపం స్క్వేర్ లేదా దీర్ఘచతురస్రం. రౌండ్, ఓవల్, షడ్భుజి లేదా ఇతర ఆకారాల డైనింగ్ టేబుల్స్ వంటి అనేక ఆకారాలు అందుబాటులో ఉన్నాయి, కానీ అవి అంతగా ఉత్తమంగా నిలబడవు.

వ్యక్తులు టేబుల్ వద్ద కూర్చున్నప్పుడు తగినంత స్థలం ఉండాలి. అప్పుడే వారు హాయిగా తినగలరు. అదే సమయంలో, ప్రక్క వారికి



కూడా తగినంత స్థలం ఉండాలి, అందుకే చదరపు మరియు దీర్ఘచతుర[ స్రాకార ఆకారానికి ప్రాధాన్యత ఇవ్వబడింది.

డైనింగ్ టేబుల్‌ను గది మధ్యలో వేయాలి. ఒక వేళ అలా కుదరనపుడు కనీసం ఒక వైపు మాత్రమే గోడకు ఆనించాలి. అప్పుడే మిగిలిన స్థలం ఇతరులు కూర్చుకొనుటకు అనువుగా ఉంటుంది.

టేబుల్‌పై ఎలా కూర్చోవాలో కూడా వాస్తు సలహాలను ఇస్తుంది. డైనింగ్ టేబుల్ మీద కూర్చోవడం విషయానికి వస్తే, తూర్పు, ఉత్తరం లేదా పడమర వైపు ఎదురుగా కూర్చోవాలి. కుటుంబం యొక్క పెద్ద తూర్పు వైపు తిరిగి కూర్చోవాలి. మరియు మిగిలిన కుటుంబం తూర్పు లేదా ఉత్తరం లేదా పడమర వైపు ఎదురుగా కూర్చోవచ్చు.

బాత్ రూమ్‌కు దగ్గరగా డైనింగ్ రూమ్ ఉండకూడదు. అందుకే భోజనాల గదికి దూరంగా బాత్రూమ్ నిర్మించాలని చెప్పబడుతుంది.





బాత్రూమ్ తలుపు తెరిచి ఉంచినట్లయితే, దుర్వాసన భరించడం చాలా దుర్లభంగా ఉంటుంది, అందువల్ల బాత్రూమ్‌ల దగ్గర భోజనాల గదిని తప్పించడం మంచిది.

భోజనాల గది మెట్లకింద గానీ, మెట్లకు ఎదురుగాగానీ భోజన గదిని ఏర్పాటు చేసుకోరాదు. ఈ గదిలో మితిమీరిన ఫర్నీచర్ కూడా ఉంచకూడదు. ఎక్కువగా ఉంటే భోజనం చేసే అతిథులు దృష్టి ఫర్నీచర్‌పై మరలి, భోజనంపై ఆసక్తి తగ్గుతుంది.

భోజనాల గది తలుపు ఇంటి ప్రవేశ ద్వారం ఎదురుగా ఉండకూడదు. ఒక వేళ ఇలా ఉన్నచో బయటి వ్యక్తులు భోజనం చేసే వ్యక్తులను చూసే అవకాశం ఉంది. ఈ పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కాబట్టి, ఇంటి ప్రవేశ ద్వారం భోజనాల గది తలుపు నుండి దూరంగా ఉంచడం ఉత్తమం.

భోజనాల గది అంటే ఆకలిని తీర్చే ప్రదేశం. ఈ గదికి తగిన రంగులు లేత నీలం, పసుపు, కుంకుమ, లేత ఆకుపచ్చ లేదా పింక్ మరియు నారింజ లేత షేడ్స్‌తో అలంకరించవచ్చు. ఈ లేత షేడ్స్ వలన ఆకలి ఉత్తేజితమౌతుంది.

భోజనాల గదిలో ఒక చిన్న వాష్ బేసిన్ కలిగి ఉండాలి. భోజనం తినిన తరువాత చేతులు మరియు నోరు శుభ్రం చేయడం కొరకు ఈ వాష్‌బేసిన్ తప్పనిసరి. వాష్ బేసిన్ ఉంచటానికి సరైన స్థలం గదికి

ఉత్తరం లేదా తూర్పు వైపు అని వాస్తు శాస్త్రం చెబుతుంది. ఈ వైపు వాష్ బేసిన్ కలిగి ఉండటం వల్ల వాష్ బేసిన్ చేరుకోవడం సులభం అవుతుంది మరియు తూర్పు వైపు నుండి వచ్చే సూర్య కిరణాలు నీటిని స్వచ్ఛంగా ఉంచుతాయి.

భోజన సమయంలో కుటుంబ అధిపతి ఎల్లప్పుడూ తూర్పు వైపు తిరిగి భోజనానికి ఉపక్రమించాలి. మిగిలిన కుటుంబ సభ్యులు ఉత్తరం, తూర్పు లేదా పడమర వైపు ఉండవచ్చు.

భోజన సమయంలో ఎవరూ దక్షిణ దిశవైపు తిరిగి కూర్చోకూడదు.

భోజనం సమయంలో కుటుంబ సభ్యులకు సరిపడా కుర్చీలు టేబుల్ వద్ద ఉండాలి.

భోజన గది గోడలకు తెలుపు లేదా నలుపు రంగు వేయకూడదు.

భోజనాల గదిలో వేలాడదీసిన అందమైన పెయింటింగ్‌లు మరియు చిత్రాలు భోజనం చేసేవారికి ఆనందాన్ని కలిగించేవిగా ఉండాలి.

భోజనాల గదికి వాస్తు ప్రకారం గదిలో లైటింగ్ సరిపడినంతగా ఉండాలి.





ఈశాన్య మూలలో నీరు ఉంచడం భోజనాల గదిలో మంచిది. హ్యాండ్ వాష్ బేసిన్ తూర్పు లేదా ఉత్తరాన ఉండాలి. ఈ ప్రదేశాలు కుదరనప్పుడు మరెక్కడైనా ప్లాన్ చేసుకోవచ్చు కాని అది డైనింగ్ టేబుల్ సమీపంలోనే ఉండాలి.

భోజనాల గదిలో తేలికపాటి సంగీతాన్ని వినిపించవచ్చు. ఆహారాన్ని తీసుకొనేటప్పుడు చక్కని మృదువైన సంగీతాన్ని వినిపించినచో తినే ఆహారం "అమృతాహారం" గా మారుతుంది అని అంటారు.

మృదువైన సంగీతానికి ఫ్లూట్, వీణ, సితార్, హార్మోనియం, తబ్లా, జల్తారంగ్ లేదా హిందూస్థానీ సంగీతం, కర్ణాటక సంగీతం, శాస్త్రీయ సంగీతం, ధ్రుపద్, ఖాయల్ మరియు తుమ్రీ వంటి తేలికపాటి సంగీతం వినిపించవచ్చు లేదా భారతదేశంలోని జానపద సంగీతం లేకుంటే చివరకు హిందూ భక్తి సంగీతం కూడా వినిపించవచ్చు.

భోజనాల గది ప్రక్కనే వెస్టర్న్ కమోడ్‌తో ఉన్న అటాచ్డ్ టాయిలెట్ ఉండకూడదు. కానీ బట్టలు లేదా పాత్రలను కడగడానికి ఏదైనా అటాచ్డ్ రూమ్ లేదా వాష్ ఏరియా ఉండవచ్చును.



వంటగది ఆగ్నేయం వైపు మరియు భోజనాల గది ఈశాన్య వైపు ఉండవచ్చు. ఈ విధంగా ఉండటం వాస్తురీత్యా తగిన పద్ధతే.

వంటగది ఆగ్నేయం వైపు మరియు డైనింగ్ టేబుల్ దక్షిణాన ఉండవచ్చు.

డైనింగ్ టేబుల్ మధ్యలో కొన్ని చిన్న నీటి మొక్కలను అమర్చుకోవచ్చు. కానీ ఈ మొక్కలు పెద్దవిగా ఉండకూడదు. అంతేకాకుండా టేబుల్‌పై సర్దే పాత్రలకు అడ్డుగా ఉండకూడదు. అంటే డైనింగ్ టేబుల్ వద్ద పచ్చదనం కలిగి ఉండటం మంచిదే.

గ్లాస్ టాప్ డైనింగ్ టేబుల్ ఉపయోగించడం వాస్తు రీత్యా తప్పుకాదు.

ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు చెట్ల నీడ ఇంటిపై పడకూడదట. అందుకే చెట్లను ఈ విధంగా ప్లాన్ చేసుకోవాలి.



# లివింగ్ రూమ్ - వాస్తు

ఇంటికి వచ్చిన అతిథులకు ముందుగా దర్శనమిచ్చేది లివింగ్‌రూమ్. లివింగ్‌రూమ్‌ను తూర్పు, ఉత్తర దిశలలో ఏర్పాటు చేసుకోవడం వాస్తు రీత్యా శుభకరం. ఆగ్నేయ దిక్కున లివింగ్‌రూమ్ నిర్మాణం జరపరాదు. అయితే దక్షిణం ఫేసింగ్ ఇళ్లకు మాత్రం ఆగ్నేయంలో లివింగ్‌రూమ్ ఏర్పాటు చేసుకోవచ్చు.

కుటుంబ సభ్యులంతా కల్సి కూర్చుని మాట్లాడుకునేందుకు, టి.వి, వీక్షించేందుకు, రిలాక్స్ అయ్యేందుకు ఈ లివింగ్‌రూమ్ ప్రధానంగా ఉపయోగపడుతుంది. సహజంగా షాండిలియర్స్, క్రిస్టల్ లాంప్స్ ఏర్పాటు చేస్తారు. లివింగ్‌రూమ్‌లో లైటింగ్ ఎప్పుడూ ప్రకాశవంతంగా ఉండేలా చూసుకోవాలి. డిమ్ లైటింగ్ ఉండకూడదు. అందమైన సోఫాలు, టీపాయ్‌లు, టి.వి వంటివి అమర్చుకుంటాం కనుక... లివింగ్‌రూమ్





ఎంత పెద్దదిగా ఉంటే అంత బాగుంటుంది.

వాస్తురీత్యా లివింగ్‌రూమ్‌లో లేవెట్రీ కానీ, బాత్‌రూమ్ కానీ హాలుకు నైఋతీ మూల... పడమర, దక్షిణ గోడలకు ఆనుకుని ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి. తూర్పు, ఉత్తర గోడలకు అనుకుని ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి. తూర్పు, ఉత్తర గోడలకు ఆనుకొని ఉండకుండా గృహ నిర్మాణ సమయంలోనే జాగ్రత్తలు వహించాలి.

లివింగ్‌రూమ్ ఇంటకి ఉత్తర దిక్కుగా ఉండడం ఎంతో శుభప్రదం. వాయువ్యంలో కూడా లివింగ్‌రూమ్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు.

ఉత్తరంలో లివింగ్‌రూమ్ ఉంటే ఆ ఇల్లు సుఖశాంతులతో అలరారు తుంది.

నైఋతి దిశలో మాస్టర్ బెడ్‌రూమ్‌కు అనువైన స్థలం. అయితే ఈ దిశలో కూడా లివింగ్‌రూమ్ నిర్మాణం వాస్తురీత్యా ఆమోద యోగ్యమే.

లివింగ్‌రూమ్‌లో ఫ్లోరింగ్ ఉత్తరం వైపుకు, వాలు కల్గి ఉండాలి.

అంటే నీరు పోస్తే... అవి ఉత్తరం, తూర్పు దిశలలో పారాలి తప్ప, పడమరకు, దక్షిణానికి పారకూడదు.

లివింగ్‌రూమ్ ఏరియాలో నిర్మితమైన సీలింగ్ కూడా... తూర్పు, ఉత్తరాలకు కాస్త దిగి ఉండాలి.

లివింగ్‌రూమ్‌కు డోర్ తూర్పు లేదా ఉత్తర దిక్కున ఏర్పచుకోవడం వాస్తు నియమాల రీత్యా సరిఅయిన ప్రదేశము.

లివింగ్‌రూమ్‌కు పడమర వైపున ఎంట్రన్స్ ఉంటే.... మేధావులు, రీస్చెర్స్‌కు ఎంతో మేలు.

దక్షిణ, ఉత్తర ఈశాన్యం, దక్షిణ ఆగ్నేయం ఎంట్రన్స్‌లు లివింగ్ రూమ్‌కు ఉంటే... మంచిదే కానీ పనులు చాలా లేట్‌గా జరుగుతాయి అంటారు.

లివింగ్‌రూమ్‌లో బరువైన ఫర్నిచర్ ఎప్పుడూ... దక్షిణ గోడలను ఆనుకుని, పడమర గోడలకు ఆనుకోని ఉండేలా తగు జాగ్రత్త వహించాలి.






బరువైన సోఫాలు, దివాన్ సెట్స్ లాంటివి ఉత్తరపు గోడకు ఆను కొని ఉండకుడదు. ఈ జాగ్రత్త లివింగ్‌రూమ్‌లో తప్పక పాటించాలి.

లివింగ్‌రూమ్‌లో ఇంటి యజమాని ఎప్పుడూ... తూర్పు లేదా ఉత్తర వైపు తిరిగి కూర్చో వాలి. అప్పుడే కుటుంబంలో ఆయన ఆధిపత్యంకు గౌరవం లభిస్తుంది.

టివీని ఎట్టి పరిస్థితిలో ఈశాన్యం మూల ఉంచరాదు. టివి ఎప్పుడూ ఆగ్నేయ మూల ఉండడం వాస్తురీత్యా సమజసం.

నైఋతిలో టివి ఉంచితే దాని ప్రభావం గృహంలో నివశించే వారి మీదే కాదు.... టివి మీద కూడా ఉంటుంది. తరుచు అది రిపెరిగ్‌కు వస్తుంది.

లివింరూమ్‌లో ఫోన్‌ను తూర్పు, ఉత్తరం, ఆగ్నేయంలో ఉండేలా చూడండి.

ఎయిర్‌కూలర్, ఎయిర్ కండీషనర్లను లివింగ్‌రూమ్‌లలో పడమర, వాయువ్యం, తూర్పు దిశలలో ఏర్పాటు చేయండి. పొరపాటు కూడా ఆగ్నేయంలో ఉంచరాదు.

లివింగ్‌రూమ్ ఈశాన్యం మూల దేవుని చిత్రాపటాలు హేంగ్ చేయండి.



లివింగ్‌రూమ్‌లో వార్, క్రైమ్, బాధాకరమైన, మరణించిన పెద్దల పటాలను ఉంచరాదు.

అడవి జంతువులు, తుపాకులు, కత్తులు మరియు యుద్ధాల చిత్రాలు లేదా కళాకృతులు లివింగ్ రూమ్‌లో ఉంచకూడదు. ఎందుకంటే ఇవి ప్రతికూల శక్తిని ప్రేరేపిస్తాయి. దేవతలు, గురువులు లేదా జలపాతాల చిత్రాలను ఈశాన్య మూలలో వేలాడదీయాలి. పక్షుల లేదా నడుస్తున్న గుర్రాల చిత్రాలు గది యొక్క వాయువ్య విభాగంలో ఉంచాలి.

లివింగ్ రూమ్‌లో వేసుకొనే పెయింట్ కలర్స్ మీద చాలా శ్రద్ధ ఉండాలి. లివింగ్ రూమ్‌లో వేసే పెయింట్ కలర్స్ వల్ల వారి వ్యక్తిత్వాలు ప్రతిబింబిస్తుందని భావిస్తారు.

మీ లివింగ్ రూమ్ గోడలకు వాస్తు ప్రకారం పెయింట్ కలర్ పసుపు, బ్లూ, గ్రీన్, టాన్ మరియు లేత గోధుమ రంగులను ఉత్తమ రంగులుగా పరిగణిస్తారు. ఈ రంగులు కాంతి పరావర్తనం కలిగించడమే

కాకుండా కళ్ళకు ఆహ్లాదకరంగా ఉంటుంది. వైట్ రంగుకూడా లివింగ్‌రూమ్‌లో వాల్స్‌కు వేసుకోవచ్చు.

నలుపు, నీలం రంగు, రెడ్ కలర్ వాడకూడదు అంటారు.

లివింగ్‌రూమ్‌లో చతురస్త్రకారం, దీర్ఘచతురస్రాకార ఫర్నిచర్సనే వాడండి. రౌండ్, ఓవల్ ఇతరత్రా ఏ షేప్ ఫర్నీచర్స్ వాడకండి.

డూప్లేక్స్ అయితే మెట్లు హాలు నుండి ఏర్పటు చేసుకోవలసి వస్తే దక్షణ దిశలో, పడమరలో నైఋతి మూలా ఏర్పాటు చేసుకోవచ్చు.

ఈశాన్యం మూలన ఉన్న విండోస్‌కు ఎప్పుడు లైటు వెయిట్ కర్టన్స్ మాత్రమే వాడాలి. డోర్ కర్టన్స్ విషయంలో కూడా ఈ నియమం పాటించండి. ఇతరత్ర ఏ విండో అయినా డోర్ అయినా హెవీ కర్టన్స్ వాడవచ్చు.

లివింగ్‌రూమ్‌లో ఈశాన్యం మూలన ఖాళీగా ఉంచండి.

లివింగ్‌రూమ్‌లో ఆర్టిఫిషీయల్ ఫ్లవర్స్, ఎండిపోయిన పూలు, సూదులుగా ఉండే ఆకులుగల చెట్లు, బోనసాయ్‌గా పిలువబడే మరుగుజ్జు మొక్కలు ఉంచకూడాదు. వాస్తూరీత్యా ఇది శుభకరం కాదు.

లివింగ్‌రూమ్ ఏరియాలో పడమర లేదా, దక్షణంకు దగ్గరగా షాండీలియర్ వ్రేలాడ తీయవచ్చు. షాండిలియర్‌ను లివింగ్‌రూమ్ మధ్యలో వ్రేలాడ తీయకూడదు.

లివింగ్‌రూమ్ ఉత్తర దిశలో వాటర్ ఫౌంటెయిన్ ఏర్పాటు చేసుకోవాలి.


ఉత్తరం, తూర్పు, ఈశాన్య దిశలో అక్వేరియం ఉంచడం ఎంతో శుభదాయకం.

# స్టడీ రూమ్ - వాస్తు

మన జీవితంలో ముఖ్యమైనది విద్య. ఈ విద్యనభ్యసించడానికి అందరూ ఎంతో కష్టపడుతుంటారు. ఏ దిశలో కూర్చుని చదివితే చదువు బాగా వస్తుంది? ఎటు వైపు స్టడీ టేబుల్‌ను ఏర్పాటు చేయాలో వంటి విషయాల గురించి వాస్తు అనేక విషయాలను పేర్కొంటుంది.

చదువుల గది ఎల్లప్పుడూ ఇంటి తూర్పు లేదా పడమర దిశలో ఉండాలి లేదా పశ్చిమ లేదా నైరుతి దిశలో నిర్మించబడాలి. గదిలోని కుర్చీలు మరియు టేబుల్స్ తూర్పు లేదా ఉత్తర దిశలో ఉండాలి. స్టడీ రూమ్ కిటికీలు మరియు తలుపులు దక్షిణ దిశలో నిర్మించకూడదు.

స్టడీ రూమ్‌లో ముఖాన్ని చూసే అద్దాలు, అక్వారియం వంటి వాటిని పెట్టకూడదు. దీని ద్వారా మనసు వాటిపైకి మళ్లి ఏకాగ్రత దెబ్బతినే అవకాశం ఉంది. అలాగే ఈ గదిలో సూర్యకాంతి నేరుగా వచ్చి పడేలాగా





ఉండకూడదు. ఎందు కంటే అధికంగా సూర్య కాంతి రావడం వల్ల కూడా మనసు ఏకాగ్రత కోల్పోయే ప్రమాదం ఉంది. దీనితో పాటు మదిలో చికాకులు ఏర్పడతాయి. చదువుకోవడానికి సరిపడినంత కాంతి ఉండేలా చూసుకోవాలి.

తూర్పు వైపు ముఖం పెట్టి చదివితే, చదివిన విషయం మనసులో అలానే హత్తుకుపోతుంది. దీనితో పాటు కాసేపు అలా పచ్చదనాన్ని ఆస్వాదించే విధంగా గదిలో పచ్చని చెట్లను కూడా అమర్చుకోవాలి. అలసిన కళ్లను పచ్చదనం సేదదీరుస్తుంది. స్టడీ రూమ్‌ను ఈ తరహాలో రూపొందిస్తే చదివిన ఏ విషయమైనా చక్కగా అర్థమయి చక్కని ఫలితాలు సాధించవచ్చని వాస్తు శాస్త్రజ్ఞులు తెలిపారు.

తూర్పును చూస్తూ చదువుకోవటం లేదా వ్రాసుకోవడం కుదరని పక్షంలో ఉత్తరం వైపు చూస్తూ చదువుకోవచ్చు. అలా అని ఉత్తరం చూస్తూ అదేవైపు తలదించుకుని చదవకూడదు. దక్షిణ దిక్కు, నైరుతీని చూడడం మంచిది కాదు అని వాస్తు నిపుణుల భావన.

విద్యార్థులు పిల్లర్ కింద కూర్చుని చదువుకొనసాగించరాదు అంటారు. ఈ విధంగా కూర్చొనటం వారి చదువులపై ప్రభావం చూపుతుంది అంతే కాక వారు ఒత్తిడికి గురవవుతారు.

విద్యార్థి టేబుల్ ముందు  ఖాళీ స్థలం ఉండాలి, దీని వల్ల వారికి చక్కటి ఆలోచనలు తడతాయి.

చదువుల గదిలో తేలికపాటి రంగుల్ని పెయింటింగ్ చేయాలి, దీనివల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత శక్తి పెరిగి, అసాధారణ ప్రతిభను కనపరుస్తారు. చదువుల గదిలో ముదురు రంగుల్ని ఉపయోగించవద్దు.

చక్కని కాంతినిచ్చే దీపాలు చదువుకునే సామర్థ్యంపై ప్రభావాన్ని కనపరుస్తాయి. వాస్తు ప్రకారం చదువుల గదిలో ధారాళమైన కాంతి ఉండాలి. కాంతి సరిగ్గా లేనట్లయితే, పిల్లలు ఏకాగ్రత మరియు చదువుపై దృష్టి సారించలేరు అని వాస్తు నిపుణుల భావన.

విద్యార్థి చదువుకొనే టేబుల్ గోడకు అంటి ఉండకూడదు.

చదువుకొనే విద్యార్థి కుర్చీ వెనుక ఓ దృఢమైన గోడ ఉండాలి.

పుస్తకాల అరలు ఉన్న ర్యాక్‌లు తూర్పు, ఉత్తర మరియు ఈశాన్య దిశలలో ఉంచాలి. పుస్తకాల షెల్ఫ్‌లను గది మధ్యలో ఉంచకూడదు.

చదువుల గది యొక్క మధ్య భాగాన్ని ఖాళీగా ఉంచడం మంచిది.

స్టడీ టేబుల్ నీట్‌గా ఉండాలి. దానిపై ప్రస్తుతం చదువుచున్న పుస్తకాలు మాత్రమే ఉండాలి కానీ చిందరవందరగా చాలా పుస్తకాలు ఉండకూడదు.

పిల్లల చదువుల గదిలో క్యాబినెట్స్ మరియు అల్మారాలు దక్షిణ లేదా పడమర దిశలో ఉంచాలి. పిల్లల ఏకాగ్రతను ప్రభావితం చేస్తున్నం దున పిల్లల గదిలో టీవీ, కంప్యూటర్ / ల్యాప్‌టాప్‌ను ఉంచకూడదు. కానీ నేటి ప్రస్తుత పరిస్థితులలో కంప్యూటర్లు మొదలైన వాటి వాడకం తప్పని సరి అయినందువలన వాటిని పడమర లేదా ఉత్తర దిశలో, టెలివిజన్‌ను ఆగ్నేయంలో ఉంచాలి.

స్టడీ ల్యాంప్ టేబుల్‌కు ఎడమప్రక్కన ఉండాలి.

# స్టోర్ రూమ్ - వాస్తు

ధాన్యాలు మొదలైన వాటిని నిల్వచేయటానికి స్టోర్‌రూమ్ ఇంటిలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అందువలన వాస్తు రీత్యా స్టోర్ రూమ్‌ను రూపకల్పన చేయవలసిన అవసరం ఉంది.

స్టోర్‌రూమ్‌ను ఆగ్నేయం వంట గదికి పశ్చిమాన ఏర్పాటు చేసుకొను టను ఉత్తమంగా వాస్తు నిపుణులు భావిస్తున్నారు. ఈ స్టోర్ రూమ్‌లో వంటకు ఉపయోగించే నిత్యావసరాలను నిల్వ చేస్తారు.

వాయువ్యమూలములో కూడా స్టోర్‌రూమ్ ఏర్పాటు చేసుకొన వచ్చును. స్టోర్ రూమ్ నైర్రుతి ఉపగృహంలో ఏర్పాటు చేసుకొనినచో ఆ ఇంటిలో నిత్య పురోగతి కనిపించునని వాస్తు నిపుణులు అంటున్నారు.

దక్షిణ పశ్చిమాల్లో స్టోర్‌రూమ్‌లు ధన ధాన్య సమృద్ధికి నిలయాలుగా చెబుతారు.

ఉత్తరంలో స్టోర్‌రూం ఏర్పాటు వాస్తుకు విరుద్ధమని వాస్తు నిపుణుల భావన.



హాలులో స్టోర్‌రూమ్‌ను ఎప్పుడు ఏర్పాటు చేసుకొనకూడదు.

స్టోర్ రూమ్ ఈశాన్యంలో ఏర్పాటు చేసుకొనకూడదు.

స్టోర్ రూమ్‌లోకి ప్రవేశించే ద్వారానికి రెండు రెక్కలు ఉన్న తలుపును ఏర్పాటు చేసుకొవాలి.

స్టోర్‌రూమ్‌లో కిటికీలను తూర్పు లేదా పశ్చిమ దిశలలో ఏర్పాటు చేసుకోవాలి.

స్టోర్‌రూమ్‌లో గోడలకు తెలుపు, నీలం లేదా పసుపు రంగులను ఉపయోగించుకొన వచ్చును.

ధాన్యాలు వంటివాటి నిల్వకు నైరుతి మూలను ఉపయోగించ వచ్చును. ఇతర వస్తువుల నిల్వకు వాయువ్యాన్ని ఉపయోగించుకొన వచ్చును.

ఆహార పదార్థాలు నిల్వ చేసే స్టోర్‌రూమ్‌లో తేమలేకుండా చూసు కోవాలి.

ఆగ్నేయంలో వంట అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్, కిరోసిన్ వంటి మండే స్వభావం గల వస్తువును నిల్వ చేసుకొనవచ్చును.

వెన్న, నూనె, నెయ్యి వంటి వస్తువులను దక్షిణ మరియు ఆగ్నేయము మధ్యన నిల్వ చేసుకొనవచ్చును.

స్టోర్‌రూమ్‌లో ఖాళీగా డబ్బాలు మొదలైన వాటిని ఉంచకూడదు. వినియోగించని వాటిని పారవేయుట ఉత్తమము. లేదా వాటిని ఖాళీగా ఉంచకుండా ధాన్యము మొదలైన వాటితో నింపాలి.

సంధ్యా సమయంలో స్టోర్‌రూమ్ నుండి వస్తువును తీసుకొనుట సాధ్యమైనంత వరకు తీయకూడదు.



ఆభరణాలు, నగదు లాంటి విలువైన వస్తువును స్టోర్ రూమ్‌లో నిల్వ చేయకూడదు.

దేవుళ్ళ ఫోటోలు వంటివి కూడా స్టోర్‌రూమ్ గోడలకు తగిలించ కూడదు.

స్టోర్‌రూమ్‌లో ఉండగా పెద్దగా నవ్వటం, పెద్దగా మాట్లాడటం లాంటివి చేయకూడదు.

స్టోర్‌రూమ్‌లో తూర్పు భాగం ఖాళీగా ఉంచాలి.

స్టోర్‌రూమ్‌లో ఎప్పుడూ నిద్రించకూడదు.

## జంక్ స్టోర్ రూమ్

పనికిరాని వస్తువులను ఉంచే మరో ప్రదేశం కూడా ఇంట్లో ఏర్పాటు చేస్తారు. సాధారణంగా ఈ స్టోర్‌రూమ్‌ను ఏ మెట్లక్రిందో ఏర్పాటు చేస్తారు. దీనినే జంక్ స్టోర్‌రూమ్ అనవచ్చు.

ఏమిచేయాలో తెలియని వస్తువులను ఈ జంక్ స్టోర్‌రూమ్‌లో నిల్వ చేయాలి.

సాధారణంగా ఈ జంక్ స్టోర్‌రూమ్ పశ్చిమ దిశలోకానీ, వాయువ్యంలో కానీ ఉండాలి.

ప్రధాన భవనం చుట్టూ ఉన్న బహిరంగ స్థలంలో నైరుతి మూలలో ఈ జంక్ స్టోర్‌రూమ్‌ను ఏర్పాటు చేసుకొనవచ్చును.

జంక్ స్టోర్‌రూమ్ తలుపులు ఉత్తర లేదా తూర్పు దిశలలో ఉండాలి.

ఇది ఒకే రెక్క ఉన్న తలుపుగా ఉండాలి.


జంక్ స్టోర్‌రూమ్ తలుపు గృహంలోని ఇతర తలుపుల కంటే తక్కువ ఎత్తులో ఉండాలి.

జంక్ స్టోర్‌రూమ్‌లో తూర్పు లేదా ఉత్తర దిశలలో ఒక కిటికీని ఏర్పాటు చేసుకోవాలి. ఈ దిశలలో కిటికీ వీలు లేకపోతే పడమటి దిశలో కూడా ఏర్పాటు చేసుకొనవచ్చును.

అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు స్టోర్ రూమ్‌లలో ప్రవేశించకూడదు.

## దిష్టిబొమ్మ... గణపతి... హనుమంతుడు...





కొత్తగా ఇంటిని నిర్మించిన తర్వాత ఖచ్చితంగా దిష్టి బొమ్మను పెట్టాలి. బజారులో దొరికే రాక్షసుని తలకాయ (దిష్టి బొమ్మ)ను ఇంటి ముందు భాగంలో తగిలించాలి. అలాగే నిర్మాణంలో ఉన్న ఇళ్లకైతే దిష్టి బొమ్మను గడ్డితో మనిషి ఆకారంలో తయారు చేసి అందరికీ కనిపించేలా భవనం పైభాగంలో వేలాడ



దీయాలి. ఇంటివెనుక ఆంజనేయ స్వామి బొమ్మ ఉంచాలి. హనుమంతుడు తన తోకతో దుష్ట శక్తులను చుట్టి విసిరివేస్తాడు అని నమ్మకము. మరి కొందరు ఈ దిష్టబొమ్మలు పెట్టటం అరిష్టమని అంటారు.

# స్నానాల గది / బాత్ రూమ్ - వాస్తు

మనం నిర్మాణం చేపట్టే గృహంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రదేశం స్నానాల గది. పూర్వకాలంలో స్నానాల గది ఇంటికి దూరంగా ఉపగృహంలా ఉండేది. పాశ్చాత్య ప్రభావం కావచ్చు సౌకర్యవంతమైన జీవితాన్ని కోరుకోవడం కావచ్చు నేటికాలంలో బాత్‌రూమ్ అన్నది ఇంట్లోనే భాగమైంది. అంతేకాదు అటాచ్డ్ పేరుతో నేడు బాత్‌రూమ్ అన్నది ప్రతి గదిలోనూ వెలుస్తోంది. నేడు బెడ్ రూం నిర్మాణానికి చేసే ఖర్చుతో సమానంగా బాత్ రూమ్ కోసం వెచ్చిస్తున్నారు. బాత్ రూమ్‌ను ప్రత్యేకంగా గృహం లోపలి భాగంలో నిర్మించాల్సి వస్తే.. ఆధునిక వాస్తుశాస్త్రం ప్రకారం వాయువ్య మూలలో నిర్మించడం శ్రేష్ఠం.

వాస్తు శాస్త్రం ప్రకారం ఇంట్లో బాత్రూం నిర్మించేటప్పుడు వాయువ్యం, ఆగ్నేయ దిశల్లోనే నిర్మించాలి. నైరుతి, ఈశాన్య దిశల్లో బాత్రూం కట్టొద్దు. ఓపెన్ ప్లేస్‌లో నిర్మించేటప్పుడు మాత్రమే నైరుతిలో





స్నానాల గది నిర్మించుకోవచ్చు. వాస్తుకు విరుద్ధంగా బాత్రూమ్ నిర్మిస్తే.. ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది.

లావెట్రీ బేసిన్ ఎప్పుడూ ఉత్తర దక్షిణాల వైపు ఉండాలి. అనగా లావెట్రీ బేసిన్ మీద కూర్చున్న వ్యక్తి ముఖం ఉత్తర దక్షిణాలను మాత్రమే చూస్తూ ఉండాలి. తూర్పు, పడమర నిషిద్ధం. స్నానం చేసే సందర్భంలో కుళాయిలు ఎప్పుడు తూర్పు, ఉత్తర గోడలకు మాత్రమే ఉండేలా చూసుకోవాలి. వేడి నీటి సౌకర్యం కోసం వాడే గీజర్స్ కచ్చితంగా స్నానాల గది పైభాగంలో ఆగ్నేయంలోనే ఉండాలి.

బాత్రూమ్ నుంచి బయటకు వెళ్లే నీటి పైపులు దక్షిణం, ఉత్తరము వైపు మూలలో అంటే దక్షిణం ఆగ్నేయంలో, ఉత్తరం ఈశాన్యంలో ఉండేలా చూసుకోవాలి. స్నానాలగదిలో నీరు ఈశాన్యం వైపు వెళ్లాలని చాలా మంది అనుకొంటారు. కానీ అది తప్పు. నీరు నైసర్గికంగా ఎత్తు పల్లాల ఆధారంగా ప్రవహిస్తుంది.

బెడ్రూం ఫ్లోరింగ్‌కు సమాంతరంగా బాత్రూమ్ ఫ్లోరింగ్ ఉండేలా

చూసుకోవాలి. ఇందుకోసం సంకన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చు. అంటారు. దక్షిణం బాత్రూంలో గాజు అద్దం తూర్పు ఈశాన్యం వైపు మాత్రమే బిగించాలి అలాగే ఉత్తరం బాత్రూంలో ఈశాన్యం, ఆగ్నేయం ఎక్కడైనా ఫర్వాలేదు.

లెట్రిన్ పాట్‌ను దక్షిణగోడకు ఆనించి కనీసం ఒక అడుగైనా ఎత్తు ఉండేలా నిర్మించాలి. దక్షిణంవైపు గోడకే వెంటిలేటర్‌ను కూడా అమర్చుకోవాలి. బాత్‌రూమ్ తలుపును బాత్రూమ్ పశ్చిమ లేదా వాయువ్యంలో ఉంచాలి.

బాత్రూమ్ వాకిలి సాధ్యమైనంత వరకు హాల్లోకి ఇవ్వవద్దు. ఇది దరిద్రానికి కారణం అవుతుంది. బాత్రూంలో ఉప్పు ఉంచితే నెగెటివ్ ఎనర్జీ దూరం అవుతుంది. బాత్రూంలో చిన్న తీగ మొక్క ఉంచడం శ్రేష్ఠం. బాత్రూంలో ఎల్లప్పుడూ తెల్లటి విద్యుత్ బల్బులను ఏర్పాటు చేసుకోండి. బాత్రూమ్ లోపల ప్లగ్ పాయింట్లు, స్విచ్లు ఏర్పాటు చేయవద్దు.

పడకగదికి అటాచ్డ్ బాత్‌రూమ్ నిర్మించాల్సి వచ్చినప్పుడు తూర్పు వైపుగా దక్షిణపు గోడను ఆనుకుని ఉండే విధంగా బాత్‌రూమ్ నిర్మించాలి. ఇలా నిర్మించిన బాత్‌రూమ్‌లోని దక్షిణ గోడకు వెంటిలేటర్ నిర్మించాలి. అలాగే ఈ బాత్‌రూమ్‌కు వాయువ్యంలో తలుపును బిగించాలి.

నైరుతీ వైపున రెండు బెడ్‌రూంలు కట్టాల్సి వచ్చినప్పుడు వాస్తు ప్రకారం బాత్‌రూమ్‌ల నిర్మాణం కాస్త మారుతుంది. ఈ సమయంలో తొలుత నైరతీలో ఓ గదిని కట్టి దానికి తూర్పు వైపున రెండు బాత్‌రూమ్‌లు నిర్మించాలి. అలాగే రెండో బాత్‌రూమ్‌ను ఆనుకుని తూర్పువైపున మరో పడకగదిని నిర్మించాలి.



అయితే ఈ రకమైన నిర్మాణాల్లో అన్ని నిర్మాణాలు కూడా దక్షిణ గదిని ఆనుకుని ఉండడం అవశ్యం. ఇక నైరుతి వైపు నుండి తూర్పు భాగం వైపు దక్షిణ గోడను ఆనుకుని నిర్మించిన పడకగదిలో దక్షిణంవైపు తల ఉండేలా నిద్రించే ఏర్పాటు చేసుకోండి.

ఇలా చేయడం వల్ల ఉదయాన్నే నిద్ర లేచే సమయంలో తొలుత ఉత్తరాన్ని చూసి ఆ దిశగా నడిచి పశ్చిమంగా, వాయువ్యంలో నిర్మించిన బాత్‌రూమ్‌కు చేరుకుంటారు. ఇలా చేయడం వల్ల గృహంలోని వారికి శుభం కల్గుతుందని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

బాత్‌రూమ్‌లో వాష్ బేసిన్ మరియు షవర్ ఈశాన్య, ఉత్తర లేదా తూర్పు దిశలో ఉండవచ్చు.

బాత్రూంలో నీలం రంగు బకెట్ ఉంచండి. అలాగే, ఆ బకెట్ ఎప్పుడూ నీటితో నింపి ఉంచాలి. ఈ విధంగా నింపి ఉండటం వల్ల ఇంట్లో ఆనందం వెల్లివిరుస్తుంది.


బాత్రూమ్ టైల్స్ తెలుపు, ఆకాశ నీలం మరియు లేత నీలం రంగులలో ఉండవచ్చు. ఈ టైల్స్ బాత్రూమ్‌కు సరికొత్త రూపాన్ని ఇవ్వడంలో సహాయపడతాయి. నలుపు లేదా ఎరుపు వంటి ముదురు రంగులను వాడకూడదు.


బాత్రూంలో నేలవాలు తూర్పు లేదా ఉత్తర దిశలవైపుకు ఉండాలి.

# మెట్ల అమరిక - వాస్తు

ఇంటికి అందాన్నిచ్చే ఈ మెట్లు వాస్తు ప్రకారం వుండాల్సిన దిశలో కాకుండా పొరపాటున వేరే దిక్కులో కట్టుకుంటే ఆ ప్రభావంతో మనిషి ప్రాణాలు గాలిలో కలిసిపోయే ఆస్కారం వుంది. ఈ మెట్ల నిర్మాణంలో వాటిని ప్రారంభించే ప్రదేశంలో త్రవ్వే పునాది నుంచి ఇంటి పిల్లర్ల క్రమం తప్పకుండా ఇంటికి పోటు తగలని విధంగా వాటి నిర్మాణం ప్లాన్ చేసుకోవాలి. ఒకటికి మించి అంతస్తులు కట్టే ఇంటి నిర్మాణాలకు ఈ మెట్లు చాలా అవసరం. ముఖ్యంగా ఈ మెట్ల దిశ నిర్ణయించటమే చాలా సంక్లిష్టమైనది. వాస్తుశాస్త్రం క్షుణ్ణంగా తెలిసిన వారే మెట్ల దిశా నిర్దేశం కచ్చితంగా చేయగలరు అని చెబుతారు. శాస్త్ర ప్రకారం మనకు సృష్టి ప్రసాదించిన పది దిక్కులు చాలా శక్తివంతమైనవి.

తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం, ఈశాన్యం, వాయవ్యం, ఆగ్నేయం, నైరుతి, భూమి, ఆకాశం. వీటిని దశ దిశలు అని శాస్త్ర





ప్రకారం పిలుస్తుంటారు. ఒక్కో దిక్కు ప్రాధాన్యత వాటి నైసర్గిక పరిస్థితుల ను బట్టి వుంటుంది. ఈ దిక్కుల్లో తొమ్మిదోది అయిన దిక్కు భూమి లోపలకి చొచ్చుకుని పోతుంది. దశవ దిక్కుగా పిలిచే పదవ దిక్కు ఆకాశంలోకి దూసుకుపోతుంది.

మనం కట్టుకున్న ఇంటికి మొదటి అంతస్థు కనుక కట్టుకుంటే... మనం పై అంతస్థుకు వెళ్లాలంటే మనకు మెట్లు ఒక్కటే మార్గం. అందుకనే మెట్లకి వాస్తులో చాలా ప్రాధాన్యత సంతరించుకున్నది. మెట్లు పద్ధతి ప్రకారం కట్టాలి అంటే ఇంటి చుట్టూరా తగినంత ఖాళీస్థలం తప్పక వుండాలి. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో అలాంటి స్థలాలు దొరకాలంటే గగనమైపోయంది. ఉన్న స్థలంలోనే ఇంటిని కట్టుకొని మిగిలిన ప్రదే శంలో మెట్ల నిర్మాణం చేసుకొనేవారు చాలా మంది వున్నారు. ఈ మెట్లు రకరకాలుగా వుంటాయి. కానీ వాస్తు ప్రకారం అన్నిటినీ జాగ్రత్తగా నిర్మించుకోవాలి.

## మెట్లలోని రకాలు

ప్రధానంగా చెప్పాలంటే మెట్లు రెండే రకాలు. మొదటివి ఇంటి బయట కట్టే మెట్లు, రెండవవి ఇంటి లోపల కట్టే మెట్లు. ఇవి ఇంటికి దిశానిర్దేశం చేసే విధంగానే వుండాలి. బయటి మెట్లు అంటే ఇంటి



బయట నుండి పై అంతస్థుకు వెళ్లేందుకు బయటనుండి కట్టే మెట్లు. లోపలి మెట్లంటే ఇంటి లోపలినుండి ఇంట్లోని పై అంతస్థుకు వెళ్లేందుకు లోపలి నుండి కట్టే మెట్లన్నమాట. ఇవి ఎక్కువగా డూప్లెక్స్ ఇళ్లలో తరచుగా చూస్తుంటాం. మెట్లు ఎక్కడున్నా ఏ పదార్థంతో కట్టినా, ఏ దిక్కులో కట్టినా వాటి ఫలితాలు వాస్తు శాస్త్ర ప్రకారంగానే వుంటాయి. అవి చెక్కవా? ఇనుప పదార్థానికి చెందినవా? రాతితో డిజైన్ చేసినవా అని తేడా వుండదు.


మెట్లు మనం పైకి ఎక్కేపుడు ఉత్తరం నుండి దక్షిణానికి లేదా తూర్పు నుండి పడమరకు మాత్రమే ఎక్కేట్లుగా కట్టించాలి. అలానే ఎందుకు కట్టాలంటే తూర్పు, ఉత్తర దిశలు ఎప్పుడైనా పల్లంగానే వుంటాయి. కనుక మనం క్రింద నుంచి అంటే తూర్పు లేదా ఉత్తరం నుంచే మెట్లు ఎక్కటం ప్రారంభిస్తాము. మనం పైకి చేరే దిశలు దక్షిణం, పడమరలు. ఈ దిక్కులు ఎప్పుడైనా ఎత్తుగానే వుండాలి. కనుక మనం పైకి చేరే ప్రదేశం ఉచ్ఛస్థానంగానే వుండాలి. అందుకనే ఆ దిక్కులు అగ్రభాగాన నిలుస్తాయి. అలా కాకుండా ఈ వాస్తు పద్ధతులకు వ్యతిరేక దిశలలో మెట్ల నిర్మాణం కనుక చేస్తే ఇంటి యజమానికి అనారోగ్యం, తరచూ ప్రయాణాలలో ప్రమాదాలు సంభవిస్తుంటాయి. వ్యాపారస్థులకు

అనుకోకుండా నష్టాలు వస్తుంటాయి సంతానం చదువులో వెనుకబడి పోతుంటారు. ధన వ్యయం ఎక్కువగా వుంటుంది. ఇంటి ఇల్లాలుకి శారీరక సమస్యలు వుంటుంటాయ. అన్ని రకాలుగా పతనావస్థకి చేరుకుంటుంటారు. అందుకని మెట్లని పద్ధతి ప్రకారమే కట్టించుకోవాలి అని చెబుతారు.

## మెట్ల నిర్మాణం ఏ విధంగా జరగాలి?

మెట్లను ప్రారంభంలో తూర్పు నుండి పడమరకుగాని, ఉత్తరం నుండి దక్షిణానికి గాని మనం ఎక్కే విధంగా నిర్మాణం చేస్తూ, ఆ తరువాత కుడివైపునకుగాని లేకపోతే ఎడమ వైపునకుగాని తిరిగి ఎక్కేవిధంగా వీటి నిర్మాణం చేసుకోవాలి. మనం ఎక్కేపుడు తూర్పు లేదా ఉత్తరంనుంచి ఎక్కటం ప్రారంభించి, దక్షిణం లేదా పడమర దిశ ఎత్తులో మన నడక సాగేట్లుగా వుండాలి. మధ్యలో ఏవన్నా వంకరలుగాని, మలుపులుగాని వుండేట్లయతే వాటిని ఎడమ లేదా కుడివైపునకు తిరిగేట్లుగా ప్లాన్ చేసుకోవాలి.





ఇంకో రకమైన నిట్టనిలువు మెట్ల నిర్మాణ సమయంలో ఇంటి గోడలకు సమాంతరంగా కానీ, నేరుగా ఇంటి మీదకు మనం నడక సాగించే విధంగా కాని ఈ మెట్ల నిర్మాణం చేసుకోవాలి. అంటే ఈ మెట్లు చూడటానికి గోడకు వేసిన నిచ్చెన లాగా వుంటాయి. వీటిని ఉత్తరం నుండి దక్షిణానికి గాని, తూర్పు నుండి పడమరకుగాని మనం సులభంగా ఎక్కే విధంగా నిర్మించాలి.



మరో రకం గుండ్రని (రౌండ్ షేప్) ఆకారంలో మెట్లు ఇవి చూడటానికి గుండ్రంగా తిరుగుతూ గమ్యానికి చేరే విధంగా వుంటాయి. ఇలాంటి వాటిని ఎక్కేప్పుడు మనం ఒక వృత్తంలో నడుస్తున్నట్టుగా వుంటుంది. వీటి నిర్మాణం ఉత్తరం నుండి లేదా తూర్పు నుండి ప్రారంభించాలి. గమ్యస్థానం చివరలో ఎటువంటి మెలికలు తూర్పు లేదా, ఉత్తర దిశలుగా లేకుండా వాస్తు పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి.

## ద్వారాలకు ఎదురుగా మెట్లు ఉండకూడదా?

ఇంటికి మెట్లు కట్టేపుడు తీసుకోవలసిన జాగ్రత్తలలో మొట్టమొదటిది, ఎలాంటి పరిస్థితులలో కూడా మెట్లని ఇంటి సింహ ద్వారానికి కాని,



ఇంటి లోపల కాని, బయట కాని వున్న ద్వారాలకు ఎదురు లేకుండా, ఎదురు రాకుండా వాస్తు పరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఇంటి యజమాని కాని, యజమానురాలు కాని ఇంటి ద్వారం లోనికి ప్రవేశించటానికి మెట్లు ఏ మాత్రం ఎదురు కారాదు. అంటే ఎవరైనా సరే ఇంటి సింహద్వారం గుండా పైభాగానికి వెళ్లాలంటే వుండే ఇంటి మెట్లు సింహద్వారం వెడల్పులో సగభాగానికి దాటి రాకూడదన్నమాట. మెట్లు నిర్మాణం చాలా వాస్తు సమస్యలకు ప్రధాన కారణంగా మారుతుంటాయి. చాలా మంది మెట్ల నిర్మాణం కరెక్ట్‌గా చేసి వాటి క్రింది స్థలం వేస్ట్‌గా పోతున్నదని బాత్‌రూంల నిర్మాణం చేసి సమస్యల సుడి గుండాలలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరి అయిపోతుంటారు.

మెట్ల క్రింద టాయలెట్‌లు, బాత్‌రూంలు అస్సలు కట్టనే కట్టకూడదు. ఏ దిక్కులో అయనా సరే అలాంటి నిర్మాణాలు వాస్తు ప్రకారం పనికిరాదు.

## మెట్ల క్రింద నిర్మాణాలు

వాస్తు ప్రకారం మెట్లు మానవ జీవితాన్ని ఉచ్ఛస్థితికి తీసుకువెళ్లే సోపాన మార్గాలు. వాటిని ఆటంకపరుస్తూ, వాటి ఆసరాతో వేరొక నిర్మాణాన్ని వాటికి అనుసంధానం చేయటాన్ని వాస్తు శాస్త్రం తప్పుగా



పరిగణిస్తుంది. అలా అనుసంధానం చేయటం వలన ఆ దిక్కుకు పెరుగుదల, ఇంకా దిక్కుకు మూల భాగ విస్తీర్ణం ఏర్పడుతుంది. అలా ఏర్పడటం ప్రమాదకరం. అది ఎలాగంటే ఉత్తర వాయవ్యంలో ఇంటికి మెట్లు వున్నాయనుకోండి. దాని క్రింద టాయలెట్ కాని, బాత్‌రూం కాని కట్టినట్టయతే ఇంటిమొత్తానికి ఉత్తర వాయవ్యం పెరిగి రకరకాలైన చెడు ఫలితాలు వస్తాయి. అలాగే మెట్ల క్రింద ఇలాంటి నిర్మాణాలు చేయటం వలన రాకూడని ప్రదేశాలలో గోతులు, అండర్ గ్రౌండ్ డ్రయన్ పైపులు వచ్చి ఇంటి యజమానికి రకరకాలైన సమస్యలు మెడకు చుట్టుకుంటాయి. ఇంకా అలాంటివి ఏవన్నా కట్టాలనుకుంటే మాత్రం దక్షిణంలో కాని, పడమరలో కాని మెట్ల క్రింద ఇంట్లోని పాత సామాన్లు, పనికి రాని వస్తువులని వుంచే స్టోర్ రూంని కట్టుకోవచ్చు. కాని అలాంటి గదిని కట్టిన తర్వాత దాన్ని ఖాళీగా మాత్రం వుంచితే అది ఆ ఇంటి వాళ్ల జీవితాలనే పూర్తిగా ఖాళీ చేసేస్తుంది అని వాస్తుశాస్త్రం తెలిసినవారు చెబుతారు.

ఇంటి నిర్మాణంలో మెట్లు ఇంటి వాస్తు ఆకారాన్నే మార్చేసే ప్రధాన కారకాలు. అది ఎలాగంటే... ఇంటి బయట మనం కట్టే మెట్ల వలన

ఇంటి ఆకారం అనగా ఆ స్థల ఆకారం చతురస్రంగా కాని, దీర్ఘ చతురస్రంగా కానీ వుండాలి. ఉత్తర వాయవ్యంలో మనం కట్టే మెట్ల వెడల్పు వలన ఉత్తర ఈశాన్యం కూడా పెరిగి ఇల్లు చతురస్రంగా కాని దీర్ఘ చతురస్రంగా కాని మారితే మంచిది.



## తూర్పు ఆగ్నేయంలో మెట్ల నిర్మాణం

తూర్పు ఆగ్నేయంలో మెట్లు కనక కట్టుకుంటే ఆ మెట్ల నిర్మాణం వలన తూర్పు ఈశాన్యం కూడా పెరిగి ఆ ఇల్లు చతురస్రంగా కాని దీర్ఘ చతురస్రంగా కాని చూడ చక్కగా వుంటుంది. అలాగే పడమర వాయవ్యంగా కానీ, దక్షిణ ఆగ్నేయంగా కాని, పడమర దిశకు మధ్యలోకాని, దక్షిణ దిశకు మధ్యలోకాని మెట్ల నిర్మాణం వాస్తు శాస్త్ర ప్రకారం కొలతలతో కట్టుకోవచ్చు. అలా పై విధంగా చెప్పినట్లు మెట్లు మాత్రమే వుండి ఇల్లు ఆకారంలో చతురస్రంగా కాని దీర్ఘ చతురస్రంగా లేకపోతే ఈశాన్య భాగంలో సగం గోడలు కట్టి వాటి మీద గ్రిల్స్‌తో చిన్నపాటి రూంని కట్టి ఇంటి ఆకారాన్ని చతురస్రంగా కాని దీర్ఘ చతురస్రంగా కాని వచ్చే విధంగా ప్లాన్ చేసుకోవాలి. అలా కూడా వీలుకానపుడు ఈశాన్యంలో నాలుగు పలకలతో చతురస్రపు ఆకారంలో పిల్లర్ వేయాలి. దానిని కలుపుకుంటూ ఈశాన్యం పెరిగే విధంగా పోర్టికోలాగా కట్టి ఇంటి ఆకారాన్ని చతురస్రంగా కాని దీర్ఘ చతురస్రంగా కాని వచ్చేలా సరిచేయాలి. అంటే ఎలాంటి నిర్మాణం చేయదలచినా ఇంటికి ఈశాన్య భాగం తగ్గకుండా వాస్తు పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నమాట.



ఇంటికి బయట మెట్ల నిర్మాణం చేయాలనుకుంటే ఇంటికి తగలకుండా మెట్లు కట్టుకోవటమే. ఇలా చేయటం వలన ఇంటి ఆకారంలో వచ్చే చతురస్రం, లేదా దీర్ఘ చతురస్రం సమస్యకు ఇలా చేయటమే చక్కటి పరిష్కార మార్గం. అది ఎలా చేయాలంటే... కట్టబోయే మెట్లకు ప్రత్యేకంగా ఒక పిల్లర్‌ని వేయాలి. ఇలా చేసేపుడు మెట్ల బరువు ఇంటి మీద ఏ మాత్రం పడకుండా చూడాలి. కాకపోతే ఇలాంటి మెట్ల నిర్మాణ సమయంలో ఇంటికి, కట్టబోయే మెట్లకి మధ్య కనీసం రెండు అంగుళాల దూరం మాత్రమే కచ్చితంగా వుండితీరాలి.

## మెట్ల నిర్మానానికి పిల్లర్ అవసరమా?

ప్రత్యేకమైన పిల్లర్ వేయకుండా మెట్ల నిర్మాణం చేయరాదు. ఈ పిల్లర్‌తో ఇంటి పిల్లర్లకు సంబంధం లేదు. ఇంటి బయట మనం కట్టుకునే మెట్లు ఇంటికి సంబంధించిన నాలుగు దిక్కుల్లో ఏ దిశలో కూడా



కాంపౌండ్ వాల్‌కి తగలకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి వుం టుంది. ఒకవేళ పొరపాటున కాని, వాస్తు తెలియకో కాని కాంపౌండ్ వాల్‌కి తగిలితే మాత్రం అది చాలా పెద్ద పెద్ద వాస్తు దోషాలకు కేంద్ర బిందువవుతుంది. ఇలాంటి దోషాలకు తీవ్రమైన అనారోగ్యాలు, అనుకో కుండా ధనవ్యయం, ధననష్టం, ఇంట్లో మరణాలు, విలువైన వస్తువుల అపహరణలు, ఇంట్లో ఆడపిల్లల ప్రేమలు విఫలం కావడం, గర్భ స్రావాలు ఇలా రకరకాలైన చెడుఫలితాలు విచ్చలవిడిగా ఒకటి తర్వాత ఇంకోటి వస్తుంటాయి.

ఉత్తర దిశలోని ప్రహరీ గోడకు తాకుతూ మెట్లు కనుక వుంటే చాలా ప్రమాదకరం. ఇంట్లోని మగ సంతానం కాని, యజమాని కాని అనుకోకుండా హఠాత్తుగా మరణించే ఆస్కారం వుంది అని కొందరు అంటారు. ధనవంతులు బికారులుగా మారే ప్రమాదమూ పొంచి వుంటుంది. ఇంట్లో అగ్నిప్రమాదాలు జరగటానికి అవకాశాలు చాలా వుంటాయ. గ్యాస్ స్టౌ ప్రమాదాలు అనుకోకుండా జరుగుతాయి. అందుకనే ఇంటిలోపల కాని, బయట కాని మెట్లు కచ్చితంగా ఎక్కడ




కడితే వాస్తు సమస్యలు రాకుండా వుం టాయో తెలుసుకొని మెట్ల నిర్మాణం చేయాలి.

తూర్పు ఆగ్నేయంలో, ఉత్తర వాయ వ్యంలో, పడమర వాయవ్యంలో, దక్షిణా గ్నేయంలో, పడమర మధ్య భాగంలో, దక్షి ణ మధ్య భాగంలో కచ్చితమైన కొలతలతో, సరియైన దిశలో నిర్భయంగా మెట్ల నిర్మా ణం చేసుకోవచ్చు.

## పడమరదిశ మధ్య భాగాన మెట్ల నిర్మాణం

వాస్తు బలం ఇంటికి కావాలనుకుంటే పడమర దిశలో మధ్యభాగాన మెట్లు కట్టుకుంటే ఇల్లు దేదీప్యమానంగా కళగా వెలిగిపోతుంటుంది. ఈ మెట్లు ఇంటికి లోపలైనా, ఇంటి బయటవైపైనా ఇదే విధంగా కట్టాలి. ఈ దిశలో మెట్లు కట్టాలనుకుంటే పడమర దిశ మధ్య భాగంలోని కేంద్ర బిందువును కచ్చితంగా పట్టుకుని అక్కడే నిర్మాణం జరిపితే ఇంటికి వెయ్యి ఏనుగులంత బలమైన వాస్తు లభిస్తుంది. ఇంటి ఆయుష్షుకు, ఇంట్లోని వారి సుఖ శాంతులకు, ధన, ధాన్యలకు, వస్తు వాహనాలకు, రాజకీయ జీవితం ఉచ్ఛస్థితికి చేరటానికి, పెద్ద పెద్ద పదవులు అను కోకుండా ఎటువంటి ప్రయత్నాలు చేయకుండానే వాటంతట అవే రావా లన్నా, పెద్ద మొత్తంలో డబ్బులు వచ్చి ఆదాయం పెరగాలన్నా పడమర దిశ మధ్యభాగాన మెట్లు కట్టుకోండి.



మేడపైకి మెట్లు నిర్మించేటపుడు ఒక వరుస మెట్లను తూర్పు నుండి పడమరకు లేదా, ఉత్తరం నుండి దక్షిణానికి ఎక్కే విధంగా నిర్మించాలి.

రెండు వరుసలుగా నిర్మించేటపుడు.. మొదటి వరుస మెట్లను.. తూర్పు నుండి పడమరకు వెళ్ళే విధంగానూ, రెండవ వరుస మెట్లు ఏ దిక్కుకైనా తిరిగినా పడమర నుండి తూర్పుకు ఎక్కే విధంగా నిర్మించాలి.

రెండు వరుస మెట్లను నిర్మించేటపుడు ఒక వరుస ఉత్తరం నుండి దక్షిణం వైపు ఎక్కేవిధంగాను, రెండవ వరుస.. ఎటు తిరిగినా దక్షిణము నుండి ఉత్తరం ఎక్కే విధంగా నిర్మించుకోవచ్చు.

## 'ఎల్' ఆకారంలో మెట్ల నిర్మాణం

మెట్లను 'ఎల్' ఆకారంలో ఉండే విధంగా నిర్మించాలనుకునేవారు ముందు తూర్పు నుండి పడమరకు గానీ, లేదా ఉత్తరం నుండి దక్షిణానికి గానీ ఎటువైపుకైనా నిర్మించుకోవచ్చు.

గృహానికి వెలుపలి భాగంలో నిర్మించదలచే వారు ఈశాన్య, వాయవ్య, నైఋతి, ఆగ్నేయాలలో ఏ భాగంలో నైనా నిర్మించుకోవచ్చు.

ఈశాన్య దిక్కుగా మెట్లను నిర్మించేటప్పుడు గృహానికి తూర్పు, ఈశాన్యము, లేదా ఉత్తర– ఈశాన్యాలవైపు నిర్మించుకోవచ్చు.

ఈశాన్యం వైపు నిర్మించే మెట్లు ప్రహరీ గోడకు సమీపంలో ఉండకూడదు.


ఇంటి బయట ఏర్పాటు చేసుకోనే మెట్లు.... తూర్పున అయితే ఆగ్నేయంలో ఉత్తరంలో అయితే వాయువ్యంలో పడమర అయితే నైఋతిలో, దక్షిణంలో అయితే నైఋతిలో నిర్మించుకోవాలి.

మెట్లు తూర్పు నుంచి పడమరకు ఎక్కేలా, ఉత్తరం నుంచి దక్షిణానికి ఎక్కేలా ఉండాలి. మధ్యలో లభించిన ఖాళీకి అనుగుణంగా మెట్లును వేరే దిశకు మళ్ళించవచ్చు.

మెట్లు సంఖ్య ఎప్పుడు బేసి సంఖ్యలోనే ఉండాలి. సంఖ్య చివర జీరో వుండకూడదు.

ఈశాన్యంలో ఇంటి మధ్యలో మెట్లు ఎట్టి పరిస్థితిలో నిర్మించ కూడదు. ఆర్థికంగా చాలా వెతలు పడాల్సి వస్తుంది.

మెట్ల దిగువన.... కిచెన్, బాత్‌రూమ్, పూజ గది వంటివి నిర్మించ



కూడదు. మెట్ల క్రింద భాగం స్టోరేజ్‌కు ఉపయోగించుకోవచ్చు.

## సెల్లార్‌కు వేరే స్టెయిర్‌కేస్ ఉపయోగించాలా?



పై అంతస్తుకు వెళ్ళేందుకు దిగువ సెల్లార్‌కు కానీ బేస్ మెంట్‌కు కానీ వెళ్ళేందుకు ఒకే స్టెయిర్ కేస్‌ను ఉపయోగించకండి. సెల్లార్‌కు వెళ్ళేందుకు వేర్ స్టెయిర్‌కేస్ ఏర్పాటు చేసుకోమని సూచిస్తుంది వాస్తు.

స్టెయిర్ కేస్‌లో టర్నింగ్‌లు ఎప్పుడూ క్లాక్‌వైజ్ (సవ్యదిశ) డైరెక్షన్‌లోనే ఉండాలి. యాంటీక్లాక్‌వైజ్ డైరెక్షన్‌లో మెట్ల టర్నింగ్‌లు ఉండడం వాస్తు విరుద్ధం.

సాధ్యమైనంత వరకు స్పిరల్, సర్క్యులర్ కేస్‌లను ఏర్పాటు చేసుకోవద్దు.

పై అంతస్తు లేదా టెర్రాస్ పైకి వెళ్ళే స్టెయిర్ కేసుకు రూఫ్ ఉండి తీరాలి.

స్టెయిర్ కేస్‌కు డోర్స్ ఉంటే. లోయర్ డోర్ కన్నా అప్పర్‌డోర్ 10 అంగుళాల వరకు తక్కువ ఎత్తులో ఉండాలి. స్టెయిర్ కేస్ దిగువన సేఫ్టీలాకర్స్, విలువైన సంపదతో కూడిన అల్మరాలు ఉంచకూడదు.

ఇంటి చుట్టూ తిరిగి వచ్చేలా స్టెయిరకేస్‌ను అమర్చడం బహుళ

అంతస్తుల బిల్డింగ్స్‌లో చూస్తుంటాం. వాస్తు శాస్త్ర రీత్యా ఇవి ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది.

## అభివృద్ధిని ఆటంకపరచే మెట్ల నిర్మాణం

దక్షిణం నుండి ఉత్తరానికి, పడమర నుండి తూర్పుకు మేడమెట్లు ఎక్కేలా ఏర్పాటు చేసుకోవడం శాస్త్ర విరుద్ధం. ఇలాంటి గృహంలో అభి వృద్ధి లోపిస్తుంది. అనేక రకాల శారీరక మానసిక బాధలు చుట్టు ముడతాయి.

పడమర, దక్షిణ గోడలకు ఆనుకుని మెట్లు నిర్మించవచ్చు. తూర్పు, ఉత్తర గోడలకు దూరంగా ఉండేలా మెట్లు నిర్మించుకోవాలి.

మెట్లు వాలు 30 నుండి 45 డిగ్రీల నడుమ ఉండాలి. అంతకు మించి ఉంటే మెట్లు ఎక్కడం శ్రమ అవుతుంది. మోకాళ్ళు నడుం నొప్పి వచ్చే అవకాశం కూడా ఉంది.

ఈశాన్యంలో మెట్లను నిర్మిస్తే హైటెన్షన్, హై బ్లడ్ ప్రెషర్ లాంటి అనారోగ్యాల పంచన చేరుతారు. ఈ మెట్లని కనుక ఇంటికి మధ్య





భాగంలో కాని, ఇంటికి గర్భంలో కాని కడితే చాలా పెద్ద అనారోగ్యం మీ ఇంట్లో తిష్టవేస్తుంది.

పూజ గదిలో సిమెంటు మెట్లు పెట్టకూడదు.

మెట్లను "ఎల్" ఆకారంలో నిర్మించాలనుకునే వారు తూర్పు నుండి పడమరకు లేదా ఉత్తరం నుండి దక్షిణానికి నిర్మించుకోవచ్చు.

దక్షిణం నుండి ఉత్తరం ఎక్కేటట్లు మెట్లు వేయరాదు.

పడమర నుండి తూర్పు ఎక్కేటట్లు కూడా మెట్లు వేయరాదు.

మెట్ల సంఖ్యను గూర్చిన నియమం ఏమి లేదు కానీ సరిసంఖ్యలో ఉండాలి అని అంటారు.

పడమర మధ్య మెట్లు అత్యంత శుభకరం.

దక్షిణం మధ్య మెట్లు శ్రేష్ఠమైనవి.

దక్షిణం, ఆగ్నేయంలో మెట్లు ఉత్తమం.

తూర్పు ఆగ్నేయం మెట్లు వేయవచ్చును.

ఉత్తర వాయువ్యంలో మెట్లు కూడా మంచివే.

మెట్లు వేసిన తరువాత ఇల్లు చతురస్త్రంగాగానీ, దీర్ఘ చతురస్త్రంగా గానీ ఉండాలి.

ఇంటి మధ్యలో మెట్లు లేదా భారీ వస్తువులు ఉంచడం మానుకోండి. ఇంటి మధ్య భాగంలో మెట్లను కలిగి ఉండడం లేదా భారీ వస్తువులు లేదా ఆకృతులు ఉండడం మూలంగా వివాహ ప్రక్రియ ఆలస్యం చేయ

గలదని వాస్తు శాస్త్రం వివరించింది.

ఉత్తర వాయువ్యంలో మెట్లు వేస్తే దానికి సమాంతరంగా ఉత్తర ఈశాన్యంలో పోర్టికో వేసి ఈ పోర్టికో కింద ఈశాన్యంలో పిల్లర్ ఉండాలి.

తూర్పు ఆగ్నేయంలో మెట్లు వేస్తే తూర్పు ఈశాన్యంలో పోర్టికో వేసి దానికింద ఈశాన్యంలో పిల్లర్ ఉండాలి.



## ఈశాన్యంలో మెట్ల నిర్మాణం చేయవచ్చా?

ఈశాన్యంలో మెట్లు రోగకారణం, సర్వ వినాశ కారణం, కేన్సర్, గుండె జబ్బులకు కారణం అవుతాయి.

తూర్పు మధ్య, ఉత్తరం మధ్య మెట్లు ఇంట్లో భాదలను తెస్తాయి.

నైరుతిలో మెట్లు యాక్సిడెంట్లకు, రోగాలకు నిలయం.

ఈశాన్య దిక్కుగా మెట్లను నిర్మించేటప్పుడు గృహానికి తూర్పు, ఈశాన్యం లేదా ఉత్తర – ఈశాన్యాలవైపు నిర్మించుకోవచ్చు.

ఈశాన్యం వైపు నిర్మించే మెట్లు ప్రహరీ గోడకు సమీపంలో ఉండకూడదు.

ఇంటి లోపల ఈశాన్యంలో మెట్లు నిర్మించడంవలన ఈశాన్యం తెగి బరువైనందుకు పురోగతి స్తంభించడం జరుగుతుంది అంటారు.

ఇంటిలోపల నైఋతిలో మెట్లు నిర్మించుకుంటే కోరికోరి కష్టాలు తెచ్చుకొన్నట్లేనట.

ఇంటి వెలుపల పశ్చిమ నైఋతి మెట్ల ల్యాండింగ్ క్రింద గదులు వేయడం పల్లమై పెరిగిన నైఋతితో పురుషుని నిర్వీర్యం చేయగలదు అంటారు.

మెట్ల క్రింద బాత్రూమే కాదు కనీసం స్టోర్ రూమ్ కూడా ఉండరాదు, అసలు మెట్ల క్రింద ఏమి ఉండకూడదు. తెలిసి చేసిన, తెలియక చేసినా అది పూర్తి వాస్తు విరుద్ధం అవుతుంది. దాని వలన ప్రతికూలమైన ఫలితాలు ఉంటాయి.

మెట్లు ఇంటికి బయట వేయాలంటే.. ఇంటి నాలుగు మూలలు సుస్థిరంగా అలాగే ఉంచి వాటిని ఏ మూల కూడా కత్తిరించకుండానే బయటకు వేసుకోవాలి. ఇంటిమూల కట్ చేస్తే తప్ప మెట్లు రావు అన్న సంకట పరిస్థితి వచ్చినప్పుడు ఉత్తర వాయవ్యం కట్‌చేసి వేసుకోవచ్చు. అదికూడా ఇంటి ఉత్తర భాగం ముప్పైఆరు ఫీట్లు ఉన్నప్పుడు అందులో మూడో భాగం అంటే పన్నెండు ఫీట్లు వచ్చేలా చూసి అందులో అంత భాగమే ఇంటిని కట్‌చేసి ఉత్తరం అందుకు సమానంగా మెట్లు వేసు కోవచ్చు. చాలామంది అలా ఉత్తర వాయవ్యం కట్‌చేసి మెట్లు వేసు





కున్నప్పుడు ఆ భాగంలో ఇంటికి పడమర వాయవ్యంలో ద్వారంపెట్టి వదిలి వేస్తున్నారు. అది సరైన విధానం కాదు. ఆ నిర్మాణానికి ఉత్తరంలో తప్పక బాల్కనీ రావాల్సి ఉంటుంది. అప్పుడే ఇంటికి వాయవ్యం కటింగ్‌తో మెట్లు వచ్చి ఆ నిర్మాణానికి ఉత్తరం, ఉత్తర ఈశాన్య భాగాలు నిలబడి శాస్త్ర సమ్మతం అవుతుంది. ఇందుకు విరుద్ధంగా చేస్తే విరుద్ధ ఫలితాలే పొందుతారు.

## పెద్ద నిర్మాణాల విషయంలో మెట్ల నిర్మాణం

కళ్యాణ మండపం మొదలైన పెద్ద నిర్మాణాల విషయంలో తూర్పు లేదా ఉత్తర ముఖంగా మండపాన్ని నిర్మించాలి. వీధులను బట్టి కళ్యాణ మండపం నిర్మాణానికి రెండువైపులా మెట్లు రావాలి. అలాగ లిఫ్టులు కూడా పెట్టుకోవాలి అంటే ఆగ్నేయం లేదా వాయవ్యంలో ఏర్పాటు చేయాలి. రోడ్డు పడమర వైపు ఉన్నప్పుడు దానికి పడమర నైరుతిలో అలాగే ఉత్తరం వైపు వాయవ్యంలో మెట్లు, లిఫ్ట్ పెట్టుకోవచ్చు. దక్షిణం రోడ్డు ఉన్నప్పుడు దక్షిణ నైరుతిలో మెట్లు, లిఫ్ట్, అలాగే పశ్చిమ నైరుతిలో కూడా మెట్లు పెట్టవచ్చు. ఉత్తరం రోడ్డు వచ్చినట్లయితే పడమర నైరుతిలో ఉత్తర వాయవ్యంలో మెట్లు, లిఫ్ట్ పెట్టుకోవచ్చు. ఈశాన్యంలో ఎట్టి సందర్భంలోనూ మెట్లు లిఫ్ట్‌లు ఉండకూడదు.

# గోడల నిర్మాణం - వాస్తు

కొత్తగా నిర్మించిన గృహములలో దిక్కులు, మూలలను సరి చూసుకోవడంతో బాటు గోడలు వాటి ఆకృతులను కూడా పరీక్షించుకోవాలి. గృహం నిర్మించే క్రమంలో గోడల స్థానములను కూడా పరిగణలోకి తీసుకోవాలి.

ఇంటికి సంబంధించిన దక్షిణ దిశయందలి గోడ వెలుపలికి వంగిపోయి ఉంటే వ్యాధులు, మృత్యువు వెన్నంటి ఉంటుంది. అలాగే పై విధంగా పశ్చమ దిశలో గోడ బయటకు వంగి ఉంటే ధనహాని కలుగుతుంది. తూర్పు గోడ బయటకు వంగి ఉంటే అరెస్టులు తదితర భయాలు ఉంటాయి.

ఇంటిలోని ఆగ్నేయ మూలలో తూర్పు గోడ వెలుపలకు వంగి ఉంటే అగ్నిభయము, దక్షిణమునకు వంగితే ప్రాణభయము సంభవించే అవకాశం ఉంది. వాస్తుశాస్త్ర ప్రకారం గోడలను నిర్మిస్తే గృహంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయి.

ఇంటిలో గోడలు వెడల్పులు తగ్గించడంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. బీరువాని వుంచటానికి నైరుతిమూల గోడమందం తగ్గించకూడదు. దీనివలన నైరుతిమూల పెరిగినట్లవుతుంది. అలాగే తూర్పు ఆగ్నేయం గోడ మందం తగ్గించి అక్కడ వంట కోసం పొయ్యిని ఏర్పాటు చేయకూడదు. ఇలా గోడమందం కొన్నిచోట్ల తగ్గించడం వలన ఇంటి కొలతలతో తేడా వస్తుంది. అది మంచిది కాదు. గోడ మందాలు తగ్గించి అక్కడ అలమరలు ఏర్పాటు చేసుకోవచ్చు.

# ద్వారముల నిర్మాణం - వాస్తు



గృహ నిర్మాణంలో ద్వారాల అమరికకు సంబంధించి వాస్తు కొన్ని సూచనలు చేస్తోంది. గృహంలో నడిచేటప్పుడు కొన్ని దిశలవైపు నడక సాగించడం శుభ ఫలితాలను ఇస్తుందన్న కోణంలో వాస్తుశాస్త్రం ద్వారాల అమరిక ఎలా ఉండాలన్న విషయాన్ని సూచిస్తోంది.

గృహంలో ఉత్తర ఈశాన్యం నుండి, దక్షిణం వైపుకు, దక్షిణ ఆగ్నేయం నుండి ఉత్తర ఈశాన్యం వైపు నడక సాగించడం శుభ ఫలితాలను ఇస్తుందని వాస్తు చెబుతోంది. అలాగే తూర్పు ఈశాన్యం నుండి పడమర వాయువ్యం, పడమర వాయువ్యం నుండి తూర్పు ఈశాన్యం వైపుకు కూడా నడక సాగించడం మంచి ఫలితాలను ఇస్తుందని వాస్తు పేర్కొం టోంది.

దీనిప్రకారం అనుకూలమైన దిశల వారీగా ద్వారాలను అమర్చుకోవడం ఉత్తమమని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు. పై నియమాలనుబట్టి వాస్తు ప్రకారం ఉత్తర, దక్షిణ భాగాల మధ్యలో ద్వారాలను ఏర్పాటు చేసుకోవచ్చు. అలాగే తూర్పు, పడమర భాగాల మధ్యలో కూడా ద్వారాలను ఏర్పాటు చేయవచ్చు. పశ్చిమ, దక్షిణాలలో కూడా ఉచ్చ స్థానాలయిన పశ్చిమ వాయువ్యం, దక్షిణ ఆగ్నేయాలలో కూడా ద్వారాలను అమర్చవచ్చు. దీనివల్ల ఏ దోషం రాదని వాస్తు చెబుతోంది.



అదేసమయంలో ఒక చిన్న ఇంటికి ఒకే ద్వారాన్ని అమర్చవలసి వచ్చినప్పుడు తూర్పు ఈశాన్యంలోగానీ, ఉత్తర ఈశాన్యం లోగానీ నిర్మించాలి. ఉత్తర, దక్షిణ భాగాలలో మాత్రం అమర్చకూడదని వాస్తు చెబుతోంది. గృహానికి రెండు ద్వారాలు మాత్రమే ఏర్పాటు చేయవలసి వస్తే వాటిని తూర్పు ఈశాన్యం లో ఒకటి, ఉత్తర ఈశాన్యంలో మరొకటి నిర్మించుకోవాలి. అంతేగానీ ఒకటి తూర్పు, ఉత్తరాల్లో అమర్చి, రెండో దాన్ని పడమర, దక్షిణం భాగంలో అమర్చకూడదని వాస్తు పేర్కొంటోంది.

గృహాన్ని నిర్మించే సమయంలో సింహద్వారాన్ని ఏ విధంగా వాస్తు ప్రకారం నిర్మిస్తామో, అదే విధంగా ఇతర ద్వారాలను కూడా నిర్మించాలి.

గృహానికి ముందు భాగంలో ఉన్న పశ్చిమనైరుతి గదికి పైభాగంలో ద్వారము కలిగి ఉండుట ద్వారా ఆ ఇంట్లో శుభాలు జరుగుతాయి. క్రింద భాగములో ద్వారములను నిర్మించుట ద్వారా రోగము, మరణ ములు సంభవించును. గృహములోని ముందుభాగములో దక్షిణ ఆగ్నేయ గదికి ఎగువ భాగములో ద్వారం నిర్మించి ఉన్నట్టయితే ఇంట్లోని పిల్లలకు అశుభం.

గృహానికి బైట ఉండే ఉత్తర వాయువ్య గదికి పైభాగమున ద్వారము నిర్మించినచో ఆ ఇంట్లోని వారు చేసే మంచి పనులతో కీర్తి ప్రతిష్టలు లభించును. గృహమునకు ముందుభాగములో తూర్పు– ఈశాన్య గదికి పైభాగములో ద్వారమును నిర్మిస్తే సద్గుణాలు లభించడమే కాక భోగ



భాగ్యాలు కూడా కలుగుతాయని వాస్తు శాస్త్రం చెబుతోంది.

కాపురం చేయని పశ్చిమ ముఖ ద్వారమున్న కొట్లకు తూర్పుకు ద్వారం ఉండటం మంచిది. ఇంటికి తూర్పు ద్వారం లేకుంటే పురుషుల జీవి తాలకు తంట అని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

ఇంటికి ఉత్తర ద్వారం లేకుంటే స్త్రీలకు అగచాట్లు తప్పవని అంటారు.

శుభాన్ని కలిగించే "శుభ దిక్కులలో" మంచి ద్వారా సంఖ్య గల ఇంట్లో నివసించే వారికి మంచి ఫలితాలను ఇస్తాయి. శాస్త్రానికి బిన్నంగా ద్వారాలుంటే దానివల్ల అశాంతి జీవనాన్ని కలిగించే ఫలితాలను ఇస్తాయి అని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## శుభాన్ని కలిగించే ద్వారాల సంఖ్య

"రెండు" ద్వారములు(గుమ్మాలు)గల ఇల్లు చాలా శ్రేష్టము. దీనివలన శ్రేష్టమైన జీవన అభివృద్ధి కలుగుతుంది.

"నాలుగు" ద్వారాలు ఉన్న గృహంలో ఆయువు, ఆరోగ్యం, కృషికి లాభము, సమాజంలో గౌరవాన్ని కలిగిస్తుంది.

"ఆరు" ద్వారాలున్న ఇంట్లో ఐశ్వర్యము, పుత్ర వృద్ధి, శ్రేయస్సు కలిగిస్తుంది.



"ఎనిమిది" ద్వారములు ఉన్న గృహములో సకల భోగభాగ్యములు, అష్టైశ్వర్యములను కలిగిస్తుంది.

"పన్నెండు" ద్వారములు గల ఇల్లు ఉద్యోగ, వ్యాపారములలో వృద్ధిని, కీర్తిని కలిగిస్తుంది.

"పద్నాలుగు" ద్వారాలు ఉన్న ఇల్లు ధన సంపద, కుటుంబ వృద్ధిని కలిగిస్తుంది.

"పదహారు" ద్వారములు గల గృహములో అన్నింటా లాభములు, అధికారమును, జీవనంలో లాభాలను కలిగిస్తుంది.

## కీడును కలిగించే సంఖ్య గల ద్వారములు

"మూడు" ద్వారములు ఉన్న గృహము వలన శత్రువుల వలన బాధలు, అపనిందల పాలు చేస్తుంది, అధిక ఖర్చులు ఉంటాయి.

"ఐదు" ద్వారములు గల ఇల్లు సంతానానికి సంబంధించిన పీడలు, రోగ బాధలు, శత్రువుల నుండి బాధలు కలిగిస్తుంది.

"ఏడు" గుమ్మాలు ఉన్న గృహములో మరణము, జీవిత భాగస్వామి వ్యభిచారము, అధిక కష్టములను కలిగిస్తుంది అని అంటారు.

"తొమ్మిది" ద్వారములు ఉన్న గృహము శరీర పీడను కలిగించి యజమానికి నష్టాన్ని కలిగిస్తుంది.

"పది" గుమ్మాలు ఉన్న ఇల్లు కష్టనష్టాలను కలిగిస్తుంది,ఆ ఇంటికి దొంగల వలన భయం ఉంటుంది.



"పదకొండు" ద్వారాలు కలిగి ఉన్న ఇల్లు వలన ఫలితం అష్టకష్టములు కలిగిస్తుంది. భార్య వ్యభిచారము చేసేలా చేస్తుంది అని అంటారు.

"పదమూడు"ద్వారాలు ఉన్న గృహము వలన ఫలితం మరణ ప్రమాదములు మరియు అనేక కష్టనష్టాలను కలిగిస్తుంది.

"పదిహేను" ద్వారములు ఉన్న గృహము అనేక కష్టాలు, బాధలు, అశాంతి, అధిక ఖర్చులను కలిగిస్తుంది.

ముఖ్యంగా గృహమునకు ద్వారాల సంఖ్య మరియు గుమ్మాలు ఉండే దిక్కు, దిశ, కొలతలు అనేవి చాలా ప్రధానమైన విషయముగా భావించాలి.

వాస్తురీత్యా సూచించిన సరియైన గుమ్మాల సంఖ్య ఉన్నట్టయితే ఆ ఇంట్లో నివసించే వారు ఆరోగ్యంగా, అన్యోన్యంగా ఉంటూ, ఒకరి కొకరు సహకరించుకుని ఆనందమయంగా దిన దిన ప్రవర్ధమానంగా ఎదుగుతూ ఉంటారు.

శాస్త్రానికి భిన్నంగా గుమ్మాల సంఖ్య ఉన్నట్లయితే ఆ కుటుంబంలో కలతలు, కలహాలు, అనారోగ్యాలు, ఇతర అనేక కష్టనష్టాలను కలిగి స్తుంది అని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

తూర్పు ఆగ్నేయము, ఆగ్నేయ ద్వారములను వెంటనే తొలగించి గోడ కట్టుకోవాలి. దక్షిణ ఆగ్నేయములో ద్వారముండటం ఏమాత్రం తప్పు కాదు. అయితే పశ్చిమ వాయువ్యంలో, దక్షిణ ఆగ్నేయములో



రెండు ద్వారములు ఉండటం మంచిది కాదు. ఇలా ఉంటే ఏదో ఒక ద్వారమును మాత్రమే వాడాలని వాస్తు నిపుణులు అంటున్నారు.

బయటకు కనబడే విధంగా మూడు ద్వారాలు ఉండటం వలన ఒక ద్వారం నీచంలో పడుతుంది. కనుక ఇలా నీచ స్థానంలో ద్వారం ఉండటం అనేది మంచిది కాదు. రెండు ద్వారాలు పెట్టినప్పుడు కూడా ఉచ్ఛనీచాలు లెక్కలోకి తీసుకోవాలి. ద్వారాలు నిర్ణయించడంలో ఉచ్ఛ నీచాలు మాత్రమే ముఖ్యం. సంఖ్య కాదని గమనించాలి.

ఉచ్ఛ స్థానంలో ద్వారం ఉండాలి అనే విషయాన్ని ద్వారాల స్థాన నిర్ణయం అయ్యేవరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదు.

ఫ్యాక్టరీ యొక్క తూర్పు, ఉత్తరం లేదా ఈశాన్యం, దక్షిణ, ఆగ్నేయం వైపు ప్రధాన రహదారులు రెండు వైపులా విస్తృత ద్వారాలతో ఉండటం మంచిది.

ఫ్యాక్టరీ యొక్క గార్డ్ రూమ్ తూర్పు గేటు యొక్క ఆగ్నేయ వైపు, ఉత్తర ద్వారం యొక్క వాయువ్య దిశలో ఉండాలి.

## ద్వారాలు లేదా గేట్ల సంఖ్య

ద్వారాలు, లేదా గేట్లు సరి సంఖ్యలో ఉండాలి, ఐతే 1 ఉండవచ్చును. అనగా 1, 2, 4, 6 ఇలా ఉండాలి. అయితే 0 తో అంతమయ్యే



సంఖ్యతో ఉండరాదు.

వరుసగా మూడు ద్వారాలుండకూడదు.

వరుసగా నాలుగు ద్వారాలు అమర్చ వచ్చును. ద్వారాన్ని పూర్తిగా గోడకు గాని పిల్లరుకు గాని ఆనించి నిర్మించకూడదు. తక్కువకు తక్కువ నాలుగైదు అంగుళాలైన ఎడం ఉండవలెను.

ప్రధాన గృహములోని ద్వారాల సంఖ్యయే ఆ గృహము యొక్క ద్వారాల సంఖ్య గాని కాంపౌండులోని ఇతర గదులవి దానిలో కలియవు. బయట కాంపౌండు లోపల వేరుగా నిర్మించిన వాని ద్వారాల సంఖ్య వేరుగా లెక్కించవలెను.

ద్వారాల సంఖ్య కన్న- ద్వారాల స్థానం ముఖ్యం. ఇంటిలోని ద్వారాల సంఖ్యకు ఆ ఇంటిలోని "కమానులు గాని", గ్రిల్ తలుపులు గాని లెక్కలోకి తీసుకొనగూడదు. ఇంటి పైకప్పును తాకకుండ వుండే తలుపులు అనగా లెట్రిన్స్ బాత్రూమ్స్ తలుపులు పైకప్పుకు తాకవు. కావున వాటిని లెక్కలోకి తీసుకొనకూడదు.

సాధారణముగా గృహస్తులు పూజాగదులు నిర్మించునపుడు ఒక మూలన దానిని ప్రత్యేకముగా చిన్నగదిగా నిర్మించి దాని ద్వారము పైకప్పును తాకని రీతిగా ఏర్పాటు చేయుదురు. కనుక అది కూడ లెక్కలోనికి రాదు.

ద్వారములుంచునపుడు ద్వారమునకు ఎదురుగా ద్వారము యుం చుట మంచిది. ఏ కారణము చేతనైనను పారు తప్పించి యుంచవలసి వచ్చిన, పారు తప్పి ఈశాన్యమున యుండవలెను గాని, ఆగ్నేయమునకు గాని, నైరుతికిగాని, వాయవ్యమునకు గాని యుండకూడదు. అనగా పారు తప్పించి ద్వారములు యుంచవలసి వచ్చినపుడు ఎంత ఉచ్చము లోనికి పెట్టినను పెట్టవచ్చునుగాని, నీచములో యుంచకూడదు.

గృహమునకు ఎక్కడను మూడు ద్వారములుంచకూడదు. మరి ఈశాన్య గదికి మూడు ద్వారములుండకూడదు. ఇంటికి బహిఃప్రదేశమున తూర్పు ఆగ్నేయములో గదికి నీచమైయిన స్థానములో ద్వారమంచిన ఆర్థిక కలుగును.

గదిలోనికి ఉచ్ఛమైన శుభము కలుగును. ప్రహరీ గోడలకు గుమ్మ ములు సాధ్యమైనంతవరకు తూర్పు, ఉత్తరములకే యుంచవలెను. అనగా తూర్పు, ఉత్తరపు గోడలలో ద్వారాలుంచుట మంచిది. దక్షిణ, పశ్చిమ గోడలయందు కూడ గుమ్మములుంచవచ్చును. కాని అవి గోడలకు మధ్యయందు ఉంచవలెను.



# కిటికీల అమరిక - వాస్తు



కొత్తగా నిర్మించే గృహంలో కిటికీల అమరిక ఓ ప్రధానాంశం. ఎందుకంటే కిటికీల ద్వారానే గృహంలోకి గాలి వెలుతురులు ప్రవేశిస్తాయి కాబట్టి. ఈ కిటికీల అమరికలో కూడా వాస్తు పరిజ్ఞానం చాలా అవసరం.

ఇంటికి ముఖద్వారం, ప్రహరీ గేటులు ఎంత ముఖ్యమో కిటికీలు కూడా అంతే ముఖ్యం. ఇంటి సైజు, గదుల సంఖ్యను బట్టి కిటికీలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది.

వాస్తు రీత్యా కిటికీలను ఎలా అమర్చాలో వాస్తుశాస్త్రం వివరంగానే చెబుతుంది. ఉత్తరం వైపు ముఖం ఈశాన్య ద్వారం ఉన్నట్టైతే, దానికి పడమర దిశగా కిటికీలను అమర్చాలి. అలాగే గృహంలో తూర్పు వైపు ముఖం ఉన్న ఈశాన్య ద్వారమో, పడమర వైపు ముఖం ఉన్న వాయువ్య ద్వారమో ఉన్నట్టైతే వాటికి దక్షిణం వైపు కిటికీలను అమర్చాలి.

అలాగే దక్షిణం వైపు ముఖం ఉన్న ఆగ్నేయ ద్వారం ఉన్నట్టైతే కూడా ఆ ద్వారానికి దక్షిణం వైపున కిటికీలను అమర్చుకోవాలని వాస్తు విజ్ఞానులు చెబుతున్నారు.

తలుపులు,కిటికీలు ఎప్పుడూ సరిసంఖ్యలో మాత్రమే ఉండాలి.

తలుపులు, కిటికీలు ఏర్పాటు చేసుకునే సమయంలో క్రాస్ వెంటి



లేషన్ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. అంటే ఒక దానికొకటి ఎదురు బొదురుగా ఉండేలా జాగ్రత్త వహించాలి.

కిటికీలు వెడల్పు విషయంలో తేడాలున్నా ఎత్తు విషయంలో ఒకేలా ఉండేలా జాగ్రత్త వహించాలి.

కిటికీలు ఎక్కడైనా ఏర్పాటు చేయవచ్చును. సాధ్యమైనంత వరకు ద్వారాల ఎదురుగా కిటికీలు వచ్చేటట్లుగా ఏర్పాటు చేయాలి.

## నైఋతిలో కిటికీలు ఉండకూడదా?

నైఋతిలో కిటికీలు ఉండరాదు. అలా వుంటే ప్రభుత్వ పన్నుల బాధలు ఉంటాయి. స్పండిలైటిసిస్, నడుంనొప్పి వంటి జబ్బులు ఉంటాయి అని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కిటికీల సంఖ్య 1, 2, 4, 6 ఇలా సరి సంఖ్యలో ఉండాలి.

ఇంటికి గాజు కిటికీ తలుపులు వుంటే అవి ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేట్టు చూసుకోవాలి. మురికిగా ఉన్న అద్దపు తలుపులు సంపదను లోనికి రానివ్వవట. కిటికీకి క్రిస్టల్స్ వేలాడదీయడం వల్ల శక్తి చురుకుగా ప్రవహిస్తుంది. సూర్యకిరణాలు వాటిని తాకినపుడు అవి రంగు రంగుల అద్భుత ఇంద్రధనస్సులను సృష్టిస్తాయి. నేరుగా సూర్యకిరణాలు ప్రసరించే కిటికీని ఎంచుకుని అక్క డ ఒక క్రిస్టల్‌ను వేలాడదీస్తే మీ కెరీర్ వృద్ధికి



అది దోహదం చేస్తుందంటున్నారు.

గృహంలోకి గాలి వెలుతురు పుష్కలంగా రావాలంటే అవసరమైనన్ని కిటికీలు ఉండాలి. కిటికీల కొలతలు కూడా ద్వారాల కొలతలలాగానే వెడల్పు కంటే ఎత్తు ఎక్కువగా ఉండేటట్లు చూసుకోవాలి. ఇంటిలోని ప్రతి గదికి ద్వారం ఎలా తప్పనిసరో అదేవిధంగా ప్రతి గదికి కిటికీ కూడా అంతే ముఖ్యమని వాస్తు నిపుణులు అంటున్నారు.

దక్షిణ దిశలో ఉన్న కిటికీల మొత్తం వైశాల్యం కంటే, ఉత్తర దిశలో ఉన్న కిటికీల మొత్తం వైశాల్యం ఎక్కువగా ఉండాలి. అదేవిధంగా పశ్చిమ దిశలో ఉన్న కిటికీల మొత్తం వైశాల్యం కంటే, తూర్పు దిశలో ఉన్న కిటికీల వైశాల్యం ఎక్కువగా ఉండాలి. ఇలా అమర్చిన కిటీకీల ద్వారా శుభ ఫలితాలుంటాయని వాస్తుశాస్త్రం చెబుతోంది.

## ఈశాన్యంలోని కిటికీలకు అద్దాలు ఉండకూడదా?

కిటికీ తలుపులకి అద్దాలు పెట్టడం మంచిదే. అయితే ఈశాన్యంలో ఉన్న కిటికీలకు అద్దాలు పెట్టకూడదు. ఆ దిశ నుంచి వచ్చే ఉపయోగకరమైన కాంతి కిరణాలను, రేడియేషన్లను అద్దాలు అడ్డుకుంటాయని వాస్తు నిపుణులు అంటున్నారు.

కిటికీలు సింహద్వారానికి ఇరువైపులా వచ్చేలా చూసుకోవాలి. ఇది కచ్చితమైన నియమం. మిగిలిన కిటికీలను కూడా ద్వారం టాప్ లెవెల్,



కిటికీల టాప్ లెవెల్‌కు సరిసమానంగా ఉండేలా చూసుకోవడం మంచిది.

సరి సంఖ్యలో మాత్రమే వాస్తు శాస్త్రం ప్రకారంగా ఇంటికి గుమ్మాలు, కిటికీలు వుండాలి. చాలా మంది అపోహ ఏమిటంటే చివర సున్నా వుండే సంఖ్య 10, 20 అలా వుండకూడదని అనుకొంటారు నిజానికి వాస్తు శాస్త్రం ప్రకారం సరి సంఖ్యలో ఉంటే సరిపోతుంది తప్ప చివర సున్నా వుండే సంఖ్య వుండకూడదని ఎక్కడా లేదు.

నైరుతి గదిలో పశ్చిమ వాయువ్యంలో లేక దక్షిణ ఆగ్నేయంలో ఎక్కడ వీలైతే అక్కడ కిటికీ పెట్టుకోవచ్చు. అవసరం అనుకుంటే రెండు చోట్లా పెట్టుకున్నా అభ్యంతరం లేదు గానీ చిన్న సైజులో ఉండేలా చూసుకోవాలి.

ఇంటి నైఋతి గదిలో నైరుతి మూలన ఎట్టి పరిస్థితిలో కిటికీలు పనికిరావు. ఒకవేళ తప్పని పరిస్థితిలో అక్కడ కిటికీ పెట్టాల్సి వస్తే ఇంటి ఈశాన్య మూల గదిలో ఈశాన్యాన కూడా తప్పక పెద్ద సైజు కిటికీ పెట్టాల్సిందే.

ఇంటి దక్షిణ, పశ్చిమ గదుల్లో కూడా కిటికీలు పెట్టుకోవచ్చు గానీ చిన్న సైజులో మాత్రమే ఉండాలి.

# పశ్చిమ వాయువ్యాన కిటికీ



వాయువ్య గదిలో పశ్చిమ వాయువ్యాన కిటికీ వస్తే చాలా మంచిది. ఇంటి ఉత్తర, తూర్పు, ఈశాన్యపు గదులకు ఎన్ని వీలయితే అన్ని పెద్ద సైజు కిటికీలు పెట్టుకోవచ్చు. ఈ విషయంలో సంఖ్య పట్టింపు లేదు.

ఇంటి ఆగ్నేయ గదిలో దక్షిణ ఆగ్నేయాన కిటికీ పెట్టుకోవటం మంచిది.

వాస్తు ప్రకారం సాధారణంగా టేకు వంటి ఉత్తమ జాతి కలపతో చేసిన కిటికీలు మంచివి. అయితే ఇప్పటి రోజుల్లో అది ఖరీదైన వ్యవహారం కావటంతో అల్యూమినియం, ఉక్కు, పాలిమర్ ఆధారిత కిటికీలు వాడు తున్నారు. అయితే ఇది దోషమేమీ కాదు.

సింహద్వారం, కిటికీ కలిసి ఉన్నందున నష్టమేమీ లేదు.

రాత్రిపూట మినహా పగలంతా ఇంటిలోపలికి వెలుతురును ప్రసరింపజేసే, కిటికీలు, ద్వారాలను తెరిచే వుంచాలంటున్నారు.

సింహద్వారం ప్రక్కన తప్పనిసరిగా కిటికీ ఉండాలి. కిటికీ లేకుండా సింహద్వారం ఉండకూడదు. డోర్ కనుక మధ్యలో ఉంటే ఈ డోర్‌కు ఇరు వైపులా తప్పనిసరిగా కిటికీలు ఉండాలి.



దర్వాజలు కిటికీలు ఒకే రకమైన కలప తో చేయించుట మంచిది. లేదా 2 రకాలైన కలపతో అయినా ఫరవాలేదు. అంతేకాని 2 రకాలకన్నా ఎక్కువ జాతితో కలప ఉండకూడదు.

మెట్లకు ఎదురుగా కిటికీ ఉండకూడదు అనే నియమం అవసరం లేదు. ఎదురుగా మెట్లు వచ్చినా కిటికీ పెట్టుకోవచ్చు. మెట్లు ఇంట్లోకి వచ్చినప్పుడు మెట్లకు ఎదురుగా లైట్ రావడానికి లాండింగ్ పైన రెండువైపులా కిటికీలు పెట్టొచ్చు. (రెండు రేజర్స్‌కి ఎదురుగా) డేలైట్ కోసం అది అవసరం కూడా. ఇల్లు ఆహ్లాదంగా ఉండటం, ఇంటి గదుల విభజన చక్కగా జరుగడం అలాగే ఇంట్లో మంచి వాతావరణం ఏర్పరచుకోవడానికి కిటికీలకు వెంటిలేటర్లు బిగించడం విషయంలో సంకోచం అవసరము లేదు అని వాస్తు నిపుణులు అంటున్నారు.

## కిటికీలు - ఆరోగ్యం

తూర్పు నుంచి వచ్చే గాలి శరీరాన్ని తాకిన వెంటనే మధురానుభూతి కలుగుతుంది. అందుకే తూర్పు దిక్కున అధికంగా ద్వారాలు, కిటికీలు ఏర్పాటు చేయాలి అనేది వాస్తుశాస్త్రం చెబుతోంది. అలాగే తూర్పు నుంచి వీచే గాలి వల్ల ఎక్కువ దాహం వేస్తుంది. అందుకే తూర్పున నీటిని అందుబాటులో ఉంచుకోవడం శ్రేయస్కరం అన్నారు.



పశ్చిమ దిశ నుంచి వీచు గాలి శరీరానికి వేడిని కలుగ జేస్తుంది. అందుకే పశ్చిమాన కిటికీల సంఖ్య, ద్వారాల సంఖ్య ను కుదించారు.

ఉత్తరం నుంచి వీచే గాలి చల్లగా ఉంటుంది. ఇది శరీరంలోని ప్రతి భాగాన్ని తాకినప్పుడు శరీరపుష్టిని కలుగజేస్తుంది. అందుకే ఉత్తరంలో ఎక్కువగా కిటికీలు, ద్వారాలు ఉండాలని సూచించారు.

దక్షిణం నుంచి వీచే గాలి వాత, పిత్త, కఫ దోషాలను హరించి వేస్తోంది. దక్షిణం నుంచి వీచే గాలి ఆరోగ్యాన్ని కలుగజేస్తుంది. నేటి ఆధునిక వాస్తు సిద్ధాంతులు పడకగదులు, మూలలను ఆధారము చేసుకొని గృహ నిర్మాణానికి ప్రోత్సహిస్తున్నారు. ఇది శాస్త్ర విరుద్ధం. పడక గదిలో మూలకు మంచాలు వేయడం సరికాదు.

ఆగ్నేయం నుంచి వీచే గాలి జిగటగా అంటే బంకగా ఉంటుంది. వంటగదిలో ఎంత ఆధునిక పరికరాలను ఉపయోగించి వంట చేసినా వారి శరీరం చెమటగా, బంకగా ఉంటుంది. అందుకే స్త్రీలు ఆగ్నేయ దిశలో ఉన్న వంటగదిలో వంట చేసిన తర్వాత స్నానం చేయాలంటారు.



ఆగ్నేయం నుంచి వీచే గాలి నేత్రాలకు మంచిది. రోజు 10 నిమిషాలు గృహంలో..



నేత్రాలు తెరిచి ఉంచి ఆగ్నేయం దిశ నుంచి వీచే గాలిని ఆస్వాదిస్తే కంటి సంబంధిత జబ్బులు దూరం అవుతాయి. నైరుతి గాలి తాపాన్ని, కోపాన్ని, రోగాలను కలుగజేస్తుంది. కాబట్టి నైరుతి మూలలో కిటికీలు ఉంచకూడదు.

వాయువ్య గాలి దాహాన్ని కలుగజేస్తుంది. అందుకే ఆ ప్రాంతంలో నీరు నిల్వ ఉంచమన్నారు. అలాగే వాయువ్య గాలి పైత్యాన్ని తగ్గిస్తుంది. శరీరం మీద దురదలు ఉన్నవారు వాయవ్య గాలిని ఆస్వాదిస్తే ఫలితం ఉంటుంది.

ఈశాన్య గాలి మధురంగా ఉంటుంది కానీ నేత్ర రోగాలను కలుగజేస్తుంది. అందుకే ఈశాన్యంలో ఎక్కువగా సంచరించే వారికి కళ్లజోడు ఉంటుంది. అదే ఆగ్నేయంలో సంచరించే వారికి కళ్లద్దాల అవసరం తక్కువ అని వాస్తునిపుణుల భావన.

## వెంటిలేటర్లు



వెంటిలేటర్ల విషయానికి వస్తే... అన్ని ప్రాంతాలలోనూ సిమెంటుతో చేసిన వెంటిలేటర్లను వాడటం పరిపాటి. రాత్రి సమయంలో తలుపులు, కిటికీలు మూసి ఉన్నప్పటికీ గదిలోని చెడు గాలులు బయటకు పోవటానికి వెంటిలేటర్లు తప్పనిసరిగా ఉండాలి. ప్రతి గదికి కనీసం రెండు వెంటిలేటర్లు ఉండేలా చూసుకోవాలి.

# బాల్కని - వాస్తు

వాస్తు ప్రకారం, ఇంటి మొత్తం శక్తిని సమతుల్యం చేయడంలో బాల్కనీలు, వరండా మరియు పైకప్పు వంటి ప్రాంతాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. తప్పు దిశలో బాల్కనీని కలిగి ఉండటంవలన దాని దుష్ఫలితాలు మిగిలిన ఇంటికి కూడా వ్యాపిస్తాయి.

బాల్కనీ ఎటు ఏర్పాటు చేయాలి, ఏ విధంగా ఉండాలి అనే దానికి ఒక నియమం ఉంది. తూర్పువైపు విశాలమైన వాతావరణాన్ని ఇవ్వడానికి సానుకూలంగా ఉంటాయి. పడమర వైపు బాల్కనీ కన్నా తూర్పు వైపు ఎక్కువ ఉండేలా బాల్కనీ ఏర్పాటు చేసుకోవాలి.

కేవలం నైరుతి గదికి మాత్రమే పశ్చిమంలోనూ దక్షిణంలోనూ బాల్కనీ ఏర్పాటు చేసుకుని అక్కడ ఒక ద్వారం పెట్టుకొని ఆ బాల్కనీలో కూర్చోవడం సరైనది కాదని వాస్తు నిపుణులు అంటున్నారు.

పడక గదులకు బాల్కనీలు నిర్మించుకునే విషయంలో చాలా జాగ్రత్త వహించాలని వాస్తు నిపుణులు సలహా ఇస్తున్నారు. బయట ఉన్న సుందర






దృశ్యాలను చూడడం కోసం ఈ ఆధునిక నిర్మాణాల విధానంలో చాలా మంది బాల్కనీలు పడక గదులకు ఏర్పాటు చేసి, ఆ బాల్కనీలో కూర్చుని సమయం గడిపేందుకు చూపుతుంటారు. కానీ వాటివల్ల వాస్తుపరమైన దోషాలు వస్తున్నాయి.

బాల్కనీ ఇంటిలోని సభ్యులు అందరూ వెళ్లడానికి అనుకూలంగా వుండాలి. అప్పుడు తూర్పు, ఉత్తరాలలో మంచి బాల్కనీలు హాలుతో సంబంధం కలిగినట్లుగా నిర్మించుకోవచ్చు. ప్రత్యేకంగా వాయవ్యం గదికి బాల్కనీ రావాలి అంటే పడమర వైపు మాత్రమే బాల్కనీ బయటకు తీసు కొని కట్టుకోవచ్చు.

అయితే ఇంటికి తప్పనిసరిగా తూర్పు బాల్కనీ ఉండాలి. లేదా పడమర గదిని తగ్గించి బాల్కనీ కట్టుకోవచ్చు.

ఎట్టి పరిస్థితిలో వాయవ్యం గదికి ఉత్తరంలో బాల్కనీ వుండకూడదు.

ఇంటికి దక్షిణం బాల్కనీ ఉన్నప్పుడు దానిని మూయాల్సిన అవసరం లేదు. ఇంట్లోకి గాలి వెలుతురు వచ్చే మార్గాలను అనవసరంగా మూయ కూడదు. గ్రిల్ వేసుకోవచ్చు. దానివల్ల ఇంట్లోకి వెలుగు వస్తుంది, రక్షణగా



కూడా ఉంటుంది. దక్షిణం మొత్తం మూయాలనుకుంటే గ్రిల్ మాత్రమే వేయాలి. గోడ కట్టి మూయకూడదు. ఇల్లు పెరగడం కోసం దక్షిణం మూయడం చేయవద్దు. కేవలం కోతులు లాంటి జంతువులు, పక్షులు మొదలైనవి రాకుండా లేదా సెక్యూరిటీ కొరకు అయితే గ్రిల్ వేయడం తప్పుకాదు. దక్షిణం గ్రిల్ వేస్తే పడమర కూడా గ్రిల్ వేయాల్సి వస్తుంది. దక్షిణం ఓపెన్ మీకు సమస్య అయినప్పుడు పడమర కూడా అంతే అవుతుంది.

బాల్కనీలకు ఉత్తరం నుండి ఈశాన్య మరియు తూర్పు దిశను సానుకూల దిశగా పేర్కొంటారు. దక్షిణ మరియు నైరుతిని బాల్కనీలను నిర్మించడానికి ప్రతికూల దిశలుగా పరిగణిస్తారు.

బాల్కనీల స్థానాన్ని బట్టి ఇంటికి మెరిట్లు కూడా ఇస్తారు. ఫ్లాట్లలో ఉత్తరం నుండి ఈశాన్యానికి లేదా ఈశాన్య నుండి తూర్పుకు బాల్కనీలు ఉంటే అది ఉత్తమమైన ఫ్లాట్‌గా పరిగణించబడుతుంది మరియు పశ్చిమాన బాల్కనీలు కలిగి ఉన్నవి మధ్యస్థమైనవి. దక్షిణ మరియు నైరుతి వైపు బాల్కనీలు ఉన్న ఫ్లాట్లను నాసిరకం నాణ్యమైనవిగా భావిస్తారు.

బాల్కనీ పైకప్పులు ఎల్లప్పుడూ ఉత్తరం లేదా తూర్పు వైపు వాలుగా ఉండాలి కాని ఎప్పుడూ దక్షిణ మరియు పడమర వైపు ఉండకూడదు.

చిన్న మొక్కలు, పొదలు మరియు కాలానుగుణ పుష్పించే మొక్కలతో



పాటు తులసి మొక్కను బాల్కనీలోని ఈశాన్య మండలంలో ఉంచాలి. అవివృద్ధి చెందడానికి సూర్యరశ్మి అవసరం కదా.

నైరుతి బాల్కనీ యొక్క దక్షిణ మరియు పశ్చిమ మూలల్లో భారీ ఫర్నిచర్ మరియు సీటింగ్ ఉంచాలి.

స్లైడింగ్ కిటికీలతో కూడిన నైరుతి వైపు ఉన్న బాల్కనీలు మంచిది.

బాల్కనీలు ఎప్పుడూ చదరపు మరియు దీర్ఘచతురస్ర ఆకారంలో ఉండాలి. బాల్కనీలు గుండ్రంగా ఉండకూడదు మరియు గోడలు ఎల్లప్పుడూ తొంభై డిగ్రీల వద్ద కలుసుకోవాలి.

ఇంటి తూర్పు లేదా ఉత్తర భాగంలో బాల్కనీలు నిర్మించాలి మరియు దక్షిణ మరియు పడమర వైపు నివారించాలి.

ఒక బాల్కనీని దక్షిణ దిశలో నిర్మిస్తే, ఉత్తరాన ఒకటి ఉండడం చాలా అవసరం, మరియు పశ్చిమాన బాల్కనీ నిర్మించబడి ఉంటే తూర్పున మరో బాల్కనీ కలిగి ఉండటం చాలా అవసరం.

ఉత్తర మరియు తూర్పు వైపు బాల్కనీలు నిర్మించినట్లయితే దక్షిణ మరియు పడమర వైపున ఉన్న బాల్కనీల కంటే కంటే పెద్దవిగా ఉండాలి.

దక్షిణ దిశగా బాల్కనీలు ఉన్నచో కోర్టు తగాదాలు మరియు అగ్ని ప్రమాదాలకు అవకాశం ఉన్నది అని వాస్తు నిపుణుల భావన.

# ఇంటికప్పు - వాస్తు



గృహానికి పైన వేసే కప్పుకు సంబంధించి కూడా వాస్తు శాస్త్రం వివిధ రకాలైన జాగ్రత్తలను సూచించింది. వాస్తు శాస్త్రం ప్రకారం గృహానికి వేసే కప్పు విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ఆ గృహం అన్ని రకాల సంతోషాలతో విలసిల్లుతుంది. గృహానికి వేసే కప్పుకు సంబంధించి వాస్తుశాస్త్రం ప్రకారం క్రింది జాగ్రత్తలు పాటించాలి.

ఇంటి ముఖద్వారానికి ఎలాంటి గోడలు లేకుండా చూసుకోవడం. అలాగే ఇంటికి ఎదురుగా మరో ఇంటి పైకప్పు ఉండటం వంటివి ఉండ కుండా చూసుకోవడం మంచిది. అలాగే ఓ ఖాళీ స్థలంలో గృహం నిర్మించినా, నిర్మించక పోయినా తూర్పు గోడను ఆనుకుని తూర్పు భాగంలో ఎలాంటి కట్టడమైనా నిర్మించి, దానిపై కప్పు వేయకూడదు. దీనివల్ల ఆ ఇంటిలో ఉండే పురుష సంతానం వక్ర మార్గంలో నడుచుకుంటారు.

అలాగే పశ్చిమ గోడను ఆనుకుని ఎలాంటి కట్టడం గోడనైనా నిర్మించుకోవచ్చు. ఈ దిశను వరుణ దేవుని స్థానంగా పేర్కొంటారు. అందువల్ల పాడి పంటలకు మేలు చేకూరుతుంది. ముఖ్యంగా ఈ భాగంలో పశువుల పాకనుగానీ, ధాన్యపు గదులను గానీ నిర్మించు కోవడంవల్ల కలిసివస్తుంది. దీనివల్ల మంచి ధనాదాయం సమకూరుతుంది. అయితే ఈ కట్టడంపై



వేసే కప్పు తూర్పువాలుగా ఉండేలా జాగ్రత్తవహించాలి. లేకుంటే స్త్రీలకు అనారోగ్య, ఇతర సమస్యలు కలిగే అవకాశముంది.

వీటితోపాటు ఉత్తర భాగంలో ఓ కట్టడాన్ని నిర్మించి దానిపై కప్పు వేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎందుకంటే ఇది కుబేర స్థానం కాబట్టి దీనిని కప్పి ఉంచడం వల్ల వచ్చే సిరి సంపదలు కోల్పోతామని వాస్తుశాస్త్రం చెపుతోంది. దీనివల్ల ధనరాబడి తగ్గి అష్టకష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక దక్షిణభాగంలో ఏదో ఓ కట్టడాన్ని నిర్మించి దానిపై మూత వేసి ఉంచడం మంచిది. ఎందుకంటే ఇది యమధర్మరాజు స్థానంగా పేర్కొంటారు.

దీనివల్ల ఇంటిలో నివశించే వారికి ఆయురారోగ్యాలు కలుగడమే కాకుండా ఆ కుటుంబం సుఖ శాంతులతో వర్థిల్లుతుంది. ఈ కట్టడంపై వేసే కప్పు తప్పనిసరింగా తూర్పు లేదా ఉత్తరం వైపు వాలుగా ఉండే విధంగా చూసుకోవాలి. పైన చెప్పిన విధంగా గృహానికి సంబంధించిన కప్పు విషయంలో జాగ్రత్తలు పాటిస్తే సదరు గృహంలో ఎలాంటి కష్టాలు ఎదురుకాకుండా నిత్యం సంతోషం వెల్లివిరుస్తుంది.

ఇల్లు కట్టుకొని పైన కూడా ఒక అంతస్తు వేద్దామని కొందరు మొదలుపెడతారు. ఆర్థిక కారణాల వలన పిల్లర్లు మాత్రమేవేసి కప్పు వేయకుండా వదిలేస్తారు. కానీ ఇది వాస్తు విరుద్ధమైన పని. ఇదిస్తంభ



దోషానికి దారితీస్తుంది. దీని వల్ల ఇంటిల్లిపాదీ ఎప్పుడూ ఎదో ఒక అనారోగ్యంతో బాధపడతారు. ఏ పనీ అను కున్నట్లు పూర్తికాక పోవటమే గాక తరచూ వాయిదా పడు తుంటుంది.

కార్యాలయం పై కప్పు ఎగుడు దిగుడుగా గాక అన్ని దిక్కుల్లో సరిసమాన ఎత్తులో ఉండాలి. ఒకవేళ కప్పు తూర్పు లేదా ఉత్తరం వైపు ఎత్తుగా ఉంటే ఆ కార్యాలయం ఎప్పుడూ అప్పులతో సతమతం అవు తుంది. డబ్బు వచ్చినా నిలవదు.

బాల్కనీ పైకప్పు ఎల్లప్పుడూ ఉత్తర లేదా తూర్పు దిశ వైపు వాలుగా ఉండాలి మరియు ఎప్పుడూ దక్షిణ లేదా పడమర వైపు ఉండాలి. ప్రధాన భవనం పైకప్పు కంటే బాల్కనీ పైకప్పు ఎత్తు తక్కువగా ఉండాలని వాస్తు నిపుణులు అంటున్నారు. అలాగే, బాల్కనీ పైకప్పుకు ఆస్బెస్టాస్ లేదా టిన్నును పైకప్పుగా వాడకుండా ఉండాలని వాస్తు నిపుణులసూచన.



బుద్ధుడి విగ్రహాన్ని ఎప్పుడూ నేలపై ఉంచకూడదు. ఎత్తైన టేబుళ్లపై ఉంచాలి. అలాగే బుద్ధుని విగ్రహాన్ని ఇంట్లో వాడుతున్నట్లుయితే అది ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. పువ్వులతో అలంకరించేలా వుంచాలి. ముఖ్యంగా సింహద్వారంలో ఉంచే బుద్ధుడి విగ్రహం లేదా బొమ్మ తూర్పు వైపు ఉండేలా

# పార్కింగ్ - వాస్తు



ఇంటిలో ఎక్కడపడితే అక్కడ కారు, బైక్, సైకిల్ వంటి వాహనాలను పార్కింగ్ చేయలేము. దానికంటూ కొంత స్థలం కేటాయించి అక్కడ పార్కింగ్ చేస్తాము. అయితే ఆ స్థలం ఎక్కడ కేటాయించాలనే విషయమై వాస్తు శాస్త్రం కొన్ని సూచనలిస్తోంది.

వాహన పార్కింగ్ స్థలాన్ని వాయవ్య దిశగా (ఉత్తర ప్రహరీ గోడను తాకని విధంగా) కేటాయించవచ్చు.

ఇంటికి బయట నైరుతి దిశలో కూడా వాహన పార్కింగ్‌కు స్థలాన్ని కేటాయించవచ్చు. తద్వారా వాహన ప్రమాదాలను నివారించవచ్చని వాస్తుశాస్త్ర నిపుణులు సూచిస్తున్నారు.

ఇంటికి ఉత్తరం, తూర్పు ప్రాంతాల్లో పార్కింగ్ దిక్కులుగా వాస్తు సూచిస్తోంది. ఇలా తూర్పు, ఉత్తరం ప్రాంతాల్లో పార్కింగ్ చేయడం వలన వాహనాల్లో ఏర్పడే సమస్యలను అరికట్టవచ్చని వాస్తు శాస్త్రజ్ఞులు తెలియజేశారు. అయితే ఉత్తరం, తూర్పు దిశలో ఎక్కువ కాలం పాటు వాహనాలను నిలిపు ఉంచకూడదు. ఈ దిక్కులో వాహనాలను ఎక్కువగా కాలంపాటు నిలిపితే వాహనాలకు అప్పుడప్పుడు మరమ్మతులు చేయాల్సి వస్తుంది.



పాడయిన వాహనాలను తూర్పు, దక్షిణం, పశ్చిమ దిశలుగా నిలుప వచ్చును. తూర్పు, ఉత్తరం ప్రాంతాల్లో పార్కింగ్ షెడ్లను ఏర్పాటు చేయకూడదు. అంతే కాకుండా నూనె, గ్రీస్ వంటి వాహనాలకు సంబం ధించిన నూనె పదార్థాలు ఈ దిక్కుల్లో ఉంచకూడదు. ఇంటికి ఉత్తర, పశ్చిమ దిక్కుల్లో వాహనాలను నిలిపేందుకు షెడ్లను ఏర్పాటు చేయ వచ్చును.

పోర్టికో తూర్పు లేదా ఉత్తరాన ఉండాలి. ఇది పశ్చిమాన ఉంటే, అప్పుడు నైరుతి మూలలో స్వేచ్ఛగా ఉండాలి మరియు అది దక్షిణాన ఉంటే, అది ఆగ్నేయ మూలలో ఉండాలి.

పోర్టికో పైకప్పు, తూర్పు లేదా ఉత్తరం, ప్రధాన భవనం కంటే రెండు అడుగుల తక్కువ ఉండాలి. ఉత్తరాన వంగి ఉన్న పైకప్పు యొక్క వాలుతో పోర్టికో చాలా మంచిది.

కారు పోర్టికో కింద ఆపి ఉంచినప్పుడు, అది దక్షిణ దిశగా ఉండకూడదు, కానీ తూర్పు లేదా ఉత్తరం వైపుగా ఉండాలి.

తూర్పు మరియు ఉత్తర దిక్కులవైపు చిన్న వాహనాలకు, దక్షిణ మరియు పడమర పెద్ద వాహనాలకు పార్కింగ్ కేటాయించాలి.


వాహనాన్ని దక్షిణ ముఖం చూచేటట్లుగా ఎప్పుడూ పార్క్ చేయ కూడదు.

నేలమాళిగలో (సెల్లార్) పార్కింగ్ స్థలం ఉంటే సెల్లార్‌లోనికి ప్రవేశం ఉత్తర, తూర్పు, వాయువ్య లేదా ఈశాన్య దిశలో ఉండాలి.

# గ్యారేజ్ - వాస్తు

కార్ గ్యారేజ్ విషయానికి వస్తే ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ గ్యారేజ్ నిర్మించుకోవడం కానీ లేదా ఎక్కడ అనువుగా ఉంటే అక్కడ కార్‌ను ఉంచుకోవడమో చేస్తున్నారు. కార్ గ్యారేజ్ అనగా వాహనాలు నిలిపే విషయంలో కూడా వాస్తు ఎన్నో నియయాలను సూచించింది.

గ్యారేజ్ నిర్మాణానికి వాయువ్యం, ఆగ్నేయం రెండు దిక్కులే ఉత్తమం.




గ్యారేజ్‌లో ఫ్లోరింగ్ విషయానికి వస్తే తూర్పు, ఉత్తర దిక్కులు పల్లంగా ఉండేలా చూసుకోవాలి.

కార్ గ్యారేజ్‌లో పార్కింగ్ చేశాక....రెండు మూడూ అడుగులు మినిమంగా చుట్టూ ఖాళీ ఉండేలా గ్యారేజ్ నిర్మాణం జరగాలి.

కార్ షెడ్ ఎట్టి పరిస్థితిలో కాంపౌండ్‌వాల్‌కు గానీ, మెయిన్ హౌస్‌కు కానీ తగలకుండా నిర్మించుకోవాలి.

ఈశాన్యంలో కార్ పార్క్ చేయడం కానీ, గ్యారెజ్ నిర్మించుకోవడం కానీ చేయనే చేయకూడదు.



ఒకవేళ బేస్‌మెంట్‌లో పార్కింగ్ అయితే ఈశాన్యం మూలన కూడా కార్ పార్క్ చేసుకోవచ్చు. కారు గ్యారేజ్ కూడా ఏర్పాటు చేసుకోవచ్చు.

ఆగ్నేయంలో కార్ పార్క్ చేస్తే తరుచు కార్ రిపెయిర్ వస్తుంది. తక్కువగా తిరుగుతుంది.


వాయువ్యంలో గార్యేజ్‌లో కార్ పార్క్ చేస్తే తిరుగుడు పుల్‌గా ఉంటుంది. రిపెయిర్స్ చాలా తక్కువగా ఉంటాయి.

గ్యారేజ్‌కు యొక్క గేటు తూర్పు లేదా ఉత్తర దిక్కుకు తిరిగి ఉండాలి. గ్యారేజ్‌కు ఏర్పాటు చేసే గేటు.... ఇంటి సింహద్వారం కన్నా ఎత్తుగా ఉండకూడదు. అలాగే కాంపౌండ్ వాల్ కన్నా ఎత్తుగా ఉండకూడదు. గ్యారేజ్‌లో చెత్త చెదారం ఉంచకూడదు. త్వరగా మండే స్వభావం ఉన్న ఎలాంటి పదార్థాలు గ్యారేజ్‌లో ఉంచకూడదు.

# డ్రైనేజి - వాస్తు

డ్రైనేజీ విషయంలో సైతం వాస్తు ఎన్నో నియమాలను వివరించింది. పాటించామా జీవితాంతం... ఆనంద ప్రమోదాలే. . నిర్లక్ష్యం చేశామా... పలురకాల బాధలు.

ఇంట్లో అన్నిరకాల ఉపయోగించిన నీరు, వర్షపు నీరు, తూర్పు ఈశాన్యం నుంచి గానీ ఉత్తర ఈశాన్యం నుంచి గానీ బయటకు వెళ్ళేలా ఏర్పాటు చేసుకోవాలి. డ్రైనేజీని ఏర్పాటు చేసే సమయంలో ఈ నియమాన్ని విధిగా పాటించి తీరాలి.




పశ్చిమ నైఋతి ఉత్తర దిశ మీదుగా నీరు ఈశాన్యం పైపు నడిచి బయటకు వెళ్ళాలి. అలానే దక్షిణ నైఋతి నుండి దక్షిణం, తూర్పులగుండా ప్రవహించి ఈశాన్యం నుంచి బయటకు వెళ్లేలా డ్రైనేజీలు నిర్మించాలి. ఈ విధంగా నీరు ఫ్రీగా నడిచి ఈశాన్యానికి నడిచే రీతిగా కాలవలు నిర్మించాలి. నైఋతిలోని నీరు ఆగ్నేయానికి వాయువ్యానికి ఫ్రీగా నడిచేందుకు వీలుగా నైఋతి నుండి వాయువ్యానికి, ఆగ్నేయానికి వాటం

ఉండేలా జాగ్రత్తపడాలి.

వాయువ్యానికి చేరిన నీటిని ఈశాన్యం వైపు నడవాలంటే వాయువ్యం కన్న ఈశాన్యం పల్లంగా ఉండాలి. ఇదే రీతిగా ఆగ్నేయ మూలకన్న కాలువ ఈశాన్యంలో పల్లంగా ఉండాలి. అప్పుడే నైఋతి నుండి ఆగ్నేయానికి చేరిన నీరు ఫ్రీగా ఈశాన్యానికి వెళ్తాయి.

ఇంట్లో కాలకృత్యాలకు ఇతర ఇతర అవసరాలకు వినియోగించిన నీటిని ఎలా అయితే ఈశాన్యం గుండా బయటకు పంపామో అదే రీతిగా ఇంటి స్లాప్‌లు కూడా ఈశాన్యంలో పల్లంగా ఉండేలా జాగ్రత్త వహించి వర్షపు నీరు స్లాబ్ పై నిలువ ఉండకుండా ఈశాన్యంలో ఏర్పాటు చేసిన తూము ద్వారా బయటకు వెళ్ళేలా స్లాబ్ నిర్మాణం సమయంలో పూర్తి జాగ్రత్తలు పాటించాలి. లేని పక్షంలో స్లాబ్‌పైన వర్షపు నీరు నిలచి పోయి, స్లాబ్ లీక్ అయ్యే ప్రమాదం ఉంది.

ఈశాన్యం గుండా డ్రైనైజ్ వాటర్‌ను బయటకు పంపడం కుదరని పక్షంలో... వాయువ్యం మీదుగా లేదా, ఆగ్నేయం గుండా డ్రైనేజీ వాటర్‌ను బయటకు పంపేలా ఏర్పాట్లు చేసుకోవాలి.

ఇంటికి సంబంధించిన డ్రైనేజీ గోతులను దక్షిణంలోకి అస్సలు రానీయకండి.

తూర్పు దిశగా ఇల్లు నిర్మించేవారు తూర్పు ఈశాన్యంవైపు, ఉత్తర దిశగా ఇల్లు నిర్మించేవారు ఉత్తర ఈశాన్యం, పడమర దిశ ఇల్లు నిర్మించేవారు పడమర వాయువ్యం, దక్షిణ దిశగా ఇల్లు నిర్మించేవారు దక్షిణ ఆగ్నేయము నుండి వర్షపు నీరు, డ్రైనేజీ పైపులు ప్రవహించే విధంగా ఏర్పాటు చేసుకోవాలి.

ఈశాన్యం గుండా డ్రైనేజీ నీటిని బయటకు పంపటానికి కుదరని పక్షంలో వాయువ్యం మీదుగా లేదా ఆగ్నేయం మీదుగా డ్రైనేజీ నీటికి బయటకు పంపే ఏర్పాటు చేసుకోవాలి.


## క్రీడాస్థలాల పక్కన ఇల్లు నిర్మించుకోవచ్చా?



ఆటస్థలం అంటే ఖాళీ స్థలం కింద లెక్క వేసుకోవాలి. ఇంటికి ఆట స్థలం ఎటువైపు ఉందో ప్రధానం. ప్రభుత్వ పరంగా అది ఆట స్థలం లేదా స్టేడియం లాంటిది అయితే దానిచుట్టూ ఎత్తయిన గ్యాలరీ, ప్రహరీ వస్తుంది కాబట్టి అది ఖాళీ స్థలం కింద గుర్తించబడదు. బడిపిల్లల ఆటస్థలం అయితే చుట్టూ కాంపౌండ్ లేనట్లయితే తప్పక దానిని ఖాళీ స్థలంగానే గుర్తించాలి. ఇలాంటి ఆటస్థలం దక్షిణం పడమరలో ఇంటిని ఆనుకుని ఉంటే మంచిదికాదు. తూర్పు ఉత్తరాలు అయితే ఆలోచించాల్సిన పనిలేదు. కానీ ఇచ్చుట కట్టే ఇంటికి తప్పక ప్రహరీ గోడలు ఉండాల్సిందే. ఒంటరి ఇల్లు ఉండకూడదు. స్టేడియం అయితే దానిచుట్టూ రౌండుగా రోడ్డు ఉంటే ఆ రోడ్డు పోటు రాకుండా చూసుకొని అక్కడ ఇల్లు కట్టుకోవచ్చు.

# పెంపుడు జంతువులు - వాస్తు

వాస్తు ప్రకారం ఇంట్లో పెంపుడు జంతువులను పెంచడం మంచిదా కాదా, అసలు పెంపుడు జంతువులు ఇంటిలో ఉండవచ్చా, ఈ విధంగా పెంచడం వాస్తు ప్రకారం మంచిదా, కాదా అన్న విషయాన్ని పరిశీలించినపుడు ఇంటిలో పెంపుడు జంతువుల్ని పెంచడం కచ్చితంగా మందిదే అని చెప్పవచ్చు. ఎందుకంటే మీ ఇంట్లో వాస్తు దోషాలు ఉన్నట్లయితే, ఆ వాస్తుదోషాలు ముందుగా ఇంట్లో పెంచే పెంపుడు జంతువుల మీద తమ దుష్ప్రభావాన్ని చూపిన తర్వాతే గృహస్తులను బాధిస్తాయట.




జంతువుల పెంపకం కోసం ఇంట్లో షెడ్డును నిర్మించాలనుకుంటే, దక్షిణ-మధ్యస్థ భాగం, నైరుతి లేదా వాయువ్యం వైపో లేదా పడమర-మధ్యస్థ భాగములోనో నిర్మించడం మంచిదని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు. ఈ షెడ్లు ఉత్తర వాయువ్య భాగం వైపు నిర్మించడం వలన ఆ పెంపుడు జంతువులుకూడా ఆరోగ్యంగా ఉండగలవని వాస్తు నిపుణుల భావన.

# ఇంటి ఆవరణలో చెట్ల పెంపకం - వాస్తు

సాధారణంగా ఇంటి ఆవరణలో పచ్చదనం, అందం కోసం చెట్లను పెంచుకుంటాం. గృహానికి చెట్లు అందంతో పాటు చల్లని గాలిని కూడా ఇస్తాయి. అయితే వృక్షాలను పెంచే సమయంలో కొన్ని కట్టుబాట్లను పాటిస్తే సంతోషమయ జీవితాన్ని ఆస్వాదించవచ్చు. ఈ విషయంలో వాస్తు కొన్ని సూచనలు చేస్తుంది.

గృహానికి తూర్పు వైపున రావిచెట్టు, దక్షిణ దిశలో జువ్వి చెట్టు, పశ్చిమ దిశలో మఱ్రిచెట్టు, ఉత్తర దిశలో మేడి చెట్లు ఉండకూడదు. అలా ఉన్న పక్షంలో ఆ చెట్ల భారం ఇంటిమీద పడే అవకాశాలు ఉన్నాయి. అలాగే పైన చెప్పిన విధంగా నాలుగు దిశలలో వరుసగా వేప, మామిడి, అరటి చెట్లు కూడా ఉండరాదని వాస్తు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

ఇంటికి వాయువ్య దిశలో ముళ్ల చెట్లు, ఈశాన్య దిశలో అరటిచెట్లు ఉండరాదు. అలాగే దక్షిణ దిశలో మందిరాలు, మఠాలు, పశ్చిమ దిశలో జలాశయాలు, ఉత్తర దిశలో పెద్ద చెరువులు ఉండరాదు. ఇవి ఉన్నచో





గృహములో ఎల్లప్పుడూ బాధలు, కష్టనష్టాలు ఏర్పడతాయని వాస్తు పరిశీలకులు చెబుతున్నారు.

ఇంటి ఆవరణలో తూర్పు దిశలో రావిచెట్టు, పడమరలో మర్రి చెట్టు, ఉత్తరంలో మేడి చెట్టు, దక్షిణంలో జువ్విచెట్టును పెంచరాదు. నైరుతి దిశలో రేగుచెట్టు, దానిమ్మ, సీతాఫలం వుండకూడదు. వాయువ్యంలో ఉసిరి, దేవదారు, మోదుగ, అశోక చెట్లు వుండకూడదు. ఈశాన్యంలో అశోక, జమ్మి, పొగడ, సంపంగి, మల్లె, పిప్పలి వుండకూడదు. పడమర పనస, దక్షిణాన పోకచెట్టు, కొబ్బరి చెట్టు పెంచరాదు. మోదుగ, సంపెంగ, మద్ది, గానుగ తదితర మొక్కలను ఇంటి ప్రహరీగోడ లోపల పెంచకూడదు.

ఇంట్లో మొక్కలని పెంచుకునే వారు సింహ ద్వారానికి ఎదురుగా కాని, కిటికీల పక్కన కాని చెట్లను పెంచకూడదు. ఇలా చేయటం వలన ఇంటి యజమానికి కీడు జరిగే ప్రమాదం వుంది.

అన్ని రకాల పండ్ల చెట్లను పెంచాలనుకునేవారు ఇంటికి తూర్పు వైపున లేదా ఉత్తరం వైపున ఎక్కువగా ఖాళీ స్థలం వదిలి మిగతా దిక్కుల్లో ఈ చెట్లను పెంచాలి.

ఈశాన్య భాగంలో ఎటువంటి మొక్కలు పెంచకూడదు. తులసి, బిల్వం, జమ్మి, ఉసిరి, వేప, సరస్వతి మొక్క, బ్రహ్మకమలం, రుద్రాక్ష, మరువం, దవనం, పున్నాగ, కదంబం మొదలైన దేవతా మొక్కల్ని మనం



ఇష్టం వచ్చిన దిశలో పెడితే అవి పెరగవు. ఎన్ని మొక్కలు నాటినా ఫలితం వుండదు. అదే వాస్తు ప్రకారం నాటితే అవి త్వర గా నాటుకొని ఏపుగా పెరగటం ప్రారంభిస్తాయి. వీటిని ఇంటికి ఆగ్నేయ దిశగా కాంపౌండ్ వాల్‌కి కనీసం ఐదు అడుగుల దూరంలో నాటాలి.

తులసి మొక్కను తూర్పు ద్వారం ఇంటికి ఆగ్నేయ దిశలో కుండీలో లేదా తులసి కోటను కట్టి దాంట్లో మాత్రమే పెంచాలి. ఎట్టి పరిస్థితుల్లో నేలమీద నాటకూడదు.

పడమర లేదా దక్షిణ వాకిళ్ల ఇళ్లలో తులసికోట గుమ్మానికి ఎదురుగా వుండాలి.

ఉత్తర ద్వారం ఇంటికి వాయవ్యంలో తులసికోట వుండాలి. ఈశాన్యంలో, తూర్పులో, ఉత్తరాన తులసికోట కట్టకూడదు. ఈ దిశల్లో కుండీల్లో కూడా తులసిని పెట్టరాదు.

తులసిని గృహమునకు పశ్చిమము లేదా దక్షిణంలోఉంచుకోవడం చాలా మంచిదని వాస్తు నిపుణులు అంటున్నారు. విధానం ప్రకారం తులసిని బృందావనములో నాటుకుని చుట్టూ ప్రదక్షిణ వచ్చేలా చేసుకోవడం శ్రేయస్కరం.

ఈశ్వరునికి బిల్వ పత్రము సమర్పించినట్లే శ్రీకృష్ణునికి తులసి ముక్కను సమర్పించి పూజిస్తారు. పూర్వకాలములో తులసి బాగుంటే

ఇంటిలో కీడు జరగదని, తులసి వాడిపోయి, రాలిపోతే ఇంటిలో కీడు జరగడానికి అవకాశం ఉందని నమ్మేవారు.

పెద్ద తీగలు ఉండే మొక్కలను కొందరు ఇంటికి అందంగా ఉండేట్లు నాటుకుంటూ ఉంటారు. అయితే ఆ తీగలు ఇంట్లోకి రాకుండా చూసుకోవాలి. ఈ మొక్కలు ఇంట్లోకి వాలినట్లు ఉంటే వాస్తు ప్రకారం చాలా చెడు ప్రభావాన్ని చూపిస్తాయట. కాబట్టి ఇంట్లోకి వచ్చేట్లు తీగజాతి మొక్కలను నాటుకోవద్దు. తీగలు కూడా ఇంట్లోకి పాకేలా ఉండొద్దు. చాలా మంది మనీప్లాంట్ లాంటి తీగజాతి మొక్కలను ఇంటి గోడలకు వాలేటట్లుగా పెంచుకుంటారు, అలా పెంచుకోకూడదట.

మనీ ప్లాంట్ మొక్క చుట్టూ ఉండే వాతావరణం ఎప్పుడూ పాజిటివ్ గా ఉంటుందని అంటారు. అంతే కాకుండా ఇది ఇంట్లో వాళ్లకు శక్తినీ, అదృష్టాన్ని ఇస్తుందనేది కొందరి నమ్మకం. అయితే మనీ ప్లాంట్‌ను ఎక్కడబడితే అక్కడ ఉంచకూడదని మన శాస్త్రాలు పేర్కొన్నాయి. కొన్ని





ప్రత్యేకమైన ప్రదేశాల్లో మాత్రమే మనీ ప్లాంట్ నాటాలట.

మనీ ప్లాంట్‌ను ఇంట్లోని ఈశాన్య భాగంలో ఉంచకూడదట. అలా ఉంచితే లాభం కంటే నష్టమే ఎక్కువట. ఉన్నదంతా కరిగిపోవడమే కాదు ఇంట్లో వాళ్లు అనారోగ్యాల బారిన పడతారట. ఈశాన్యంలో బరువు కూడా ఉంచకూడదు. కుండీలో లేదా సీసాల్లో నీళ్లు నింపి అందులో మనీ ప్లాంట్ పెట్టుకోవాలి. దీంతో ఇంట్లోని ఆర్థిక స్థితి మెరుగవుతుందట.

ఇక మనీ ప్లాంట్‌కు ఎండిపోయిన, పసుపు రంగులోకి మారిన పత్రాలను ఎప్పటికప్పుడు తొలగించకపోతే వాస్తు దోషం పడుతుంది. ఈ ప్లాంట్‌ను ఎల్లప్పుడూ ఆగ్నేయ దిశలో ఉంచాలట. ఇది విఘ్నేశ్వరుడికి ఇష్టమైన దిక్కు. ఈ క్రమంలో ప్లాంట్‌ను ఉంచితే అదృష్టం బాగా కలిసొచ్చి ఇంట్లో వాళ్లకు శుభం కలుగుతుందట. అయితే దీన్ని బయట గోడలకు తీగ వాలేటట్లుగా పెంచకూడదు.

ఇంటి ఆవరణలో ముళ్ల మొక్కలు లేకుండా చూసుకోవాలి. అలాంటివి గార్డెన్‌లోనూ.. ఇంటి బయట కూడా పెంచుకోకూడదు. అయితే ఇందులో గులాబీ మొక్కకు మాత్రం మినాహాయింపు ఉంటుంది. గులాబీ మొక్కలను మాత్రం పెంచుకోవచ్చు.

ద్రాక్ష, బొప్పాయ, కొబ్బరి, మామిడి, దానిమ్మ, బత్తాయ, నారింజ, పనస, నిమ్మ, ములగ, సపోట, జామ ఇలా చాలా రకాల ఫల మొక్కలని

ఇంటి ఆవరణ మొత్తంలో ఎక్కడన్నా పెంచవచ్చు. కానీ, ఉత్తర దిశలో ఖాళీ తప్పక వదలాలి.



బ్యాంబుట్రీ.. దీనినే వెదురు చెట్టు అని కూడ అంటారు. ఇది గ్రీన్ కలర్‌లో ఉంటుంది. ఇది మన నవగ్రహాలలో బుధ గ్రహానికి చెందినది. బుధుడు వ్యాపార వృద్ధి కారకుడు కావటం వలన ఇది వ్యాపార సంస్థలలో ఉంచితే వ్యాపారం దిన దినాభివృద్ధి చెందుతుంది. వ్యాపార సంస్థలలో నరదిష్టి నివారణకు ఇది చాలా మంచిది.

విద్యకి, వాక్ శుద్ధికి బుధుడు కారకుడు. పిల్లలు చదువుకొనే టేబుల్ దగ్గర ఉంచితే మంచి తెలివితేటలు,చదువుపై శ్రద్ధ, పరీక్ష సమయములలో చక్కని స్ఫురణ కలుగుతుందని అంటారు.

వెదురు మొక్క పెరుగుదలను ప్రత్యక్షంగా చూడటం వల్ల జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే భావన కలుగుతుంది అని అంటారు.

ఇంటిలో ఏమైనా వాస్తు దోషాలు, వీధిపోటు ఉన్న ఇంటిలో సింహ ద్వారానికి ఎదురుగా వెదురు మొక్కను ఉంచితే మేలు. వీధిపోటు, చిన్న చిన్న వాస్తు దోషాలు, నరదృష్టి , కనుదృష్టి, చెడు ఎనర్జీని తీసివేసి పాజిటివ్ ఎనర్జీని కలిగించి మంచి అన్యోన్నత, ఒకరిపై ఒకరికి ప్రేమాను రాగాలు కలిగి ఎప్పుడు సుఖశాంతులు, ధానాభివృద్ధితో ఇల్లు కళకళ లాడడానికి ఈ వెదురు మొక్క బాగా ఉపయోగపడుతుంది అని చెబుతారు.

అదృష్టాన్ని తెచ్చిపెట్టే ఈ వెదురు మొక్కలు రకరకాల ఆకృతుల్లో రూపొందించిన గాజు, మట్టి పాత్రల్లో ఉంచి తూర్పు, ఉత్తర, ఈశాన్య

దిక్కుల్లో పెట్టి అప్పుడప్పుడు నీటిని మారుస్తూ ఉండాలి. వెదురు మొక్కలను ఇళ్లలో పెంచితే 'ధన బలం' పెరుగుతుంది.

అయితే ఈశాన్యం భాగం ఈక బరువును కూడా మోయ కూడదు అంటారు మన పెద్దలు. అంటే అంత తక్కువ బరువు కూడా ఆ దిశలో వుంచకూడదని అర్థం.



అరటి చెట్టును దక్షిణ దిశలోనే వేసుకోవాలి. కొబ్బరి చెట్టు నైరుతీ దిశలో పెంచాలి. వీలుకాకపోతే ఆగ్నేయం, వాయవ్యంలో పెంచటం ఇబ్బందికరం కాదు.

బాదం చెట్టును ఇంటి ఎదురుగా పెంచకూడదు. తమలపాకుల మొక్కను ఇంట్లో పెంచటం లక్ష్మీ ప్రదం. దక్షిణదిశ ఈ మొక్కకు శుభం.

పూలకోసం పూల మొక్కల్ని కుండీల్లో పెంచుకునేవారు కుండీల్ని ఇంటికి దక్షిణంలో, పడమర, నైరుతి, ఆగ్నేయం, వాయవ్యంలో వుంచవచ్చు. తూర్పు, ఉత్తరం, ఈశాన్యాలలో కుండీలను ఉంచరాదు.

తులసి మొక్కను పెంచే కుండీని పూల మొక్కల కుండీల్లో కలిపి పెంచరాదు.

పాలు కారే చెట్లు, ముళ్ల చెట్లు, గోరింట, జువ్వి, చింత, మర్రి, కుంకుడు, మునగ, నేరేడు, రేగు, జీడి మామిడి, పోక, అవిశ మొదలైన రకరకాల చెట్లని ఇంటికి కనీసం యాభై అడుగుల దూరంలో సపరేట్ కాంపౌండ్ వాల్ కట్టి ఆ ప్రదేశంలోనే వీటిని పెంచాలి. అంటే ఇంటి వాస్తుకి ఈ మొక్కలు పెంచే ప్రదేశం వాస్తుకి సంబంధం లేకుండా

వుండాలి. దాన్లోకి వెళ్లే గేటు కూడా ప్రత్యేకంగా వుండాలి. ఇలా చేయటం వలన ఇంట్లో నివసించే వారికి మేలు జరుగుతుంది.

కూరగాయల మొక్కలని ఈశాన్య దిశలో కాకుండా ఇంటి ఆవరణలో ఎక్కడైనా పెంచుకోవచ్చు.



ఏ రకమైన క్రోటన్ మొక్కలనైనా ఇంటి ఆవరణలో నిరభ్యంతరంగా పెంచుకోవచ్చు.

ఈతచెట్టు, జిల్లేడు, తుమ్మ, తాటి, యూకలిప్టస్ మొక్కలను ఇంటి ఆవరణలో పెంచగూడదు. ఇంటి కాంపౌండ్ వాల్‌కి సుమారు ఆరడుగుల దూరంలో వీటిని పెంచుకోవచ్చు.

బిల్వ పత్రం చెట్టును పెంచేవారు దాని మొదట్లో చిన్న శివలింగాన్ని వుంచితే ఆ ఇంటికేమన్నా తెలీని వాస్తు దోషాలుంటే అవి మటుమాయమవుతాయట.

పొలాల్లో ఎటువంటి మొక్కలను పెంచాలనుకున్నా పొలంగట్టుకి తగలకుండా పెంచాలి.

గులాబీ తప్ప బ్రహ్మజెముడు, నాగజెముడు లాంటి ముళ్ల జాతి మొక్కలను ఇంటి ఆవరణలో వేయరాదు.

వాస్తు ప్రకారం ఎరుపు రంగు పూల మొక్కలు, బొన్సాయ్ మొక్కలను ఇంటి లోపలి భాగంలో ఉంచరాదు. ఇలాంటి వాటిని ఖాళీ ప్రదేశం లేదా తోటలో పెంచడం ఉత్తమం.

చింత చెట్టు, గోరింట మొక్కలను ఆత్మలు, దెయ్యాలకు నివాసంగా నమ్ముతారు. కాబట్టి ఇలాంటి చెట్లను సాధ్యమైనంత వరకు దూరంగా పెంచాలి.



ఎండిపోయిన లేదా జీవం కోల్పోయిన మొక్కలను ఇంట్లో ఉంచరాదు. అలాగే వాడి పోయిన పూలను కూడా ఉంచితే దురదృష్టం. తుమ్మ చెట్టు ఇంట్లో ఉంటే కుటుంబంలో గొడవలు చోటుచేసు కుంటాయి. పత్తి, తాటి చెట్టు కూడా ఇంటి ఆవరణలో ఉంటే అశుభ మని భావిస్తారు.

కుండీల్లో పెంచుతున్న మొక్కలను ఇంటికి ఉత్తర, తూర్పు దిక్కులోని గోడలపై ఉంచరాదు.

తూర్పు, ఈశాన్య దిశలో పొడవైన వృక్షాలు ఉంటే ప్రతికూల శక్తులు ప్రభావం చూపుతాయి అని అంటారు.



బోన్సాయ్ మొక్కలను చాలా మంది ఇంట్లో పెంచుకుంటూ ఉం టారు. వాటిని ఇంట్లో ఉంచుకోవడం అస్సలు మంచిది కాదు. అయితే వాటి ని ఇంటి ముందు ఖాళీ స్థలంలో లేదంటే గార్డెన్‌లో పెంచుకుంటే మంచిది.

బాబుల్ చెట్లను కూడా ఇంట్లో పెంచకూడదు. కొందరు ఇంటి ప్రాంగణంలో వీటిని పెంచుతుంటారు. వీలైనంత వరకు ఇలాంటి చెట్లను ఇంట్లో ఉంచుకోకండి.

లివింగ్‌రూమ్‌లో ఆర్టిఫిషీయల్ ఫ్లవర్స్, ఎండిపోయిన పూలు, సూదులుగా ఉండే ఆకులు గల చెట్లు, బోనసాయ్‌గా పిలువబడే మరుగు మొక్కలు ఉంచకూడాదు. వాస్తూరీత్యా ఇది శుభకరం కాదు.



కొందరు పూజకు పత్తి పనికొస్తుందనే ఉద్దేశంతో పత్తి మొక్కలను ఉంచుకుని ఉంటారు. పత్తితో పాటు సిల్క్ పత్తి మొక్కలను కూడా పెంచుకుంటూ ఉంటారు. అయితే వాటిని వీలైనంత వరకు పెంచుకోకుండా ఉండడమే మంచిది.

కుటుంబ సభ్యులు అందరూ కలిసి కూచునే ఇంటి డ్రాయింగ్ రూంలోని ఈశాన్యంలో అక్వేరియం, లేదా వాటర్ ఫౌంటెన్ లేదా వెదురు మొక్కలు పెట్టుకోవాలి. అయితే మూలలకి మాత్రం వద్దు.

శాస్త్రీయంగా చూస్తే మునగ, ఉసిరి, చింత, నేరేడు, పనస వంటి చెట్లు, మిరియాలు వంటి మొక్కలను ఇంటిలో పెంచడం వలన ఆ ఇల్లు సిరి సంపదలతో కళకళలాడుతుంది.

అరటి, కొబ్బరి, మామిడి, వేప, దానిమ్మ, నిమ్మ, ద్రాక్ష వంటి చెట్లను ఇళ్లలో పెంచినట్లైతే ఆ కుటుంబానికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని హిందూ సంప్రదాయ వాస్తు శాస్త్రం ద్వారా తెలుస్తోంది.

జీవం లేని, వాసన లేని పువ్వులు, మొక్కలు ఇంట్లో అస్సలు వుంచకపోవడం మంచిది.

ఆఫీసు మొదలైన చోట్ల ముఖ ద్వారం బయట గుండ్రటి ఆకులు గల మొక్కలను పెట్టుకోవడం వలన క్లైంట్లకు, ఉద్యోగులకు మధ్య సత్సంబంధాలను పెంచుతుంది అని అంటారు.

# గృహ నిర్మాణానికి పనికిరాని చెట్లు - వాస్తు



తేనెపట్టు పట్టు పెట్టిన చెట్లు , దేవతల పేరున ఉన్న ప్రమానులు, పదిమంది కూడి వ్యవహారాలూ చేయు చెట్లు, మునులకు ఆవాసాలగు వృక్షములు, ఒకదానికొకటి ఒరుసుకుంటున్న చెట్లు, పైన మూలికలు మొలచియున్న చెట్లు, ఏనుగులు కట్టియున్న చెట్లు, క్రింద వీరుల ప్రతిమలు నిలిపియున్న చెట్ల కలప గృహ నిర్మాణముకు పనికిరాదు.

నక్షత్ర పరంగా శత్రు వృక్షముల యెక్క కలప గృహ నిర్మాణం నందు ఉపయోగించరాదు.

నరికిన చెట్లు దక్షినముకు గాని, పడమటికి గాని ధ్వని చేయుచూ పడిన చెరుపు కలుగును. తూర్పునకు గాని, ఉత్తరముకు గాని వ్రాలిన యెడల మేలు కలుగును.

చంద్ర , బట్టకడిమి , రుద్ర గణము , చందనము, ఇనుమద్ది, వేప, వెలమ, టేకు, వెదురు, వడిస, కొడిస, కోడిది, కడిమి, వ్రోక్కము ఈ మానులు ఇండ్లు కట్టుటకు పనికి వచ్చును.

తాంద్ర, గుంపెన, చిల్ల, తబిసి, బూరుగు, వేగి, జీడి, వావిలి, ముష్టి, అత్తి, తాడి, అగిస, ఆముదం, ఆరె, రేల, పొలికి, పల్లరెను, చిగిరే, మర్రి, మోదుగ, జువ్వి, మామిడి, జెముడు, ఇప్ప, చేన్నంగి, ఉశిరిక, చింత, వెలగ, ఉడుగు, ఉప్పి, సోమి, తంగేడు, ఎర్రమద్ది,

రావి, పెద్ధమాను, వేప, పరుల చేత నరకబడినవి, పట్టలు వూడినవి, దోనెలు వాడినవి, చంద్ర తప్ప తక్కిన ముండ్లు కలిగిన మానులు ఇండ్లకు పనికిరావు.

## నక్షత్ర జాతకులు ఉపయోగించరాని వృక్షముల కలప



ఇల్లు కట్టుకొను వాని నక్షత్ర మునకు శత్రునక్షత్రము యొక్క వృక్ష ము పనికి రాదు. అనగా అశ్వనికి నీరు మద్ది, భరణికి బొగడ, కృత్తికకి ములు వేము, రోహిణికి మద్ది, ముఖకు ఇప్ప, పుబ్బకు వేప, ఉత్తరకు మామిడి, హస్తకు కానుగ, మూలకు నాగకేసరం, పూర్వాషాడకు రావి, ఉత్తరాషాడకు వెదురు, శ్రవణముకు వనచంద్ర, మృగశిరకు మారేడు, చిత్తకు జమ్మి, ధనిష్టకు చంద్ర శత్రు వృక్షములు. స్వాతి, హస్త నక్షత్రములకు ముష్టి కానుగలు శత్రు వృక్షములు. భరణి, రేవతిలకు మామిడి, జమ్మి వృక్షాలు శత్రువృక్షాలు. రోహిణి, మృగశిరలకు పనస; మాఘు, పుబ్బాలకు నాగకేసరము, వెదురు; పుష్యమి కృత్తికలకు నెమ్మి, జిల్లేడు; ఉత్తర, ఉత్తరాబాద్రలకు ములువేము, మారేడు; జైష్ట, అనూరాధ లకు వేగిస, చంద్రలు శత్రు వృక్షాలు కావున ఆయా వృక్షాలు గృహము నందు ఉండటం కాని ఆయా వృక్షాల కలపని ఉపయోగించి గృహ నిర్మాణం చేయరాదు.

# వీధిపోటు / వీధి శూల - వాస్తు


వీధిలో నడిచే వారి నేత్ర దృష్టి గృహ నిర్మాణ స్థలం యొక్క ప్రహరీపై లేదా గృహంపై పడటాన్నే వీధి పోటు అంటారు. ఆ వీధి కూడా అక్కడకు వచ్చి నిలిచిపోతుంది లేదంటే కొన్నిసార్లు అక్కడి నుంచి పక్కకు తిరిగి ముందుకు సాగుతుంది. కొన్ని సందర్భాల్లో వీధి పోటు స్థలం మూలలను తాకుతూ ముందుకు పోతుంది.

ఒక ఇంటికి లేదా ఒక స్థలానికి సమకోణంలో వీధి లేదా ఒక రోడ్డు దూసుకుపోతే వీధి శూల / వీధి పోటు అంటారు. అదేవిధంగా వేరొక వీధి, ఒక గృహము యొక్క గర్భంలోనికి నేరుగా ఉన్నయెడల దానిని గర్భశూల అంటారు. వీధి స్థలంలోని ఇంటి నుండి దూసుకుని వెళితే అది వీధిశూలగా గుర్తించాలి.

వీధిపోట్ల విషయంలో ఒక మంచి గానీ, చెడు గానీ జరుగుతున్న విషయం తెలుసుకోవలెనన్న వీధిపోటు తగులుతున్న గృహములను ముందుగా గుర్తించి, గృహస్థుల పరిస్థితులను పరిశీలిస్తుండవలెను. ఉదాహరణకు ఈశాన్య వీధిపోటును తీసుకొన్నప్పుడు శాస్త్ర రీత్యా ఈశాన్య వీధిపోటు గృహస్థులను అనేక రీతులా ఉన్నతులను గావిస్తుంది. అలాగని ఈశాన్య వీధిపోటు వలన గృహస్థులందరూ ఎల్ల కాలము ఉన్నతులుగా ఉండలేకపోవచ్చు. దీనికి కారణం వాస్తు శాస్త్ర రీత్యా పొందికగా గల గృహమునకు తగులుతున్న ఈశాన్య వీధిపోటు గృహస్థులు ఉన్నత స్థితిలో వుందురు. వాస్తుశాస్త్ర రీత్యా సరిగా లేని ఈశాన్య వీధిపోటు గల గృహస్థుడు అంత ఉన్నతంగా వుండక పోవచ్చును.

ఏదైనా సరే మన గృహం వరకు వాస్తు సవరణలు చేసుకోవచ్చును. మన గృహం బయట గల ప్రకృతి సహజంగా గల వాస్తు లోపాలను మార్పు చేసుకోవడం సంభవం కాదని చెప్పవలసి వుంటుంది. అయితే నివారణ ఉపాయాలను పాటించడం ద్వారా ప్రకృతి సంబంధమైన వాస్తు లోపాల వల్ల కలిగే నష్టాల నుండి బయటపడే అవకాశాలు చాలా ఎక్కువ. ఈ వీధిపోట్లు కూడా పరిసరవాస్తులో ఒక భాగమే.

వీధి పోట్ల విషయమునకు వస్తే ఈ వీధి పోట్లు అనునవి గృహ మునకు ఎలా తగిలి దోషాన్ని కలుగజేస్తాయో తెలుసుకోవడం మంచిది. ఈ వీధి పోట్లలో చెడు కానీ, మంచి కానీ కలుగుజేసే శక్తి ఎక్కటి నుంచి ప్రారంభమవుతుందో తెలుసుకోవాలి. ఈ శక్తి అనునది మరియు దీని పవర్ ఎంత అనునది ఆ వీధిని చూస్తే తప్ప చెప్పలేము.




ఒకటే విధమైన గృహములే ఒకే విధమైన వీధి పోటే. ఈ వీధి పోటును తూర్పు ఈశాన్య వీధిపోటు అని అంటాము. 1వ గృహమునకు తూర్పు ఈశాన్య వీధి పోటు కొద్ది దూరం మాత్రమే ఉంది. 2వ గృహమునకు తూర్పు ఈశాన్య వీధి పోటు 1వ గృహమునకు ఉన్న వీధిపోటు కన్నా ఇంకాస్త ఎక్కువ వుంది. అన్నింటికన్నా ఎక్కువగా 3వ గృహమునకు ఈశాన్య వీధి పోటు బాగా ఎక్కువ దూరం వుంది. వీధి పోటు అనునది ఎంత దూరం ఎక్కువగా వుంటే అనగా ఆ వీధి యొక్క పొడవు ఎంత దూరం ఎక్కువగా వుంటే అంత ఎక్కువగా దానికి శక్తి పెరుగుతూ వుంటుంది.

ఒకటవ గృహమునకు తూర్పు ఈశాన్య వీధి పోటు వల్ల అనేక శుభాలు లభిస్తుంటాయి. అయితే మూడవ గృహానికి, ఊహించినట్లుగా అనేక శుభాలు మూడింతలుగా పెరుగుతాయని అనుకుంటాము. కానీ మూడవ గృహము ఒకటవ గృహము ఉన్నంతకన్ననూ ఇంకా ఎక్కువ విశాలము మరియు పొడవు, వెడల్పు ఎక్కువ వున్నప్పుడు మాత్రమే ఈ మూడవ గృహమునకు శుభాలు పూర్తిగా జరుగుతాయి.


ప్రక్కపేజీ పటాలను గమనించడం ద్వారా మీకు వీధిపోట్ల విషయంలో శక్తి జనియించే విషయంలో అవగాహన పెరుగుతుంది.



ఇంట్లో అయినా వ్యాపార సంస్థలో అయిన మొదట ఈశాన్యం భాగం నుండి ఇల్లు చిమ్ముకోవాలి. ఇల్లు చిమ్మిన చీపురు మాత్రం ఇంటికి వచ్చిన అతిథులకు కనబడకుండా ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి.





1, 2 గృహాలను గమనించండి. 1వ గృహము చిన్నదిగా వుంది. 2వ గృహము చాలా విశాలమైన గృహము. కానీ రెండింటికి ఉన్న వీధి పోట్లు మాత్రం సమాన కొలతలతో పొడవుగా వున్నాయి. అయితే ఇక్కడ ఒకటవ గృహం కన్నా రెండవ గృహము వీధి పోటు యొక్క పూర్తి శక్తిని పొందుతుంది. అలాగని 1వ గృహము శక్తిని పొందదని మాత్రం కాదు. కానీ 1వ గృహం కన్నా 2వ గృహమునకు వీధిపోటు శక్తిని పూర్తిగా వినియోగించుకునే అనుకూలత ఎక్కువ.





తూర్పు ఈశాన్య వీధిపోటు గల రెండు గృహాలను గమనించినచో 1వ గృహము చిన్నది. 2వ గృహం చాలా పెద్దది. వీటికి గల తూర్పు ఈశాన్య వీధి పోట్లు సరైన సమాన కొలతలతోనే వున్నాయి. అయితే ఇక్కడ 1వ గృహము తన గృహానికి వున్న తూర్పు ఈశాన్య వీధిపోటు యొక్క శక్తిని పూర్తిగా వినియోగించుకుంటుంది. అయితే 2వ గృహము తన గృహమునకు వున్న తూర్పు ఈశాన్య వీధిపోటు శక్తిని పూర్తిగా వినియోగించుకున్ననూ కడుపు నిండదు. 1వ గృహంలోని గృహస్థులకు

పూర్తి ఫలితాలు త్వరలో రాగలవు. 2వ గృహంలోని గృహస్థులకు పూర్తి ఫలితాలు కాస్త ఆలస్యంగా అందగలవు.





పై గృహమునకు తూర్పు ఈశాన్య వీధిపోటు ఉన్ననూ వేరే గృహము మొన 2వ నెంబర్ గృహమునకు తగులుతున్నది. ఇది అశుభ కారణము. 2వ నెంబర్ గృహము వీధిపోటు వల్ల శుభ గృహము అయిననూ ఫలితాలు ఆలస్యంగా అందును.




1వ నెంబర్ గృహము మొన 2వ నెంబర్ గృహమునకు తగులుతున్ననూ ఈశాన్య వీధిపోటులో ఏదోషమూ లేదు. మంచి ఫలితాలకు డోకా లేదు.


మన గృహము, అందు ఈశాన్యం పెరిగినప్పుడు దాని శుభ ఫలితములు మనము అందుకుంటాము. ఉదాహరణకు క్రింద పటాలను గమనించండి. ఈశాన్యం పెరగటం మంచిది. ఆ విషయం చాలా మందికి తెలుసు. అది ఎంత పెరిగితే మంచిది అనే విషయం పక్కన పెడితే ముందుగా ఈశాన్యం పెరిగే పరిణామ క్రమాలను మరియు వీధిపోటు అయిన క్రమాన్ని తర్వాత రూపాంతరం చెందిన వీధిపోటును చూసిన తర్వాత వీధిపోటుపై పూర్తి పరిజ్ఞానం కలుగుతుంది.



సాధారణ గృహము



గృహానికే ఈశాన్యం పెరిగిన గృహము



గృహం బయట పెరిగిన ఈశాన్య భాగము

పై గృహమునకు ఈశాన్య భాగం పెరిగినది. ఈ ఈశాన్య భాగం పెరగడమనేది గృహమును ఆనుకొని పెరిగినది. గృహానికి ఈశాన్యం లోపిస్తే చెడ్డ కానీ గృహానికి ఈశాన్యం పెరగడం వల్ల అనేక విధాల అభివృద్ధిని గృహస్థులు అందుకుంటారు.

పరిసర వాస్తులో అనేక రూపములున్నవి. అవి గృహము బయట హెచ్చుతగ్గులు, వీధి పోట్లు, కొండగుట్టలు. చుట్టుప్రక్కల ఎత్తైన భవంతులు, కాలువలు, సరస్సులు, నదులు, అపార్ట్ మెంట్లు, వీధులు ఇతరత్రా అన్నియు పరిసర వాస్తులోకి వస్తాయి. వీటన్నింటిలో అత్యంత శక్తివంతమైనది వీధిపోట్లు. కంటికి కనిపించే వీధి పోట్ల గురించి కంటికి కనిపించని వీధిపోట్లు మరియు మాయదారి వీధి పోట్ల గురించి, దొంగవీధిపోట్ల గురించి కొన్ని వివరణలు.

ముందుగా కంటికి కనిపించే వీధిపోట్లు. ఈ కంటికి కనిపించే వీధిపోట్ల విషయంలో సవరణలు చేసుకోవడానికి తగిన ఉపాయాలు త్వరగా లభించే అవకాశాలు ఉంటాయి. ఈ వీధి పోట్లు ఎన్ని ఉన్నాయి. వీటిలో మంచి వీధి పోట్లు ఏవి, చెడు వీధిపోట్లు ఏవి అను విషయములు తెలుసుకోవచ్చు.

**మొత్తం వీధి పోట్లను ఈ విధంగా చెప్పవచ్చును.**

1. ఈశాన్య వీధిపోటు
2. తూర్పు ఈశాన్య వీధిపోటు
3. తూర్పు వీధిపోటు
4. తూర్పు ఆగ్నేయ వీధిపోటు
5. ఆగ్నేయ వీధిపోటు


6. దక్షిణ ఆగ్నేయ వీధిపోటు
7. దక్షిణ వీధిపోటు
8. దక్షిణ నైఋతి వీధిపోటు
9. నైఋతి వీధిపోటు
10. పశ్చిమ నైఋతి వీధిపోటు
11. పశ్చిమ వీధిపోటు
12. పశ్చిమ వాయువ్య వీధిపోటు
13. వాయువ్య వీధిపోటు
14. ఉత్తర వాయువ్య వీధిపోటు
15. ఉత్తర ఈశాన్య వీధిపోటు.
16. ఉత్తర వీధిపోటు

**పై 16 వీధి పోట్లలో శుభకరమైన వీధి పోట్లు.**

1. ఈశాన్య వీధిపోటు
2. తూర్పు ఈశాన్య వీధిపోటు
3. తూర్పు వీధిపోటు
4. దక్షిణ ఆగ్నేయ వీధిపోటు
5. దక్షిణ వీధిపోటు
6. పశ్చిమ వీధిపోటు
7. పశ్చిమ వాయువ్య వీధిపోటు
8. ఉత్తర వీధిపోటు
9. ఉత్తర ఈశాన్య వీధిపోటు.

## అశుభకరమైన వీధిపోట్లు.

1. తూర్పు ఆగ్నేయ వీధిపోటు
2. ఆగ్నేయ వీధిపోటు
3. దక్షిణ నైఋతి వీధిపోటు
4. నైఋతి వీధిపోటు
5. పశ్చిమ నైఋతి వీధిపోటు
6. వాయువ్య వీధిపోటు
7. ఉత్తర వాయువ్య వీధిపోటు



ఈ పటమును గమనిస్తే ఒక స్థలంపై పడు వీధిపోటు, దాని పేరు మరియు అది చెడు వీధి పోటా లేక శుభకరమైన వీధిపోటా అను విషయము తెలుసుకోవచ్చును.

తూర్పు ఈశాన్య వీధిపోటు

ఈశాన్య వీధి పోటు

తూర్పు వీధిపోటు

తూర్పు ఆగ్నేయ వీధిపోటు

ఆగ్నేయ వీధిపోటు

ఉత్తర ఈశాన్య వీధిపోటు

దక్షిణ ఆగ్నేయ వీధిపోటు

ఉత్తర వీధిపోటు

దక్షిణ వీధి పోటు

గృహము లేదా స్థలము

ఉత్తర వాయువ్య వీధిపోటు

దక్షిణ నైఋతి వీధిపోటు

నైఋతి వీధిపోటు

పశ్చిమ వాయువ్య వీధిపోట

పశ్చిమ వీధిపోటు

పశ్చిమ నైఋతి వీధిపోటు

వాయువ్య వీధిపోటు

ఒక స్థలము లేదా గృహమునకు ఒక వీధి పోటు వచ్చినప్పుడు అది శుభం కలిగించే వీధి పోటు అయినచో ఏ బాధ లేదు. అదే

అశుభకరమైన వీధి పోటు గృహమునకు తగులుచున్నచో ఆ వీధిపోటు నుండి మన గృహమును కాపాడుకోవాల్సిన అవసరం వుంది.

## శుభకరమైన వీధి పోటు గురించి

### (వాస్తు శాస్త్ర రీత్యా గృహము నిర్మాణమైనప్పుడు)

ఒక గృహము వాస్తు శాస్త్ర రీత్యా నిర్మితమైనప్పుడు ఆ గృహము బయట గల వీధి పోటు శుభకరమైనది అయినచో గృహము యందలి నివసించు గృహస్థులకు అనేక రీతిలో శుభములు కలుగుతాయి. గృహస్థులు ఏ కష్టములకు గురి కాకుండా సంతోషకరమైన జీవితాన్ని సొంతం చేసుకోగలరు. ప్రతిదినము ఒక పండుగలా వీరికి సాగుతుంది. వీరు ఏ కార్యక్రమము అనుకున్నను అది నిర్విఘ్నముగా జరిగి ఉత్సాహం కలిగించే సంఘటనలతో భవిష్యత్తు రంగుల మయమై విజయాన్ని స్వంతం చేసుకుందురు.

## వాస్తు శాస్త్ర రీత్యా గృహము నిర్మాణం కానప్పుడు

### (శుభకరమైన వీధి పోటు గురించి)

శుభకరమైన వీధి పోటు ఒక గృహమునకు తగులుతున్నచో ఆ గృహము వాస్తు శాస్త్ర రీత్యా నిర్మాణం కాని సమయంలో, ఆ గృహం యందు నివసించు గృహస్థులు శుభకరమైన వీధి పోటు ఫలితములను మరియు అశుభకరమైన గృహవాస్తు ఫలితములను పొందుదురు. మంచి, చెడు రెండూ ఏకకాలంలో ఆ గృహంపై ప్రభావం చూపును. ఖచ్చితంగా ఇక్కడ ఏ సమయంలో మంచి జరుగునో లేదా ఏ సమయంలో చెడు జరుగునో చెప్పటం కాస్త కష్టమే. అయితే అవాస్తు గృహంలో నివసించే

వారికి అనేక విధాలైన కష్టాలు ఎదుర్కోవాల్సి వుంటుంది. ఇటువంటి అవాస్తు గృహములకు శుభకరమైన వీధి పోటు తగులుతున్నచో అవాస్తు గృహ ప్రభావము గృహస్థులపై చాలా తక్కువగా వుండును. ఇటువంటి గృహము యందు నివసించే గృహస్థులు గృహమును వాస్తు శాస్త్ర రీత్యా సవరణలను కావించినచో అద్భుతమైన ఫలితాలు పొందగలరు.


## గృహము వాస్తు శాస్త్ర రీత్యా నిర్మితమై చెడు వీధి పోటు తగిలినచో

ఒక గృహము వాస్తు శాస్త్ర రీత్యా నిర్మితమై అశుభకరమైన వీధి పోటు ఆ గృహమునకు తగులుతున్నచో ఆ గృహముయందు నివసించే గృహస్థులు గృహము యందుగల శుభవాస్తు ఫలితాలను మరియు గృహము బయట గల చెడు వీధిపోటు ఫలితాలను పొందగలరు. ఇటువంటి గృహస్థులు చెడు వీధి పోటు నివారణా పద్ధతులను పాటించినచో మంచి ఫలితాలను పొందే అవకాశము చాలా ఎక్కువగా వుండును. ఏదీ ఏమైనను ఇటువంటి గృహస్థులు చెడు వీధిపోటు విషయంలో అశ్రద్ధ చేయక జాగరూకతతో ప్రవర్తించి తక్షణమే చెడు వీధి పోటు నివారణా పద్ధతులను పాటించడం చాలా మంచిది.

## వాస్తు పాటించని గృహము చెడు వీధి పోటు తగిలినచో

ఒక గృహము వాస్తు పాటించని గృహము, దీనికి చెడు వీధి పోటు తగిలినచో ఇంటివారి బాధలు వర్ణనాతీతముగా ఉండును. రోజుకో గండంలా దినదినము బాధలకు గురి అయి ఉన్న గౌరవము తగ్గి మాట నిలబడక అనేక విధాలైనటువంటి ఈతి బాధలను అనుభవించవలసి వచ్చును.


ఒకటే వీధి ఒక గృహమునకు శుభ ఫలితములను ఇవ్వవచ్చు. అదే వీధి ఇంకొక గృహమునకు అశుభ ఫలితములను ఇవ్వగలదు. ఉదాహరణకు :




ఈ గృహము ఉత్తర వీధిలోనికి చొచ్చుకొని వెళ్లినందువలన ఈ గృహమునకు తూర్పు ఈశాన్య వీధి పోటు మరియు పశ్చిమ వాయువ్య వీధి పోటు ఏర్పడినవి.

తూర్పు ఈశాన్య వీధి పోటు మరియు పశ్చిమ వాయవ్య వీధి పోటు రెండూ శుభకరమైనవే.

ఈ ఉత్తర వీధే ఇంకొక గృహమునకు చెడు లక్షణములు కలిగించే వీధిలా మారుతుంది.





వీధి ఒక్కటే కానీ ఫలితాలు రెండు.

ఇంతకు ముందు పటములో ఇదే వీధి ఉత్తర వీధి అయినది. ఈ పటములో వీధి దక్షిణ వీధిగా మారినది. గృహము దక్షిణ వీధిలోనికి చొచ్చుకొని వచ్చినందు వలన ఈ గృహమునకు తూర్పు ఆగ్నేయ వీధి పోటు మరియు పశ్చిమ నైరుతి వీధిపోటు ఏర్పడుతున్నవి.




ఇంటికి బయట నేమ్ ప్లేట్ తగిలించడం కూడా ఇంటి యజమానికి మేలు చేస్తుంది. ఆ ఇల్లు అతనికే సొంతమనే భావన కలిగించడంతో పాటు ఇంటి ఓనర్‌కు పాజిటివ్ ఫలితాలు చేకూర్చేలా చేస్తుంది. మంచి అవకాశాలు వస్తాయి. ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని వాస్తు శాస్త్రం చెప్తోంది.

ఇంకా మనకు సూక్ష్మంగా అర్థం కావాలంటే రెండు పటాలను ఒకటిగా చేస్తూ చూసినచో





ఇంతకు ముందు ఒక్కొక్క గృహమును విడిగా గమనించాము. ఇప్పుడు ఒక వీధిలోనే గల రెండు గృహాలను గమనిస్తున్నాము. ఇప్పుడు మనకు ఒక విషయం స్పష్టంగా అర్థమయింది. ఒకటే వీధి ఒక గృహమునకు మంచి చేస్తూ ఇంకొక గృహమునకు చెడు చేయడాన్ని గమనించవచ్చు.

గృహము వీధిలోనికి చొచ్చుకొని వచ్చినప్పుడు ఎన్నో విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఒక గృహము తూర్పు వీధిలోనికి చొచ్చుకొని వచ్చినప్పుడు ఒక ఫలితము మరియు పశ్చిమ వీధిలోనికి చొచ్చుకొని వచ్చినప్పుడు ఇంకొక ఫలితము ఉండును.

గృహమును వీధిలోనికి చొచ్చుకొని వెళ్ళనట్లుగా నిర్మాణం చేయకూడదు.


మూడు పటాలను ఒకటే ప్రాంతంలో చూడటం వల్ల మన అవగాహన ఇంకాస్త పెరుగును.






## రోలు రోకలి ఎక్కడ ఉండాలి?

పూర్వం మన ఇంట్లో వంటగదిలోనే రోళ్ళు ఉండేవి. సాధారణంగా అవి వంటగదిలోనే నేలలో బిగించి ఉండేవి. అవసరమైనప్పుడు అక్కడే రోటిని ఉపయోగించుకొనేవారు. వంటగదిలోనే కాకుండా తూర్పు ఆగ్నేయ భాగంలో కూడా రోలు రోకలిని పెట్టుకొనవచ్చునని వాస్తు విద్వాంసుల భావన.





మూడు పటాలను ఒకటే ప్రాంతంలో గమనించడం వలన మనకు విషయం బాగా బోధ పడుతుంది.


ఇలాగే తూర్పు వీధి లేదా పశ్చిమ వీధికి ఇటువంటి మార్పులే వుంటాయి. గృహము వీధిలోనికి చొచ్చుకొని రావడం వల్ల ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతాయి. కొన్ని సార్లు సూటిగా వీధే వచ్చి గృహమును తాకుతుంది. ఏది ఏమైనను ఏ గృహమైనా కూడా వీధిలోనికి చొచ్చుకొని వచ్చున్నట్లుగా నిర్మాణం చేయడం సముచితము కాదు.

ఇప్పుడు తూర్పు లేదా పశ్చిమ వీధిలోకి చొచ్చుకొని వచ్చిన గృహాన్ని గురించి వివరణ

> మంచినీళ్లు తాగేటప్పుడు ఉత్తరం లేదా తూర్పు దిక్కుకు ఎదురుగా ఉండాలి అని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.





గృహము తూర్పు వీధిలోనికి, చొచ్చుకొని వచ్చినప్పుడు ఆ గృహమునకు ఉత్తర ఈశాన్య వీధి పోటు మరియు దక్షిణ ఆగ్నేయ వీధి పోటు ఏర్పడును.




గృహము పశ్చిమ వీధిలోనికి, చొచ్చుకొని వచ్చినప్పుడు ఆ గృహమునకు ఉత్తర వాయువ్య వీధి పోటు మరియు దక్షిణ ఆగ్నేయ వీధి పోటు ఏర్పడును.




వారానికి కనీసం ఒక్క సారైనా కార్యాలయంలో సాంబ్రాణి ధూపం వేయించాలి. దీనివల్ల ప్రతికూల శక్తుల ప్రభావం ఉండదు అని చెబుతారు.




రెండింటిని కలిపి ఒకే వీధిలో కలిపి గమనిస్తే ఎలా ఉంటాయో పై పటాన్ని గమనించడం ద్వారా తెలుసుకోవచ్చును. ఇప్పుడు అన్నింటిని కలిపి ఒకే ప్రాంతంలో గమనిస్తే ఇలా వుంటుంది.

పై పటాలను గమనించడం వల్ల మీకు స్పష్టంగా అవగాహన ఏర్పడి ఉండవచ్చు.

ఒక వీధిలోనికి గృహము చొచ్చుకొని వెళ్లినట్లుగా నిర్మించి ఉంటే ఎలా కనిపిస్తుందో ఇప్పటికి మీకు బాగా అర్థమై ఉంటుంది. అదే ఒక గృహంపై ఒక వీధి వచ్చి తగిలినప్పుడు ఎలా వుంటుందో కింద గమనించగలరు.




పై గృహమునకు ఉత్తర ఈశాన్య భాగం నుంచి వీధి వచ్చి తగులు తున్నది. ఈ గృహస్థులు గృహమును వీధిలోనికి చొచ్చుకొని వచ్చునట్లుగా నిర్మించినది కాదు. స్వతహాగా గృహమునకు ఒక వీధి ఉత్తర ఈశాన్య వీధి పోటు అయి తాకుతున్నది. ఇలా రక రకాలుగా వీధి పోట్లు వుంటాయి.

## ఈశాన్య వీధిపోటు

ఈశాన్య వీధి పోటు గురించి తెలుసుకునే ముందు ఈశాన్యం దిక్కు గురించి తెలుసుకోవాల్సి వుంటుంది. ఒక గృహమునకు (గృహము కానీ, స్థలము కానీ, ఫ్యాక్టరీ కానీ ఇతర ఏ నిర్మాణము అయినా కానీ) ఒక వీధిపోటు తగులుతున్నప్పుడు ఆ వీధిపోటు అనునది ఏ ప్రాంతం నుంచి వచ్చి గృహమునకు తగులుతున్నదో ముందుగా గమనించాలి. ఒక గృహమునకు ఆ ప్రాంతము శుభకరమైనప్పుడు ఆ శుభకరమైన ప్రాంత ఫలితాలను ఆ గృహమునకు వీధి అందించును. ఇక్కడ వీధి అనగా ఒక కొళాయి (పైపులు)గా భావించవచ్చును. ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతమునకు పైపుల ద్వారా నీరు ఎలా అయితే పంపిణీ జరుగుతుందో అదే విధంగా ఒక గృహమునకు కూడా వీధి పోటు అనునది నీటిని సరఫరా చేసే పైపులాగా మంచి లేదా చెడును గృహమునకు అందించును. ఇది వీధి పోటు చేసే కార్యక్రమము.

ముందుగా గృహమునకు ఈశాన్య వీధిపోటు ఎలా తగులునో క్రింది పటం ద్వారా గమనించండి.




ఒక గృహమునకు తూర్పు మరియు ఉత్తరముల మధ్యలో గల ఈశాన్య భాగమునకు ఒక వీధి వచ్చి తగిలినప్పుడు ఆ వీధిని ఈశాన్య వీధిపోటు అందురు. ఈశాన్యం పెరగడమనగా అభివృద్ధి దిశగా మన ప్రయాణం సాగుతున్నట్లుగా గ్రహించాలి.


ఈశాన్యము అంటే అభివృద్ధి. ఈ అభివృద్ధి అనేది ఏ విషయంలో నైనా కావచ్చును. వంశం కానీ, ధనం కానీ, గౌరవం కానీ, విద్య కానీ, సుఖ సంతోషాలు కానీ, భోగభాగ్యాలు కానీ, ఆరోగ్యం కానీ, వ్యాపారం కానీ, రాజకీయ సముచిత ఉన్నతాసనం కానీ, విదేశీ ప్రయాణం కానీ, ఆనందం కానీ, వాహనాలు కానీ, ఆస్థులు పెరగడం కానీ, సంఘంలో ప్రతిష్ట పెరగడం కానీ ఏదైనా కావచ్చును. ఆ అభివృద్ధికి బీజం వేయడంలో ఈశాన్యం అందవేసిన చేయి.

భోళా శంకరుడైన సర్వేశ్వరుడి అనుగ్రహ ప్రీత్యం ఈ ఈశాన్యం. సాక్షాత్తూ సర్వేశ్వరుని కొలిచిన పుణ్యం మీకు ఈశాన్యమును పెంచు

కోవడం ద్వారా లభించును అని వాస్తు నిపుణులు అంటున్నారు. మొత్తం వాస్తు అను శాస్త్రం ఈశాన్యము వైపే వంగును. ఈశాన్యము గురించి ఎంత చెప్పుకున్ననూ, తక్కువ చెప్పామేమో అన్న భావన కలుగును.

అన్ని మూలలూ దిక్కులు చెడిననూ, ఈశాన్య మూల చెడకుండా ఉన్నతంగా ఉన్నచో అభివృద్ధి తగ్గదు. ఈ అభివృద్ధి అనేది ఈశాన్య భాగమునుండి మొదలగును. ఈశాన్యము చక్కగా ఉన్న గృహము లక్ష్మీనివాస స్థాన సమము. ఈశాన్యము అభివృద్ధియున్న ఇల్లు పుణ్య స్థలమునకు సరిసమానము. ఈశాన్యమనగా భగవంతుడే. భగవంతుని ఇంకొక రూపమే గృహము యందు ఈశాన్య భాగము. భక్తి శ్రద్ధలతో భగవంతుని ఎలా ప్రార్థన చేసి పూజిస్తామో అంతటి భక్తి శ్రద్ధలను ఈశాన్య విషయంగా పాటించవలసి ఉంటుంది.

ఈశాన్యమును కోల్పోవడమనగా భగవంతుడిని, అభివృద్ధిని, వంశమును, ధనమును, సుఖసంతోషములను దూరం చేసుకోవడమే. ఈశాన్యము గృహమునందు ఎక్కడ ఉండును !




గృహము లేక స్థలమునకు తూర్పు మరియు ఉత్తరముల మధ్య ఉన్న మూలను ఈశాన్యము మూల అని అందురు.

# వీధి శూల / వీధి పోటుల వల్ల కలిగే శుభ - అశుభములు

ఇంటి యొక్క తూర్పు- ఈశాన్య భాగంలో ఎదురుగా వుండే వీధికి వీధిపోటు ఉన్నయెడల, ఆ ఇంటి యజమానికి సర్వాధికారాలు లభిస్తాయి. వీరు మంచి ఆత్మ విశ్వాసాన్ని కలిగి ఉండి, ఏ రంగంలో కాలు పెట్టినా పైచేయి సాధిస్తారు.

ఇంటి యొక్క ఉత్తర - ఈశాన్య భాగంలో వీధి ఉన్నయెడల, ఆ ఇంటి స్త్రీలకు అన్నివిధాలా మేలు కలుగుతుంది. సుఖ సంతోషాలతో వారి కోర్కెలు తీర్చుకుని ఆనందంగా వుంటారు. ఇంటి యజమానికి మానసిక ప్రశాంతత, ధనాదాయం అధికముగానుండును.

ఇంటి యొక్క ఉత్తర - వాయవ్య భాగంలో నిలువుగా వీధి వుండుట వీధి ఉన్నయెడల, స్త్రీలు తీవ్రమైన దుష్ప్రభావానికి లోనవుతారు. పెళ్లి సంబంధాలు కుదరక పోవడం, కుదిరిన సంబంధాలు కూడా చివరలో తప్పిపోవడం, ఇంకా అనేక సమస్యలకు, చికాకులకు లోనవుతారు.

ఇంటి యొక్క పశ్చిమ - వాయువ్యంలో వీధి ఉన్నయెడల, మంచి ఫలితాలు పొందుతారు. ఇంటి యజమాని సమాజంలో గౌరవాన్ని, పలుకుబడిని పొందుతాడు. రాజకీయ నాయకులుగా కూడా రాణిస్తారు. ధనాదాయం బాగుంటుంది.

ఇంటి యొక్క పశ్చిమ - నైరుతి భాగంలో ఉన్న వీధి వల్ల, శ్రమ అధికంగా వుంటుంది. ఎంత కష్టపడినా ప్రయోజనం వుండదు. చేతికి అందాల్సిన డబ్బు చేజారి పోతుంది. ఆర్థిక కష్ట నష్టాలు తప్పవు.

ఇంటి యొక్క దక్షిణ - నైరుతి భాగంలో వీధి వున్నప్పుడు వచ్చే వీధిపోటు వల్ల అనేక అశుభాలు కలుగుతాయి. భార్యాభర్తల మధ్యన

గొడవలు, స్త్రీలకు అనారోగ్యాలు కలుగుతాయి. ఏ పని మొదలెట్టినా ముందుకు సాగదు.

ఇంటి యొక్క దక్షిణ – ఆగ్నేయ భాగంలో వున్న వీధి వల్ల మంచి ఫలితాలు కలుగుతాయి. కుటుంబం అంతా సుఖసంతోషాలతో, మానసిక ప్రశాంతతతో వుంటారు. బంధువుల ఆదరణ, శుభ కార్య నిర్వహణ వంటివి ఫలిస్తాయి. ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది.

ఇంటి యొక్క తూర్పు – ఆగ్నేయంలో వీధి వుండటం వల్ల అనేక కష్ట నష్టాలు ఎదుర్కొంటారు. ఎన్నిరకాలుగా కష్టపడి సంపాదించినా అంతకు మించిన ఖర్చు ఏదో ఒక రూపేణా వచ్చిపడుతుంది. ఎప్పుడూ మానసిక ఒత్తిడితో శ్రమపడాల్సి వుంటుంది. కుటుంబ కలహాలు మరికొంత వేదనకు గురి చేస్తాయి.

తూర్పు వీధిపోటు, ఉత్తర వీధి పోటు మిశ్రమ ఫలితములను కలుగ చేయును.

ఉత్తర – వాయవ్య, పశ్చిమ – నైరుతి, దక్షిణ – నైరుతి, తూర్పు – ఆగ్నేయం చెడు ఫలితములను కలుగ చేయును.

తూర్పు– ఈశాన్య, ఉత్తర – ఈశాన్య, దక్షిణ – ఆగ్నేయ, పశ్చిమ – వాయువ్య వీధి పోట్లు మంచి ఫలితాలను కలుగచేయును.

ఈ విధంగా గృహానికి కలిగే వీధిపోట్ల వల్ల కొన్ని మంచి ఫలితాలు, మరి కొన్నిసార్లు చెడు ఫలితాలు కలిగే అవకాశమున్నది. కావునా వీధి శూల / వీధి పోటు దోష నివారణ కొరకు అశోక వృక్షము నాటుట, గణపతి స్థాపన మొదలైన పనులతో వీటి దోషాన్ని కొంత వరకు నివారించుకొనవచ్చును.

# బహుమతులు - వాస్తు



బహుమతులు ఇవ్వడం, తీసుకోవడం అనేవి నేటి ప్రపంచంలో సాధారణమైన సంప్రదాయం. ప్రజలు ఒకరిపట్ల ఒకరికి ఉన్న ప్రేమను, శ్రద్ధను తెలియచేయడానికి ఇదో మంచి మార్గం. అవి పుట్టినరోజు, పెళ్ళిరోజులు, గృహప్రవేశాలు కాని బహుమతులు ఇచ్చుకోవడం అనేది అందులో ఒక భాగమైపోయింది. ఎటువంటి కారణం లేదా సందర్భం లేకుండా కూడా ప్రజలు బహుమతులు ఇచ్చుకోడం ఆనవాయితీ అయిపొయింది. సందర్భం ఏదైనా బహుమతి ఇచ్చే వారు ఎదుటి వారికి మంచి జరగాలనే బహుమతిని ఇస్తారు.

అలోచించి ఇచ్చే బహుమతికి ఒక అర్థం ఉంటుంది. బహుమతులు ప్రేమను, శ్రద్ధను ఇచ్చిపుచ్చు కోవడానికి మాత్రమే కాదు. ఇది ఇచ్చేవాడు, తీసుకునేవాడి ఇద్దరి మానసిక స్థితిని బట్టి సానుకూలత, ప్రతికూలతలను, బహుమతి ఇచ్చే వస్తువును కూడా తెలియచేస్తుంది.

బహుమతి ఇచ్చే కొన్ని వస్తువులు ఉన్నాయి, ఇవి తీసుకునేవారు, ఇచ్చేవారు ఇద్దరికీ సానుకూల ఫలితాలను ఇస్తాయి. కొన్ని బహుమతులుగా ఇచ్చే వస్తువులు ప్రతికూలతలను తీసుకువచ్చి, ఇరు పార్టీలకు దురదృష్టాన్ని కలుగచేస్తాయి.

స్నేహితుని కోసం బహుమతిని ఎంచుకోవాలి అనుకున్నపుడు వాస్తు శాస్త్ర నియమాలను దృష్టిలో ఉంచుకోడం చాలా ముఖ్యం.

# బహుమతిగా ఇవ్వకూడని వస్తువులు



**టవల్స్, చేతిరుమాలు :** టవల్స్, చేతిరుమాలు వ్యక్తిగత బహుమతులుగా చాలా పేరుపొందాయి. కానీ వాస్తు శాస్త్రం ప్రకారం వీటిని బహుమతిగా అసలు ఇవ్వకూడదట. ఈ వస్తువులవలన ప్రతికూలత కారణమవుతాయి, ఇచ్చేవారికి, పుచ్చుకునేవారికి మధ్య వివాదాలకు దారితీస్తాయి అని అంటారు. చేతి రుమాలును బహుమతిగా ఇచ్చినట్లయితే, మర్యాద పూర్వకంగా వద్దని చెప్పండి లేదా తిరిగి ఒక నాణాని వారి చేతిలో పెట్టాలని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.



**నీటితో కూడిన వస్తువులు :** అక్వేరియం, ఫిష్ బౌల్స్, చిన్న చిన్న ఫౌంటె యిన్‌లు వంటివి సాధారణంగా ఇచ్చే బహుమతులు. కానీ ఈ వస్తువులను బహుమతులుగా ఇవ్వడం వల్ల మీదగ్గర ఉన్న అదృష్టం తీసుకునే వారికి వెళ్ళిపోతుంది. ఒక వ్యక్తి తన స్నేహితుడికి మంచి అదృష్టం ఉండాలని కోరుకోవచ్చు, కానీ నా వ్యక్తి దురదృష్టవంతుడు కాకూడదు కదా! నీటికి సంబంధించిన వస్తువులను బహుమతులుగా ఇవ్వడం వల్ల తరచుగా ఆర్థిక పరమైన నష్టాలూ వస్తాయి అని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.



**చిత్రాలు, బొమ్మలు లేదా ఇతర దేవుని బొమ్మలు :** పెళ్ళిళ్ళు, గృహ ప్రవేశాలు జరిగినపుడు దేవునికి సంబంధించిన బహుమతులు అందుకుంటారు. అది మంచి బహుమతే కావొచ్చు, కానీ అది అంత అద్భుతమైనదేమీ కాదు. చిత్రాలు లేదా దేవుని బొమ్మలు బహుమతిగా ఇస్తే, దానిని అందుకున్నవారికి వాటిని భద్రపరచడం ఎలాగో తెలియదు. ఇది ఇద్దరికీ ప్రతికూలతని, దురదృష్టాన్ని సృష్టింప చేస్తుంది అని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు. కాబట్టి, నిజంగా ఒక చిత్రం లేదా దేవుని బొమ్మ బహుమతిగా ఇవ్వాలి అనుకుంటే, అది ఎంత జాగ్రత్తగా చూసుకోవాలి వారికి వివరించడం కూడా చేయాలి. మీరు అలాంటి బహుమతులు స్వీకరించి ఉంటే, వాటిని ఏ విధంగా జాగ్రత్తగా చూసుకోవాలో గమనించి ఆ విధంగా ఆ వస్తువులను జాగ్రత్త పరచుకోవాలని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.



**పనికి సంబంధించిన వస్తువులు :** పనికి సంబంధించిన వస్తువులను ఇచ్చినట్లయితే వాటివల్ల ఆ బహుమతిని ఇచ్చిన వారి పని పతనమవుతుంది అని ఒక నమ్మకం. ఒక రచయితగా లేదా క్రియేటివ్ ఫీల్డ్ లో పనిచేస్తుంటే, పెన్నులు, పుస్తకాల వంటి బహుమతులు ఎప్పుడూ ఇవ్వకూడదట. ఇతర పరిశ్రమల వారికి కూడా ఇదే వర్తిస్తుంది అని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.



**పదునైన వస్తువులు :** బహుమతి దుకాణాల్లో ఫాన్సీ చాకులు, కత్తులు చూస్తూ ఉంటాము. కానీ వీటిని కొని, దగ్గరి వారికి బహుమతిగా ఇవ్వడం ఎప్పుడూ చేయకూడదట. పదునైన, కోణాలు గల వస్తువులు ఇంటిలో ప్రతికూలతలను సూచిస్తాయి. ఇది బహుమతి ఇచ్చిన వారికి, స్వీకరించినవారి ఇద్దరికీ దురదృష్టాన్ని కలిగించి, వెంటనే అనారోగ్య ఫలితాలు పొందేట్టు చేస్తాయి. కాబట్టి ఎప్పుడూ పదునైన వస్తువులను బహుమతులుగా ఇవ్వకూడదు లేదా స్వీకరించకూడదు అని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

కత్తెర, స్క్రూడ్రైవర్లు, సుత్తి వంటి ఇనుప పరికరాలు ఇతరులకు ఎప్పుడూ బహుమతిగా ఇవ్వరాదని వాస్తు నిపుణులు అంటున్నారు. అలాగే కత్తెరను చేతిలో పట్టుకుని ఇతరులను చూపిస్తూ మాట్లాడరాదని వాస్తు నిపుణులు సలహా ఇస్తున్నారు.

## అదృష్టాన్ని పెంచే బహుమతులు

వాస్తు, జ్యోతిష్యం, విజ్ఞాన పరంగా కొన్ని బహుమతులను ఇచ్చినా, పుచ్చుకున్నా అదృష్టం కలసి వస్తుందంట.



**మట్టి పాత్రలు:** మట్టితో చేసిన పలు రంగు రంగుల పాత్రలను బహుమానంగా ఇచ్చినా, తీసుకున్నా దాంతో ఇరు జీవితాల్లో అంతా శుభమే జరుగుతుం

దట. మట్టిలో ఉండే పృద్వి అనే అంశం మనకు జీవితంలో ఎదురయ్యే కష్టాలను తొలగించి, ధనవృద్ధికి తోడ్పడుతుందట.



**ఏనుగు బొమ్మలు:** గజాన్ని అధిరోహించటం ఒక అద్భుత కార్యం ఐష్వర్య చిహ్నాం. ఏనుగును బహుమానంగా ఇవ్వలేము కారణం దాని నిర్వహణ అతి భారమైనది. అందుకే ఏనుగు బొమ్మలను బహుమానంగా ఇస్తాం. అలా ఇచ్చిన వారికి, వాటిని తీసుకున్న వారికి అదృష్టం యోగం పట్టి బాగా కలసి వస్తుందట. అయితే అవి ప్రకృతి నుండి ఉద్భవించిన వాటితో చేసినవై ఉండాలి. వెండి, బంగారం వంటి ఖరీదైన లోహాలతో చేసిన ఏనుగు బొమ్మలను బహుమానంగా ఇవ్వలేని వారు చెక్క, ఇత్తడి, రాగి వంటి లోహాలతో చేసిన బొమ్మలను కూడా బహుమతిగా ఇవ్వవచ్చు లేదా పుచ్చుకొనవచ్చునట.




**పియెనీ పూలు:** పియెనీన్ ఇవి గులాబీల్లాగా ఉండే ఒక ఆకర్షణీయమైన పుష్పాలు. ఈ రకం పూలను గిఫ్ట్‌గా ఇచ్చినా, లేదంటే తీసుకున్నా, ఆ ఇంట్లో ఎల్లప్పుడూ ప్రశాంతత కలిగి, సంపద స్థిరంగా వృద్ధి చెందుతూ ఉంటారట. ఇది ఫెంగ్ షుయ్ వాస్తు సంస్కృతి.

**వెండి నాణేలు పాత్రలు:** వెండి లక్ష్మీదేవికి ఎంతో ప్రీతిపాత్రమైన లోహ మట. పురాణాల ప్రకారం వెండి శ్రీలక్ష్మి దేవి స్వరూపమట. వెండి

నాణేలు లేదా పాత్రలను బహుమతి రూపంలో ఇచ్చినా లేదా తీసుకున్నా దాంతో సంపద వృద్ధి చెందుతుందట. అలాంటి వారికి లక్ష్మీదేవి కటాక్షం ఎల్లప్పుడూ ఉంటుందట.

**వర్ణ రంజితమైన గుర్రాల బొమ్మలు:** 'ఏడు తెల్లని గుర్రాలు' పరిగెడుతున్నట్టుగా ఉండే పెయింటింగ్‌ను బహుమతిగా ఇచ్చినా లేదా తీసుకున్నా దాంతో ఆ వ్యక్తులు తమ తమ రంగాల్లో అద్భుతంగా రాణిస్తూ, ధనం



బాగా సంపాదిస్తారట. దీన్ని ఫెంగ్ షుయ్ వాస్తు ఈ విషయాన్ని చెబుతోంది. అయినా సప్తాశ్వ రధారూడుడు సూర్యుడు. ఆయన ప్రత్యక్ష నారాయణుడేకాదు, అధికారం, రాజయోగం, సామాజిక గౌరవం ఇచ్చే గ్రహంగా మనం జ్యోతిష్య శాస్త్రం ప్రకారం భావిస్తాం.



**దుస్తులు:** మనం ప్రతిశుభ కార్యంలోను వస్త్రాలను మనవాళ్ళకు అంది స్తాం. వీటిని బహుమతి రూపంలో పొందినా లేదంటే ఎవరికైనా అందిచ్చినా ఎల్లప్పుడూ ఇరువురికి మంచే జరుగుతుందట. అయితే నలుపు రంగు దుస్తులను మాత్రం బహుమతులుగా ఇవ్వకూడదట. వేరే ఏ ఇతర వర్ణమైనా బహుమతిగా ఇవ్వటానికి మంచిదే.

# అద్దె ఇల్లు - వాస్తు




వాస్తు అనేది గృహ యజమానికి మాత్రమే వర్తిస్తుందా లేదా ఆ ఇంట్లో అద్దెకు ఉన్న వారికి కూడా వర్తిస్తుందా అనే సందేహం చాలా మంది మదిలో మెదులుతుంది. వాస్తు అనేది యజమానితోపాటు కిరాయికి ఉన్న వారికి కూడా వర్తిస్తుంది. అద్దె ఇంటికి ఒకరకమైన వాస్తు, సొంత ఇంటికి మరో రకమైన వాస్తు అని ఉండదు. నివసించే గృహము దోష పూరితము, సరిగా లేనపుడు ఏ ఇల్లు ఐనను ఒకటే ఫలితము అనుభవించ వలసివస్తుంది.

సాధారణంగా సొంత ఇల్లయినా, అద్దె ఇల్లయినా వాస్తురీత్యా ఉండాలి. సొంత ఇల్లు కలనెరవేరాలంటే అప్పటి వరకు అద్దెకుండే ఇల్లు కూడా వాస్తురీత్యా బాగుండాలి. నివసించే ఇల్లు గ్రామంలో అయినా, నగరంలో అయినా సరే వాస్తురీత్యా ఉండటం చాలా ముఖ్యం. అందు చేతనే అద్దె ఇంటిలో చేరేవారు ఆచితూచి అడుగు వేయడం మంచిది.


అద్దె ఇంటిలో చేరేముందు గమనికల్లో ముఖ్యమైంది నైరుతి, దక్షిణ, పశ్చిమాలలో మాస్టర్ బెడ్‌రూమ్ ఉందోలేదో చూసుకోవాలి.

ఆగ్నేయంలో వంట గది ఉండాలి. ఈశాన్యంలో ద్వారం, గృహం మధ్యన ఖాళీ ఉండటం అవసరం.

నైరుతిలో బాల్కనీ ఉండరాదు. ఇల్లు దిక్కులకు సరిగా ఉండాలి. ప్రతి పోర్షన్ చదరంగా లేదా దీర్ఘ చతురస్త్ర ఆకారంలో ఉండడం మంచింది. వృత్తాకారంలో మాత్రం ఉండకూడదు. అదేవిధంగా నైరుతి గదికి నైరుతిలో ద్వారం ఉండకూడదు.

ఇంటి ఆవరణలో నూతులు, గోతులు వాస్తుకు అనుగుణంగా ఉండాలి. చెడు వీధిపోట్లు, చీకటిగా ఉండి గాలి, వెలుతురు రానివి, రోడ్డు నుంచి బాగా పల్లంగా ఉన్న ఇళ్ళు మంచివికావు. టాయ్‌లెట్లు దక్షిణ, పశ్చిమాల్లో ఉండటం మంచిది.

ఇవి మాత్రమే కాక ఆ పోర్షన్ ఇంతకుముందు నుంచి అద్దెకు ఇస్తున్నదైతే ఇంతకు ముందు అద్దెకున్న వారికి ఎలా ఉండేది, కలిసి వచ్చిందా లేక ఏవైనా ఇబ్బందులు పడ్డారా అన్నవిషయం తెలుసుకొని దాన్నిబట్టి అద్దెకు దిగాలి. పైకి బాగానే కనిపించినా గతంలో అద్దెకు ఉన్నవారికి తీవ్ర అనారోగ్య సమస్యలు, నానా విధములైన ఇబ్బందులు కలిగించిన పోర్షనులు, తరచూ ఖాళీ అయ్యే పోర్షనులు మంచివికావని తెలుసుకోవాలి.



రామాయణ, మహాభారత కథల్లోని యుద్ధానికి సంబంధించిన ఫోటోలు ఇంట్లో వుంచకూడదట. రామాయణ, మహాభారతల్లోని శుభకరమైన దృశ్యాలు మాత్రం వుండవచ్చు. శ్రీరామా పట్టాభిషేకం వంటివి నిరభ్యంతరకరంగా ఇంట్లో వుంచవచ్చు.



అద్దెకు దిగబోయే ఇంట్లో బాత్రూంలో మల మూత్ర విసర్జన చేసేది ఎప్పుడు తూర్పు మూలంగా ఉండకూడదు. అంటే మనం తూర్పుని చూస్తూ విసర్జన అనేది చేయకూడదు. ఇది అసలు మర్చిపోవద్దు.

దిగే మెట్లు లేదా గుంటలు, లేదా లోతుగా నీరు ఉంటే అసలు మంచిది కాదు.

ఎక్కువ పోర్షనులు ఉన్న ఇంట్లో ఉచ్చ స్థానం, నీచ స్థానం విషయాలను తప్పనిసరిగా చూసుకుని వాటిని అనుసరించి అద్దెకు దిగాలి.

అద్దెకు తీసుకోవాలని భావించిన ఇల్లు వీధి ఏ దిశలో ఉందో గమనించాలి. అంటే తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణాలను అంచనా వేయాలి. ఆ గృహం ఉండే వీధి వాలు విధానం.. అంటే రోడ్డు ఎత్తు పల్లాలను పరిగణలోకి తీసుకోవాలి. అద్దె ఇంట్లో నివసించే ముందు ఏ దిశగా వాలు ఉంది అనేది అతిముఖ్యం. ఇంటిని అద్దెకు తీసుకోవాలనుకునే వ్యక్తి అవసరాలను కూడా గమనించాలి. కొందరు ఉద్యోగం కోసం వస్తే.. మరి కొందరు వ్యాపారం కోసం.. ఇంకొందరు చదువుకోవడానికి పట్టణాలకు వలస వస్తుంటారు. కొందరు రాజకీయ అవసరాల కోసం వలస వస్తుంటారు. మీరు ఏ అవసరం కోసం పట్టణానికి వచ్చారు, ఏ పని చేస్తున్నారనే విషయాన్ని కూడా ఇంటిని అద్దెకు తీసుకునేటప్పుడు దృష్టిలో ఉంచుకోవాలి.

విద్యార్థులు ఎప్పుడూ తూర్పు, ఉత్తర గృహాలను మాత్రమే అద్దెకు

తీసుకోవటానికి ప్రయత్నించాలి. తూర్పు నుంచి ఉత్తరానికి, ఉత్తరం నుంచి తూర్పునకు నడక సాగే ఇంటిని అద్దెకు తీసుకోవాలి.

ఆ ఇంట్లో ఆగ్నేయ భాగంలో పడక గది ఉండరాదు. గడప లేని గృహంలో నివసించే ప్రయత్నం చేయవద్దు.

మిద్దె మీద ఉన్నట్లయితే మెట్ల కింద బాత్ రూమ్ ఉన్న గది తీసుకోకూడదు. దక్షిణం మధ్యభాగంలో కిటికీ ఉండొద్దు. ముఖ్యంగా వీధి చివరన ఉన్న గృహాన్ని అద్దెకు తీసుకోకూడదు.

శ్మశానానికి చేరువలోని గృహాన్ని అద్దెకు తీసుకోకూడదు. గృహానికి ఎదురుగా గుబురు పొదలు ఉండే గృహాన్ని విద్యార్థులు ఎంపిక చేసుకోవద్దు. గృహ ఆవరణలో ఎత్తైన మట్టిదిబ్బలు ఉండే ఇంటిని కూడా అద్దెకు తీసుకోకూడదు.

ముఖ్యంగా క్షౌరశాల (హెయిర్ సెలూన్) పైనా, పక్కన కిరాయికి తీసుకోకూడదు.

పాద రక్షల దుకాణం ఉంటే నిర్భయంగా తీసుకోండి, కలిసొస్తుంది. గాలి వెలుతురు ధారాళంగా ఉండే గృహాన్ని ఎంచుకోండి. లిఫ్ట్ ఎదురుగా, మెట్ల ఎదురుగా ఉన్న గృహాన్ని ఎంచుకోవద్దు. ముఖ్యంగా నైరుతి భాగాన్ని తాకుతూ కిందకు వెళ్లే మెట్లు, లిఫ్ట్ ఉన్న ఇంటిని అద్దెకు తీసుకోకూడదు.

మసీదు, దేవాలయాలు, చర్చికి చేరువలో ఉన్న గృహం తీసుకోవద్దు.

ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు మెకానిక్ సంస్థలకు ఎదురుగా ఉండకూడదు. నివసించే ఇంటి సింహద్వారానికి ఎదురుగా ఎదురింటి మూల ఉండరాదు. ఇలా ఉంటే లేని సమస్యలు కొని తెచ్చుకోవాల్సి ఉంటుంది.




నివసించే ఇంటి సింహ ద్వారానికి ఎదురుగా ధ్వజ స్థంభం, కరెంటు పోల్, చెట్టు ఉండరాదు. గృహానికి ఎదురుగా సన్యాసుల మఠం ఉండరాదు. ఇంటికి ఎదురుగా కుండల తయారీ బట్టీ, బార్బర్ షాప్ ఉండరాదు. నూనే తీసే గానుగ ఎదురుగా నివాసం ఉండకూడదు. కార్పెంటర్ షాప్ కూడా ఎదురుగా ఉండరాదు.

పైన చెప్పిన ఇంట్లో ఉన్న ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి పని ఒత్తిడి ఎదురవుతుంది. వ్యాపారస్తుల వద్ద పని చేసేవారు ఎక్కువ కాలం ఉండరు.

అన్నాదమ్ములు ఒకే గృహాన్ని రెండు భాగాలుగా పంచుకున్న గృహంలో నివసించకూడదు. అలాంటి ఇంట్లో ఉంటే సోదరులు, సోదరిమణుల మధ్య భేదాభిప్రాయాలు తలెత్తుతాయి. వ్యాపారంలో నష్టపోయిన వారి గృహంలో వ్యాపారస్తుడు నివాసం చేయరాదు. నిధి, నిక్షేపాలు కొరకై గుంతలు తవ్విన గృహంలో నివాసం చేయరాదు. దక్షిణ ముఖంగా ఉండే ఇల్లు వ్యాపారులకు కలిసి వస్తుంది.

ఆగ్నేయం చాలా ఎత్తుగా ఉన్న గృహంలో రాజకీయాలు చేసేవారు నివాసం చేయరాదు. పురుషులు మృత్యువాత పడి స్త్రీ రాజకీయాల్లోకి అడుగుపెట్టి తప్పుదోవ పట్టే ప్రమాదం ఉంది.

వాయువ్యంలో బయటి వ్యక్తులను కలిసే హాల్ ఉంటే రాజకీయ నాయకులకు కలిసి వస్తుంది. రాజకీయ నాయకులు ఎప్పుడు కింది




అంతస్తులోనే ఉండాలి. మేడ మీద నివాసం చేయరాదు. రాజకీయాలు చేసే వారికి భూమిపై అనుకొని ఉన్న గృహం శ్రేష్టం. రాజకీయ నాయకులు తోబుట్టువు గృహంలో, పిల్లనిచ్చిన మామ గృహంలో నివాసం చేయరాదు. శ్మశానానికి ఆనుకొని లేదా శ్మశానానికి ఎదురుగా, పక్కన ఉన్న గృహంలో నివాసం నిషిద్ధం.

అతివృష్టి వలన దెబ్బతిన్న గృహంలో నివాసం ఉండరాదు. అగ్నికి ఆహుతి అయిన గృహాన్ని వెంటనే వదిలేయాలి. పిడుగు పాటుకు గురైన ఇంటిని కనీసం ఏడాదిపాటు వదిలేయాలి. అగ్నికి ఆహుతి అయిన ఇంటిని మూడేళ్లు వదిలేయాలి.

ఎవరైనా ఆత్మహత్య చేసుకున్న గృహంలో నివసించడానికి సాహసించొద్దు. హత్యకు గురైన గృహంలో నివాసం చేయరాదు. గర్భిణి ప్రసవ సమయంలో మరణించిన గృహం కూడా నివాసానికి పనికిరాదు.

ప్రమాదాలు, అకాల మరణాలు, హత్యలు, ఆత్మహత్యలు జరిగిన పోర్షనులు మంచివి కావని తెలుసుకోవాలి. వాస్తు బాగున్న ఇళ్ళు తరచూ ఖాళీ అవ్వవన్న విషయాన్ని గుర్తించడం ఎంతైనా అవసరమని వాస్తు శాస్త్ర గ్రంథాలు చెబుతున్నాయి. పాము పుట్ట ఉన్న ఇల్లు నివాసానికి చేటు. పుట్టిన శిశువు 12 రోజుల్లోపు మరణిస్తే.. బ్రహ్మసూత్ర దోషం ఏర్పడుతుంది. కాబట్టి అలాంటి గృహాన్ని మూడు నెలలు వదిలేయాలి.

# ఇంటి రంగులు - వాస్తు

ఇంటి అలంకరణలో ముఖ్యమైనవి ఈ ఇంటికి అందం తెచ్చే రంగులు. నిర్మాణం పూర్తయిన గృహాలకు చక్కటి రంగులను నచ్చే విధంగా వేస్తే ఆ ఇల్లు చూడముచ్చటగా ఉంటుంది. అయితే ఈ రంగుల ఎంపిక కూడా వాస్తుకు లోబడి ఉంటే మంచిది.

ఒక గృహానికి లేదా వాణిజ్య సముదాయానికి వాడబడే రంగులను బట్టే మనలో ఉత్సాహం, శక్తి పెరుగుతుందని.. అందువలన గృహానికి అనుకూలమైన రంగులు వాడడం కూడా చాలా అవసరమని వాస్తు చెబుతోంది. గృహమే కాకుండా వంటగది, పడకగది, ఆఫీసు గది, పూజగది, బాత్‌రూం ఇలా ఏదైనా కావొచ్చు.. వాటికి ఉపయోగించే రంగులు, అక్కడ ఉండే వ్యక్తుల అభిరుచికి తగినట్టుగా ఉండాలి.

సాధారణంగా ఇంటి రంగుల విషయంలో చాలా మంది చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కొంత మంది ఇష్టం మేరకు వేసుకుంటే





మరికొంత మంది వాస్తు ప్రకారం ఆలోచిస్తారు. ఇంటి రంగులు మనపై ఊహించని విధంగా మానసిక ప్రభావాన్ని చూపుతాయనేది ఇప్పటికే రుజువు అయింది.

రంగులను ఎంచుకోవడం కీలకమని మనిషి పెరుగుదల, పేరు ప్రతిష్టలు అర్జనలో రంగులు కీలక పాత్ర వహిస్తాయని వాస్తు శాస్త్రం పేర్కొంటుంది. ముఖ్యంగా తెలుపు, నలుపు, ఎరుపు రంగులు ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

ఇల్లు అనేది మనకు స్వర్గం లాంటిది కాబట్టి, రంగుల విషయంలో సమతుల్యత అనేది చాలా కీలకం.

ఏ దిక్కులవైపు ఉన్న రూములకు ఏ రంగులు వేయాలని భావిస్తే :

ఈశాన్య – లేత నీలం.

తూర్పు – తెలుపు లేదా లేత నీలం.

ఆగ్నేయం – ఈ దిశ అగ్నితో ముడిపడి ఉన్నందున, శక్తిని పెంచడానికి నారింజ, గులాబీ మరియు వెండి రంగులను ఉపయోగించవచ్చు.

ఉత్తరం – ఆకుపచ్చ, పిస్తా ఆకుపచ్చ.

వాయువ్య – ఈ ప్రాంతం గాలికి సంబంధించినది. కాబట్టి, తెలుపు, లేత బూడిద మరియు క్రీమ్ ఉత్తమ రంగులు.

పడమర – ఇది 'వరుణ్' (అనగా నీరు) ఉన్న ప్రదేశం. కాబట్టి, ఉత్తమ రంగులు నీలం లేదా తెలుపు.

నైరుతి – పీచు, మట్టి రంగు, బిస్కెట్ రంగు లేదా లేత గోధుమ రంగు.

దక్షిణ – ఎరుపు మరియు పసుపు.

నలుపు, ఎరుపు మరియు గులాబీ వంటి రంగులను ఎన్నుకునేటప్పుడు ఇంటి యజమానులు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి, ఎందుకంటే ఈ రంగులు అందరు ఇష్టపడరని వాస్తునిపుణుల భావన.

ఇంటిలోని ప్రతీ భాగానికి ఒక శక్తి అనేది కీలకం. కాబట్టి పరిమాణం మరియు దిశ ప్రకారం రంగులు అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇంటి భాగానికి, దాని వినియోగానికి అను





గుణంగా రంగు ఉండాలని సూచిస్తున్నారు.

## వాస్తు ప్రకారం ఏ రూమ్‌కి ఏ రంగు ?

**మాస్టర్ బెడ్ రూమ్:** ఆదర్శవంతంగా, మాస్టర్ బెడ్ రూమ్ నైరుతి దిశలో ఉండాలి కాబట్టి, నీలం రంగుతో పెయింట్ చేయాలి.

**అతిథి గది / డ్రాయింగ్ గది:** అతిథి గది / డ్రాయింగ్ గదికి నార్త్-వెస్ట్ ఉత్తమమైన ప్రదేశం మరియు అందువల్ల, ఈ దిశలో అతిథి గది తెలుపు రంగుతో పెయింట్ చేయాలి.

**పిల్లల గది:** పెద్దలు మరియు అధ్యయనాల కోసం బయటికి వెళ్ళే పిల్లల గదులకు వాయువ్య ఉత్తమ ప్రదేశమని సూచిస్తున్నారు. వాయువ్య దిశ చంద్రునిచే పరిపాలించబడుతున్నందున, ఈ దిశలో పిల్లల గదులు తెలుపు రంగుతో పెయింట్ వెయ్యాలని సూచిస్తున్నారు.

**వంటగది:** ఆగ్నేయ జోన్ వంటశాలలకు అనువైనది మరియు అందువల్ల, వంటగది గోడలను నారింజ లేదా ఎరుపు రంగుతో పెయింట్ చేయాలి.

**బాత్రూమ్:** బాత్రూమ్ కోసం నార్త్-వెస్ట్ ఉత్తమమైన ప్రదేశం మరియు



అందువల్ల, బాత్రూమ్ తెలుపు రంగుతో పెయింట్ చేయాలి.

**హాల్:** ఆదర్శవంతంగా, హాల్ ఈశాన్య లేదా వాయువ్య దిశలో ఉండాలి మరియు అందువల్ల పసుపు లేదా తెలుపు రంగులతో పెయింట్ చేయాలి.


**ఇంటి బయటివైపు రంగు:** ఇంటి బాహ్య రంగు, దాని యజమానులపై రాశిపై ఆధారపడి ఉండాలి. పసుపు–తెలుపు లేదా ఆఫ్–వైట్ లేదా లైట్ మావ్ లేదా ఆరెంజ్ వంటి రంగులు అన్ని రాశుల ప్రజలకు సరిపోతాయని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

లైట్ షేడ్స్ ఎప్పుడూ మంచివని నిపుణుల భావన. ఎరుపు, గోధుమ, బూడిద మరియు నలుపు వంటి ముదురు షేడ్స్ అందరికీ నచ్చక పోవచ్చని, ఎందుకంటే అవి రాహు, శని, మార్స్ మరియు సూర్యుడు వంటి కొన్ని మండుతున్న గ్రహాలను సూచిస్తాయని అంతేకాకుండా ఎరుపు, ముదురు పసుపు మరియు నలుపు రంగులకు దూరంగా ఉండా లని కూడా నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా, థీసిస్ రంగులు అధిక తీవ్రతను కలిగి ఉంటాయని వాస్తునిపుణులు అంటున్నారు.

ధనలాభం కోరుకొనే వారు ఇంటి ప్రవేశ ద్వారం ఉన్న గోడకు సానుకూల తరంగాలను ఉత్పత్తి చేసే తెలుపు, లేత నీలం,.గులాబీ వంటి రంగులు వేసుకోవాలి తప్ప నలుపు, నిండుఎరుపు వంటి రంగులు వేయ కూడదు. పొరుగిళ్ల రంగుల కంటే మీ ఇంటి రంగు భిన్నంగా, చూసేం దుకు ఆహ్లాదంగా ఉండేలా చూసుకుంటే మరిన్ని సానుకూల ఫలితం ఉంటుంది.

# లైటింగ్ - వాస్తు

మీ ఇల్లు మరియు కార్యాలయంలో సహజ కాంతి సమృద్ధిగా లభిస్తే ఆ ప్రదేశం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. గదిలో పడే కాంతి విధానాన్ని బట్టే గది యొక్క వాతావరణం మారిపోతుంది.



ఈశాన్యం నుండి వెలువడే కాంతి ఉత్తమోత్తమంగా పరిగణించ బడుతుంది. ఉత్తర మరియు తూర్పు గోడలకు అమర్చిన విద్యుత్ దీపాలు ఉత్తమంగా వాస్తు నిపుణులు భావిస్తారు.

ఒక గదిలో లైటింగ్ యొక్క ప్రధాన వనరు ఆగ్నేయ మూలలో నుండి ఉంటే, ఇది ప్రతికూలంగా పరిగణించబడుతుంది. కొవ్వొత్తి కాంతి మరియు సహజ ఫైర్ లైట్ రెండూ సహజంగా మనసుకు ఆహ్లాదాన్ని పంచుతాయి అంతేకాకుండా విశ్రాంతి వాతావరణాన్ని సృష్టించడానికి ఉపయోగపడతాయి.

# సంపద - వాస్తు



ధనం సమృద్ధిగా ఉంటె సహజంగానే అన్ని సౌకర్యాలు, పేరు ప్రతిష్ఠలు మన చెంతకు వస్తాయి. గృహ నిర్మాణం చేపడుతున్నట్లయితే కొన్ని సూచనలు పాటించి ధన ప్రవాహాన్ని ఆకర్షించవచ్చు.

ధనాన్ని భద్రపరిచే బీరువా లేదా లాకర్ను ఎప్పుడు ఇంటికి నైరుతి మూలన ఉండేట్టు చూసుకోండి. ఉత్తర దిక్కుకు అధిపతి కుబేరుడు. ఈయన సకల సంపత్ప్రదాత. దక్షిణ దిక్కుగా లేదా నైరుతి మూలన పెట్టిన బీరువా లేదా లాకర్ ఉత్తర దిక్కుగా తెరచుకుంటుంది, కనుక ఎప్పుడు అటువైపే పెట్టాలి.

ఈశాన్య మూల ఎప్పుడూ పరిశుభ్రంగా, మంచి అమరికతో, తీరుగా ఉండాలి. ఈ మూలలో పనికిరాని చెత్త సామాన్లను పెట్టకండి. ఈ మూల చిందరవందరగా ఉండకుండా జాగ్రత్తపడండి. ఈ దిక్కులో మెట్లను కూడా నిర్మించరాదు.

మీ ఇంటి చుట్టూ ప్రహరి గోడ ఉన్నట్లయితే, అది ఈశాన్యం మూలగా వంపు తిరిగి ఉండరాదు. ఈ మూలగా లంబ కోణంలో నిర్మాణం జరిగేటట్లు చూసుకోవాలి.

ఈ మూలలో ఎత్తైన భవనాలు ఉండరాదు. ఆ భవనాల నీడ ఇంటి ఈశాన్యం దిక్కుగా పడితే అది ఇంటికే అరిష్టంగా భావిస్తారు.

నైరుతిభాగంలో ఇంటి పైకప్పు ఉత్తరం లేదా ఈశాన్య దిక్కుతో పోల్చి చూస్తే ఎక్కువ వాలుతో ఉండాలి. అంతేకాక దక్షిణం మరియు పడమర వైపు ప్రహరీ గోడలు ఉత్తర మరియు తూర్పు గోడల కన్నా మందంగా ఉండాలి.

ధనం భద్రపరిచే అల్మరాకు ఎదురుగా అద్దాన్ని బిగిస్తే ఎక్కువ సంపదను ఆకర్షిస్తుంది. ఇది మీ సంపదను రెండింతలు చేస్తుందని అంటారు.

మీ ఇంటి ముందుండే రహదారి మీ ఇంటి ఉపరితలం కన్నా ఎత్తులో ఉండరాదు. ఇలా ఉంటె మీ ఇంట్లోకి ప్రవేశించే సంపదను ఇది అడ్డుకుంటుంది.



మీ ఇంటిలో ఊదా రంగు ఆకులు లేదా పూలు ఉండే మొక్కలను నాటండి. ఈ మొక్కలు శుభకరమైనవి మరియు మీ ఇంట్లోకి అనుకూల శక్తిని మరియు సంపదల ప్రవాహాన్ని సాధ్యం చేస్తాయి. ఒకవేలా ఇటువంటి మొక్కలు మీకు లభించకపోతే ఒక మనీ ప్లాంట్‌ను ఊదా రంగు గోలెంలో నాటండి.

ఈశాన్య దిక్కులో ఎప్పుడూ మొక్కలను పెంచారాదు, మరీ ముఖ్యంగా పొడవైన మొక్కలు. వాటిని నైరుతి మూలలో పెంచడం శ్రేయస్కరం.

ఈశాన్య దిక్కులో ఫౌంటెన్ ఉండటం శుభకరం.

ఇంటి మధ్య భాగాన్ని దేవుడి స్థానం నిర్మించడానికి వినియోగించాలి.

ఇది బ్రహ్మ స్థానం కనుక ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి. ఇంటియొక్క కిటికీలు, ద్వారాలు మరియు తలుపులు కూడా పరిశుభ్రంగా ఉండాలి. లేనియెడలా ధనప్రవాహాన్ని అడ్డుకుంటాయి.

సంపదను ఆకర్షించాలంటే ఇంటి సింహద్వారాన్ని శుభ్రంగా అలంక రించాలి. ఇంటి ముందర నేమ్ ప్లేట్ మీద అక్షరాలు కనపడేట్టుగా చక్కగా ఉండాలి. నేమ్ ప్లేట్ మీద పేరు చుట్టూ కూడా అలంకరణ ఉంటె ఇంకా మంచిది.

కొళాయిలు ఎప్పుడూ నీరు చిమ్మకుండా, కారకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలా జరిగితే కనుక ధనం కూడా అదే విధంగా జారి పోతుంది. కనుక కొళాయిలు పాడైతే త్వరితగతిన బాగుచేయించాలి.

ఇంటికి నైరుతి మూలగా గోడలు లేదా ఇతర నిర్మాణాలు ఉండ కుండా చూసుకోండి. నైరుతి మూలను కూడా పరిశుభ్రంగా ఉంచు కోవాలి.

బీరువాని ఎప్పుడు కాంతి రేఖకు కిందుగా పెట్టరాదు. ఇలా చేస్తే ఇంట్లోకి ప్రవహించే ధన ప్రవాహానికి అడ్డు తగులుతుంది.

ఇంట్లో ఎక్వేరియం పెట్టుకుంటే ఇంట్లోకి చేరే సంపద ప్రవాహం మెరుగవుతుంది.



పక్షులకు ఆహారం అందివ్వడం వలన కూడా ఇంట్లోకి సంప దను ఆకర్షిస్తుంది. పేదలకు సహాయం చేయడం వలన కూడా సంపద పెరుగుతుంది. ఇలా చేస్తే సంపద పెరగడం మాత్రమె కాకుండా మీరు జీవితంలో అన్ని రకాలుగా గెలుపును అందుకుంటారు.

# తాళం కప్ప - వాస్తు

వాస్తుశాస్త్ర ప్రకారం, మీ ఇంటి భద్రతకై ఉపయోగించే తాళం కప్పలకు చాలా ప్రాముఖ్యత ఉన్నది. తలుపు ఉన్న దిక్కు, ప్రవేశ ద్వారం మొదలైన అంశాలను ఏ విషయంగా పరిశీలించాలి అన్న విషయాన్ని వాస్తుశాస్త్రం చక్కగా వివరించింది.

వాస్తు శాస్త్రంలోని వివిధ విభాగాల్లో, గృహానికి సంబంధించిన వివిధ అంశాలను గురించి చర్చించారు. ఇంటిని ఏ విధంగా నిర్మించాలి అనే విషయం దగ్గర నుండి, ఏ దిక్కులో ఏ వస్తువులను అమర్చాలి అనే విషయాలను గురించి కూలంకషంగా వాస్తుశాస్త్రం చర్చించింది.



**తూర్పు :** సూర్యుడు తూర్పు దిక్కుకి అధిపతి. కనుక, ఈ దిక్కుగా ఉపయోగించే తాళం కప్పలు ఎరుపు రంగులో రాగితో తయారైనవి అయ్యి ఉండాలి. ఇలా చేస్తే ఆ ప్రదేశానికి అవసరమైన రక్షణ చేకూరుతుంది. ఇలా చేస్తే ఆ ఇల్లు దొంగతనాల బారిన పడకుండా ఉంటుంది అని వాస్తు నిపుణులు చెబుతున్నారు.




**పడమర :** శని పశ్చిమానికి అధిపతి, కనుక ఈ దిక్కుగా ఉపయోగించే తాళం కప్పలు నలుపు రంగులో ఇనుముతో తయారైనవి అయ్యి ఉండాలి. తాళం కప్ప బరువుగా ఉండేట్టు చూసుకోవాలి. రాగి తాళం కప్పలను ఈ దిశలో వాడరాదు.

**ఉత్తరం :** ఈ దిక్కున ఉపయోగించే తాళాలు ఇత్తడివి అయ్యి ఉండాలి.




ఇంకే లోహం వాడరాదు. గుర్తుపెట్టుకోదగ్గ ఇంకొక విషయం ఏమిటంటే, ఈ దిక్కుగా ఉపయోగించే తాళం కప్పలు ఎరుపు రంగులో లేదా దానికి దగ్గరి రంగులో ఉండాలి. ఒక వేళ పెద్ద గదులు లేదా పరిశ్రమలు ఈ దిక్కులో ఉంటే, ఐదు తాళం కప్పలను ఉపయోగించడం సురక్షితం.



**దక్షిణం :** దక్షిణ దిక్కున వేయడానికి పంచాలోహాల తాళం కప్పలను వాడండి. ఇవి ఎరుపు రంగులో బరువుగా ఉండాలి. ఇలా చేస్తే ఆస్తుల సురక్షితంగా, దొంగల బారిన పడకుండా ఉంటాయి.



**ఈశాన్యం :** పసుపురంగులో ఉండే తాళం కప్పలు, ఈ దిక్కులో వాడటం శుభప్రదం. ఈ తాళం కప్పలు బరువుగా ఉండాలి. ఎరుపు రంగుతో కూడిన తాళం కప్పలను ఈ దిక్కులో ఉండే గదులకు వేయవచ్చు.



**వాయువ్య మరియు నైరుతి :** వాయువ్య దిక్కుగా ఉపయోగించే తాళం కప్పలు బరువుగా, వెండి రంగులో ఉండాలి. నైరుతికి అధిపతి రాహువు కనుక,ఈ దిక్కుగా ఉపయోగించే తాళం కప్పలు గోధుమ రంగులో ఉండాలి.

ఒక తాళం కప్ప యొక్క తాళం చెవులు కనిపించకుండా పోయినట్లైతే, అటువంటి తాళం కప్పలను ఇంట్లో ఉంచరాదు. అవి అశుభాన్ని కలుగ

జేసి, ఇంట్లో దొంగతనాలు జరిగే అవకాశాన్ని పెంచుతాయని వాస్తు శాస్త్రం తెలియజేస్తుంది. వీటిని పరిష్కారం దొరకని సమస్యలకు సంకేతంగా వాస్తు శాస్త్రం చెబుతోంది.

శబ్దం చేసే తాళం కప్పలను ఇంట్లో ఉంచకూడదు. ఆ తాళం కప్పలకు బదులుగా కొత్తవాటిని తీసుకురండి లేదా వాటినే శబ్దం రాకుండా బాగుచేయించండి.

తాళం కప్పలను పారేయాలి అనుకుంటే, పారేసే ముందు అవి తాళం వేయబడకుండా ఉన్నాయని నిర్ధారణ చేసుకోండి. ఒకవేళ తాళం వేసి ఉన్నట్లైతే, తెరచాక పారవేయండి.



ఇంటిలోని పూజగదికి తాళం ఉండరాదు.

ఎవరికైనా బహుమతిగా తాళం కప్ప మరియు చెవి ఇస్తే చాలా మంచిదని అంటారు. అది ఒక వ్యక్తి యొక్క రక్షణ మరియు భద్రతను పెంపొందిస్తుంది.



## విండ్ చైమ్స్

ఒక ఇంటిలో గాలి గంటలను ఉపయోగించడం ఆవరణ నుండి ప్రతికూల శక్తులను దూరంగా ఉంచుతుంది. టింగిల్ చైమ్స్ యొక్క సంగీతం ప్రతికూల శక్తి యొక్క నమూనాను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది మరియు అనుకూల శక్తి యొక్క ప్రవాహాన్ని ప్రోత్సహిస్తుంది.

# గృహాలంకరణ - వాస్తు

ఇంటి లోపల ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా అలంకరించడం, వస్తువుల అమరిక వగైరాలు ఇంటీరియర్ డెకరేషన్ కిందికి వస్తాయి. ఈ విషయంలోనూ పక్కా ప్రణాళికలతో అడుగు ముందుకు వేయాలి.

సాధారణంగా ప్రతికూల జోన్లు ఇంటికి దక్షిణంలో, పశ్చిమంలో, నైరుతిలో ఉంటాయి. కనుక ఇంట్లో సామాన్లు ఏవి ఎక్కడ సర్దుకుంటే మంచిదో వాస్తు శాస్త్రవేత్తలు కొన్ని సూచనలు చేస్తున్నారు.

## దిక్కులు - రంగులు



తూర్పు వైపు గృహమునకు తెల్ల రంగు, దక్షిణ వైపున అయితే ఎరుపు రంగు, పశ్చిమ వైపున అయితే నీలి రంగు, ఉత్తరం వైపు ఆకు పచ్చని రంగులు వేస్తే మంచిది.

లేత రంగుల పెయింట్లు వాస్తు ప్రకారం మంచిది. లేత నీలం, ఆకు పచ్చ, పింక్, క్రీమ్ కలర్లను గదులకు వాడడం మంచిది. ఇంట్లో ఎరుపు, నలుపు రంగులను వాడకపోవడమే మంచిది.

## పెయింటింగ్స్, శిల్పాలు

ఇంట్లో ప్రకృతి సహజమైన సూర్యోదయం, జలపాతం వంటి చిత్రాలు పెట్టుకోవడం మంచిదని వాస్తు చెప్తుంది. యుద్ధాలకు సంబంధించిన, హింసాత్మకంగా ఉండే చిత్రాలను ఇంట్లో ఉంచకపోవడమే మంచిది.



అలాగే బెడ్‌రూంలో దేవుని పటాలు పెట్టుకో కూడదు. చాలామంది వినాయకుడి బొమ్మలను డెకొరేటివ్ పీసులుగా వాడుతుంటారు. ఈ బొమ్మలను దేవుని గది లేదా పూజ కోసం ప్రత్యేకంగా నిర్దేశించిన స్థలంలో ఉంచడం మంచిది. అలాగే ఇంట్లో ఏ గదిలోనైనా ఈశాన్యంలో భారీ శిల్పాలను పెట్టుకోక పోవడమే మంచిది.

సూర్యోదయం, జలపాతం వంటి ప్రతిమలు ఇంట్లో వాడితే మంచి దని వాస్తు సూచిస్తోంది. పడకగదిలో దేవతామూర్తులను ఉంచకూడదు. వినాయకుడి బొమ్మలను అలంకార సామగ్రిగా వాడడం బాగా ప్రజాదరణ పొందింది. దేవతా విగ్రహాలను పూజ గదిలో ఉంచండి. గదిలో ఇంట్లో ఈశాన్య దిశలో భారీ విగ్రహం ఉంచరాదు.

## విద్యుత్ ఉపకరణాలు



ఇంట్లో మనం అనేక ఎలక్ట్రికల్ వస్తువులను వాడు తుంటాం. గ్యాస్, ఒవెన్లు, మైక్రోవేవ్ వంటివాటిని ఆగ్నే యంలో పెట్టుకోవాలి.

స్నానాల గదిలో గీజర్‌ను ఆగ్నేయ దిక్కులో పెట్టుకోవాలి.

కూలర్, ఎసి, ఫ్రిడ్జ్ వంటి వాటిని గదికి వాయువ్య దిక్కున ఉంచడం మంచిది. టివిని ఉత్తరం లేదా తూర్పు లేదా ఆగ్నేయంలో పెట్టుకోవాలి.

విద్యుత్ ఉపకరణాలను ఈశాన్య దిక్కున పెట్టకుండా చూసుకోవడం మంచిది.

## కర్టెన్లు



బెడ్‌రూంలో వేసుకునే కర్టెన్లు లేత రంగుల్లో ఉండేలా చూసుకోవాలి.

పడకగదిలో ఎరుపు, నలుపు రంగు కర్టెన్లను వాడకపోవడమే మంచిది.

ముందురు రంగు కర్టెన్లను లివింగ్ రూమ్‌లో వాడడం మంచిది.

## అద్దం



అద్దాన్ని గదిలో ఉత్తరం లేదా తూర్పు గోడకు పెట్టుకోవడం మంచిదని వాస్తు చెబుతోంది.

ఇంట్లో అయినా ఆఫీస్ అయినా సరే వాస్తు ప్రకారం అద్దం ఒక ముఖ్య పాత్రను పోషిస్తుంది. ఇంటిలో సానుకూల శక్తి పొందడం అనేది ఇంట్లో అద్దాలను ఉంచే ప్రదేశం మీద ఆధారపడి ఉంటుంది. వాస్తుప్రకారం అన్ని అద్దాలు వాటి ప్రదేశంలో వాస్తు ప్రకారం పెట్టాలని లేదు. అద్దాలు కొన్ని ప్రదేశాలో ఉంచడం వల్ల ఆ ఇంట్లో కొన్ని వ్యతిరేక శక్తిలు కలిగిస్తే, మరికొన్ని ప్రదేశాల్లో ఉంచడం వల్ల సానుకూల శక్తిని అందిస్తాయి. ఇంట్లో వాస్తు ప్రకారం అద్దాలను అమర్చాలనుకొన్నప్పుడు

కొన్ని ప్రాథమిక విషయాలు వాస్తు నిపుణులు అందిస్తున్నారు.

పడకగదిలోని వ్యక్తులు ప్రతిబింబించేలా అద్దం పెట్టకూడదు. అలా పెడితే అనారోగ్యం చెందడం లేదా ప్రతి కూలశక్తులు పొందవచ్చు. ఇంట్లో ప్రతికూల శక్తి కలిగే ప్రదేశానికి అభిముఖంగా అద్దం ఉంచడానికి ప్రయత్నించండి. అటువంటప్పుడు ఇంట్లో ఉండే అన్ని ప్రతికూల శక్తులు తొలగించబడతాయి.

అద్దంను ఆఫీసులో లాకర్‌కు ఎదురుగా అమర్చాలి. అప్పుడు అన్ని శక్తులు సానుకూలా శక్తులు సమృద్ధిగా పొంది మరింత ముందుకు ఎదగడానికి అవకాశం ఉంటుంది అని వాస్తు నిపుణుల అభిప్రాయం. ఇరుకైన ద్వారాలకు ఎదురుగా అద్దాలు అమర్చడం చేయకూడదు. ఆఫీసులో క్యూబికల్ విండోకు అపోజిట్‌గా అద్దాలను అమర్చుకోవచ్చు. దాంతో కార్యాలయం సానుకూల శక్తితో నిండి ఉంటుంది.

బాత్రూంలో అద్దాలు అమర్చుకోవాలనుకుంటే, వాటిని ఉత్తర లేదా తూర్పు దిశలో ఉంచడానికి ప్రయత్నించండి. ఇంట్లో గోడ విశాలంగా ఉంటే అక్కడ ఇంటికి కనెక్ట్ అయ్యేలా అద్దంను అమర్చవచ్చు. రెండు అద్దాలను ఒకదానికొకటి ఎదురెదురుగా ఉంచకూడదు. అద్దాన్ని ప్రధాన ద్వారంకు ఎదురుగా ఉంచకూడదు. స్టడీ రూంలోనూ, బెడ్‌రూంలో పడక ఎదుట అద్దం పెట్టకపోవడమే మంచిది.



## ఇన్‌డోర్ ప్లాంట్స్

ఇంట్లో మొక్కలను పెట్టుకోవడం ఇప్పుడు ఫ్యాషన్‌గా మారింది. అయితే మొక్కను ఎంచుకునేప్పుడు మాత్రం

ముళ్ళగా ఉండే కాక్టస్ మొక్కలను ఎంచుకోవద్దని వాస్తు నిపుణులు చెప్తున్నారు. అలాగే ఇంటికి ఈశాన్య దిక్కులో పెద్ద మొక్కలను పెట్టుకోకపోవడమే మంచిది.

## ఫ్లోరింగ్



మొజాయిక్, సెరామిక్ టైల్, మార్బుల్ వంటివాటిని ఫ్లోరింగ్‌కు ఎంచుకోవడం మంచిది. గదులలో వైట్ మార్బుల్‌ను వేసుకోవద్దు. ఎందుకంటే దీనిని పవిత్రంగా భావిస్తారు. పూజ గదులలోను, ఆలయా లలోనూ దీనిని ఉపయోగించడం మంచిది.



## సీలింగ్

ఫ్లాట్ సీలింగ్ ఆవాసాలకు మంచిది. అలాగే గది సీలింగ్ ఎత్తుగా ఉండకూడదు.

## లైటింగ్



ఇంట్లో వెలుతురు ధారాళంగా ఉండాలి. ఇంట్లో మసక వెలుతురు ఉండడం అక్కడ నివసించే వారికి మంచిది కాదు.

ఇంటి దీపాలు తూర్పు లేదంటే ఉత్తర ముఖంగా అమర్చటం శుభం. ప్రత్యేకించి ఇతరుల ఇంటి దీపపు కాంతి తన ఇంటిలో పడకూడదు. ప్రధాన గదులలో జీరో బల్బులు తెల్లవార్లూ వెలుగుతూనే ఉండాలి.

ద్వారం తలుపులు పువ్వులతోనూ, గంటలతోనూ అందంగా ఉండేటట్లు అలంకరించుకోవాలి.

డ్రాయింగ్ రూంలో సోఫాను వేసేటప్పుడు దాని గదిలోని పడమర లేక దక్షిణ దిక్కులో వేసుకోవాలి. ఆ సోఫాలో కూర్చున్న వ్యక్తి తూర్పు లేక ఉత్తర ముఖంగా ఉండాలి.

వంటింట్లో కానీ, డైనింగ్ హాల్లో కానీ డైనింగ్ టేబుల్ వేసుకునేటప్పుడు దానిని గదికి వాయువ్య దిక్కులో ఉండేట్టుగా చూసుకోవాలి.

స్టడీ టేబుల్‌ను గదికి ఉత్తర లేదా తూర్పు దిక్కున వేసుకోవాలి.

అలాగే డ్రాయింగ్ రూంలో పెట్టుకునే అక్వేరియంను ఉత్తరం, తూర్పు లేదా ఈశాన్య దిక్కులలో పెట్టుకోవాలి. ఎందుకంటే అందులో నీరు ఉంటుంది కనుక. పైన పేర్కొన్న దిక్కులు నీటికి సంబంధించినవి కనుక.

## భారమయ్యే భవంతులు

గృహ ఆవరణలో మరో పోర్షన్‌ను కట్టుకోవచ్చు. కాని ఒక భవంతి వెనకాల ఇంకో భవంతిని కట్టకూడదు. ఉదాహరణకు ప్రధాన భవనంకు పశ్చిమం, దక్షిణంలో ఇంకో భవనం కట్టినపుడు అది గిడ్డంగిగానో లేక స్టోర్ రూంగానో వాడవచ్చును. కానీ కుటుంబ నివాసానికి పనికిరాదు. పశ్చిమంలో ఉన్న భవంతికి తూర్పులో ఉన్న భవంతి భారమౌతుంది. కాబట్టి పశ్చిమంలో ఉన్న భవనం నివాసానికి పనికిరాదు. అదేవిధంగా దక్షిణంలో ఉన్న భవనానికి ఉత్తరంలో ఉన్న భవనం భారమౌతుంది కాబట్టి దక్షిణం భవనంలో నివాసాం కూడదని వాస్తుశాస్త్రం చెబుతోంది.

# గృహ ప్రవేశం - వాస్తు



గృహ ప్రవేశం కొత్త ఇల్లు లేదా గృహము కట్టుకున్న తరువాత అందు లోకి ప్రవేశించే ముందు జరుపుకొనే పండుగ. హోమం, నవగ్రహాలకు శాంతి, సత్యన్నారాయణ స్వామి వ్రతం, బంధువులకు, స్నేహితులకు విందు, గోవుతో ముందుగా ఇల్లు తొక్కించడం మొదలైనవి దీనిలోని ముఖ్యమైన కార్యక్రమాలుగా నిర్వ హించబడతాయి.

ఇల్లు సమస్త శుభవాస్తు ప్రకారం గృహ నిర్మాణం పూర్తైన తర్వాత మంచి పాండిత్యం శాస్త్ర పరిజ్ఞానం కలిగిన అనుభవజ్ఞులైన పండితుడిని సంప్రదించి మీ పేరు బలంతో గృహప్రవేశ ముహూర్తం పెట్టించుకోవాలి. గృహ నిర్మాణం పూర్తి అయిన తర్వాత జ్యోతిషులు నిర్ణయించిన శుభ ముహూర్తంలో ధర్మపత్ని సమేతంగా బంధువులు, మిత్రులతో సహా గృహ ప్రవేశం చేయవలెను. గృహ యజమాని దంపతులు పట్టు వస్త్రాలు ధరించి తమకు ముందు లేగదూడ కలిగిన ఆవును, నిండు బిందె నీళ్ళ ముత్తైదువులు పట్టుకుని స్థపతి, శిల్పి, మంగళ వాయిద్యాల శబ్దంతో పురోహితుడు నడుస్తున్నది అనుసరించి పూర్ణ కలశంతో ఈశాన్యం వైపు నుండి ప్రారంభించి గృహ ప్రదక్షిణ చేయాలి.

ఇలా ప్రదక్షిణలు చేస్తున్న సమయంలోనే ఎనిమిది దిక్కులలో ఉండే దిక్పాలకు (1. ఈశాన్యము-చరకీ దేవత; 2.తూర్పు-సర్వస్కంధ. 3.



ఆగ్నేయం-విదారికా. 4.దక్షిణం - ఆర్యమ. 5.నైఋతి- పూతన. 6. పడమర-జంభక. 7. వాయువ్యం - పాపరాక్షసి. 8.ఉత్తరం- పిలిపింఛక) అను దిక్పాలకు పెసరపప్పు, బియ్యం, పసుపు, సున్నం కలిపి వండిన అన్నం వెలగకాయంత ముద్దలు చేసి అన్ని దిక్కులలో అరటి ఆకులో కానీ విస్తరి ఆకులో కాని బలి పెట్టవలెను, ఎర్రని అక్షితలు , నవధాన్యాలు, కొబ్బరికాయ సమర్పరిస్తూ వాస్తుపద బాహ్యదేవతలకు వాస్తు బలులు సమర్పించాలి.

ప్రదక్షిణలు పూర్తి చేసిన తర్వత నిర్ణయించుకున్న సుము హూర్త మునకు గృహ సింహద్వారం నుండి దూడతో ఉన్న ఆవును ముందుగా పూజించి దానికి ఇష్టమైన ఆహారమును పెట్టవలెను. గుమ్మానికి గుమ్మడి కాయ బలిహారం ఇవ్వాలి. ముందుగా ఆవును ద్వారం దాటించి పూర్ణ కుంభంలతో దేవుని పటము చేతబట్టుకుని యాజమాని తాంబాళములో బియ్యం పోసి అందులో దేవతల విగ్రహాలు మంగళ హారతి చేత పట్టుకుని సింహాద్వారంనకు మనస్సులో నమస్కరించుకుని కుడికాలు ముందు పెట్టి గృహప్రవేశం చేయాలి, వారి వెనక ఇతర ముత్తైదువలు నిండు నీళ్ళ బిందె, హారతులు మొదలగు వాటితో ప్రవేశం చేయాలి.

గృహ ప్రవేశానికి ముందు ఇంట్లో ఎలాంటి వస్తువులు పెట్టకూడదు. గృహ ప్రవేశం తర్వాతనే సామాగ్రి ఇంట్లోకి తీసుకువెళ్ళాలి. గృహ ప్రవేశానికి ముందు ఇల్లు శుభ్రం చేసిన తర్వాత దర్వాజాలు మూసి ఉండాలి. కొన్ని సందర్భాలలో నిర్మాణం పూర్తిగాక ముహూర్తాలు దాటి



పోతున్నాయి మళ్లీ చాలా కాలం వరకు ముహూర్తాలు లేవు అని తెలిసి నప్పుడు ముహూర్తం సమయానికి ఇం ట్లో చేయించాల్సిన పని కరం టు, ప్లంబింగ్, ఉడ్ వర్కు మొద లగునవి ఇంకా కొంత పని బాకీ ఉన్నను వాటిని తర్వాత కూడా చేయించుకోవచ్చును. కాని ఇంటికి డోర్లు అమర్చనిదే గృహ ప్రవేశం చేయకూడదు.

శాస్త్ర ప్రకారం గృహప్రవేశంలో పండితుల వేద మంత్రోచ్చారణతో బలిహారం పెట్టేవరకు నూతన గృహంలో అంతకు ముందు నిప్పు వెలగ కూడదు, ఏ వంట చేయరాదు.

యజమాని గృహ ప్రవేశ భాగంలో ఇంట్లో గణపతి పూజ, పుణ్యా హవాచనము, వాస్తు మండపారాధన, అగ్ని ప్రతిష్ట, పాలు పొంగించి క్షీరాన్నం వండి పూజలో నివేదన చేయాలి. ఊర్ధ్వ పురుషునికి బియ్యం పిండితో చేసిన ఉండ్రాళ్ళు, బెల్లం, నవధాన్యాలు మొదలగునవి ఇంటి పై కప్పులో బలిహారం ఇవ్వాలి, వాస్తు (గణపతి) హోమం, నవగ్రహ పూజ, అష్ట దిక్పాలకుల పూజ , గృహ కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతం జరిపించుకున్న తర్వాత స్థపతిని, శిల్పిని, పురోహితున్ని యాధాశక్తి గా నూతన వస్త్ర తాంభూలాదులను ఇచ్చి వారిని సత్కరించి సంతృప్తి పరచి వారి ఆశీర్వాదములు తీసుకుకోవాలి.

తమ శక్తి కొలది బంధు, మిత్రులకు శాఖాహార భోజనాలు "అన్న



శాంతి'' కార్యక్రమాలు చేయువలెను. మూడు రోజులు ఉభయ సంధ్యల లో ఇంట్లో దేవుని మందిరంలో దీపారాధన చేయాలి యజమాని కుటుంబం తప్పక మూడు నిద్రలు వరుసగా గృహ ప్రవేశ అనంతరం చేయాలి. ఈ విధంగా శాస్త్రోక్త విధిగా గృహ ప్రవేశ కార్యక్రమం జరిపించుకుంటే కర్త సమస్త సుఖ సౌఖ్యములు పొంది ఆనందమైన జీవితాన్ని ఆ గృహములో అనుభవించగలరని శాస్త్రము.

సింహద్వారాన్ని అనుసరించి కూడా గృహప్రవేశ ముహూర్తాలను నిర్ణయించుకోవచ్చునని వాస్తునిపుణులు అంటున్నారు. ఇందులో భాగం గా.. దక్షిణ సింహద్వారము గల గృహమునకు పాడ్యమి, షష్టి, ఏకాదశి తిథులు మంచివి.

ధర్మ సింధు ప్రకారం గృహ ప్రవేశంనాడు ఆచరించవలసిన పద్ధతి ఈ విధంగా ఉంది. గృహ యజమాని ధర్మపత్నితో సహా మంగళ స్నానాలు చేసి బంధుమిత్రులతో కూడుకొని నూతన గృహమునకు, ముహూర్త సమయమునకు కొంచెము ముందుగా చేరుకొనవలెను. గృహ ద్వారము వద్ద దూడతో ఉన్న ఆవును పూజించి దానికి ఇష్టమైన ఆహారమును పెట్టవలెను. అష్టదిక్కులు, భూదేవికి, ఊర్ధ్వ పురుషునికి, వాస్తువరుణ దేవతలకు మృష్టాన్నము, వసంతంతో నింపిన గుమ్మడికాయ బలి హరణము (ఉద్దిబేడలు, పెసరపప్పు, బియ్యము, పసుపు, సున్నము కలిపి వండిన అన్నము) ఈయవలెను. దీనిని వెలగకాయంత ముద్దలు చేసి



అన్ని దిక్కుల పెట్టవలెను. కలశమున గంగాది తీర్థములను ఆవాహన చేసి పూజించవలెను. దీనిని "గంగపూజ" అంటారు.

శుభ ముహూర్తమున దూడతో ఆవును ముందుంచుకొని, వారి యొక్క కులదైవము విగ్రహములను కాని, పటములను కాని చేత పట్టుకొని మంగళ వాద్య ఘోషముల మధ్య యజమాని కుడికాలు, ధర్మపత్ని ఎడమకాలు గృహమునందు పెట్టవలెను.

పాలు పొంగించి, క్షీరాన్నమును వండి దానితో వాస్తుపురుషుని పూజించి నివేదన చేయవలెను. పాలు పొంగించుటకు చేసిన అగ్నిహోత్రమునకు నెయ్యి, చక్కెర వేసి నమస్కరించవలెను. వాస్తుపూజకు ముందు గణపతి పూజ చేయవలెను. నవగ్రహ పూజ, అష్ట దిక్పాలక పూజ చేయించవలెను. బలిహరణము పెట్టువరకు నూతన గృహమున ఏమియు వండరాదు.

## గృహప్రవేశమునకు శుభాశుభములు

**శుభ తిథులు :** శుక్ల పక్షమున తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులును; బహుళ పక్షమున పాడ్యమి, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, తిథులు.

**శుభ వారములు:** సోమ, బుధ, గురు, శుక్రవారములు.



**శుభ నక్షత్రములు:** రోహిణి, మృగశిర, ఉత్తర, ఉత్తరాషాఢ, చిత్త, అనూరాధ, ధనిష్ఠ, శతభిషం, రేవతి.

**శుభ లగ్నములు:** వృషభ, మిథున, సింహ, కన్య, వృశ్చిక, ధనస్సు, కుంభం, మీనం.

**విశేషములు :** అష్టమశుద్ధి, చతుర్దశుద్ధి, కలిశ చక్రశుద్ధి కలిగి యుండవలయును. వృషభచక్ర శుద్ధి కూడా చూచుట మంచిది.

రవి యున్న నక్షత్రాదిగా ఫలితములు చూచుకోవాలి. రవి అనూరాధ నక్షత్రములో ఉన్న అనూరాధ మొదలు 3 నక్షత్రములు అంటే1. అనూరాధ 2.జ్యేష్ఠ 3.మూల నక్షత్రములలో ఒకటి అయిన దుర్దశగను, తరువాత 4 పూర్వాషాఢ, 5.ఉత్తరాషాఢ, 6.శ్రవణ, 7.ధనిష్ఠ నక్షత్రములైన దురవస్తగా స్వీకరించాలి.

రవియున్న నక్షత్రమున కెదురు వృషభచక్రశుద్ధి కలిగిన నక్షత్రముల పట్టిక ఈ విధముగా ఉన్నది. ముఖ్యము

గృహారంభమునకు వృషభ చక్ర శుద్ధిని, గృహప్రవేశమునకు కలిశ చక్రశుద్ధిని, అత్యంత ప్రాధాన్యముగా గుర్తించాలి. ఉభయ చక్ర శుద్ధులు చూచుట మిక్కిలి శుభదాయకము.

రవి సంచార నక్షత్రము నుండి లెక్కించగా (వృషభ చక్రమమందు అభిజిత్తు సహా లెక్కించాలి)

1. 1, 2, 3 నక్షత్రములు – దుర్దశ.
2. 4,5,6,7, నక్షత్రములు – దురవస్థ.




3. 8,9,10,11 నక్షత్రములు – చిరకాల స్థైర్యం.
4. 12,13,14, నక్షత్రములు – దేశభ్రమణం.
5. 15,16,17,18 నక్షత్రములు – ధనం.
6. 19,20,21,22 నక్షత్రములు – ధాన్యం.
7. 23,24,25 నక్షత్రములు – సంపద.
8. 26,27,28 నక్షత్రములు – పశువృద్ధి.

## గృహప్రవేశములకు వృషభ చక్రశుద్ధి

**రవిసంచార నక్షత్రము :** గృహారంభ, గృహప్రవేశ ముహూర్త నక్షములకు వృషభ చక్ర శుద్ధి అయిన నక్షత్రములు.

అశ్విని : పుష్య, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి.

భరణి : మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, ఉ.షా, శవణ, ధని, శత, ఉ.భా, రేవతి, అశ్విని.

కృత్తిక :మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవ, ధని, శత, ఉ.భా, రేవతి,అశ్విని.

రోహిణి : ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా; శ్రవణ, ధనిష్ఠ, శత, ఉ.భా; రేవతి అశ్విని.

మృగశిర : ఉత్తర, హస్త, చిత్త, అనూ, మూల, ఉ.షా, శ్రవణ, ధనిష్ఠ, శత, ఉ.భా, రేవతి, అశ్విని, రోహిణి.

ఆరుద్ర : హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవణ, ధనిష్ఠ, శత, ఉ.భా, రేవతి, అశ్విని, రోహిణి, మృగశిర.



పునర్వసు : చిత్త,స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవ, ధనిష్ఠ, శత, ఉ.భా, రేవతి, అశ్వని, రోహిణి, మృగ.

పుష్యమి : స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవ, ధని, శత,ఉ.భా, రేవ, అశ్వని, రోహిణి, మృగ, పుష్యర్వసు.

అశ్లేష : అనూ, మూల, ఉ.షా, శ్రవ, ధనిష్ఠ, శత, ఉ.భా, రేవ, అశ్వ, రోహి, మృగ, పునర్వ, పుష్యమి.

మఖ : అనూ, మూల, ఉ.షా, శ్రవ, ధనిష్ఠ, శత, ఉ.భా, రేవతి, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి.

పుబ్బ : మూల, ఉ.షా, శ్రవ, ధనిష్ఠ, శత, ఉ.భా, రేవతి, అశ్వని, రోహి, మృగశిర, పునర్వ, పుష్య, మఖ.

ఉత్తర : మూల, ఉ.షా, శ్రవణ, ధనిష్ఠ, శత, ఉ.భా, రేవతి, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ.

హస్త : ఉ.షా, శ్రవ, ధనిష్ఠ,శత, ఉ.భా, రేవతి, అశ్వని, రోహిణి, మృగ, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర.

చిత్త : ఉ.షా, శ్రవణ, ధనిష్ఠ,శత, ఉ.భా, రేవతి, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త.

స్వాతి : శ్రవణ, ధనిష్ఠ, శత, ఉభా, రేవ, అశ్వని, రోహిణి, మృగ, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త.

విశాఖ : శ్రవణ, ధనిష్ఠ, శత, ఉ.భా, రేవతి, అశ్వని, రోహిణి, మృగ, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి.



అనూరాధ : ధనిష్ఠ, శత, ఉభా, రేవతి, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి.

జ్యేష్ఠ : శత, ఉ.భా, రేవతి, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్య, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ.

మూల : ఉ.భా,రేవతి,అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్య, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల.

పూర్వాషాఢ : ఉ.భా, రేవతి, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల.

ఉత్తరాషాఢ : రేవతి, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ,మూల.

శ్రవణం : రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా.

ధనిష్ఠ : రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవణ.

శతభిషం : రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవణ, ధనిష్ఠ.

పూర్వాభాద్ర : మృగ, పునర్వసు, పుష్య, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవణ, ధనిష్ఠ, శతభిషం.

ఉత్తరాభాద్ర : పునర్వసు, పుష్య,మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ,



మూల, ఉ.షా, శ్రవణ, ధనిష్ఠ, శతభిష, పూర్వాభాద్ర.

రేవతి : పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవణ, ధనిష్ఠ, శత, ఉ.భా.

1. 1వ నక్షత్రము – శిరచ్ఛేదము
2. 2, 3, 4, 5 నక్షత్రములు – పరదేశ గమనము
3. 6, 7, 8, 9 నక్షత్రములు – నిర్భయము
4. 10, 11, 12, 13 నక్షత్రములు – ధాన్యము
5. 14, 15, 16, 17 నక్షత్రములు – నిర్ధనము
6. 18, 19, 20, 21 నక్షత్రము – గర్భాస్రావము
7. 22, 23, 24, నక్షత్రములు – సంపద
8. 25, 26, 27, 28 నక్షత్రములు – పూర్ణాయువు

రవి సంచార నక్షత్రమునుండి లెక్కించగా పై ఫలితములు కలుగును. కలిశచక్రమునందు 27 నక్షత్రములు మాత్రమే లెక్కించాలి.

## గృహప్రవేశమునకు కలశ చక్రశుద్ధి

రవిసంచార నక్షత్రము – గృహారంభ, గృహప్రవేశ మూహూర్త నక్షత్రములకు కలశ చక్ర శుద్ధి అయిన నక్షత్రములు.

అశ్వని: పున, పుష్య, మఖ, ఉత్త, హస్త, శ్రవ, ధని, శత, ఉ.భా, రేవతి.

భరణి: పున, పుష్య, మఖ, ఉత్త, హస్త, చిత్త, ధని, శత, ఉ.భా, రేవతి, అశ్వని.



కృత్తిక : పుష్య, మఖ, ఉత్త, హస్త, చిత్త, స్వాతి, శత, ఉ.భా, రేవతి, అశ్వని.

రోహిణి:మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, ఉ.భా, రేవతి, అశ్వని.

మృగశిర: మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, ఉ.భా, రేవతి, అశ్వని, రోహిణి.

ఆరుద్ర: ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, రేవతి, అశ్వని, రోహిణి.

పునర్వసు: ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, అశ్వని, రోహిణి, మృగశిర.

పుష్యమి: హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, రోహిణి, మృగశిర, పునర్వసు.

ఆశ్లేష: చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, రోహిణి, మృగశిర, పున, పుష్యమి.

మఖ: స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవణ, రోహి, మృగ, పున, పుష్యమి.

పుబ్బ: అనూ, మూల, ఉ షా, శ్రవ, ధని, మృగశిర, పున, పుష్యమి, మఖ.

ఉత్తర :అనూ, మూల, ఉ.షా, శ్రవ, ధని, శత, పునర్వసు, పుష్యమి, మఖ.

గృహప్రవేశము కొందరు నిర్మాణము పూర్తి కాకుండగనే జరిపించుట మనము చూచుచున్నాము. అట్టి ముహూర్తములు కూడా పెట్టుచున్నారు.

తలుపులు కిటికీలు లేకుండా గృహప్రవేశము చెయ్యరాదు.

ముహూర్త దోషములకు, శాంతులు జపములు చెయ్యవచ్చునను వాదనలు శాస్త్రసమ్మతము కాదు.



దోషపూరితములయిన ఆ దోషములు తరువాతి కాలమున అనుభవించగల రని కొందరి నమ్మకము.

వాస్తు దోషములు ఇంటికి లేకుండా ముందుగానే అన్ని విషయములూ పరిగణలోనికి తీసుకొనవలెను.

ముహూర్త దోషములున్న వానిని వాస్తు దోషములుగా చెప్పి మార్పులు చేర్పులు చేయుచు యజమానులను అయోమయ స్థితికి తీసుకొని పోవువారు కలరు.

పాత ఇల్లు కొనునప్పుడు వాస్తుతో పాటు నిర్మాణ సమయమున ముహూర్తబలములు చూచిరో లేదో కూడ తెలుసుకొనుట మంచిది.

గృహారంభము, గృహప్రవేశము రెండునూ చాల ముఖ్యమగు శుభ కార్యములుగాన వీనికి వృషభ చక్ర శుద్ధియూ కలశ చక్ర శుద్ధియూ తప్పక పాటించవలెనని ఉత్తర కాలామృతమున కాళిదాసు చెప్పియున్నారు. ఈ రెండునూ తప్పక పాటించవలెను.

## నూతన గృహ ప్రవేశమునకు కావలసిన వస్తువులు

పసుపు = 150 గ్రాములు, కుంకుమ = 250 గ్రాములు, తమలపాకులు = 2 కట్టలు (పెద్దవి), వక్కలు = 100 గ్రాములు, అరటి పిలకలు = 2, అరటి పండ్లు = 25, అగరవత్తులు = 1 కట్ట (పెద్దది), సాంబ్రాణి = 100 గ్రాములు, నువ్వుల నూనె = 2 కిలోలు,



ఒత్తుల కట్ట = 1 (పెద్దది), తెల్ల గుడ్డ బద్దీ ముక్క (కాటన్) = 1/4 మీటరు (అఖండ దీపమునకు), మట్టి మూకుడు (కొత్తది) = 1, వరి ధాన్యము = 1 కిలో, విస్తళ్ళు = 12, దేవుళ్ళ పటములు = 5, పూల మాలలు = 20 మూరలు, రవికెల గుడ్డలు = 4 (కాటన్ ముక్కలు) (కొత్తవి), చాకు (కొత్తది) = 1, పూజా బియ్యము = 8 కెజీలు.

## బీరువాపై దేవుని ఫొటోలు



బీరువాపై ఎప్పుడూ దేవుని ఫోటోలు అతికించ కూడదట. తిరుపతి మొదలైన క్షేత్రాలలో అమ్మేటువంటి స్టిక్కర్లు, మేగ్నటిక్ బొమ్మలు బీరువాలపై అంటించకూడదు. ఎందుకంటే బీరువా పడకగదిలో ఉంటుంది కాబట్టి, పడకగదిలో ఉండే బీరువాపై దేవుడి ఫోటోలు ఉండకూడదు. ఎప్పుడూ కూడా బీరువాపై ఓ వైపు శుభం లాభం ఇంకో వైపు స్వస్తిక్ గుర్తు మాత్రమే ఉండాలి. ఆ స్వస్తిక్ కూడా అపసవ్య స్వస్తిక్ కాదు. సవ్య స్వస్తిక్ అని, అవి కూడా పసుపు రంగులో కుంకుమ తోటి బొట్లు పెట్టినటువంటిదై వుండాలి. ఇలా చేస్తే మీరు లక్ష్మీదేవి అనుగ్ర హంతో ఐశ్వర్యాన్ని పొందవచ్చునని వాస్తు నిపుణులు

# సెప్టిక్ ట్యాంక్ - వాస్తు




సెప్టిక్ ట్యాంక్ నిర్మాణంలో వాస్తు నియమాలు పాటించడం చాలా అవసరం.

సెప్టిక్ ట్యాంక్‌ను ఈశాన్యం, నైఋతి, ఆగ్నేయ మూలల్లో ఏర్పాటు చేయకూడదు.

ఉత్తరం గోడలను తొమ్మిది భాగాలు చేసి వాయువ్య మూల నుండి మూడవ భాగంలో సెప్టిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసుకోవాలి.

గృహం యెక్క ప్లింత్‌కు, కాపౌండ్‌వాల్‌కు టచ్ కాకుండా మినిమం 2 అడుగుల దూరంలో ఉండేలా సెప్టిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసుకోవాలి.

ఇంట్లో వున్న మరుగుదొడ్ల సంఖ్యకు అనుగుణంగా సెప్టిక్ ట్యాంక్‌ను ఏర్పాటుచేసుకోవాలి.

సెప్టిక్ ట్యాంక్ నుంచి వెలువడే దుర్గంధం బయటకు పోవడానికి తప్పకుండా పైప్ ఏర్పాటు చేసుకోవచ్చు.

స్థలాభావం వలన సెప్టిక్ ట్యాంక్ ఉత్తరం దిక్కులోని 3వ భాగంలో పైన చెప్పినట్లు ఏర్పాటు చేసుకోలేకపోతే సెప్టిక్ ట్యాంక్‌ను వాయువ్య దిశలో కాంపౌండ్ వాల్‌కు ఇంటిప్లింత్‌కు దూరంగా ఉండేలా ఏర్పాటు చేసుకోవచ్చు.

కొత్త ఇంట్లో మెయిన్ గేట్ నిర్మించే సమయంలో ప్రత్యేక శ్రద్ధ కనపరచాలి. మెయిన్ గేట్ విరిగిపోతే స్త్రీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది అని వాస్తు నిపుణుల అభిప్రాయము.

# ఓవర్‌హెడ్ ట్యాంక్ - వాస్తు



గృహ నిర్మాణ సమయంలో మనం విధిగా పాటించవలసిన వాస్తు సూత్రాలలో ఓవర్‌హెడ్ ట్యాంక్ ఒకటి. ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ పడమర వైపు లేదా, నైఋతి మూలన ఉండేలా చూసుకోవాలి.

ఓవర్‌హెడ్ ట్యాంక్.... పై స్లాబ్‌కు రెండడుగుల ఎత్తులో నిర్మించుకోవాలి. పై స్లాబ్‌ను ఆనుకుని ఉండకూడదు.

ఈశాన్యంలో వాటర్ ఉండటం వాస్తురీత్యా సమంజసమే అయినా.. ఓవర్‌హెడ్ ట్యాంక్ వంటి బరువుల్ని ఈశాన్యం వైపు ఉంచకూడదు.

అగ్నేయ దిక్కులో ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను ఎట్టి పరిస్థితిలో నిర్మించతగదు. చాలా దుష్ప్రభావాలకు కారణం అవుతుంది.

పడమరదిక్కున ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నిర్మించుకోవడం వాస్తు సమ్మతమే. వాయువ్య దిశలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేయకూడదు.

బిల్డింగ్ పైన మధ్య భాగంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ ఎట్టి పరిస్థితుల్లో నిర్మించకూడదు.



ఒంటి గోడతో రెండు ఇండ్లను నిర్మించివుంటే (జాయింట్) ఆ ఇల్లు యమునికి లాగా కష్టాలను కలుగజేస్తుంది. గృహయజమానికి కష్టాలను కొని తెచ్చిపెడుతుంది.

# వరండా - వాస్తు

ప్రధాన భవనం యొక్క తూర్పు లేదా ఉత్తరం వైపున వరండా కలిగి ఉండటం ప్రయోజనకరం. వరండా కారణంగా, దుష్ట శక్తులు వెంటనే ఇంట్లోకి ప్రవేశించవు అని చెబుతారు. బూట్లు మొదలైనవి ప్రధాన భవనంలోకి ప్రవేశించే ముందు ఇక్కడ వదిలివేయవచ్చు.

వరండా యొక్క ఎత్తు ఇతర గదుల కంటే చాలా తక్కువగా ఉండ కూడదు. వరండా ప్రధాన భవనం యొక్క దక్షిణ లేదా పడమర వైపు ఉండకూడదు. వరండా యొక్క మూలలను వాలుగా కత్తిరించకూడదు లేదా గుండ్రంగా ఉండకూడదు.

వరండాలో కూర్చునే ప్రదేశం వరండా యొక్క దక్షిణ లేదా పశ్చిమ భాగంలో నిర్వహించాలి. వరండాలో స్వింగ్ ఉంటే, వారు తూర్పు-పడమర దిశలో పనిచేయాలి.



వరండాలో పైకప్పు ఉంటే, దాని ఎత్తు ప్రధాన భవనం పైకప్పు ఎత్తు కంటే తక్కువగా ఉండాలి. పైకప్పు తూర్పు లేదా ఉత్తరం వైపు వంగి ఉంటే, ఇది అనుకూలంగా ఉంటుంది.

వరండాలోని పూల కుండీలు పరిమాణంలో చిన్నవిగా ఉండాలి.

వరండాలో వినాయకుడే లేదా శివుని పటాలు ఉండటం మంచిది.

సందర్శకుల చెప్పులు, బూట్లు వాయువ్య దిశలో విడవాలి.

రాతి, సున్నం మోర్టార్ లేదా మిల్లు రాళ్ళు వరండాలో ఉండకూడదు.

వరండాలో గరిష్టంగా కిటికీలు మరియు ధారాళంగా వెంటిలేషన్ ఉండాలి.

## వెచ్చని కౌగిలికి ఆహ్వానం టెడ్డీబేర్



వెచ్చని కౌగిలి కోరుకునే వాళ్లు టెడ్డీబేర్‌ను బహుమతిగా ఇతరులకు ఇస్తారట. టెడ్డీబేర్ చూడడానికి చాలా ముద్దుగా ఉంటుంది. ఎవ్వరికైనా దాన్ని చూడగానే గట్టిగా పట్టుకుని కౌగిలించుకోవాలనిపిస్తుంది. అలానే.. ప్రేమికులు ఒకరినొకరు విడిచి ఉండలేం అని చెప్పేందుకు ఈ బహుమతిని ఇచ్చిపుచ్చుకుంటారట.

# చెప్పల స్టాండు - వాస్తు

ఇంటికి రాగానే.. చెప్పులు గుమ్మం ముందు విప్పేస్తాం. ఎక్కడ విప్పుతున్నాం అనేది కూడా పట్టించుకోం. ఒక్క ఇంటి విషయంలోనే కాదు. వ్యాపార సంస్థల విషయంలో కూడా అంతే.



చెప్పుల స్టాండ్ ఇంటి గోడలకు తగిలి ఉంటే ధననష్టం కలుగుతుంది అని చెబుతారు. గృహం లో చెప్పుల స్టాండ్ లాంటివి రాక్షస స్థానంలో పెట్టాలని వాస్తు నిపుణులు అంటారు.

గృహ ఆవరణకు, ప్రహరీకి ఆనించకుండా గృహానికి వాయువ్య భాగం, గృహానికి ఆగ్నేయభాగంలో చెప్పుల స్టాండ్ ఉండాలని వాస్తు నిపుణులు చెబుతారు. సింహద్వారానికి ఆనించి ఎప్పుడు చెప్పులు విడువకూడదు.

ఇంటిలో చెప్పులతో ఎప్పుడు నడువకూడదు.

తూర్పు సింహద్వారం గల ఇంటికి ఎడమచేతి ప్రక్కగా అంటే ఈశాన్యానికి వ్యతిరేక దిశలో ఆగ్నేయంలో విడిచి పెట్టాలి. చెప్పులను కూడా విడి విడిగా విసరకుండా ఒకదాని ప్రక్కన మరొకటి పొందికగల విడవాలి.

దక్షిణ ఆగ్నేయ గుమ్మము కలవారు అయితే ఎడమచేతి భాగంలో అంటే ఆగ్నేయానికి వ్యతిరేక దిశలో అంటే నైరుతి దిశలో చెప్పులను విడవ వలసి ఉంటుంది.

పడమట వాకిలికలవారు ఎమచేతి వైపు మాత్రం విడువ కూడదు.

అంటే వాయువ్యములో చెప్పులను వదలకూడదు. అంటే నైరుతిలో వదలాలి.

ఉత్తరపు వాకిలి గుమ్మం కలవారు కుడివైపు అంటే వాయువ్యంలో వదలాలి. ఎడమవైపు ఈశాన్యము కాబట్టి అటు విడువకూడదు అని వాస్తు నిపుణులు చెబుతున్నారు.



తూర్పు, దక్షిణము వైపు సింహద్వారాలు కలచోట్ల చెప్పులు ఎడమ వైపు విడవాలి, అదే విధంగా పడమట, ఉత్తరం వైపు సింహద్వారాలు కల చోట్ల చెప్పులను కుడివైపుకు వదలాలి. ఈ విధంగా చేయటం వలన స్థిర లక్ష్మి లోన ఉండునని, అలక్ష్మి బైట ఉండగలదని ఒక విశ్వాసము.

తూర్పున ముఖద్వారం కలిగినవారు మరీ ఆగ్నేయమునకు పోకుండా అంటే తూర్పునకు, ఆగ్నేయమునకు మధ్యలో ఈ చెప్పులను విడువ వలలయునని మిగతా దిక్కులలో అంటే దక్షిణ నైరుతికి మధ్యలో ఈ చెప్పుల స్టాండ్ ఉండవలనని వాస్తునిపుణులు సలహా ఇస్తున్నారు.

దొంగిలించిన లేదా గిఫ్ట్‌గా ఇచ్చిన పాదరక్షలను ఎప్పుడూ ఉపయోగించకూడదని చెబుతారు.

ఇంటర్వ్యూ మొదలైన వాటికి హాజరయ్యే సందర్భంలో పాడైపోయిన లేదా తెగిన చెప్పులను వాడకూడదని నిపుణుల సూచన.

ఆఫీసులకు బ్రౌన్ లేదా ఉడ్ కలర్ చెప్పులను వాడకూడదని అంటారు.

బ్యాంకులు, విద్యా సంస్థల్లో పనిచేయువారు కాఫీ రంగు లేదా డార్క్ బ్రౌన్ రంగుగల చెప్పులను ఉపయోగించకూడదట. ఈ రంగులు ఆదాయ మార్గంపై ప్రభావం చూపుతాయని చెబుతారు.

వైద్య రంగం, ఇనుము సంబంధ రంగాలలో పని చేసేవారు తెలుపు రంగు షూలని ధరించకూడదట. వైట్ షూ కారణంగా సంపద నష్టం కలుగుతుందని నిపుణుల భావన.



నీటి సంబంధ లేదా ఆయుర్వేద రంగాలలో పనిచేసేవారు బ్లూ కలర్ షూను ధరించకూడదని అంటారు.

ఒక చెప్పుమీద మరొక చెప్పును ఎక్కించడంకానీ లేదా ఒక చెప్పులో మరో చెప్పును దూర్చటం కానీ చేయకూడదు.

మంచం క్రింద ఎప్పుడూ చెప్పులను ఉంచకూడదు.

చెప్పుల స్టాండ్‌ను ఇంటిలోపల ఎట్టిపరిస్థితిలోనూ పెట్టకూడదు. షూ ర్యాక్స్ ఎప్పుడూ ఇంటి బయటే ఉండాలి. చెప్పులు స్టాండ్ ఇంట్లో ఉండటం వల్ల అనారోగ్యపాలవ్వడమే కాదు, దురదృష్టానికి సంకేతం.

వాస్తు శాస్త్రం ప్రకారం ఇంటికి ఈశాన్య దిశలో షూ రాక్ లేదా షూ స్టాండ్ వుంచడం కూడదు. ఉదయాన్నే సూర్యకిరణాలు ముందుగా ఈ ప్రదేశంలో ప్రసరిస్తాయి... కాబట్టి పాజిటివ్ ఎనర్జీ ఇంట్లో ప్రవేశించే చోట కాకుండా మరో చోట షూ రాక్‌ను వుంచుకోవాలని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

ఇంట్లో కానీ బయట కానీ షూలను వేలాడదీయకూడదు. ఇది అశుభానికి దారితీస్తుంది. తీవ్రమైన దురదృష్టం వెంటాడే అవకాశం

వుంది. అంతేగాకుండా కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు తలెత్తేలా చేస్తాయి.

ఇంకా షూస్ స్టాండ్‌లో ఒక షూపై మరొకటి, ఒక షూలో మరో షూను దూర్చి పెట్టడం కూడదు. ఇలా చేస్తే ఇంట్లోని పాజిటివ్ ఎనర్జీ దూరమయ్యే అవకాశం వుంది.



ఇంట్లో ఎవరైనా మరణిస్తే వారి పాదరక్షలను దానం చేయాలి లేదా పూడ్చిపెట్టాలి. ఆ చెప్పులు ఇంట్లో వుండటం శుభ శకునం కాదు.

షూస్ కొత్తవైనా సరే బెడ్ మీద, టేబుల్స్, మంచం కింద కాసేపైనా వుంచకూడదు. ఇలా చేస్తే ప్రతికూల ఫలితాలుంటాయని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

ఆహారం తీసుకునేటప్పుడు షూస్ వేసుకునే అలవాటుండేవారు ఇకపై మానుకుంటే మంచిది. ఆహారం తీసుకునే సమయంలో షూస్ విప్పి ఆపై ఆహారం తీసుకోవాల్సి వుంటుంది. అలా కాకుంటే నెగటివ్ ఎనర్జీని అట్రాక్ట్ చేస్తుంది. ఒకవేళ బయటికెళ్లి తినాల్సి వచ్చినా.. షూస్ విప్పేసి ఆహారం తీసుకోవడం మంచిది.

ఇక పాదరక్షలు ఆలయాల వద్ద దొంగలించబడితే మంచిదని పెద్దలు చెప్తుంటారు. అయితే అన్ని రకాల చెప్పులకు ఈ మాట వర్తించదు. చర్మంతో తయారు చేయబడిన చెప్పులకు మాత్రమే ఈ మాట చెల్లుతుంది. ఎందుకంటే శని ప్రభావం చర్మం పైన, పాదాల పైన ఎక్కువగా వుంటుంది. చర్మంతో చేసిన పాదరక్షలు శనిస్థానాలు.

శని దోషాలతో ఇబ్బంది పడుతున్న వారు పాద రక్షలను దానం

చెయ్యమని చెప్తుంటారు.

వాస్తు శాస్త్రం ప్రకారం ఓ వ్యక్తి పాదాలే వారి గమ్యాన్ని సూచిస్తా యంటారు. అందుకే పాదరక్షల ఎంపికలో జాగ్రత్త వహించాలి. రెండు పాదరక్షలను ఒకే సైజులోనే ఎంపిక చేసుకోవాలి.



ఇతరులకు షూస్, చెప్పులు వంటివి కానుకగా ఇవ్వకూడదు. దొంగిలించబడిన లేదా కానుకగా వచ్చిన పాదరక్షలను ధరించ కూడదు. అలాచేస్తే మీ అదృష్టాన్ని అవి వెనక్కి నెట్టేస్తాయని వాస్తు, జ్యోతిష్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పాడైన, చిరిగిన షూలను ధరించకూడదు. అవి మీ అదృష్టాన్ని కూడా దురదృష్టంగా మార్చేస్తాయని వారు సూచిస్తున్నారు.



రెండు భవనాల మధ్య కాంపౌండ్ గోడ కట్టి విడదీసినట్లైతే రెండు భవనాలను కూడా నివాస యోగ్యం అవుతాయి. విశాలమైన స్థలంలో దక్షిణ, పశ్చిమాల్లో రెండు ప్రధాన గృహాలను కట్టుకోవచ్చు. తూర్పున ఖాళీ ఉంచి మిగిలిన మూడు దిశల్లోను కట్టుకోవచ్చు. ఉత్తరం ఖాళీ ఉంచి మిగిలిన మూడు దిశల్లో గృహాలను ఏర్పాటు చేసుకోవచ్చు.

# సెల్లార్/నేలమాళిగ/బేస్‌మెంట్ - వాస్తు

సూర్యకిరణాలు నేలమాళిగలో పడవు కాబట్టి బేస్మెంట్ ఏ వ్యాపారానికి అనువైన ప్రదేశం కాదు.

సెల్లార్‌లో గాలి, వెలుతురు ఉండవు గనుక అక్కడ పూజగది పనికిరాదు.

అపార్ట్‌మెంట్‌లో ప్లాట్‌ను కొనుగోలు చేయదలచుకుంటే సెల్లార్ లేనివాటిని కొనుగోలు చేయడం మేలు అని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

సెల్లార్‌లో వంట కార్యక్రమాన్ని నిర్వహించకూడదు.

సెల్లార్‌ను కొన్ని రకాలైన వస్తువును నిల్వ ఉంచటానికి, పిల్లలు ఆడుకొనుటానికి సెల్లార్‌ను ఉపయోగించుకొనవచ్చు.

జిమ్, ప్లేరూమ్, లాండ్రి వంటి కార్యక్రమాలను సెల్లార్‌లో నిర్వహించవచ్చును.





పడక గదిగా సెల్లార్‌ను ఉపయోగించకూడదు.

ఏసీ అవుట్‌డోర్ యూనిట్, వాటర్ హీటర్, ఇతర భారీ పరికరాలను సెల్లార్‌లో ఉంచవచ్చును.

జీవన కార్యక్రమాలను సెల్లార్‌ను ఉపయోగించకూడదు. నీటి నిల్వల కొరకు సెల్లార్‌ను ఉపయోగించుకొనవచ్చును.

వాస్తు ప్రకారం ఇంటి క్రింద ఖాళీ ప్రదేశం ఉండకూడదు.

సెల్లార్ల నిర్మాణానికి ఈశాన్య మూల ఉత్తమమైన ప్రదేశంగా భావించబడుతుంది

నేలమాళిగ సరైన స్థితిలో ఉంటే, నేలమాళిగ వాయువ్య లేదా ఆగ్నేయంలో టాయిలెట్ను ప్లాన్ చేసుకొనవచ్చును.

ఈశాన్య లేదా నైరుతి వద్ద నేలమాళిగలో టాయిలెట్ ప్లాన్ చేయవద్దు.

సెల్లార్‌లో ఈశాన్య మూలలో ఖాళీగా ఉంచండి.

నేలమాళిగలో 1/4 ఎత్తులో ఉంటే లేదా సూర్యకిరణాలు ఉదయం 7 నుండి 10 వరకు నేలమాళిగలోకి చొచ్చుకుపోతే, 75% నేలమాళిగను వ్యాపార ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు.

కొన్ని పాశ్చాత్య దేశాలలో, మరియు ముఖ్యంగా జపాన్ తదితర దేశాలలో, వంపు అద్దాలు ఏర్పాటు చేయబడతాయి, తద్వారా సూర్యుని కిరణాలు నేలమాళిగలోకి కొంత శాతం మేరకు చొచ్చుకుపోతాయి.

నేలమాళిగలో ఎవరూ నివాసం ఉండలేరు. అందులో నివసించే

వారికి పురోగతి ఆగిపోతుంది అని చెబుతారు.

బేస్మెంట్ భవనంలో దక్షిణ లేదా పడమర వైపు ఉండకూడదు. బేస్మెంట్‌ను ఉత్పత్తుల గిడ్డంగిగా ఉపయోగించవచ్చు.

తూర్పు మరియు ఉత్తర దిశలలో ఉన్న నేలమాళిగ మంచిది. నేలమాళిగ ఈశాన్య మూలలో ఉంటే ప్రయోజనం ఉంటుంది. ఈశాన్య నేలమాళిగలో ఈశాన్య మూలలో బావి లేదా నీటి ట్యాంక్ ఉన్నట్లయితే, దానిని ఉత్తమమైన సెల్లార్ కట్టడంగా చెప్పవచ్చు.

నేలమాళిగ ఉత్తర దిశలో ఉంటే, ఇందులో భారీ వస్తువులు నైరుతి దిశలో నిల్వ చేయబడతాయి.

నేలమాళిగ యొక్క వాయువ్య దిశలో వెంటిలేషన్ పుష్కలంగా ఉంటే, వ్యాపారానికి మంచిది.

బేస్మెంట్ వాయువ్య మూలలో ఉన్నట్లయితే, అప్పుడు వ్యాపారం వృద్ధి చెందుతోంది కానీ తీవ్రమైన అనారోగ్యాలు, చిన్నపాటి దొంగ తనాలు ఆ ప్రాంతంలో జరుగవచ్చు.

నైరుతి మూలలోని నేలమాళిగలో వ్యాపారం సాగదు. ఎప్పుడూ నష్టాలు తప్పవు. చెడు శక్తులు ఈ మూలలోనే ఉన్నాయి ఉన్నాయని అంటారు.

నైరుతిలో ఉన్న నేలమాళిగలో వస్తువులను నిల్వ కూడా చేయ కూడదు. ఈ ప్రదేశంలో నీటి ట్యాంకులు లేదా బావులు ఉంటే, ఇది చాలా ప్రమాదకరంగా భావించబడుతుంది. కుటుంబ అధిపతి ప్రమాద వశాత్తు మరణించే అవకాశం ఉంది. ఇది రక్తహీనత మరియు ఆత్మ హత్యకు కూడా దారితీస్తుంది.

మొత్తం భవనంలో నేలమాళిగ ఉండకూడదు. నేల మాళిగలో తూర్పు లేదా ఉత్తర భాగాలను మాత్రమే ఉపయోగించాలి. కదలకుండా ఉన్న భారీ వస్తువులను దక్షిణ మరియు పశ్చిమ భాగాలలో నిల్వ చేయవచ్చు.


నేలమాళిగ ఎత్తు 9 అడుగుల కన్నా తక్కువ ఉండకూడదు.

నేలమాళిగలో తెల్లని రంగు ఉపయోగించాలి. నీలం రంగు వాడకూడదు.

నేల మాళిగలోకి ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే ప్రవేశించాలి. ప్రవేశించే ముందు, నేలమాళిగ కనీసం 15 నిమిషాలు తెరిచి ఉండాలి.

నేలమాళిగలో నీరు ప్రవేశించి ఎక్కువ కాలం ఆ నీటిని ఉపయోగించపోతే, ఎవరూ ఆ నీటిలోకి ప్రవేశించకూడదు.

పురాతన దేవాలయాలు చాలా వరకు నేలమాళిగను కలిగి ఉన్నాయి. ప్రధాన దేవతల క్రింద ఉన్న నేలమాళిగకు ఒక నిర్దిష్ట అర్థం ఉంటుంది.



# చిరిగిన దుస్తులు - వాస్తు

వాస్తు ప్రకారం చిరిగిన దుస్తులను వాడటం.. ఎండిన పువ్వుల్ని తొలగించక అలాగే వుంచడం ద్వారా ఇంటికి మహాలక్ష్మి రాకను నిరోధించినట్లవుతుంది అని అంటారు.



పటాలకు వేసిన పువ్వులు వాడిపోయిన వెంటనే తీసిపారేయడం చేయాలి. చిరిగిన దుస్తుల్ని వాడటం మానేయాలి. చిరిగిన దుస్తుల్ని కుట్టి ధరించడం చేయాలి. లేకుంటే వాటిని వాడకుండా ఉండటం ఉత్తమము.

లివింగ్ రూమ్ దక్షిణ గోడకు వెలుతురుతో కూడిన బొమ్మను ఉంచితే సానుకూల ఫలితాలుంటాయి. పడకగదిలో గాలి దక్షిణం నుండి పశ్చిమాన వీచే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. కిచెన్‌లో అద్దాలుండకుండా చూసుకోవాలి. బాత్‌రూమ్ తలుపులను ఎప్పుడూ మూసి ఉంచాలి.

ఇంటి భవనంలోని గదులు ఓవల్, సర్కిల్, ట్రైయాంగిల్ ఆకారంలో ఉండకుండా చూసుకోవాలి. అలాగే ఆఫీసుల్లో సీటు వెనుక కొండలతో కూడిన వాల్ పేపర్లను ఏర్పాటు చేసుకోవడం మంచిదని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

ఇంటి గోడలు కట్టేటప్పుడు తాపీ మేస్త్రీలు పై పనులు చేయటం కోసం సపోర్టు కర్రలు వేసే సమయంలో గోడలకు కన్నాలు వేస్తు వుంటారు. వాటిని అవసరం తీరగానే ఆకన్నాలు మూసెయ్యాలి.

# దుకాణాలకు వాస్తు విజ్ఞానం

ఎటువంటి వ్యాపారాలు చేసినా లాభాల కోసమే చేస్తుంటాం. అయితే మనం నిర్వహించే వ్యాపార భవంతులు, గదులు వాస్తు రీత్యా ఉన్నాయా లేవా అన్నది ముఖ్యం. ఎందుకంటే వాస్తు రీత్యా నిర్మించిన దుకాణాలలో వ్యాపారం బాగా జరిగి లాభాలు వస్తాయని వాస్తు నిపుణులు చెప్తున్నారు. ఈ ప్రకారంగా చూస్తే తూర్పు వైపు ముఖం ఉన్న దుకాణంలో నేలమట్టం పడమర వైపు కాస్త ఎక్కువగానూ, తూర్పు వైపు కాస్త తక్కువగానూ ఉండాలి. అలాగే గల్లా పెట్టె వద్ద కూర్చునే వారు ఆగ్నేయ దిశలో ఉత్తరం వైపు కూర్చోవాలి. ఆ వ్యక్తి ఎడమ చేతి వైపున గల్లా పెట్టే ఉండే టట్టు చూసుకోవాలి.

అలాగే ఆగ్నేయ దిశలో గల్లా పెట్టె వద్ద కూర్చునే వారు తూర్పు వైపు ముఖం పెట్టి కూర్చునట్లైతే, పెట్టెను ఆ వ్యక్తి కుడివైపుగా ఉండేటట్టు చూసుకోవాలి. పైన చెప్పిన దిశలలో దుకాణాల్లోని వ్యక్తులు కూర్చునట్లైతే ఆ వ్యాపారం వాడీవేడీగా సాగుతుందని, చక్కని లాభాలు వస్తాయని వాస్తు శాస్త్ర నిపుణులు అంటున్నారు.



# యంత్రములు అంటే ఏమిటి

హిందూమత చింతన ప్రకారం ఈ లోకంలోని సర్వశక్తులు ఆదిశక్తి నుండి ఉద్భవించాయి. ఈ విశ్వజననికి ఒక నిర్ధిష్ట రూపంలేదు. అయితే ధ్యానశక్తితో ఆ రూపాన్ని దర్శించిన రుషులు ఒక యంత్రరూపం మనకు ప్రసాదించారు. ఈ యంత్రం రేఖలు, వృత్తాలు, త్రిభుజాలుగా ఈ సువిశాల విశ్వానికి ప్రతిబింబంగా రూపొందించారు. యంత్రము అనగా ముందుకు వెళ్లేవి, ముందుకు నడిపించునవి అని అర్ధం. అంటే ఎవరైతే ఒక దైవ యంత్రాన్ని ఆరాధిస్తూ ఉన్నారో వారికి భగవదానుగ్రహం కలిగించును. అమ్మవారి లలితా సహస్రనామాలకు మహామంత్ర, మహా యంత్ర, మహాతంత్ర, మహాసనాలని అమ్మవారి నామాలకి చెప్పబడుచున్నది అంటే అన్ని యంత్రములకు ప్రతినిధి అమ్మవారే.

ఇక భగవంతుని ప్రాణశక్తి యంత్రరూపంగా ఉంటుంది. ఏ దేవాలయం నిర్మాణం జరిగినా ధ్వజస్థంబం నిలబెట్టినా, దేవతా విగ్రహం ప్రతిష్టకంటే ముందు యంత్ర ప్రతిష్ట చేస్తారు. కారణం యంత్రానికి ఉండే అమోగమైన శక్తి ఆ దేవతామూర్తిలో ప్రవేశించి అమోఘమైన చైతన్యాన్ని కల్గిస్తున్నది.

భారతదేశమున ఆదిశంకరాచార్యుల వారు అనేక దైవక్షేత్రాలలో శ్రీ చక్రయంత్ర ప్రతిష్టాపన చేయబట్టి లోకం అంతా శాంతి సుభిక్షాలతో పాడిపంటలతో వర్ధిల్లిచున్నది. అటువంటి శక్తి ఒక యంత్రానికి ఉన్నది. యంత్రాలు బంగారు రేకుల మీద, వెండి మీద, రాగి మీద, అరతి ఆకుమీద, ఇంకా కాగితాల మీద కూడా గీస్తారు. యంత్రం అవసరం

ఉపయోగాన్ని బట్టి దేనిమీద గీయాలో మంత్ర గ్రంథాలు తెలుపు తున్నాయి. వ్యాపారస్తులు 'జనాకర్షణ యంత్రం ' పెట్టుకుంటారు. దాని వల్ల వ్యాపారం మరింత ప్రజలు రావతం వల్ల వృద్ధి చెందుతుందని నమ్ముతారు.

సకల వాస్తు దోషాలు పోగొట్టుకోవాలంటే గోడలు పగలగొట్టుకుని, ఇల్లు మళ్ళీ కట్టుకోనక్కర్లేదు, మత్స్య యంత్రం ఒకటి పూజించి ఇంట్లో పెట్టుకుంటే వాస్తు దోషాలు నివారించ బడతాయి అని ఒక నమ్మకం. కూర్మ యంత్రం స్థిరత్వానికి చిహ్నం. నరఘోష యంత్రం కొంత దృష్టి దోషాన్ని నిర్మూలిస్తుంది.

ప్రతి యంత్రంలోను రాయబడిన బీజక్షరాలు, త్రికోణ, వర్తుల, చతురస్ర నిర్మాణాలు ఆయా శక్తులని, దిక్పాలకులని, విశ్వంలో ఆ మూల ప్రకృతికి చెందిన ఆది శక్తిని ప్రేరేపించి మంచి ఆలొచనలని, ఆనంద కరమైన వాతావరణాన్ని కలగ చేస్తాయి. కొన్ని యంత్రాలని వ్యక్తులు ధరిస్తారు కూడా. చిన్న తాయెత్తుల్లో యంత్రాలని ధరించవచ్చు. దీర్ఘకాల వ్యాధులకి ఇవి బాగా పనిచేస్తాయి అని అంటారు. మంత్ర జపాలు చేయలేని వారు యంత్రాల ద్వారా కార్యాన్ని సాధించవచ్చు. మంచి యంత్రాన్ని అర్చించి శక్తివంతం చేసుకుని ఫలితాన్ని పొందవచ్చునని మేరుతంత్రం లాంటి గ్రంథాలు తెలుపుతున్నాయి.

## మత్స్య యంత్రము

మహావిష్ణువు ధర్మ రక్షణకు ఎత్తిన దశ అవతారాలలో ఒకటి 'మత్స్యా వతారము'. విష్ణు దశావతారములలో మొట్టమొదటి అవతారమే మత్స్యా



వతారము వేద సముద్ధరణకై అవతరించిన శ్రీ మహావిష్ణువు రూపము. ఈ యంత్రము, ఇతర యంత్రముల కంటే చాలా విశిష్టమైనది. సమస్త వాస్తు దోష నివారణ యంత్ర రాజము ఇది. ముఖ్యంగా విశేషించి ఈ యంత్రము - వాని ప్రస్థారము నందు గల సప్తావరణలలోను అతి ముఖ్యము శక్తివంతమైన బీజాక్షరములతో రూపొందించబడి, సర్వ సాంప్రదాయాను కూలముగా నిర్మించబడింది.

**పూజా విధి :** ఈ మత్స్య యంత్రమును శాస్త్రానుసారముగా దైవజ్ఞులచే తయారు చేయించుకొని, యంత్ర సంస్కార జీవ కళాన్యాస, ప్రాణ ప్రతి ష్టాదులను జరిపించి, శుభ సమయమున యంత్రపూజ, జపాదులను ప్రారంభించవలెను. ఈ యంత్రమును శక్తివంతముగా చేయుటకై విధి విధానమును మిగిలిన యంత్రముల కన్న కొంచెం ఎక్కువగానే నిర్దేశింప బడినది.

మత్స్య యంత్ర జపము

శ్లో ॥స్వర్ణేన రజతే నాపి పంచాంగుళ ప్రమాణకమ్ ।
యంత్రపత్రం విరచ్యాధ సప్తకోణం లిఖేత్పురమ్ ।
వాదిక్షాంతాని బీజాని లిఖేత్కోణేషు చక్రమాత్ ।
మధ్యేతు మత్స్య మాలిఖ్య గృహస్థాపన శోభనమ్ ।
అగ్రముత్తరతః కృత్వాస్తంభమూలే ధవాపరమ్ ।
శంకుమూలేతు సంస్థాప్య సర్వదోషనివారణమ్ ॥

మత్స్య యంత్రంను ఐదు శేర్ల ధాన్యములో ఒక దినం, పంచామృతములందు ఒక దినం మంచి నీటిలో ఒక దినము ఉంచి పూజించి సహస్రాష్టోత్తర శతగాయత్రి జపమును చేసి మూల మంత్రజపము పూర్తి అయ్యిన పిదప శంఖు స్థాపన చేసిన గృహ స్థలములలో ఈ యంత్రమును ఏర్పాటు చేసుకోవాలి. ఈ యంత్రంను స్థాపన చేయుటవలన ద్వార దూష్యములు, కూప వేధలు, స్తంభ వేధలు, వీధి శూలలు ఆయుర్ధాయము నశించిన గృహ దోషములు, శంఖు స్థాపన చేయక కట్టిన దోషమును మొదలగునవన్నీ పరిహరించి మిక్కిలి శుభములు కలిగించును అని వాస్తు నిపుణులు అంటారు.

ఉత్తరదిశలో తలపెట్టి నిద్రిస్తే రోగాలు భాధించే అవకాశముందని వాస్తుశాస్త్రం చెబుతోంది. అలాగే మనస్సులోని నిమ్మతి, నమ్మకం లాంటివి పోయి వాటి స్థానంలో భయం, అభద్రతాబావం చోటు చేసుకుటాయని కూడా వాస్తు తెలియజేస్తోంది. కాబట్టి ఉత్తరదిశలో తలపెట్టి నిద్రించే అలవాటుకు స్వస్తి చెప్పాలని వాస్తు చెబుతుంది.

# శ్రీ వాస్తు పురుష మహా యంత్రము !!

ఈ వాస్తు పురుష మహా యంత్రమును గృహ నిర్మాణ సమయము నందు, శంకుస్థాపనల యందు లేదా వ్యక్తులు నివసించు నివాస గృహము నందుగాని ఈ యంత్రమును స్థాపించినచో గృహములలో గల సమస్త వాస్తు దోషాలు తొలగిపోయి ఆ ఇంటి యజమానికి అందులో కాపుర ముంటున్న వారికి ఆయురారోగ్య భాగ్యములు మరెన్నో శుభాలు కలుగును అని వాస్తు నిపుణులు అంటారు. ఈ వాస్తు పురుష మహా యంత్రము గృహమునందు, షాపింగ్ కాంప్లెక్స్‌నందు, రైస్ మిల్లులు, ఫ్యాక్టరీలు, సినిమాహాళ్లు మొదలైన అన్ని నిర్మాణముల యందు స్థాపించిన ఎడల ఆ కట్టడములలో గల వాస్తు దోషములు తొలగిపోవును. ఈ యంత్రము రాగితో గాని, వెండితోగాని తయారు చేయించి నూతన కట్టడాలు



ప్రారంభించే ముందు ఈ యంత్రమును పసుపు కుంకుమలతో పూజించి కొబ్బరియాకాయ కొట్టి సాంబ్రాణి ధూపం వేయాలి.

ఈ మహాయంత్రమును పూజామందిరంలో వుంచి, నిత్యము ఏదో ఒక పండుగాని, బెల్లం వంటివాటిని నైవేద్యంగా పెట్టి రెండు అగరుబత్తిలు వెలిగించి వాస్తు పురుషుని మనసున తలచి మూల మంత్రమైన **ఓం వేదాత్మనాయ విద్యహే హిరణ్య గర్భాయ ధీమహి తన్నో బ్రహ్మ ప్రచోద యాత్** అనే మంత్రాన్ని జపించి నమస్కరించాలి. ఈ విధంగా ప్రతినిత్యము చేయాలి. ఈ విధంగా యంత్రమును స్థాపించినచో గృహములోగల వాస్తు దోషాలు తొలగిపోయి ఆయురారోగ్య ఐశ్వర్యాలు, భోగ భాగ్యాలు కలుగును.

వాస్తు దోష నివారణ యంత్రాన్ని ఏ ప్రదేశంలోనైనా వాస్తు లోపాలను తొలగించడానికి వ్యవస్థాపించి పూజించాలి. అది ఇల్లు, కార్యాలయం, షోరూమ్ లేదా ఫ్యాక్టరీ కావచ్చు. వాస్తు సూత్రాల ప్రకారం ఆ స్థలం నిర్మాణం చేయనప్పుడు ఎప్పుడైనా ఏదైనా స్థలం వాస్తు లోపం కలిగి ఉండాలి. ఈ సూత్రాలు మొత్తం 8 ప్రధాన దిశలను అలాగే నీరు, భూమి, అగ్ని, అంతరిక్షం మరియు గాలి అనే 5 ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి. ఎప్పుడైనా, ఈ 5 అంశాల మధ్య అసమ తుల్యత ఉన్నప్పుడు, ఆ నివాసంలో ఒక వాస్తు దోషం అభివృద్ధి చెందు తుంది మరియు దానిలో నివసించే లేదా పనిచేసే ఏ వ్యక్తి అయినా అలాంటి వాస్తు లోపం యొక్క ప్రతికూల ప్రభావాలను అనుభవించాల్సి ఉంటుంది. ఈ ప్రతికూల ప్రభావాలు వ్యాధులు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలు, శాంతి కోల్పోవడంతో పాటు పేరు కీర్తి విషయంలో కూడా కనిపిస్తాయి.

# వివాహబంధానికి తగిన వాస్తుసూత్రాలు

వివాహసంబంధంలో ఒకటయ్యే వధూవరులకు వారు నివసించే గృహ అమరికను బట్టి వివాహం జరిగితే ఆ దంపతుల మధ్య మనస్పర్థలు చోటుచేసుకోవని వాస్తుశాస్త్రం పేర్కొంటుంది. వాస్తుశాస్త్రం పేర్కొంటున్న కొన్ని వివాహ అమరిక అంశాలను పరిశీలిస్తే...తూర్పు భాగంలో ప్రధాన ద్వారం అమరి ఉన్న గృహంలో వసించే వధూవరునికి, పడమర భాగంలో ప్రధాన ద్వారం కలిగి ఉన్న వధువుతో వివాహం జరిగినట్లైతే వారి జీవితం సుఖసంతోషాలకు నిలయమవుతుంది.

దక్షిణంవైపు చూసే స్థలంలో దక్షిణ భాగంలో ప్రధాన ద్వారాన్ని కలిగి ఉన్న గృహంలో నివసించే వధూవరుడికి, పడమర, ఉత్తరం దిశగా ద్వారం కలిగి ఉన్న వధువునిచ్చి వివాహం చేస్తే వారికి ఐశ్వర్యాలు లభిస్తాయి.



పడమర దిశగా చూసే ప్రధాన ద్వారం కలిగిన వరుడు, దక్షిణంలేదా తూర్పు దిశగా చూసే స్థలంలో నివసించే వధువు వివాహం జరిగినట్లైతే వారి జీవితంలో సుఖసంతోషాలు చోటు చేసుకుంటాయి.

పడమర దిశగా చూసే స్థలంలో ఉచ్చస్థానంలో ప్రధాన ద్వారం కలిగిన గృహంలోని వరునికి, తూర్పు, లేదా ఉత్తరం దిశగాగల గృహం లోని వధువును వివాహం చేసినట్లైతే ఎటువంటి మనస్పర్థలు లేకుండా ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతారు.

వధూవరులు ఒకే దిశలో ప్రధాన ద్వారాన్ని కలిగినట్లైతే వారి వివాహానికి అనంతరం ఉన్నత స్థానాన్ని చేరుకుంటారని వాస్తు శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు.

## కళ్యాణ మండపాల నిర్మాణంలో వాస్తు

పెళ్లి మండపాలు నిర్మించేందుకు వాస్తు సూత్రాలు పాటిస్తే అందులో వివాహమాడే జంటకు మంచి ప్రగతిశీల భవిష్యత్తు లభించగలదని వాస్తు నిపుణులు అంటున్నారు.



వాస్తు ప్రకారం ప్రతి పెళ్లి మంచిగా జరిగేందుకు వీలుగా కళ్యాణ మండపాల నిర్మాణం జరగాలి. పెళ్లి దంపతులు కూర్చునే దిశ తూర్పు దిశగా ఉండాలి. ఆహ్వానితులు వచ్చే దిశ పడమర, ఉత్తర దిశగా ఉండాలి. పెళ్లి చేసుకునే స్థలం దీర్ఘ చతురస్రాకారంలో ఉండేలా చూసుకోవాలి. మిగిలిన స్థలాన్ని అలంకరణనకు ఉపయోగించుకుంటే మంచిది.

విద్యుత్ పరికరాలు సహా పాటలు వ్యవస్థ, నృత్య స్థలాలు ఇవన్నీ దక్షిణ, పడమర దిశగా ఉండవలెను. వంటకాలు తయారుచేసే స్థలాలు కూడా దక్షిణ, పడమర దిశగా ఉండేలా చూసుకోవాలి. పార్కింగ్ స్థలాల నిర్మాణం ఉత్తర, తూర్పు దిశలో లేదా దక్షిణ, పడమర దిశలో ఉండ వచ్చును. ఇతర ఆహార పదార్థాల నిర్మాణం ఉత్తర, తూర్పు దిశగా అమర్చుకోవాలి.

బంధువులు కూర్చునే స్థలాలు కూడా ఉత్తర, పడమర ఉండేలా అమర్చుకోవాలి.

యజమాని గది నిర్మాణం దక్షిణ, తూర్పు దిశగా ఉండేలా కట్టుకుంటే సంతోషంగా అనుకున్నది సాధిస్తారు.

వంట కార్యక్రమాలు ఆగ్నేయంలో మాత్రమే ఉండాలి.

పార్కింగ్ వాయువ్య లేదా దక్షిణ-తూర్పు.

ఆహారం మరియు స్నాక్స్ కోసం వాయువ్య లేదా ఉత్తర దిశగా ఏర్పాట్లు ఉండాలి.

అతిథుల కోసం సిట్టింగ్ ఏర్పాట్లు నైరుతిలో ఉండాలి లేదా ఉత్తరాన ఉండవచ్చు.

వివాహ మందిరంలో మరుగుదొడ్లు తప్పనిసరిగా వాయువ్య లేదా పడమరలలో ఏర్పాటు చేయాలి.

హాలులోని మెట్లు వాస్తు ప్రకారం దక్షిణ, పడమర లేదా నైరుతిలో ఉండవచ్చు.

## వధూవరుల గదులు ఏఏ దిక్కులలో ఉండాలి?

కళ్యాణ మండపాలు ప్రధానంగా దిశానుకూలంగా చక్కగా అమరి ఉండాలి. దిశకు కుదిరినప్పుడే ఆ నూతన దంపతుల జీవితాలు కుదురుగా నిలబడి ఉంటాయి. నిండు కుండను నిలబెట్టాలంటే దాని కింద గుండ్రటి (రింగు) దానిని వేసి దానిమీద పెడతారు. దీనినే చుట్టు కుదురు అంటారు. తాటి ఆకులతో గుండ్రంగా అల్లి కుండల కింద పెడతారు. అప్పుడే ఆ స్థానం స్థిరమౌతుంది. వివాహ స్థానం అంత గొప్పగా అంత పొందికగా దిశలతో కూడుకొని ఉండాలి అని చెబుతారు.

గదులు వేదికకు రెండు వైపులా ఉండి వాటికి ఉచ్చమైన స్థానాలలో ద్వారాలు ఉండాలి. వేదిక తూర్పు ముఖంగా ఉన్నప్పుడు దానికి కుడివైపున అబ్బాయిగది ఎడమవైపు అమ్మాయిగది ఉండాలి. ఆ గదుల్లో వాయవ్యం లేదా ఆగ్నేయాల్లో టాయిలెట్ గదులు ఏర్పాటు చేయాలి. కేవలం సింగిల్ గది కాకుండా హాలుతో కూడుకున్న సూట్ ఉంటే మంచిది



# వాస్తు ప్రకారం దాయాదులు ఇండ్లు ఎలా పంచుకోవాలి?

దాయాదులు ఇండ్లు పంచుకొన్నప్పుడు ఒకే గర్భముగ ఇల్లు నిలువుగాగాని అడ్డముగా గాని చీల్చిపంచు కొనరాదు. అట్లు చేసిన ఆ గృహములోని స్త్రీలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురియగుదురు అని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తల్లి దండ్రులు తనకన్న పెద్దవారు దక్షిణ లేక పడమర ఇంటిలోను మిగిలినవారు వరుస క్రమముగా ఉత్తర లేక తూర్పు ఇంటిలోను నివాస ములు ఏర్పాటు చేసుకొనుట శుభము. ఈ విధముగా పంచుకొని ఎవరి ఇంటికి వారు వాస్తు రీత్యా అన్ని సౌకర్యములు ఏర్పాటు చేసుకొని శుభ ముహూర్తమున పాలు పొంగించవలెను.

గృహములో ఎవరు నివసించియుండునో వానికే ఆ గృహం యొక్క వాస్తు శుభాశుభములు వర్తించును. అద్దె ఇల్లు అయినా ఆ ఇంటిలో నివసించువారికే వాస్తు వర్తించును.

డాబాయిండ్లు పంచుకొనుటలో పెద్దవారు క్రింది అంతస్తులలోను చిన్నవారు వరుస క్రమముగా మీది అంతస్తులలోను నివాసములు ఏర్పాటు చేసుకొనవలెను.

ఒక వ్యక్తికి స్వగ్రామములో ఈశాన్య భాగమందు ఖాళీ స్థలము ఉన్నచో ఆ గ్రామములో ఏ దిక్కునైనా ఇండ్లు గాని, స్థలములు గాని సంపాదించవచ్చును. లేదా తన పేరున గాక తన కుటుంబ సభ్యుల పేరున సంపాదించవచ్చును.

వియ్యంకులు ఇరువురు ఇరుగు పొరుగున నివశించ కూడదు.

# గృహంలో మంచం వేసుకోవలసిన పద్ధతి

వాస్తుశాస్త్రం ప్రకారం మంచానికి ఎప్పుడూ నాలుగు కోళ్ళు ఉండాలి. బాక్స్ తరహా మంచాలు గాలి ప్రవాహాన్ని నిలిపివేస్తాయి. అనారోగ్యానికి ఇదే ప్రధాన కారణమవుతుంది.

గృహంలో మంచం మీద నిద్రించే అలవాటు ఉన్నవారు మంచాన్ని ఎక్కడ పడితే అక్కడ వేసుకోరాదు. తద్వారా నిద్రను కోల్పోవడమే కాకుండా అనవసర ఆందోళనలను ఎదుర్కోవాల్సి వస్తుందని వాస్తు శాస్త్రం హెచ్చరిస్తోంది.

మంచం ఏ రూములో వేసినప్పటికీ మంచం చుట్టూ కనీసం మనిషి తిరగ గలిగినంత ఖాళీ స్థలం ఉంచడం మంచిది. మంచం కొలత, రూము కొలతలను బట్టి మంచం చుట్టూ ఉంచే ఖాళీని నిర్ణయించాలి.

మంచానికి తూర్పు, ఉత్తరాలలో ఎక్కువ ఖాళీ, దక్షిణ పశ్చిమలలో తక్కువఖాళీ ఉండేలా చూసుకోవాలి. మంచాన్ని గోడకు అంటించి గదిలో మూలకు వేయకూడదు.



మరీ చిన్న గదుల్లో ఉండేవారు ఎంతో కొంత ఖాళీ పెట్టడానికి ప్రయత్నించాలి. గదిలో అటకలు, బీములు ఉన్నట్లయితే మంచం వాటి కిందకు రాకుండా చూసుకోవడం అవసరం. పిల్లర్లకు మరీ దగ్గరగా మంచం వేయకూడదు. ఎందుకంటే పిల్లర్లలోని ఇనుము రాత్రిల్లో అయస్కాంత శక్తిగా పని చేసి నిద్రపట్టకుండా చేసే అవకాశం ఉంది.

అంతేకాకుండా గదిలో అద్దం ఎదురుగా మంచం ఉండకూడదు. కుట్టుమిషన్లు, టీవీలు, కంప్యూటర్లు వగైరా మంచానికి మరీ దగ్గరగా ఉండరాదు. గుమ్మం ఎదురుగా మంచం వేయకపోవడం మంచిది. ఫ్యాన్ హుక్ సరిగ్గా అమరక పక్కకు జరిగినవారు సరైన విధంగా ఫ్యాన్ హుక్ వేయించుకోవాలి.

పడకగది తలుపుకు ఎదురుగా మంచం ఉండకుండా చూసుకోవాలి. మంచం తలుపులతోపాటు, కిటికీలకు కూడా ఎదురుగా ఉండరాదు.

మంచం కింద ఏ విధమైన వస్తువులు పెట్టకూడదు.. మంచం కింద నానా రకాల వస్తువులను పెట్టడం పూర్తిగా మానేయాలి. ముఖ్యంగా చెప్పుల్ని మంచం కింద అస్సలు పెట్టకూడదని ఫెంగ్‌షుయ్ చెప్తోంది. మంచం కింద నిద్రించే సమయంలో ఆ వస్తువుల ప్రభావం మెదడుపై పడుతుందని వారు చెప్తున్నారు.

మంచాన్ని దూలం కింద కాకుండా పక్కకు వేసుకొని పడుకోవాలి. ఇలా చేస్తే మీ ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చునని వాస్తు నిపుణులు అంటున్నారు.

మంచాన్ని కిటికీకి కిందా తలుపుకు ఎదురుగా ఉండకుండా చూసుకోవాలి. మూడు వైపుల నుంచి దిగేందుకు వీలుగా మంచాన్ని వేసు కోవాలి.

మంచం కింద ఉండే అన్ని వస్తువులను తీసి వేయడం మంచిది. శక్తి నిరాటంకంగా ప్రవహించాలంటే ఆ ప్రదేశం పరిశుభ్రంగా, ఎటు వంటి అడ్డంకులు లేకుండా ఉండాలి. ఇది వైవాహిక సంబంధాలకు మంచిది అని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

## ఇంట్లో పిల్లుల్ని పెంచవచ్చా?



ఇంట్లోగానీ, ఇంటి ఆవరణలో గానీ రాత్రి సమయాల్లో కుందేళ్లు, చెవులు కలిగిన పెట్స్ అంటే పిల్లులు నివసించినట్లైతే సుఖ హీనత, రోగ బాధ, మనో చాంచల్యం సంభవిస్తుంది. పెంపుడు జంతువుగా కొందరు చెవుల పిల్లులు పెంచుట కూడా ఈ పరిధిలోనికే వస్తుంది అని అంటారు. కానీ కొందరు పిల్లులు ఇంటిలో పెంచుకుంటే శుభమేనని, ఇంటిలోకి ప్రవేశించే ఎలుకలు వంటి చిన్న చిన్న జంతువులను ఇవి తరిమి కొడతాయని తద్వారా ఇంటికి చక్కని ఆరోగ్యం కలుగుతుందని చెబుతారు. గృహావరణంలో గానీ, గృహంలోగానీ, గృహమధ్య మందుగాని, గోడలకు గాని పుట్టలుండి.. అందు సర్పాలు నివశిస్తున్నా.. ఆ సర్పాలు ఇంట్లో సంచరిస్తున్నా.. రోగ బాధలు, దుస్వప్నాలు, సంతాన నష్టం కలుగుతాయని వాస్తు నిపుణులు అంటున్నారు.

# సుఖశాంతులను ఇచ్చే 42 X 42

ఇంటిలో చోటుచేసుకున్న మంచి, చెడులు ఆ ఇల్లు పొడవు, వెడల్పులపై ఆధారపడి ఉంటాయని వాస్తు శాస్త్రం చెబుతోంది. 42 అడుగుల పొడవు, 42 అడుగుల వెడల్పుతో ఇల్లు కట్టినట్లైతే ఆ ఇల్లు ఉత్సాహవంతమైన జీవితాన్ని అందిస్తుంది అని వాస్తు నిపుణులు అంటున్నారు. ఎల్లవేళలా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసేందుకు దోహదపడుతుంది. ఇల్లంతా పిల్లాపాపలతో చిరకాలం కళకళలాడుతుంది. అదే 43 అడుగుల పొడవు, 43 అడుగుల వెడల్పుతో ఇల్లు కట్టుకున్నట్లైతే ఆ ఇంటిలో నివసించేవారు ఎల్లవేళలా కష్టాలు, కడగండ్లతో జీవితాన్ని సాగించాల్సి ఉంటుంది. ఒక వేళ 44 అడుగుల పొడవు, 44 అడుగుల వెడల్పుతో ఇంటిని నిర్మించినట్లైతే ఆస్తి నష్టం కలగడమే కాకుండా, ఆ ఇంటికి కష్టాలు వెన్నంటే ఉంటాయని వాస్తు శాస్త్ర గ్రంథాలు తెలుపుతున్నాయి.



# అన్న ఇంటిని తమ్ముడు కొనకూడదా?

ఆస్తులు, పొలాలు అమ్మకాల్లో కూడా తోడపుట్టిన అన్నదమ్ముల్లో కొందరు వాస్తు నియమాలు పాటించాలని చెబుతారు. అన్న ఆస్తిపాస్తులను తమ్ముళ్ళు కొనుగోలు చేయరాదని అనేక మంది చెపుతుంటారు.

ఇద్దరు అన్నదమ్ములు వేరువేరుగా కాపురం చేస్తున్నప్పుడు ఎవరి ఇల్లు ఎవరైనా కొనుక్కోవచ్చు. పక్కపక్కనే ఇండ్లు కట్టుకొని ఉంటే అన్న అయినా, తమ్ముడు అయినా తను ఉండే ఇంటికి దక్షిణం లేదా పడమర ఇల్లు కొనకూడదు అని వాస్తు నిపుణుల భావన.

ఒకే ఇంట్లో ఉంటూ అన్న అయినా తమ్ముడు అయినా తన వంతు ఆస్తిని ఇచ్చుకోవచ్చు. అయితే ఆ గృహం వాస్తుపరంగా ఉందా లేదా అన్నది చూడాల్సి ఉంటుంది. దోషాలు ఉంటే సవరించుకోవాలి. అంతే గానీ అన్న పెద్దవాడు కదా అని కొనకూడదు అనే నియమం లేదు. అయితే ఎవరు ఎవరికి అమ్మినా పూర్తి హక్కులు కొన్న వారికి కల్పించాల్సి ఉంటుంది.



# వాస్తు ప్రకారం స్నానం ఇలా చేయాలట



స్నానం అన్నది మన నిత్య జీవితంలో ఒక విధి. దేహాన్ని దుమ్ము ధూళి నుంచి రక్షించుకోవటానికి ప్రతి రోజూ స్నానం చేయవల్సిందే. స్నానాలు చేయడంవలన ఆరోగ్యంగా వుండటమే కాకుండా.. మన అందాన్ని మరింత పెంపొందించుకోవచ్చు. అయితే వాస్తుశాస్త్రం ప్రకారం స్నానం చేసేటప్పుడు కొన్ని నియమనిబంధనలను తప్పకుండా పాటించాల్సి వస్తుంది. అలా కాకుండా స్నానం చేస్తే.. ఆ రోజు ఏదో ఒక అశుభం జరుగుతుందని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## వాస్తుప్రకారం స్నానం విధులు

కొంతమంది స్నానాలు చేసే సమయంలో తమ దేహం వస్త్రములు లేకుండా స్నానం చేస్తుంటారు. కానీ అలా ఎప్పటికీ చేయకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. స్త్రీలు స్నానం చేసేటప్పుడు తమ ఛాతి భాగం నుంచి మోకాళ్లవరకు ఓ వస్త్రాన్ని ఖచ్చితంగా కట్టుకోవాలని చెబుతున్నారు. అలాగే మగవారు తమ నాభి నుంచి మోకాళ్లవరకు ఏదో ఒక వస్త్రాన్ని ఖచ్చితంగా చుట్టుకోవాలట.

స్నానం చేసే సమయంలో ముఖాన్ని తూర్పు లేదా ఉత్తరం వైపుగా వుంచి చేయాలని జ్యోతిష్య నిపుణులు వాస్తుశాస్త్రం ప్రకారం వెల్లడించారు.

ఇలా చేస్తే శుభ ఫలితాలు కలుగుతాయని భావన.

స్నానపు గదులను తూర్పు ఆగ్నేయంవైపుగానీ, దక్షిణ ఆగ్నేయం వైపుగానీ, ఉత్తర వాయవ్యంవైపుగానీ, పడమర వాయవ్యంవైపుగానీ వుండే టట్లుగా చూసుకుని... ప్రహరీ గోడలను, ఇంటిని తాకకుండా వుండేలా జాగ్రత్తలు తీసుకుంటే అన్ని విధాలుగా శ్రేయస్కరంగా వుంటుంది అంటారు.

స్నానపు గదులను ఈశాన్య దిక్కులో ఎటువంటి పరిస్థితుల్లోనూ నిర్మించుకుకోకూడదని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ అలా కాకుండా నిర్మిస్తే.. ప్రతి పనిలో ఆటంకం జరుగుతుందని వారు చెబు తున్నారు.

స్నానపు గదుల ముఖద్వారాలను తూర్పు లేదా ఉత్తరంవైపు మాత్రమే వుండేలా నిర్మించుకోవాలని వాస్తుశాస్త్రం ప్రకారం జ్యోతిష్య నిపుణులు, పండితులు, పురోహితులు సూచిస్తున్నారు.

ఈ విధంగా స్నాన విధులను నిర్వర్తిస్తే అటు ఆరోగ్యంతో పాటు ఇటు వాస్తు ప్రకారం ఆ వ్యక్తికి ఎన్నో శుభాలు చేకూరుతాయని వాస్తు నిపుణుల భావన.



వాస్తుశాస్త్రం ప్రకారం కలాన్ని ఇతరులకు ఇచ్చిన వెంటనే తప్పనిసరిగా తీసుకోవాలి. లేకపోతే ఆర్థిక సమస్యలు పెరుగుతాయని నమ్ముతుంటారు. అంతేకాకుండా వ్యాపారవాణిజ్యాల్లో పెట్టిన పెట్టుబడుల్లో ధననష్టం జరుగుతుందని విశ్వసిస్తుంటారు.

# పక్షుల జంటలు - భార్యా భర్తలు



పడకగదిలో అద్భుతమైన సీనరీలను ఉంచడం ద్వారా మనస్సుకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయని వాస్తు నిపుణులు చెపుతున్నారు. ముఖ్యంగా.. రకరకాలైన పక్షులు జంటలుగా ఉండే దృశ్యాలు పడకగదిలో ఉంచితే భార్య భర్తల మధ్య అనురాగం పెంపొందుతుందని వాస్తు శాస్త్రం చెబుతోంది.

అయితే బెడ్‌రూమ్‌లో నెమలి పింఛాన్ని కంటికి కనిపించేటట్టుగా పెట్టి తెల్లవారు జామున లేవగానే దానిని చూడటం వల్ల రాహుగ్రహ దోషాల నుంచి నివారణ కలుగుతుందని జ్యోతిష్య నిపుణులు అంటున్నారు. నెమలి ఫింఛంతో తయారైన చిత్ర పటాలను పడకగదిలో ఉంచడం ద్వారా శుభఫలితాలుంటాయని వారు చెబుతున్నారు.



ఇతరుల బట్టలను ఎట్టి పరిస్థితుల్లోనూ వేసుకోకూడదు. వాస్తుశాస్త్రం ప్రకారం ఇతరుల వస్త్రాలు ధరించినట్లయితే వారి ప్రతికూల శక్తి (నెగిటివ్ ఎనర్జీ) మనకు వస్తుంది. కాబట్టి తోటివారి బట్టలు ధరించడం మానుకోవాలి. ముఖ్యంగా శుభ కార్యాలప్పుడు ఈ విధంగా జరుగుతుంటుంది. కాబట్టి శుభ కార్యాలప్పుడు తప్పని సరిగా ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

# భార్య గర్భవతిగా ఉంటే నూతన గృహ నిర్మాణం చేయకూడదా?



భార్య గర్భవతిగా ఉంటే ఆ ఇంటి వారు నూతన గృహ నిర్మాణం చేపట్టకూడదని వాస్తు నిపుణులు అంటున్నారు. భార్య గర్భిణిగా ఉండి 5 నెలలు దాటాక గృహ ప్రవేశంగాని, నిర్మాణంగాని నిషేధమని వాస్తు నిపుణులు అంటున్నారు. అలాగే రాత్రిపూట శంఖుస్థాపన గాని, గృహ నిర్మాణపు పని ప్రారంభం కానీ చేయరాదు. మొదటి జాము, నాలుగో జాము సూర్యరశ్మి ఇంట్లోకి వచ్చే విధంగా ఇంటి నిర్మాణం ఉండాలి.

తండ్రి మరణించిన సంవత్సరంలో గృహ నిర్మాణం చేయకూడదని కూడా చెబుతారు.

గృహావరణలో పగలు సూర్యకాంతి-రాత్రి వెన్నెల ప్రసరించాలి. ఆవరణలోని ఆగ్నేయ, నైరుతి, వాయవ్య, పశ్చిమ దిశలలో గోతులుగాని, గుంతలు గానీ ఉండకూడదు. ప్రహరీ కట్టి ఈశాన్యాన బావి తవ్విన తర్వాతనే గృహ నిర్మాణానికి ఉపక్రమించాలని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

బెడ్రూం డోర్ తీసేటప్పుడు, మూసేసిటప్పుడు సౌండ్ రాకూడదు. ఒకవేళ ధ్వని వస్తుంటే దాన్ని సరిచేసే ప్రయత్నం చేయాలి. లేకపోతే వైవాహిక జీవితంలో సమస్యలు వచ్చే అవకాశముంది. ఎందుకంటే పడకది తలుపు నుంచి వచ్చే శబ్దం మాదిరే భార్యభర్తలు ఎప్పుడూ కీచులాడుకుంటూ ఉంటారని వాస్తు నిపుణులు అంటున్నారు.

# వీరికి పనెక్కువ కోరికలు తక్కువట!


నైరుతి స్థలమందు నివసించే వారికి పని ఎక్కువ–కోరికలు తక్కువట. ఈ స్థలమందు నివశించువారు ధైర్యంతో పాటు ఎక్కువ ఆత్మస్థైర్యాన్ని కూడా కలిగి వుంటారు. వీరు జీవితంలో క్రమశిక్షణను పాటిస్తారు. మంచి జ్ఞాపకశక్తి కలిగి వుంటారు. కల్పనాశక్తి, సునిశిత బుద్ధికుశలత, మంచి చెడులను సమానముగా పరిగణించే మనస్తత్వము కలిగివుంటారు.

వీరు తీరిక లేకుండా ఎప్పుడూ ఏదో ఒక పనిని చేస్తూనే ఉంటారట. వీరికి కోరికలు తక్కువ అని చెబుతారు. ప్రాపంచిక వ్యవహారములందు అభివృద్ధి లోపించియుండును. ఇతరుల ప్రోత్సాహమును అనుసరించి తమ సత్తా ఏంటో నిరూపించుకుంటారు. వీరికి బంధువుల వలన కష్ట నష్టములు అధికము. తమకున్నదానిని త్యాగము చేసే స్వభావముండుట వలన ఆర్థిక పురోభివృద్ధి కష్టతరమవుతుంది. శతృవుల వల్ల తరచూ కలిగే ఆటంకములను, బాధలను, మనో నిబ్బరముతో ఎదుర్కొనగలరు. కుటుంబ విషయములందు వీరికి అదృష్టము లోపించి తగిన సుఖశాంతులను పొందలేరు. జీవితంలో ఏదో మహత్తర కార్యమును సాధించి తద్వారా ఒక్కసారే ధనికులు కావాలనే వీరి యోచన కార్యరూపము ధరించుట చాలా కష్టము.



వాస్తుశాస్త్రం ప్రకారం శంఖం అనేది లక్ష్మీదేవికి చిహ్నం. కాబట్టి శంఖాన్ని ఎవ్వరికీ దానంగా ఇవ్వకూడదు. ఇతరుల నుంచి తీసుకోకూడదు. మీ శంఖాన్ని ఇతరులకు ఇచ్చినపుడు మీ ఆస్తిని కోల్పోయే ప్రమాదముంది.

## నుదుట విభూది చేతిలో డబ్బు



ఎవరైతే ప్రతిరోజూ భస్మాన్ని అంటే విభూదిని నుదుటన ధరిస్తారో వారికి ఐశ్వర్యం కలిసొస్తుందని అంటారు. ఎందుకంటే ఐశ్వర్యం అనేది ఈశ్వరాధీనమని పండితులు చెప్తున్నారు.

ఐశ్వర్యం కలిసి రావాలంటే.. ఈశ్వరుడి అనుగ్రహం ఉండాలి. కాబట్టి అలాంటి ఐశ్వర్యం కలిసిరావాలంటే.. శివరాధన చేయడం మంచిది. తద్వారా మనం సంపాదించిన ధనం మన దగ్గర నిలబడు తుంది. ఇంకా ధనం కూడా వృద్ధి చెందుతుంది.

కనీసం 90 రోజులు విభూదిని ప్రతి రోజూ పెట్టుకునే వారికి ఐశ్వర్యం చేకూరుతుందనే విషయాన్ని గమనించవచ్చునని వాస్తు నిపుణులు అంటున్నారు.

## ఒకే ఆవరణలో రెండు ఇళ్లు నిర్మించవచ్చా?

ఒక ఆవరణలో రెండు ఇళ్ళు కట్టాల్సి వస్తే పడమటి ఇంటి కంటె, తూర్పు ఇల్లు కొద్దిగా తక్కువ చేసి కట్టడం ఐశ్వర్యదాయకం అని చెబుతారు. ఒకే ఆవరణలో రెండు గృహాలున్నప్పుడు-దక్షిణంవైపు ఉన్న ఇంటి కంటే, ఉత్తరం వైపు ఉన్న ఇల్లు తక్కువ ఎత్తుతోను-పల్లంగాను ఉన్నట్లయితే, పుత్ర పౌత్ర వృద్ధి కలుగుతుంది. ఒకే ఆవరణంలో రెండు ఇళ్లు కట్టాల్సి వచ్చినప్పుడు మొదట తూర్పు గృహం ఇల్లు కట్టకూడదు. పశ్చిమపు ఇంటికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలి.

# జిల్లేడుమొక్కను ఇంట్లో పెంచుకోవచ్చా?



జిల్లేడులో మూడుజాతులున్నాయి. తెల్ల జిల్లేడు, ఎర్ర జిల్లేడు, రాజు జిల్లేడు. తెల్ల జిల్లేడు స్వేతార్క మూలంగా సంబోదిస్తూ ఇందులో విఘ్నాలు తొలగించే గణేశుడు నివ శిస్తున్నాడని పెద్దలు చెబుతుంటారు.

తెల్ల జిల్లేడును పరమ పవిత్రంగా భా వించి, తులసి మొక్కలా ఇంట్లో నాటితే, ఈ మొక్కలో ఉండే ధన ధాన్యాలు పుష్కలంగా లభిస్తాయి. స్వేతం అంటే తెలుపు రంగు అని, అర్కా అంటే సూర్యుడు అని అర్థం. ఇంట్లో సిరిసంపదలు, జ్ఞానసంపదలు లభించాలంటే మహా గణపతికి పూజలు చేయాలి. ఇంట్లో ప్రశాంతంగా లేదనీ, ఎప్పుడూ ఏవో గొడవలు, చికాకులు ఉన్నాయని అనుకుంటే ఈ జిల్లేడు మొక్కను ఇంట్లో పెట్టుకోవడం వలన అంతా మంచే జరుగుతుంది అని వాస్తు నిపుణులు అంటున్నారు.



చిన్నపిల్లలు, మహిళలు రాత్రి సమ యంలో నిద్రపోతూ పీడకలలు కంటుంటారు. అటువంటి వారు తెల్ల జిల్లేడు మొక్కవేరును తలగడ కింద పెట్టుకుని పడుకుంటే భయా లన్నీ మాయమవుతాయి. జాతక దోషం ఉందనీ గ్రహ దోషం ఉం



దని కొందరు అంటూ ఉంటారు. ఇటువంటి వారు తెల్ల జిల్లేడు మొక్కను ఇంట్లో ఉంచుకుంటే వారికి దారిద్ర్యం దరి చేచరదని అంటారు.

జిల్లేడు మొక్కలు అధికంగా ఉన్న ఊళ్ళో పంటలు బాగా పండుతాయంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే జిల్లేడు సిరిసంపదలకు చిహ్నం అని నమ్ముతారు. తెల్ల జిల్లేడు వేళ్ళు గనుక గణపతి రూపాన్ని సంతరించుకుంటే అది స్వయంభు శ్వేతార్క గణపతి అన్నమాట.

ఈ రూపాన్ని ఎలా పూజించాలంటే, ఈ గణపతికి ఎరుపు రంగంటే ఇష్టం. ఆసనం మీద కుంకుమ వేసి గణపతిని నిలిపి ఎర్ర వస్త్రం కప్పి నైవేద్యం సమర్పించి పగడాలు లేదా ఎర్ర రుద్రాక్షలతో పూజించాలి. మందార లాంటి ఎర్రటి పూలు, ఎర్ర చందనంతో పూజచేయాలి. శ్వేతార్క గణపతిని నిశ్చల మనస్సుతో పూజించిన వారికి వెంటనే గొప్ప ఫలితాలు సాక్షాత్కరిస్తాయని ఎందరో అనుభవపూర్వకంగా చెబుతున్నారు.



టాయ్‌లెట్ పైకప్పు ప్రధాన గృహానికి కానీ, మెట్లకుగానీ తగలకూడదు. లెట్రిన్, బాత్‌రూము కలిపి ఒక గదిలో పెట్టవలసి వచ్చి నట్లయితే, ఆ గదిలో లెట్రిన్‌బేసిన్‌ను పశ్చిమ లేదా దక్షిణానికి ఉంచి, తూర్పు లేదా ఉత్తరంలో బాత్‌రూం కట్టాలి.

# గృహ నిర్మాణంలో కొత్త కలపనే వాడాలా?

కొత్తగా కట్టే ఇంటిని కొత్త కలపతో కట్టినచో సర్వ సౌఖ్యాలు కలుగుతాయని వాస్తు నిపుణులు అంటున్నారు. నూతనంగా నిర్మించే గృహానికి పాతదారువులను (కలపను) పెట్టి కట్టినచో మనో వైకల్యం, రోగ బాధలు కలుగుతాయట. ద్వారం తలుపులు శిథిలమై యున్నను, ద్వారాలకు తలుపులు లేకపోయినను దీర్ఘవ్యాధులు కలుగుతాయని, గృహానికి దక్షిణ పశ్చిమ దిశలలో ఉండే గోడలకు కిటికీలు లేకపోయినట్లైతే అల్పాయుర్దాయంగల సంతానం కలుగుతుందని వాస్తు నిపుణులు అంటున్నారు.

గృహంలోపలకు శ్మశానవాటిక నుండి వచ్చే ధూమం వ్యాపిస్తే రోగబాధలు, అపమృత్యుభయం కలుగుతాయి. గృహంలో తగినన్ని గోడలు, స్తంభాలు, కిటికీలు లేకపోతే... దీర్ఘ వ్యాధులు, సంతాన నష్టం కలుగును. దీర్ఘచతురస్రాకార స్థలమే అయినను, గృహము సమ చతురస్రంగా నిర్మించినచో ఆ ఇంట ధనము నిలవదు. ప్రవాహం వలె వచ్చి పోవుచుండును.



# తులసి కోటకు చుట్టూ ప్రదక్షిణకు ఖాళీ వదలాలా?



ప్రతి ఇంటి లోగిళ్ళలో తులసికోట పెంచడం అన్నది ఆనవాయితీ. కానీ కొత్తగా ఇంటి నిర్మాణాలు చేసిన వారు ఇళ్ళల్లో తులసికోట ఎటువైపు ఉంచాలి అనే విషయం గురించి తెలియక సతమతమవుతుంటారు.

ఉత్తర వాయవ్యంలో లేదా తూర్పు వాయవ్యంలో గానీ తులసి కోటను నిర్మించాలంటే నేల ఎత్తుకు కొంచెం తక్కువగా ఉండేలా నిర్మాణం చేయాలి. తులసికోట చుట్టూ ప్రదక్షిణం చేసేందుకు వీలుగా ఖాళీ స్థలం ఉంచాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ సరిహద్దు గోడలను ఆనుకుని తులసి కోట నిర్మాణం చేపట్టరాదు.

దక్షిణం దిక్కులో తులసి కోటను నిర్మించుకోదలచినవారు నేల మట్టానికి సమానంగా ఉండకుండా చూసుకోవాలి. కొంచెం ఎత్తు లేదా మరి కొంచెం పల్లంలోగానీ నిర్మించాలి. అలాగే పశ్చిమ దిక్కులో తులసి కోటను అమర్చాలంటే నేల ఎత్తుగా లేక లోతుగా ఉండాలి.

ఈశాన్యం, తూర్పు ఈశాన్యం, ఉత్తర ఈశాన్య దిశల్లో కుండీలను, తులసికోటను ఉంచరాదు. అలా చేస్తే ఈశాన్యం బరువు పెరిగినట్లై వినాశనానికి దారి తీస్తుంది.

పూలకుండీలలో పెంచుకునే తులసికోటను నైరుతి, దక్షిణ ఆగ్నేయ, పశ్చిమ వాయువ్య దిశల్లో మాత్రమే ఉంచాలని వాస్తు నిపుణులు చెబుతున్నారు.

# ఆ గది ఆకారం గుండ్రంగా ఉంటే ఏమవుతుంతో తెలుసా?



వాస్తు ప్రకారం ఇల్లు కట్టుకున్నా గదులు మాత్రం ఎలా అమర్చు కోవాలో కొంత మందికి తెలియదు. ఇంట్లో గదులు ఏ విధంగా ఉండాలి అన్న విషయం వాస్తు స్పష్టంగా చెబుతుంది.

ఇంటిమీద వేరే కట్టడం తప్పుకాదు కానీ అది ఎలా కట్టాలి.. ఎక్కడ కట్టాలి అనే విషయాన్ని తెలుసుకుంటే చాలు. కింది ఫ్లోర్‌లో నైరుతిలో దిశలో పడకగది అమ ర్చుకుంటే.. అదే కొలతలో పైన గది కూడా అమర్చాలి. ఈ గదులకు ఫ్లోరింగ్ తప్పనిసరిగా ఉండాలి. అలానే స్లాబ్‌లెవల్ కన్నా ఎత్తుగా ఉండాలి.. ముఖ్యంగా ఫ్లోరింగ్ లేకుండా వదిలేయకూడదని పండితులు చెప్తున్నారు.

ఇంటి కట్టడంలో ఏ గది నిర్మించినా ఆ గది ఆకారం గుండ్రంగా మాత్రం ఉండకూడదు. ఒకవేళ అలా ఉంటే.. ఆ ఇంట్లోని వారికి దాన శక్తి విచ్ఛిన్నం అవుతుందట. ఈ గదుల్లో నివసించడం కూడా మంచిది కాదు. ఇలాంటి రౌండుగా ఉన్న గదుల్లో మనుష్యులే కాదు జంతువులు కూడా నివశించరాదని వాస్తు శాస్త్రం చెబుతోంది. ఒక వేళ రౌండుగా గదులు నిర్మించుకోవాలంటే.. నైరుతి దిశలో స్లాబ్ మీద గదిని మాత్రం గుండ్రంగా కట్టుకోవచ్చునని వాస్తు నిపుణుల సూచన.

# కిచెన్‌లో చీపుర్లు, నిచ్చెనలను ఉంచకూడదట!



కిచెన్‌లో చీపుర్లు, నిచ్చెనలు, ఇంటిని తుడిచే స్టిక్‌లు ఉంచకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. వీటిని కిచెన్‌లో ఉంచకుండా బాల్కనీ మూలల్లోనూ, వేరే గది తలుపుకు వెనుక భాగంలో ఉంచడం శ్రేయస్కరమని వారు చెబుతున్నారు. వీటిని కిచెన్‌లో ఉంచడం ద్వారా ప్రతికూల ఫలితాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అలాగే ఎత్తైన వృక్షాలను ఇళ్ళల్లో పెంచడం మంచిది కాదు. ఇంకా నిచ్చెనను పశ్చిమ లేదా ఉత్తర దిశలో మాత్రం ఉంచకూడదు. ఈ దిశల్లో నిచ్చెనను ఉంచడం ద్వారా డబ్బు వృధా అవుతుందని, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయని వాస్తు నిపుణులు అంటున్నారు.

ఇక పడకగదిలో టీవీలను ఉంచడం మంచిది కాదు. పచ్చని మొక్కలు, వాటర్ ఫౌంటైన్లు ఉంచడం శ్రేయస్కరం. అలాగే ఒక బెడ్‌ను ఉపయోగించాలి. రెండు మంచాలు, రెండు బెడ్‌లను వాడటం కూడదు. ఇంటి మూలలను వెలుతురుగా ఉంచుకోవడంతో పాటు మూలల్లో ఫర్నిచర్‌ను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని వాస్తు నిపుణులు అంటున్నారు.

ఇంటి నిర్మాణానికి సంబంధించిన వస్తు సామాగ్రిని నైరుతీ, పశ్చిమ, దక్షిణ భాగాల్లో మాత్రమే జాగ్రత్త చేసుకోవాలి.

# ఉచ్ఛస్థానాలు - నీచస్థానాలను ఏ విధంగా గుర్తించాలి?

ఖాళీస్థలం, గృహం రెండింటికీ ఉచ్ఛనీచ స్థానాలు ఉంటాయి. గేట్లు, ద్వారాలు కూడా అటు ఇంటికి, ఇటు కాంపౌండ్ వాల్స్‌కు ఉచ్ఛస్థానాలలో ఉండాలి. అలా ఉంటే నడక ఉచ్ఛస్థానంలో ఉంటుంది. ఇలా ఉచ్ఛ స్థానంలో నడక సాగించడం వలన ఆ గృహంలో నివశించే వారికి ఎంతో మేలు జరుగుతుంది. నీచస్థానంలో ద్వారాలు, గేట్లు, నడక ఉండడం ఏ మాత్రం వాస్తు రీత్యా మంచిది కాదు. ఈ ఇంట నివశించే వారి జీవితా లలో మంచికన్నా కీడు అధికంగా ఉంటుంది అని అంటారు.

కనుక ముందుగా గృహంలో, స్థలంలో ఉచ్ఛ నీచాలు ఎలా గుర్తిం చాలి అన్న విషయాన్ని వాస్తు ఈ విధంగా చెబుతుంది. కాంపౌండ్ వాల్‌ను కానీ, ఇంటి గోడల్ని కానీ మూడు భాగాలుగా చేయండి.

ఉదాహరణకు తూర్పు గోడను తీసుకుందాం. మూడు భాగాలు చేద్దాం. ఉత్తరానికి దగ్గరగా తూర్పు ఈశాన్యాన్ని తాకుతూ ఉండే భాగం ఉచ్ఛస్థానం. అలానే దక్షిణానికి దగ్గరగా తూర్పు ఆగ్నేయాన్ని తాకుతూ ఉండే స్థానం నీచస్థానం.

ఉత్తరపు గోడ విషయానికొస్తే... దీన్ని మూడు భాగాలుగా చేయండి. ఉత్తర ఈశాన్యాన్ని తాకుతూ తూర్పు దిశగా ఉండే భాగం ఉచ్ఛస్థానం. ఉత్తర వాయువ్యాన్ని తాకుతూ పడమర దిక్కున ఉండే స్థానం నీచస్థానం.

పడమర గోడ విషయానికొస్తే... మూడు భాగాలతో పడమర వాయు వ్యాన్ని తాకుతూ... ఉత్తరంలో ఉండే భాగం ఉచ్ఛస్థానం. అలానే దక్షిణాన్ని తాకుతూ పడమర నైఋతిలో ఉండే భాగం నీచస్థానం.

దక్షిణం గోడను కూడా ఇలానే మూడు భాగాలు చేయండి. ఈ గోడలో... పడమర దిక్కుగా దక్షిణ నైఋతిని తాకుతూ ఉండే భాగం నీచస్థానం. అలానే తూర్పు దిశగా దక్షిణ ఆగ్నేయాన్ని తాకే భాగం ఉచ్ఛస్థానం.


ఈ కారణంగానే.. కాంపౌండ్‌వాల్ గేట్లయినా.. ఇంటి గుమ్మాల యినా ఉచ్ఛస్థానాలలో ఉండేలా జాగ్రత్త వహించమంటుంది వాస్తుశాస్త్రం.

## గృహ నిర్మాణంలో ఆపకూడనివి...

గృహం నిర్మించి కాంపౌండు గోడలు కట్టకుండా ఆపకూడదు. గృహ ఆవరణలో మట్టి నింపేపని అసంపూర్ణముగా వదలరాదు. గృహం లోపల ఉన్న టాయిలెట్లు వాడకంలో ఉన్నపుడు తప్పనిసరిగా తలుపులు ఉండాలి. గృహ నిర్మాణం పూర్తి అయిన తరువాత గృహ ఆవరణలో ఆగ్నేయ, దక్షిణ, నైరుతి, పశ్చిమ, వాయవ్య దిశలలో ఉన్న పెద్ద వృక్షాలను పూర్తిగా తొలగించ కూడదు. గృహ నిర్మాణం పూర్తి అయిన తరువాత గృహ ప్రవేశం చెయ్యకుండా ఉంచకూడదు. ఎత్తుపల్లాలుగా తాత్కాలిక గచ్చులువేసి ఫ్లోరింగువాయిదా వేయకూడదు.

మేడ మీద మరియు మెట్లకు పిట్టగోడలు కట్టకుండా ఆపకూడదు. గృహం లోపల గోడలకు కనీసం ఒక కోటింగు తెల్లసున్నం లేదా తెల్ల సిమ్మెంటు వేయించాలి. బయట గోడలకు ఆపవచ్చు. బయట ద్వారాలకు అలుపులు పెట్టకుండా ఆపకూడదు. శ్లాబు వాస్తు రీత్యా వాటం సరిగా లేనపుడు శ్లాబుపై ప్లాస్టరింగులు/ఫినిషింగులు తప్పనిసరిగా చేయాలి.

# వాస్తు శాస్త్రం మరియు ఫెంగ్ షుయ్ మధ్య వ్యత్యాసం ఏమిటి?




వాస్తు శాస్త్రం మరియు ఫెంగ్ షుయ్ రెండూ పవిత్ర వ్యవస్థలు, ఇవి మానవుని మరియు అతని ఇల్లు లేదా నివాసం యొక్క శ్రేయస్సును పెంచే లక్ష్యంతో ఉన్నాయి. వాస్తు శాస్త్రం అనేది వేదాల యొక్క ప్రాచీన లిపి నుండి తీసుకోబడిన ఒక వేదశాస్త్రం. ఫెంగ్ షుయ్ చైనాలో ఉద్భవించింది. భూమిని ఎన్నుకొనే అంశం నుండి వాస్తుశాస్త్రం తన విధి విధానాలను స్పష్టంగా చెబుతుంది. అయితే, ఫెంగ్ షుయ్ ఇప్పటికే ఉన్న ప్రదేశాలలో మరింత అనుకూలంగా ఎలా మలచుకోవచ్చో చెబుతుంది. ఈ రెండు శాస్త్రాల మధ్య తేడాలు ఉన్నాయి మరియు రెండింటినీ కలిపి అన్వయించి చూసినచో కొన్ని విరుద్ధాలు కనిపిస్తాయి.

## ఆరోగ్యానికి, ఆనందానికి ఫెంగ్‌షుయ్ సూత్రాలు

పనికి రానివి పారేయండి. క్లీన్ హౌజ్ టు బి లక్కీ హోజ్ అనేది ఫెంగ్ షుయ్‌లో మొదటిది. కాబట్టి ఇంట్లో ఉన్న పనికి రాని, అనవసర వస్తువులను తీసేయండి.

ఇంట్లో ఏవైనా పగిలిన వస్తువులున్నా, అతికించినా ప్రయోజనం ఉండదని అనిపించిన వస్తువులను బయట పారేయండి.

వెలుతురు ధారాళంగా వచ్చేలా చూసుకోండి. కాంతి ఎక్కువగా ప్రసరిస్తే ఉత్సాహం ఎక్కువగా ప్రసరిస్తే ఉత్సాహం ఎక్కువగా ఉంటుంది.

వస్తువులకు పదునైన మూలలు ఉంటే నెగటివ్ ఎనర్జీ ఉంటుంది.



ఒకవేళ పదునైన మూల మిమ్మల్ని గురిపెట్టినట్లుగా ఉన్నట్లైతే ఆ నెగటివ్ ఎనర్జీ నేరుగా మీకు చేరుతుంది.

డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూసుకోండి. డ్రైనేజీ నీరు బయట పారిన చోట చెడు శక్తులు ఉంటాయి.

ఇంటికి బయట వైపు వేసే రంగులు మూడు రంగుల కన్నా ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి.

ఇంట్లో పనిచేసుకునే సమయంలో ద్వారం వైపు ముఖం చేసి కూర్చోండి. రిలాక్స్‌గా, కంఫర్టబుల్‌గా ఫీలవుతారు.

పడకగదిలో టీవీ, కంప్యూటర్ ఉన్నట్లైతే వాటిని హాల్‌లోకి మార్చండి.

పడకగది దగ్గరగా బాత్‌రూమ్ ఉన్నట్లైతే డోర్‌ను ఎప్పుడూ క్లోజ్ చేసి పెట్టండి.

ఎప్పుడూ పాజిటివ్ ఆలోచనలు మైండ్‌లో ఉండేలా చూసుకోండి.

# తాబేలు బొమ్మను ఇంట్లో ఉంటే ఏం జరుగుతుంది?

వాస్తు దోషాలను తొలగించుకోవాలంటే.. కొన్ని చిట్కాలు పాటించాలి. అలా పాటిస్తే వాస్తు దోషాలు తొలగిపోతాయని వాస్తు నిపుణులు అంటున్నారు. నిజానికి తాబేలు ఇంట్లోకి ప్రవేశిస్తే ఆ ఇళ్లు నివాసానికి పనికిరాదని పెద్దలు అంటూ వుంటారు. కానీ వాస్తు నిపుణులు మాత్రం తాబేలు ఇంట్లోకి ప్రవేశిస్తే.. వాస్తు దోషాలు తొలగిపోతాయని చెప్తున్నారు.



చైనా వాస్తు ఫెంగ్‌షుయ్ పద్ధతిలో తాబేలు ఎలా తన ఐదు అవయవాలను (తల, నాలుగు కాళ్లను) ఎలా లోనికి లాక్కొని శత్రువుల నుంచి తనను తాను రక్షించుకుంటుందో.. అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం తాబేలు ఆయుర్దాయం, శుభాలకు సంకేతంగా చెప్పబడుతోంది. అందుకే లోహంలో తయారు చేయబడిన తాబేలును.. నీటితో నింపిన బౌల్‌లో వుంచి.. ఇంట్లో ఉత్తర దిశలో వుంచాలి అని ఫెంగ్‌షుయ్ చెబుతోంది.

ఉత్తర దిశలో పడకగది వున్నట్లైతే నీరు లేని లోహంతో తయారైన తాబేలును వుంచవచ్చు. ఇలా చేస్తే.. ఆయురారోగ్యాలు, ఆర్థికాభివృద్ధి, శత్రుభయం, శత్రుదోషాలు, నరదృష్టి, అసూయ, ఈర్ష్య ప్రభావం మనపై వుంటే తొలగిపోతుంది. తాబేలు మాత్రమే కాకుండా.. తాబేలు లాంటి కూర్మావతారం వంటి శంఖం, కామధేనువు, కల్పవృక్షం, శమంతకమణి,



ఐరావతం వంటివి వాస్తు దోషాలను తొలగిస్తాయని ఫెంగ్‌షుయ్ నిపుణులు చెప్తున్నారు.

కూర్మావతారం విష్ణు భగవానుని దశావతారాల్లో రెండోవది. రెసిన్లు, మెటల్, గ్లాస్, స్ఫటికాలు, చెక్కలతో చేసిన తాబేలు బొమ్మల్ని షాపుల్లో అమ్ముతారు. ముఖ్యంగా లోహాలలో చేసిన బొమ్మను ఇంట్లో లేదా ఆఫీసుల్లో వుంచితే.. శత్రువిజయం వుంటుంది. క్రిస్టల్‌లో చేసిన తాబేలు బొమ్మను.. నైరుతి లేదా వాయువ్యంలో వుంచటం మంచి ఫలితాలను ఇస్తుంది.

రంగుల రాళ్లతో నింపిన నీటిలో ఈ బొమ్మను వుంచాలి. తాబేలు పాదాలు నీటిలో మునిగేలా ఈ బొమ్మను వుంచాలి. ఇలా చేస్తే ఆ ఇంట ప్రశాంతత, సామరస్యం, శాంతి, దీర్ఘాయుష్షు, ఆర్థికాభివృద్ధి చేకూరుతుంది అని ఫెంగ్‌షుయ్ వాస్తు చెబుతుంది.



వాస్తుశాస్త్రం ప్రకారం దంపతులు నివసించే పడకగది తలుపు ఈశాన్య దిశలో ఉండకూడదు. ఈ దిశలో బెడ్రూం లేదా బెడ్రూం తలుపు ఉన్నట్లయితే దంపతులు మధ్య కలతలు, కలహాలు పెరుగుతుంటాయి. ఒకరి ఆలోచనలను మరొకరు అస్సలు అర్థం చేసుకోరు, అంగీకరించరు. అంతేకాకుండా అనవసరంగా ఇద్దరూ ఒకరిపై ఒకరు అనుమానాలు పెంచుకుంటారట.

# సంపదలిచ్చే లాఫింగ్ బుద్ధా



ఫెంగ్‌షూయ్ వస్తువులలో అత్యంత ప్రాచుర్యం కలిగినది లాఫింగ్ బుద్ధా. అదృష్టం, సంపద కలిగేందుకు ఫెంగ్‌షూయ్ నిపుణులు ఈ విగ్రహాన్ని ఇంట్లో పెట్టుకోమని సూచిస్తుంటారు. లాఫింగ్ బుద్ధాను 'హ్యాపీ బుద్ధ లేక మైత్రేయ' అని కూడా అంటారు. హిందువులకు లక్ష్మీదేవి వలె సంపదకు సంబంధించిన దేవునిగా ఆయనను కొలుస్తారు. ఇంట్లో ఈ విగ్రహాన్ని పెట్టుకుంటే సౌభాగ్యం, విజయం, ఆనందం కలుగుతాయని భావిస్తారు. వ్యాపారం చేసేవారు తమ కార్యాలయాల్లో పెట్టుకుంటే ఇది రాబడిని పెంచుతుందని భావిస్తారు. ఇది ప్రతికూల ప్రాణ శక్తిని హరించి సానుకూల శక్తి ప్రవహించేలా చేస్తుందని నమ్మకం. అందుకే ఇటీవలి కాలంలో ఈ విగ్రహం మనకు ప్రతి చోటా తారసపడుతోంది.

మనం ప్రేమించేవారికి మంచి బహుమతి ఇవ్వాలనుకుంటే లాఫింగ్ బుద్ధను కొనిస్తే సరి. పెద్ద పొట్టతో హాయిగా నవ్వుతూ ఉండే బుద్ధుడు ఆయన. కుండలు పట్టుకుని లేదా వెనుకాల గోతం వేసుకొని ఉన్నట్టుగా ఈ విగ్రహాలు ఉంటాయి. ఇవన్నీ సంపదతో నిండి ఉంటాయని విశ్వాసం. అనంతమైన ఆనందం, ఓర్పు, దయ కలిగిన వాడే బుద్ధుడు. అన్ని కష్టాలను, సమస్యలను ఓర్చి వాటిని ఆనందంగా రూపాంతరం చెంది

స్తాడని నమ్మకం. పిల్లలు, పేదలు, బలహీనుల పక్షాన ఉంటాడని కూడా భావిస్తారు. ఈ విగ్రహాలు లోహం, టెర్రకోట, క్రిస్టల్స్ వంటివాటితో తయారు చేస్తారు. ఇవి రకరకాల పోజులలో కూడా ఉంటాయి. కానీ ప్రతి దానికీ ఒక ప్రాముఖ్యత ఉంటుంది.

పూ తాయ్‌గా పిలుచుకునే ఈ బుద్ధుడు వెయ్యి సంవత్సరాల క్రితం చైనాలో జీవించాడని ఒక నమ్మకం. జపనీయులు ఆయనను హోతీ అంటారు. ఈ బుద్ధుడు లియాంగ్ వంశం చైనాను పాలిస్తున్న కాలంలో పూతాయ్ అనే సన్యాసి జీవించాడని ఒక కథనం. లావుగా, ముడతలు పడ్డ నుదురుతో, బానలాంటి పొట్టతో అతడు ఉన్నట్టు స్కాలర్లు చెపుతుంటారు. అతడిని చూడగానే వెంటనే దృష్టి పడే మరో లక్షణం అతను ఒక గోతంతో కనుపిస్తాడు. అందులో పిల్లల కోసం మిఠాయిలు తీసుకు వెళ్ళేవాడని జానపదుల కథనం. అతని జపమాల అదృష్టానికి చిహ్నం కాగా, పొడవుగా వేళ్ళాడుతున్న చెవులు జ్ఞానానికి చిహ్నం. ఇక సంచి కోరికలు తీరడానికి చిహ్నం లేదా బుద్ధుని ఆశీస్సుల కొరకు. ఈ లాఫింగ్ బుద్ధా ఇచ్చే అతి గొప్ప బహుమతులలో ఆనందం ఒకటి అని చెప్పవచ్చు.

ఈ ప్రపంచంలో మంచి జీవితాన్ని సాధించవచ్చనే బౌద్ధ సూత్రాలను ఇది ప్రతిఫలిస్తుంది. లాఫింగ్ బుద్ధ లేక హాపీ హోతీ అనేక రూపాలలో దర్శనమిస్తాడు. లాఫింగ్ బుద్ధా పొట్టను రాయడం ఆనందాన్ని, అదృ











ష్టాన్ని, సౌభాగ్యాన్ని తెస్తుందని అనేకమంది భావన. చైనాలోని ఆలయాలలో ద్వారం వద్ద మన గణపతి విగ్రహం వలెనే లాఫింగ్ బుద్ధా ప్రతిమను ప్రతిష్ఠిస్తారు. అదృష్టానికి, సౌభాగ్యానికీ అధిదేవతగా పూజిస్తారు. తత్ఫలితంగానే ఫెంగ్‌షూయ్ లాఫింగ్ బుద్ధాను సంపదలకు, సౌభాగ్యాలకు ప్రతీకగా చెప్తుంది.

కాగా జపాన్‌లో అదృష్టాన్ని తెచ్చే ఏడుగురు షింటో దేవతలలో ఒకరిగా లాఫింగ్ బుద్ధాను పరిగణిస్తారు.

లాఫింగ్ బుద్ధ ఆఫ్ లవ్- ప్రేమ, దయ ఉట్టిపడేలా చూస్తూ కూచుని ఉన్న బుద్ధుడు.

లాఫింగ్ బుద్ధ ఫర్ ప్రాస్పరిటీ (సంపద)- ఒక కుండను లేదా



ఇంట్లో ప్రశాంతత కరువై, కుటుంబ సభ్యుల మధ్య తరచూ కీచు లాటలు మరి యు వాదనలు జరుగుతు న్నట్లైతే, మీ ఇంటి తూర్పు దిశలో లాఫింగ్ బుద్ధ విగ్రహం ఉండాలి. ఇది సభ్యుల మధ్య సామరస్యాన్ని మరియు మెరుగైన అవగాహనను కలిగిస్తుంది.



## ఉద్యోగ అవకాశం కోసం

లాఫింగ్ బుద్ధ విగ్రహం ఉంచే స్థానం మన ఉద్యోగ అవకాశాలను కూడా ప్రభావితం చేస్తుంది. కుటుంబానికి చెందిన ఏ వ్యక్తికి అయినా ఉద్యోగం సాధించడంలో కష్టాలు ఎదురవుతూ ఉంటే, మీరు ఇంటికి ఆగ్నేయ దిశలో లాఫింగ్ బుద్ధ విగ్రహం పెట్టాలి. ఇలా చేస్తే, త్వరలోనే ఉద్యోగం పొందడానికి అవకాశం ఉంటుంది. దీనితోపాటు, ఆగ్నేయ దిశలో దీనిని ఉంచడం వలన ఇంట్లో డబ్బులకు కొరత ఉండదు.

బౌల్‌ను ఆకాశంలోకి ఎత్తిపట్టుకుని ఈ విశ్వం నుంచి అనంతమైన సంపదను అందుకుంటున్నట్టుగా ఉంటుంది.

సురక్షిత ప్రయాణానికి– ప్రయాణం చేసే సమయంలో భుజం మీద గోతం వేసుకున్న లాఫింగ్ బుద్ధాను దగ్గర పెట్టుకుంటే సజావుగా సాగుతుందని ఫెంగ్ షూయ్ నిపుణులు అంటారు.

ఇంట్లో సంతోషానికి– బలమైన పునాదికి సంకేతంగా ఒక పెద్ద బంగారు తిన్నె మీద కూర్చుని, మరొకరికి ఇచ్చేందుకు చేతిలో బంగారు ముద్దను పట్టుకుని ఉంటాడు.

ఆధ్యాత్మిక ప్రయాణానికి– ప్రయాణానికి సిద్ధమై, అవగాహన కోసం చేతిలో విసనకర్ర, అంతర్గత భావనలు పోగు చేసుకునేందుకు భుజం మీద గోతంతో ఉంటాడు.

సుదీర్ఘ జీవితానికి: తన టోపీతో కూర్చుని, ఆనందంగా కనుపించే లాఫింగ్ బుద్ధా ప్రతిమ.

లాఫింగ్ బుద్ధా ప్రతిమను కొనేటప్పుడు సాధ్యమైనంత పెద్దది కొనడం మంచిది. సంపదను కోరుకునే వారు ఇతర ప్రతిమలను కాక కుండలో బంగారం ఉంచుకున్న లేదా భుజం పై సంచీ వేసుకున్న ప్రతిమను కొనుక్కోవడం మంచిది. కొన్న ప్రతిమను ద్వారానికి ఎదురుగా ముప్ఫై అంగుళాల ఎత్తు మీద ఒక టేబుల్ మీద పెట్టుకోవాలి. ఆ విగ్రహాన్ని కింద పెట్టడమంటే అగౌరవపరచడమేననే భావన ఉంది.

విద్యార్థులు మంచి ఫలితాల కోసం ఆ ప్రతిమను తమ టేబుల్‌పై ఉంచుకోవచ్చు. ఆఫీసులో లేదా రిసెప్షన్ టేబుల్ మీద ఉంచడం వల్ల ఆదాయం బాగా ఉంటుంది. ఈ విగ్రహాలను దేవతా విగ్రహంవలే పూజించ నవ సరం లేదు. దాన్ని సరైన స్థలంలో ఉంచితే సరిపోతుంది. అయితే ఈ విగ్రహాలను బెడ్‌రూంలలోనూ, బాత్‌రూంలలోనూ, డైనింగ్ రూంలలోనూ పెట్టకపోవడమే మంచిదని ఫెంగ్‌షూయ్ నిపుణులు సూచిస్తున్నారు.



మీ ఉద్యోగ జీవితంలో చాలా సమస్యలను ఎదుర్కొంటున్నట్లయితే లేదా మీ పనిని చెడు దృష్టితో ప్రభావితం అవుతుంది అని భావిస్తున్నట్లైతే, నడిచే దారిలో ప్రతిఒక్కరి దృష్టి సులభంగా పడే ప్రదేశంలో లాఫింగ్ బుద్ధ విగ్రహంని ఉంచితే, ప్రయోజనకరంగా ఉంటుంది.